బలభద్రపాత్రుని రమణి

# నీకూ-నాకూ మధ్య...

*between u & me*



## ఇతర రచనలు

1. లీడర్
2. మధురమైన ఓటమి
3. ఔనంటే కాదంటా
4. ఖజురహో
5. హద్దులున్నాయి జాగ్రత్త
6. అనూహ్య
7. ఆలింగనం
8. రేపల్లెలో రాధ
9. ఆ ఒక్కటీ అడిగేసెయ్
10. ఏదీ నిన్నటి స్వప్నం
11. ఒక బృందావనం

## నీకూ-నాకూ-మధ్య...

నీకూ— నాకూ మధ్య ఇష్టం వుండవచ్చు.

నీకూ— నాకూ మధ్య అయిష్టం వుండవచ్చు.

నీకూ— నాకూ మధ్య ప్రేమ వుండవచ్చు.

నీకూ— నాకూ మధ్య ద్వేషం వుండవచ్చు.

నీకూ— మధ్య అనురాగం వుండవచ్చు.

నీకూ- నాకూ మధ్య అనహ్యం వుండవచ్చు.

ఇంతెందుకు....

నీకూ....నాకూ మధ్య అనంతం వుండవచ్చు- అగాధం వుండవచ్చు ....ఈ కాన్సెప్ట్ తీసుకుని బలభద్రపాత్రుని రమణి గారు ఈ నవల వ్రాసారు....

ఈ నవలకు శరీరం కథానాయిక పాత్ర. ఈ నవలకు ప్రాణం కథానాయకుడి పాత్ర....ప్రేమకు అర్థం లేదని, అది వ్యర్థం అని నమ్మిన ఒక యువకుడు....అనురాగానికి కాగితాల నిఘంటువుల్లో నుంచి కాకుండా గుండె నిఘంటువులో నుంచి అర్థం తీసుకుని తాత్పర్యం తెలుసుకుని.... తాత్పర్యం చెయ్యకుండా తాపత్రయపడే సమయానికి....ప్రేమంటే నమ్మకం పోయిన ప్రియురాలి కథ ఇది.

తల్లిదండ్రులు, బంధువులే ప్రేమించరని తెలిసినప్పుడు, ఎవరో ముక్కూ మొహం తెలియని వ్యక్తి ప్రేమిస్తాడు అనుకోవడం తప్పే అనుకుంది. రాయి అయిపోయింది....పుంఖానుపుంఖాలుగా ప్రేమకథలతో వార పత్రికలు, నవలలు, సినిమారీళ్ళు నిండిపోతున్న ఈ రోజుల్లో, ప్రేమ కథని కొత్తకోణం నుంచి చూపించాలని చేసిన ప్రయత్నం ఇది.

అతని జీవితంలోకి మరదలు రావాలని చూసింది.

అతని జీవితంలోకి మాయ రావాలని చూసింది.

కానీ అతని జీవితంలోకి హంస రావాలని అనుకున్నాడు.

వస్తుందా? రాదా? అన్న ఉత్కంఠతో....రావాలి అన్న ఆశీస్సుతో ప్రతి పాఠకుడు ఉత్సుకతతో చదివే నవల అవుతుంది ఇది.

కావ్యానికి ప్రయోజనం వుంది.

ఇది నిజం అనుకుంటే కథానాయకుడి పాత్రలో వచ్చిన మార్పులు ఈనాటి ఎందరో యువకుల జీవనసరళిని మార్చటానికి ఉపయోగపడతాయి.

ఇంతకంటే ఏం కావాలి ఒక రచయితకు....

మంచి ప్రయత్నం చేసిన రచయిత్రి శ్రీమతి బలభద్రపాత్రుని రమణిగార్ని ఆశీర్వదిస్తూ....

—పరుచూరి గోపాలకృష్ణ

# ప్రత్యేక కృతజ్ఞతలు...

సినీరంగంలోకి 'చలిచీమలు' చిత్రంతో రచయితలుగా ప్రవేశించి ఎన్నెన్నో హిట్లూ....సూపర్ హిట్లూ....మెగాహిట్లూ క్రమం తప్పకుండా పాతికేళ్ళుగా ఢంకా బజాయించి ఇస్తూ కూడా....నాలాంటి కొత్త రచయితలు....

'గురువుగారూ' అంటూ వెళ్తే నిగర్వంగా, నిరాడంబరంగా, ఆదరంగా తగిన సూచనలిస్తూ....మార్గదర్శకులై నిలుస్తున్న 'పరుచూరి బ్రదర్స్' అని పిలవబడే సినీరంగ సూర్యచంద్రులకి....భక్తిపూర్వకంగా కృతజ్ఞతాంజలి.

—రమణి

నెల నెలా వెన్నెల
నెల నెలా ఎమెస్కో నవల

ఎమెస్కో బుక్ క్లబ్ లో మీరూ సభ్యులుగా చేరండి.
అతి తక్కువ ఖర్చుతో మీ ఇంట్లో
ఓ స్వంత గ్రంథాలయాన్ని ఏర్పాటుచేసుకోండి.

వివరాలకు :

ఎమెస్కో బుక్స్
విజయవాడ—
సెల్ : 9849992890,

## నీకూ నాకూ మధ్య....

I'm not denying the woman are foolish, God Almighty made'em to match the men.

—George Eliot.

* * * *

అర్ధరాత్రి దాటినా పట్టపగల్లా వుంది పెళ్ళివారిల్లు.

"ప్రభు ఎక్కడైనా కనిపించాడా?" అది లక్ష్మి భర్త చెవిలో అడిగింది.

సీతారామయ్య పేకాట జోరులో వున్నాడు.

"లేదు...ఈ ముక్క కూడా పనికిరాదు..." పెదవి విరిచి చెప్పాడు.

ఆవిడ నుదురు కొట్టుకుని అక్కడి నుండి వెళ్ళిపోయింది.

"ప్రభు అంటే మీ అబ్బాయా?" ఎదురుగుండా వున్న పెద్దాయన అడిగాడు.

"అవును....అదీ ముక్కంటే!" ఉషారుగా ముక్క అందుకుంటూ చెప్పాడు సీతారామయ్య.

"పెద్దబ్బాయా?" ఇందాకటాయన మళ్ళీ అడిగాడు.

"మా బావకున్నది ఒక్కగానొక్క కొడుకు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. బాగానే సంపాదిస్తున్నాడు. వరుసకి బావమరిది అయిన శంకరం వివరించాడు.

"ఈ ఏడు పెళ్ళిచేస్తారా?" ఎదురుగుండా ఆయన ఆశగా అడిగాడు.

"అయిపోయింది!" ముక్క చూపించి షో చేశాడు సీతారామయ్య.

"ఆ! పెళ్ళయిపోయిందా?" ఆయన ఆశాభంగంగా అడిగాడు.

"ఆట అయిపోయిందయ్యా.... పెళ్ళి సంగతి....నాకింకా తెలీదు. వాడు చెప్పందే!" అని సీతారామయ్య భళ్ళున నవ్వాడు.

"బావకన్నీ హాస్యాలే....ఈ పెళ్ళిలోనే కోడలు దొరుకుతుందేమో ఎవరు చెప్పగలరు?" అన్నాడు బావమరిది.

సీతారామయ్య ఆ మాటలు వినే ధ్యాసలో లేడు.

"ఆడపిల్లల తల్లిదండ్రులు ఏ పనిచేస్తున్నా ఓ కన్ను పెళ్ళికొడుకుల మీద వేసే వుంచుతారు" బావమరిది ఇందాకటి పెద్దమనిషితో అని ఫెళ్ళున నవ్వాడు.

"మీ అబ్బాయిని ఓసారి చూడాలి" ఆయన సీతారామయ్యతో చెప్పాడు.

* * * *

ప్రభు సిగరెట్ వెలిగించి పొగ గట్టిగా పీల్చి వదిలాడు.

పెళ్ళికొడుకు వేషంలో వున్న పెదనాన్న కొడుకు వెంకటేశం తమాషాగా వున్నాడు. చేతి బొటనవేళ్ళు వదిలేసి మిగతా ఎనిమిది వేళ్ళకి ఉంగరాలు పెట్టాడు. బుగ్గన దిష్టచుక్క! బొజ్జ కిందకి పంచె, నుదుట నామం.

స్నేహితులంతా గోలగోలగా మాట్లాడుతున్నారు.

"ప్రభు ఏడిరా?" అని వెంకటేశం తలెత్తి చుట్టూ చూసాడు.

ప్రభు కాస్త దూరంగా ఒక్కడే కూర్చుని కనిపించాడు.

"ప్రభూ....!" అని పిలిచాడు.

ప్రభు అటు చూడగానే ఒక పద్దెనిమిదేళ్ళ అమ్మాయి నవ్వింది. ఒకసారి పైట సవరించుకుని "మజ్జిగ కావాలా?" అని అడిగింది. ఆమె చేతిలో మజ్జిగ గ్లాసుంది.



ఓ కొంటె కుర్రాడు ఏదో కూసాడు. అందరూ ఫక్కున నవ్వారు.

వాళ్ళు ఆ అమ్మాయినీ, కూడా వచ్చిన ఇంకో ఇద్దర్నీ ఏడిపించడంలో మునిగిపోయారు. వెంకటేశం లేచి ప్రభు దగ్గరగా వచ్చాడు.

"పెట్లో స్కాచ్ వుంది....గదిలోకి వస్తావా?" రహస్యంగా ప్రభుని అడిగాడు.

ప్రభు తల అడ్డంగా తిప్పి "నీకు చాలా ధైర్యంరా!" అన్నాడు.

వెంకటేశం గర్వంగా నవ్వి- "ఇంతమంది పెద్దవాళ్ళు వుండగా ఇక్కడ మందు కొడుతున్నందుకా?"

"ఎవరికీ అనుమానం రాకుండా థమ్సప్ సీసాలో పోసిస్తా" అన్నాడు.

"కాదు!" ప్రభు సిగరెట్ పారేసి చెప్పాడు— ముక్కూ మొహం తెలీని అమ్మాయిని పది నిమిషాలపాటు పెళ్ళిచూపుల్లో చూసి చేసేసుకోడానికి....నీకు చాలా ధైర్యంరా!" అన్నాడు.

"ఏం తెలీదూ? అన్నీ తెలుసుకున్నాగా...." ప్రభువైపు విచిత్రంగా చూస్తూ అడిగాడు వెంకటేశం.

"ఏం తెలుసు?" అడిగాడు ప్రభు.

"వాళ్ళ నాన్నకి ఓ రైసుమిల్లూ, సినిమా హాలూ వున్నాయి. బాగా సంపాదించాడు. ఒక్కతే కూతురు" అన్నాడు వెంకటేశం.

"నేను వాళ్ళ నాన్న గురించి అడగలేదు. ఆ అమ్మాయి గురించి ఏం తెలుసని అడుగుతున్నాను."

"ఆ అమ్మాయి పేరు వెంకటలక్ష్మి. పదో తరగతి ఫెయిలయింది. వంటా-వార్పూ బాగా చేతనవునుట. చూడటానికి బాగానే వుంది....ఇంకేం తెలియాలి?" వక్కపొడి పొట్లం తీసి నోట్లో వేసుకుంటూ అన్నాడు.

"ఒక స్ట్రేంజర్‌తో కలిసి రేపటినుండీ ఒకే రూఫ్‌కింద వుండడానికి....చాలా ధైర్యంరా నీకు" అన్నాడు నవ్వి ప్రభు.

"ఆడపిల్లల తల్లిదండ్రులు కాని చుట్టరికాల్నీ, లేని ఆప్యాయతల్నీ కురిపిస్తూ మీ అమ్మానాన్నల చుట్టూ తెగ తిరుగుతున్నార్రా....మంగతాయా రైతే చూపులతోనే నిన్ను నమిలి మింగేస్తోంది....వెళ్ళేలోగా నువ్వొ పెళ్ళి కొడుకువై పోతావేమో!" అన్నాడు వేళాకోళంగా.

ప్రభు అక్కడినుండి కదులుతూ "నేను సినిమా హాళ్ళనీ, రైసు మిల్లుల్నీ చేసుకోను....పెళ్ళంటే....నా ఉద్దేశం....వేరే!" అన్నాడు.

* * * *

అక్కడక్కడా చెదురుమదురుగా నవ్వులూ, కబుర్లూ వినిపిస్తున్నా, చాలా భాగం నిద్రలోకి ఒరిగారు.

స్టోర్ రూంలో పంకాయలు తరుగుతూ తమ పెళ్ళినాటి ముచ్చట్లు చెప్పుకుంటున్న ఆడంగులూ, పరీక్షలప్పుడు మాత్రం మేడమీద లైటు అమర్చుకుని నైట్ అవుట్ చేసే స్టూడెంట్లలా పేకాడేస్తున్న పెద్ద మను షులూ తప్ప అందరూ మాటుమణిగారు.

ఎవరో కాలిమీద గీరుతుంటే కళ్ళు తెరిచి విసుగ్గా చూసాడు ప్రభు.

"ఎంకగోకినా....దురదగానే వుండేంట్రా?" నిద్రమత్తులో అడిగాడు జోగినాధం.

"అది నా కాలు కాబట్టి...." చిరాగ్గా లేచి కూర్చుని జేబు తడుము కున్నాడు ప్రభు. సిగరెట్ పాకెట్‌లో ఒకే ఒక్క సిగరెట్ కనిపించింది.

లేచి పెదవుల మధ్యన బిగించి అగ్గిపెట్టె కోసం వెతికాడు. దొరి కింది....కానీ పుల్లలు లేవు! చుట్టూ చూసాడు.

తేరగా వస్తే రాత్రంతా మేస్తా అనే టైప్‌లో ఓ ముసలాయన కాఫీ వూదుకుని తాగుతూ వస్తూ కనిపించాడు. నామాలూ, అరగుండూ, దాని వెనక చిన్న ముడీ...ప్రత్యేకంగా కనిపించాడు.

ప్రభు ఆయనకి ఎదురువెళ్ళి "అగ్గిపెట్టె వుందా" అన్నాడు.

ఆయన ఒకసారి వినకూడని మాట విన్నట్లు తీక్షణంగా చూసి, "నువ్వు నా సీతారాముడి కొడుకువేనా?" అన్నాడు.

ప్రభు తలవూపి "అగ్గిపెట్టె వుందా?" అని అడిగాడు.



ఈసారి ఆయన స్వరం పెంచి కళ్ళు పెద్దవి లేసి "ఎందుకురా అగ్గి పెట్టె?" అన్నాడు.

ప్రభు మాట్లాడలేదు. సిగరెట్ చూపించాడు.

ఆయన కోపంతో మండిపడుతూ "ఓరి వెలతక్కువ పక్షీ....నన్నే అగ్గిపెట్టె అడిగేటంతవాడివై పోయావా? మీ నాన్నే నా ముందు సరిగ్గా కూర్చోడు....అలాంటిది ఎనభయ్యో పడిలో పడిన నా వయసుకైనా గౌర వం ఇవ్వకుండా నన్నే అగ్గిపెట్టె అడుగుతావూ? ఇదేనా నీ చదువు నీకు నేర్పిన మర్యాద?" అసరిచాడు.

ప్రభు తాపీగా "ఇంతకీ అగ్గిపెట్టె వుందా, లేదా? అది చెప్పండి" అన్నాడు.

"మళ్ళీ....అదే మాట....ఇలా లాభంలేదు....నీ సంగతి మీ అమ్మా నాన్నలకి చెప్పాల్సిందే...." అని ముసలాయన అరుస్తుండగా, అటుగా వచ్చిన ప్రభు బాబాయ్ గోపాలం కంగారుగా "ఏమైంది పెదనాన్నా?" అన్నాడు.

ఆయన అభినయించేసి చూపిస్తూ ప్రభు తనని ఎంతగా అవమానిం చాడో చెప్పాడు.

బాబాయ్ అతన్ని శాంతపరచి "వాడికి పద్ధతులవీ అంతగా తెలీదు, చిన్నతనం....మన్నించండి....నేను సారీ చెప్తున్నాను....వదిలెయ్యండి" అని సమాధానపరిచి పంపించాడు.

అయినా ఆయన పెద్దగా అరుచుకుంటూ ఇంగ్లీష్ చదువుల్ని తిట్టు కుంటూనే వెళ్ళాడు.

బాబాయ్ ప్రభుతో- "ఏమిట్రా గొడవా?" అన్నాడు బాధగా.

"అగ్గిపెట్టె అడిగితే అంత కోపం ఎందుకటా? ఉంటే వుందనీ, లేకపోతే లేదనీ చెప్పచ్చుగా?" అన్నాడు ప్రభు.

బాబాయ్ తలపట్టుకుని. "ఆయన మా పెదనాన్నరా....ఇంట్లో తాతయ్యకన్నా పెద్దవాడు" అన్నాడు.

"అయితే అగ్గిపెట్టె వుండకూడదని రూలేమైనా వుందా?" చిరాగ్గా అడిగాడు ప్రభు.

"అయ్యో....! అరవకురా....ఇందఅగ్గిపెట్టె....ఇలాంటి చోట్లయినా పద్ధతులవీ తెలుసుకుని మసులుకో" అని అగ్గిపెట్టె అందించాడు బాబాయ్.

"థ్యాంక్స్" సిగరెట్ అంటించుకుని చెప్పాడు ప్రభు.

* * * *

"ఒరే సీతారాముడూ!"

ముసలాయన ఆవేశంగా అరుస్తూ వచ్చాడు.

"రా....పెదనాన్నా....కూర్చో!" చేతిలో పేకముక్కలు పారేసి గౌరవంగా లేచి నిలబడుతూ అన్నాడు సీతారామయ్య.

"నేను కూర్చోడానికి రాలేదు....పిల్లాడ్ని పెంచాల్సిన తీరు ఇదేనా అని నిన్ను అడగడానికి వచ్చాను! అసలు పెద్దంతరం-చిన్నంతరంలేకుండా నన్నే....నన్నే అగ్గిపెట్టె అడుగుతాడా వాడు?" అరిచి ఆయాసపడ్డాడు ఆయన.

"ఎవరండీ?" ఓ పెద్దమనిషి అడిగాడు.

"వీడి సుపుత్రుడు....సిగరెట్టు నోట్లో పెట్టుకుని నన్ను చూసి....భయం లేకుండా....జంకూ బొంకూ లేకుండా....పిల్లవెధవని అడిగినట్లు అగ్గిపెట్టుందా?" అన్నాడు. నాకు మతిపోయిందనుకోండి....వీడు ఈ సీతారాముడు ఇప్పటికీ నా ముందు కుర్చీలో కూర్చోడు....అలాంటివాడి కడుపున ఎలాంటి వెధవ పుట్టాడో చూడండి....ఏరా! నువ్వయినా వాడికి పద్ధతి నేర్పించనక్కర్లేదూ?" అని ఉరిమి చూశాడాయన.

సీతారామయ్య ఆశ్చర్యంగా-

"నిన్ను అగ్గిపెట్టె అడిగాడా నా కొడుకు?" అన్నాడు.

అందరూ కళ్ళు తెరిచి వింతగా చూసారు.

"అదేగా నేను అరిచి చచ్చిందీ!" అన్నాడాయన.

సీతారాముడు అంతలోనే తేలిగ్గా నవ్వి ఆయన చెవి దగ్గరగా ఒంగి—

"ఇంకా నయం....అంతటితో వదిలిపెట్టాడు....ఇంట్లో ఐతే నన్ను సిగరెట్టు కూడా అడుగుతాడు" అన్నాడు.

"హూ!" ముసలాయన కళ్ళు మిటకరించాడు.



"ఎవర్రా అక్కడా....పెదనాన్నకి మంచినీళ్ళు వ్రట్టండి...." అని అరుస్తూ వెళ్ళిపోయాడు సీతారామయ్య.

ముసలాయన వళ్ళు నూరుతుంటే చుట్టూ వున్నవాళ్ళు- "కంప్యూటర్ యుగం అండీ....కంప్యూటర్ యుగం" అన్నారు.

ఆయన కోపంగా- "పిదపకాలం.... పిదప బుద్ధులూ....!" అని నణిగాడు.

* * * *

డాబామీద ఒంటరిగా పచార్లు చేస్తున్నాడు ప్రభు.

అతనికి బయలుదేరేముందు తల్లి అన్న మాటలు గుర్తొచ్చి నవ్వొచ్చింది.

"అక్కడైనా పద్ధతిగా మసలుకో.... ఆచార వ్యవహారాలవీ తెలుస్తాయనే నిన్ని పెళ్ళికి తీసుకెళ్తుంట!" అంది.

ఇక్కడికి రాగానే- "మొన్న మనం స్థలం కొన్న విషయం మీ తమ్ముడితో నోరు జారకండి" అని తండ్రికి వార్నింగ్ ఇచ్చింది.

"మా అమ్మ మనతో వస్తానంటుందేమో" అన్న తండ్రితో—

"హైదరాబాద్‌లో చలి ఆవిడ తట్టుకోలేదని చెప్పండి" అంది.

తల్లిదండ్రులిద్దరూ బంధువులతో ఎంతో ప్రేమగా కౌగిలించుకుని మాట్లాడడం ప్రభుకి ఆశ్చర్యంగా తోచింది.

"ఎప్పుడూ హైదరాబాద్ రారు.... మామీద సీతకన్ను వేసారు మీరు...." అంటూ ఆడబిడ్డతో నిష్ఠూరమాడింది తల్లి.

తండ్రి తమ్ముడ్ని దగ్గరికి తీసుకుని- "చిన్నవాడివైనా అమ్మ బాధ్యత నీమీద వేసేసానురా....ఏం చెయ్యనూ? అక్కడి వాతావరణం ఆవిడకి సరిపడదు....క్రిందసారి వచ్చినప్పుడే ఉబ్బసంతో తెగ బాధపడింది పాపం! అయినా నీ పిల్లలు చిన్నవాళ్ళు. అమ్మ మానం వాళ్ళ గురించే కలవరిస్తుంది. మీ ఆవిడ కూడా ఆవిడ్ని అంత బాగా చూసుకుంటోంది మరి...." అని ముందర కాళ్ళకి బంధం వేసాడు.

పిన్ని మాత్రం ప్రభుతో- "ఈ ఏడయినా వప్పన్నం పెట్టిస్తావా

నాయనా? మీ నానమ్మకి నీ పిల్లల్ని ఎత్తుకుని మీ దగ్గరే చివరిరోజులు గడ పాలని ఆశ" అంది.

ఎవరెవరో వస్తున్నారు. "ఎంత కాలానికి కలిసాంరా?" అని కళ్ళ నీళ్ళు పెట్టుకుంటున్నారు.

ప్రేమగా కౌగిలించుకుంటున్నారు.

"మా ఇంటికి రాకపోతే ఈసారి మేమూ రాము" అని అలుగు తున్నారు.

నిజంగా ఇదంతా ప్రేమేనా? మనసుల్లోంచి మాట్లాడుకుంటున్నారా? లేక నాటకమా? నాటకం అయితే ఎందుకూ? ఎవర్ని అలరించడానికి?

అనసూయ అత్తయ్య- "మంగా....బావకి కాఫీ ఇయ్యి.... స్నానా నికి వెళ్తున్నాడల్లే వుంది. టవల్ ఇయ్యి" అంటూ మంగతాయారుని తన వెంట పంపిస్తోంది.

మంగ బాగానే వుంటుంది. తనని తగులుతూ నిలబడి మాట్లాడు తోంది.

ఆ పిల్లకి పెద్దవాళ్ళు ఏం చెప్పి వుంటారూ? బావని తగులుతూ చను వుగా వుంటే పెళ్ళి చేసుకుంటాడనా? బుట్టలో పడెయ్యమనా? దీనివల్ల ఆ పిల్లకి పాపం ఎంత అన్యాయం జరుగుతోంది?

సంతలో అమ్మకానికున్న వస్తువుల్లా ఇలా పిల్లని ప్రదర్శనకి పెట్టడం పద్ధతేనా?

పెళ్ళంటే....ఒక ఆడా మగా మధ్యన కలిగే శారీరక ఆకర్షణేనా? ఆ అవసరం తీరడం ఒక్కటే పెళ్ళి ప్రయోజనమా? అతనికి అంతా గజి బిజిగా వుంది.

"బావా!"

ఆ నిశ్శబ్దంలో మంగ గొంతు విని తల తిప్పాడు.

తెల్లని ఓణీ ఒంటిపొరగా ఎదమీద కదులుతుంది. లోపల పల్చని జాకెట్టు ఎత్తుగా కనిపిస్తోంది. జడలోని మల్లెపూలు జారుగా భుజంమీదనుంచి ముందుకు వేసుకుంది. కాటుక కంటిచివర గీతల్లా గీసుకుంది.

ఇంత అర్ధరాత్రి ఇలా ఒంటరిగా ఎందుకొచ్చింది?



మంగ దగ్గరికివస్తూ అంది "నీకు కంపెనీ ఇవ్వడానికొచ్చాను బావా!"

పౌడర్ వాసన గుప్పున కొట్టింది.

"నేను ఒంటరితనం కోసం వచ్చాను" షార్ప్‌గా అన్నాడు.

"బాగా బోర్‌గా వుంది బావా!" మంగ అతన్ని అనుకుని నిల బడింది.

ఆమె ఉచ్ఛ్వాస- నిశ్వాసలు అతని చెంపకి తాకుతున్నాయి.

కాలు కావాలనే అతని కాలికి తాకిస్తోంది.

'ఈ పిల్ల పెళ్ళికాని బావ ప్లేస్‌లో ఇంకోడున్నా ఇదే చేస్తుం దేమో....ఆమె టార్గెట్ పెళ్ళి! సెక్స్ అయితే అయివుండదు. ఏపుగా పెరిగిన శరీరంలో కోరికకన్నా జాణతనమే ఎక్కువగా కనిపిస్తోంది.

"బావా....టూరింగ్ టాకీస్ సినిమా ఇంకా సగం ఆట వుంది. సరదాగా వెళ్ళి చూద్దామా? మాపయ్య పేరు చెబితే టికెట్టు కొనక్కర్లేదు" అంది.

ప్రభు ఆమెని సీరియస్‌గా చూసాడు.

ఎందుకో జాలేసింది.

"వెళదాం బావా!" భుజంమీద గెడ్డం ఆన్చి బతిమాలింది.

ఇందాక ఒక కజిన్ అన్నమాట గుర్తొచ్చింది.

"నిన్న కనకతో రాత్రి బయటకెళ్ళొచ్చాను.... ఇలాంటప్పుడే సర దాలు తీర్చుకోవాలి. వరుసైన వాళ్ళం కదాని పెద్దాళ్ళు పట్టించుకోరు" అన్నాడు.

"ఏమిటి బావా మాట్లాడవూ?" గారాలు పోయింది మంగ.

"సినిమాకే కాదు....ఏదైనా లాడ్జికయినా వస్తాను. కానీ...."

ఆమె ఆశ్చర్యంగా చూస్తోంది.

"ముందరే చెప్పేస్తున్నాను. నేను నిన్ను పెళ్ళి చేసుకోను."

"ఛీ!" ఆమె దూరంగా జరిగి విసురుగా వెనక్కి తిరిగి వెళ్ళి పోయింది.

బహుశా ఏడుస్తూ వెళ్ళి వుంటుంది. చీకట్లో కనిపించలేదు! డిజప్పాయింట్ మెంట్ అనుకుంట....

ప్రభు ఇంకో సిగరెట్ వెలిగించాడు.

గిరిగాడి మాటలు మళ్ళీ గుర్తొస్తున్నాయి.

"పెళ్ళి చేసుకుంటానన్న వూహలో అన్నీ అప్పగించేసింది. భలే ఎంజాయ్ చేసానులే! దీనిది భ్రమ, నేను పెళ్ళిచేసుకోను అని తెలిసేసరికి మనం అసలు ఈ దేశంలోనే వుండము. కొన్నేళ్ళయ్యాక ఇప్పుడు మన నాన్నలూ, పిన్నిలూ, అమ్మలూ, పెదనాన్నలూ కలుసుకున్నట్లు ఏదో పెళ్ళిలో కళ్ళనీళ్ళు పెట్టుకుని కలుసుకుంటాం. భలే రొమేంటిగ్గా వుంటుంది."

ప్రభుకి మనసంతా చిరాగ్గా మారింది. 'అనవసరంగా వచ్చాను' అని అరవై రెండోసారి అనుకున్నాడు.

• • • •

ప్రొద్దుటే సన్నాయిమేళం వినిపించింది.

ప్రభు మొహం కడుక్కుంటుంటే బాబాయ్ గాభరాగా వచ్చి "ఏదో ప్రాణాలమీదకి తెచ్చినట్లున్నావ్! నిన్ను మీ నాన్న పిలుస్తున్నాడు.... త్వరగా రా!" అని లాక్కెళ్ళాడు.

ఏం జరిగి వుంటుందో అక్కడి దృశ్యం చూడగానే ప్రభుకి అర్థమైపోయింది.

మంగ వాళ్ళమ్మ భుజంమీద వాలి వెక్కిళ్ళు పెడుతోంది.

అత్తయ్య నిప్పులు చెరుగుతున్నట్లు చూసింది.

మావయ్య "భలే పెంపకం పెంచావులేవయ్యా కొడుకుని.... ఏదో మేనమామ కొడుకుకదా అని సరదాగా వుంటే, లాడ్జికి రమ్మంటాడా.... ఎలా కనిపిస్తోంది నా కూతురు...." అన్నాడు కోపంగా.

"వాడి బదులు మేము క్షమార్పణ అడుగుతున్నాం, గొడవ చెయ్యకండి అన్నయ్యగారూ!" అని ప్రభు తల్లి చేతులు జోడించింది.

"ఏం....వాడు చెప్పలేడా? తప్పయిపోయింది మామయ్యా అంటే కిరీటం రాలిపోతుందా?" మావయ్య హుంకరించాడు.



"రాత్రి నన్ను అగ్గిపెట్టె అడిగినప్పుడే ఎలాంటి పెంపకం పెంచావో తెలిసిపోయింది!" ముసలాయన తంబాకు నలిపి బుగ్గన పెట్టుకుంటూ అన్నాడు.

"ఒరేయ్.... ఒక్కసారి సారీ అని చెప్పరా" అన్నాడు తండ్రి ప్రభుతో.

ప్రభు చిరాగ్గా "నా అంతట నేనేం ఆ అమ్మాయి దగ్గరికి వెళ్ళలేదు. తనే వచ్చి అర్థరాత్రి సినిమాకి వెళ్దాం అంటే, వెళ్ళాక పెళ్ళి గిళ్ళి అంటుందేమోనని 'నేను నిన్ను పెళ్ళి చేసుకోను' అని ముందే చెప్పాను. దీంట్లో నా తప్పేముంది?" అన్నాడు.

"ఏమైనా రామాయణంలో పిడికలవేటలా ఎవరింటికో పెళ్ళికి వచ్చి మనం ఇలా గొడవలు పడడం పద్ధతి కాదు....వదిలెయ్యండీ....అనవసరంగా ఆడపిల్లని రచ్చచెయ్యకండి....పీడసలే మొండిఘటం!" అని బాబాయ్ నచ్చచెప్పాడు.

ఏడుపులూ, రాగాలూ అయి అందరూ ఆ రంగం నుండి నిష్క్రమించాక బాబాయ్ నిట్టూర్చి, "నీతో ఎలాగరా చచ్చేది....అలాంటి మాటలు దాంతో మాట్లాడకపోతేనేం?" అన్నాడు.

ప్రభు ఆశ్చర్యంగా "మిగతా వాళ్ళలా పెళ్ళి చేసుకోను అనేమాట అన్నీ అయిపోయాకా చివరికి చెప్పాలా? ఫ్రాంక్ గా నా ఉద్దేశం చెప్పడం తప్పంటావా బాబాయ్? ఆ మాట చెప్పకుండా తీసుకెళ్ళడం మోసం కాదా?" అన్నాడు.

బాబాయ్ కి నవ్వొచ్చింది. ప్రభు భుజంమీద చెయ్యివేసి దగ్గరకి తీసుకున్నాడు.

"చిన్నప్పుడు తాతగారి కాళ్ళకి ఎందుకు దణ్ణం పెట్టాలి? అని అడిగేవు....వయసులో అందరికన్నా పెద్ద కాబట్టీ అని చెప్పాను. అయితే నౌకరు రామయ్య తాతగారికన్నా పెద్దవాడుకదా, అతనికెందుకు పెట్టరూ? అని అడిగావు....నా దగ్గర జవాబు లేకపోయింది....ఇప్పుడూ అంతే!" అన్నాడు.

"మీరు జవాబులు చెప్పకపోవడంవల్లే నాకు సమస్యలు ఎక్కువవుతున్నాయి" అన్నాడు ప్రభు.

"నిన్ను అర్థం చేసుకోవటం కష్టంరా....కానీ నీకు పక్కా పెంటి మెంటల్ అమ్మాయి భార్యగా రావాలి—ఇదే నా శాపం!" అని నవ్వాడు బాబాయ్.

"అంటే?" అడిగాడు ప్రభు.

*　　*　　*　　*

"ఇంకోసారి చూడమను....ప్లీజ్!" హంసవాహిని బతిమాలింది.

ఆ పత్రాలు చూస్తున్న బ్రాహ్మణుడు తల అడ్డంగా తిప్పి- "మీ బొటనవేల గుర్తులు తీసుకున్నామా....వాటి ప్రకారం మీ పత్రాలు దొరకాలి....కానీ నీకు దొరకలేదు....అందరికీ దొరకవు....అదృష్టం వుండాలి. మీ జాతకం చెప్పలేము" అన్నాడు.

ఆమె ఉస్సూరని నిట్టూర్చింది.

"పదక్కా వెళదాం...." అంది పక్కనున్న అమ్మాయి.

"ఉండవే ఇంతదూరం వచ్చి వేస్ట్ అయిపోతే ఎలా?" అని గొంతు తగ్గించి "వందరూపాయలు కట్టాను నిన్న....సరిపోలేదా.... ఫరవాలేదు చెప్పండి" అంది.

ఆయనకి కోపం వచ్చి ఆమెకి అర్థంకాని అరవంలో తిట్టాడు. 'పైత్తెకారి' అన్నాడు. ఆ మాట మాత్రం అర్థమై ఎర్రటి ముఖం ఇంకా ఎర్రబడింది.

"హంసా....నీ పేరు అసలు హింసని పెట్టాల్సిందే...." కాస్త దూరంగా నీరసంగా కూర్చున్న ఇంకో అమ్మాయి అంది.

"అవతల పెళ్ళి కాస్తా అయిపోతుందేమో వెంకటలక్ష్మిది.... పదక్కా!" పక్కనున్న అమ్మాయి చెయ్యిపట్టి లేవదీస్తూ అంది.

హంసవాహిని లేస్తూ అతనితో చెప్పింది. "మళ్ళీ ఏడాది వస్తాను. కాస్త జాగ్రత్తగా మళ్ళీ వెతికి పెట్టండే....వస్తా."

అందరూ కలిసి కొండ దిగుతుంటే, ఆమె సణుగుతూనే వుంది. "అందరి పత్రాలు దొరికాయి....నావెందుకు దొరకలేదూ.... ?బయల్దేరే



టప్పుడు నల్లపిల్లి కనిపించింది....కాసేపు ఆగి బయల్దేరమని పాపం నాన్న చెపుతూనే వున్నారు....నేనే వినలేదు! అబ్బా....!" కాల్లో గులకరాయి గుచ్చుకుని అరిచింది.

"నీదంతా చాదస్తం....మాలాగా చెప్పులు వేసుకుని ఎక్కుండాల్సింది" రజని విసుగ్గా అంది.

ఆమె హంసవాహినికి వరుసకి చెల్లెలు.

పెళ్ళయినదీ, వదిన వరుసదీ అయిన త్రిపుర నవ్వుతూ "ఇంతకీ పెళ్ళికొడుకు ఎలాంటి వాడొస్తాడో తెలుసుకుందామనేనా నీ ఆరాటం?" అంది.

"అవును....పెళ్ళి చేసుకోక తప్పనప్పుడూ....కాస్త మంచివాడొస్తే బావుండున్ను అని కోరుకోవాలిగా!" అంది హంస.

"కాస్త మంచితనం చాలా?" రజని నవ్వుతూ అడిగింది.

"ఆ....మనపట్ల కాస్త మంచిగా వుంటే చాలు....ఏదైనా అతి కాకూడదు. భరించలేం" అంది హంస.

వాళ్ళు కొండ దిగి కిందికి వచ్చేసరికి జట్కాబండ్ల వాళ్ళు రెడీగా వున్నారు.

"పద పోదాం" అంది త్రిపుర.

"వదినా వుండు....అమ్మవారికి దణ్ణం పెట్టుకువస్తాను" చెప్పి చెట్టుకింద పసుపూ కుంకుమా పెట్టున్న నల్లరాయి దగ్గరికి పరిగెత్తింది హంస.

కళ్ళు మూసుకుని "అమ్మా....నీ పేరు నాకు తెలీదు....కానీ నమ్మి దణ్ణం పెడుతున్నాను. నన్ను చేసుకోబోయేవాడు నన్ను అర్థం చేసుకునేవాడై, నాకు గౌరవం ఇచ్చేవాడై వుండేటట్లు చూడు! నా జీవితం....మా అక్కలా కాకూడదు" అని దణ్ణం పెట్టుకుని చెంపలేసుకుంది.

బండిలో వస్తుంటే హంస మాట్లాడకుండా మౌనంగా వుండడం చూసి అంది త్రిపుర- "జలపాతం హోరు మానేసినట్లు ఏమిటీ నిశ్శబ్దం? మాట్లాడవేం?"

"పత్రాలు దొరకక జాతకం తెలుసుకోలేకపోయానన్న దిగులా?" రజని అడిగింది.

"అక్క గుర్తొచ్చింది" కన్నీటి తెరచాటున చెప్పింది హంస.

త్రిపుర సానుభూతిగా హంసమీద చెయ్యేసి- "వేదవతి అలా కిరోసిన్ పోసుకుని కాల్చుకునుండాల్సింది కాదు.... ఆ మొగుడ్ని వదిలేసి ధైర్యంగా బతికుండాల్సింది" అంది.

"మన నొసట రాతలు మనం పుట్టకముందే రాసి పెడతాడట ఆ భగవంతుడు" అంది కళ్ళు తుడుచుకుంటూ హంస.

* * * *

హంసావాళ్ళు వెళ్ళేసరికి గట్టిమేళం మోగుతోంది. వెంకటేశం వెంకటలక్ష్మి నెత్తిమీద జీలకర్ర, బెల్లం పెడుతున్నాడు.

అందరూ అక్షింతలు జల్లుతుంటే పందిరిలో ముందుకెళుతున్న హంసవాహిని తలనిండా పడ్డాయి. ఆమె వాటిని దులుపుకోబోతుంటే—

"ఉండనీ.... పెళ్ళికాని పిల్లల తలమీద పెళ్ళి అక్షింతలు పడితే వెంటనే పెళ్ళి అయిపోతుంది" అంది ఓ పెద్ద ముత్తయిదువ.

హంస వెంటనే చేతిలో వున్నవి కూడా నెత్తిమీద వేసుకుని— "ఎలాగూ పెళ్ళవుతుంది....మంచివాడే వచ్చేట్లు చూడు భగవాన్!" అనుకుంది.

'నాతిచరామి' పురోహితుడు ఆ మంత్రాన్ని పెళ్ళికొడుకుచేత అనిపిస్తున్నాడు.

"ఎట్టి పరిస్థితుల్లోనూ నిన్ను వదిలిపెట్టను....సుఖమందు కష్టమందు నీకు తోడుగా వుంటాను—రుజువర్తనుడై ప్రవర్తిస్తాను....అబద్ధమాడను. ఇత్యాది విషయాలను మనకి అర్థంకాని సంస్కృతంలో వల్లెవేస్తున్నాడు పురోహితుడు. యాంత్రికంగా ఫ్రెండ్స్‌ని విష్‌చేస్తూ అవన్నీ వధూవరులు చెపుతున్నారు.

వెంకటలక్ష్మి మొహంలో సిగ్గుని అపురూపంగా చూస్తోంది హంస.

వెంకటేశం మొహంలోని అతిశయాన్నీ, చక్రవర్తిత్వం వచ్చిన ఫీలింగునీ విచిత్రంగా గమనిస్తున్నాడు ప్రభు.



బంతులాడించారు........స్థాళీపాకం....నాకవల్లీ అంటూ రకరకాల ముచ్చట్లు జరిపించారు.

"అమ్మాయి....మీ ఆయన పేరు చెప్పాలి" అమ్మాయిని బలవంతం చేస్తున్నారు.

ఆమె సిగ్గువల్లా భయంవల్లా చెప్పలేకపోతోంది.

"ఏం వదినా! రేపటినుండీ నువ్వు తిట్టేపేరే....ఇప్పుడు చెప్పడానికేం?" ఓ అమ్మాయి మొరటు హాస్యం ఆడింది.

"పోనీ ముద్దుగా వెంకీ డార్లింగ్ అను" ఇంకోడు అందించాడు.

"అడుగుతున్నకొద్దీ బెట్టుపోతావేం? చెప్పు" అప్పుడే అధికారంగా మందలించాడు కొత్తగా వచ్చిన భర్త పోస్ట్‌లో వెంకటేశం.

"ఏయ్....లీవ్ హర్....కొంతమందికి పబ్లిక్ ఫియర్ వుంటుంది" ప్రభు మందలించాడు.

హంస కళ్ళెత్తి అలాఅన్న వ్యక్తిని చూసింది. ప్రభులేచి దూరంగా వెళుతూ కనిపించాడు.

* * * *

"రేపు నేను బయల్దేరుతున్నాను....మీరొచ్చినా రాకపోయినా నేను వెళ్ళాలి. నా లీవ్ అయిపోయింది" అన్నాడు తల్లితో ప్రభు.

"ఇంతదూరం వచ్చాంకదా మా పుట్టింటికి కూడా వెళ్ళి నాలుగు రోజులుండి వస్తాంరా! మరి నీ భోజనానికెలా?" అంది.

"నాలుగు రోజులు వస్తులైతే వుండలేనుగా....ఏదైనా చేసుకుని తింటాను" అన్నాడు.

ఇంతలో ఎవరో ఏడుస్తున్న ధ్వనీ, కేకలూ వినిపించాయి.

"ఇంత రాత్రివేళ ఈ గొడవేమిటి? చూసొద్దాం రా!" అని లేచింది ఆదిలక్ష్మి.

ప్రభు కూడా ఆమెతో వెళ్ళాడు.

ప్రభు తండ్రి వెంకటేశం తండ్రిని సమాధానపరుస్తున్నాడు.

"చూడు పాపం! ఆ ఇల్లాలు ఎలా ఏడుస్తోందో....ఇలా బంగారం కోసమో, డబ్బుకోసమో గొడవపడి ఆ అమ్మాయిని వదిలేసి పోతామంటే

ఎలా....ఆ పిల్ల చూడు....కాలి పారాణి ఆరకముందే కన్నీళ్ళు పెడుతోంది పాపం."

"బాగుందన్నయ్యా నువ్వు చెప్పేది! వాళ్ళు అరవైసవర్లు పెడతామని కాయితంమీద రాసారు....ఇప్పుడు నలభై పెట్టి, చెయ్యి తిప్పితే వూరుకోడానికి నేనేం వెధవాయిలా కనిపిస్తున్నానా....ఒరేయ్ వెంకటేశం పదరా....శోభనం కేన్సిల్" ఆయన పెద్దగా అరిచాడు.

వెంకటేశం లేచి తండ్రి వెనకాల నడిచాడు.

వెంకటలక్ష్మి తల్లిని కౌగలించుకొని ఏడవడం ప్రభు చూసాడు. శోభనం కేన్సిలయినందుకా....ఇలాంటి భర్త దొరికినందుకా?

వెంకటలక్ష్మి తండ్రి "బావగారూ....మొదటి పండక్కల్లా ఏర్పాటు చేస్తాను....శుభకార్యం ఆపకండి" అని కాళ్ళు పట్టుకునే స్థాయిలో బతిమాలుతున్నాడు.

ప్రభు వెంకటేశం భుజంమీద చెయ్యేసి "ఇటు రారా" అన్నాడు.

వెంకటేశం తల వంచుకుని వచ్చాడు.

ఓ చెట్టు దగ్గరకి తీసుకొచ్చి— "అరే—మీ అమ్మా, నాన్న రమ్మంటే లేచి వచ్చేయడమేనా? నీకంటూ స్వతంత్రభావాలులేవా?" అడిగాడు ప్రభు.

వెంకటేశం నవ్వి, "అలా బెట్టుగా వుండటమే పద్ధతిరా....లేకపోతే ఆడపెళ్ళి వారు అడిగినవాటిల్లో సగం ఎగ్గొడతారు" అన్నాడు.

ఇంతలో కాంప్రమైజ్ అయి వెంకటేశం తండ్రి "సరే....మరి అన్నమాట నిలబెట్టుకోవాలి మరి....ఒరేయ్ నీకు పదకొండింటి ముహూర్తానికి శోభనం....రెడీ అవ్వు" అని కేకేసాడు.

"చూసావా!" కళ్ళెగరేసి నవ్వాడు వెంకటేశం.

కొద్దిగా గొంతు తగ్గించి, "బీర్ దొరుకుతుందా?" అనడిగాడు.

ప్రభు తల తిప్పి దూరంగా కనిపిస్తున్న పెళ్ళి కూతురుకేసి చూసాడు.

ఏడిచేడిచి వున్న ఆ అమ్మాయిని "రామ్మా....తలంటుపోయాలి!" అని ముత్తయిదువులు తీసుకెళుతున్నారు. అవమానంతో తల వాల్చుకుని వెళుతోంది.



ప్రభు వెంకటేశం వెళుతుంటే చెయ్యిపట్టి ఆపి- "ఒరేయ్.... పెళ్ళిలో చెప్పిన వాగ్దానాలు ఇరవై నాలుగుగంటల్లో మంటకలిపి ఆ అమ్మాయిని ఏడిపించావు....అసలు ఆ అమ్మాయి పాయింట్ ఆఫ్ వ్యూలో నీ గురించి ఏమనుకుంటుందో ఒక్కసారి ఆలోచించు" అన్నాడు.

వెంకటేశం ఇబ్బందిగా చూసాడు.

ప్రభు నవ్వి "వద్దు....ఆలోచించకు! ఆలోచిస్తే ఈ రాత్రేకాదు- అసలు జన్మలో ఆ అమ్మాయిమీద చేయి వెయ్యలేవు" అన్నాడు.

వెంకటేశం తల వంచుకుని వెళ్ళిపోయాడు.

* * * *

"ఇటివ్వు బాబాయ్....నేను పట్టుకుంటాను" బాబాయ్ చేతిలోంచి ఎయిర్ బ్యాగ్ లాక్కుంటూ అన్నాడు ప్రభు.

"మళ్ళీ ఎప్పటికొస్తావో....ఇంకో రెండు రోజులుండి నానమ్మని కూడా చూసి వెళ్ళాల్సింది" అన్నాడు బాబాయ్.

ప్రభు సిగరెట్ నోట్లో పెట్టుకోగానే ఆయన జేబులోంచి అగ్గిపెట్టె తీసి పుల్ల గీసాడు.

"థాంక్స్ బాబాయ్....! నువ్వొక్కడివే నన్ను కాస్త అర్థం చేసుకుంటావు" అన్నాడు.

"ఇలా అడ్డగోలుగా వుంటే ఎలారా? కాస్త మన ఆచారాలూ, మర్యాదలూ నేర్చుకోవాలిమరి" అన్నాడాయన పెద్దపెద్ద అడుగులేస్తూ.

"ఏమిటి బాబాయ్ ఆచారాలూ? ఆడపెళ్ళివారిని ఏదో పాపం చేసిన వాళ్ళని ఏడిపించినట్లు ఏడిపించడం....వేలకి వేలు వృధాగా ఖర్చుచేయడం, ఆడ—మగ మధ్య సున్నితంగా జరగాల్సిన శృంగారాన్ని వీధిలో పెట్టి గొడవచేయడం....ఇదేనా మన సంప్రదాయం? ఇదే అయితే....ఐ హేట్ ఇట్....ఒక్కరికి కూడా ఆ పెళ్ళిమంత్రాలమీద కానీ, పెళ్ళి తంతుమీద కానీ నమ్మకం, గౌరవంలేవు. భగవంతుడంటే భయం తప్ప భక్తిలేదు.... ఎందుకొచ్చిన ఆచారాలు బాబాయ్....పైగా డబల్ స్టాండర్డ్స్....అంతా

ఆర్టిఫిషియాలిటీ, సహజంగా ఒక్కళ్ళూ బిహేవ్ చేయడంలేదు....ఇవేనా నేను నేర్చుకోవాల్సిన పద్ధతులూ!" హేళనగా అడిగాడు.

బాబాయ్ ఆలోచనగా చూసి తలపంకించాడు. "నువ్వు అంటుంటే నిజమే అనిపిస్తోందిరా....ఆ! బస్ వస్తోంది....ఎక్కు" అంటూ ప్రభు చెయ్యిపట్టి నొక్కాడు.

ఆ కళ్ళల్లో నిన్నటితరం పొరపాట్లకి నామోషీ కనిపించింది. ఈ తరం ఆలోచనలకి శభాష్ అనే మెచ్చుకోలు కనిపించింది.

"వస్తా బాబాయ్!" అని ప్రభు బస్సు ఎక్కాడు.

* * * *

బస్సులో కండక్టర్ టికెట్ ఇవ్వగానే తీసుకుని ఖాళీగా వున్న సీటు వెదుక్కుని కూర్చున్నాడు ప్రభు.

"మీరూ....మా వెంకటలక్ష్మి పెళ్ళికొచ్చారు కదూ!" పక్కసీటు అమ్మాయి పలకరించింది.

ప్రభు విచిత్రంగా ఆమెకేసి చూసాడు.

"నా పేరు హంసవాహిని. మాది హైదరాబాద్. ఒక టి. వి. ఛానెల్‌లో స్క్రిప్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగం చేస్తున్నాను....మిమ్మల్ని పెళ్ళిలో చూశాను....అమ్మాయిని పెళ్ళికొడుకు పేరు చెప్పమని బలవంతం చెయ్యబోయారు చూడండీ....అప్పుడు మీరు నాకు భలే నచ్చారు....అబ్బ! ఒకటే కుదుపులు కదండీ" బస్సు కుదుపుకి అతనిమీద పడి సర్దుకు కూర్చుని అంది.

"ఈ పల్లెటూళ్ళంటే నాకు భలే ఇష్టం అండి....అయినా నవలల్లో చదివినట్లూ, సినిమాల్లో చూసినట్లూ వుండవండీ బాబూ! గతుకుల రోడ్లూ, ఇరుకు సందులూ.... అవీనూ.... తేగలు తింటారా?" తను ఒలుచుకు తింటూనే ప్రభుని అడిగింది.

అతను వద్దన్నట్లు తల తిప్పుకున్నాడు.

"మా నాన్నగారికి నేను ఒక్కదాన్నీ రావడం అసలు ఇష్టంలేదు... నాకు మాత్రం ప్రయాణాలంటే చాలా ఇష్టం....ఇంకా టీవీ సీరియల్స్ చూడటం అంటే కూడా....అవునూ! నేను ఇందాకటినుండి నా గురించి



అన్ని విషయాలు చెప్పేస్తున్నాను. మీరు మీ పేరు కూడా చెప్పలేదేం?" అనడిగింది.

ప్రభు సీరియస్‌గా "నేను అడిగానా మీ గురించి?" అన్నాడు.

ఆమె దెబ్బతిన్నట్లు చూసింది.

అతను బ్యాగ్‌లోంచి 'అట్లాస్ ష్రగ్గ్‌డ్' తీసి చదువుతూ కూర్చున్నాడు.

ఆమె కోపంగా బ్యాగ్‌లోంచి రుక్మిణీ కళ్యాణం తీసి చదువుతూ కూర్చుంది.

కాసేపటికే ఆమె కనురెప్పలు బరువుగా మూతలు పడిపోయాయి.

* * * *

"టీ....కాఫీ....కావాలంటే దిగి తాగి రండి సార్! బస్సు పదినిమిషాలు ఆగుతుంది" అని డ్రైవర్ ఇంజన్ ఆఫ్‌చేసి దిగి వెళ్ళాడు.

ప్రభు లేచేసరికి, ఉలిక్కిపడి హంస కళ్ళు విప్పింది.

అందరూ దిగుతున్నారు. టైం చూసుకుని 'ఈ చలిలో టీ తాగితే బానే వుంటుంది' అనుకుని క్రిందకి దిగింది

ఆ ఉడిపీ హోటల్‌లాంటి దాంట్లో నిద్రమత్తులో జోగుతున్న చిన్న చిన్న పిల్లలు కాఫీలు అందిస్తూ, బల్లలు తుడుస్తూ కనిపించారు.

"ఒరేయ్....నాలుగు....టీ...." అనరిచి చెప్పేసరికే, నాలుగు టీ గ్లాసులూ ఒకేసారి పట్టుకుని పదేళ్ళ కుర్రాడు అరమోడ్పు కళ్ళతో నడుస్తూ వచ్చాడు.

టేబుల్‌మీద గ్లాసులు పెట్టబోతుండగా వాడి ఒళ్ళు తూలింది. రెండు గ్లాసులు పట్టుతప్పి కిందపడి పగిలిపోయాయి.

వాడి నిద్రమత్తంతా వదిలిపోయింది. భయంగా బిక్కచచ్చిపోయి ఓనర్ టేబుల్‌కేసి చూసాడు.

ఇంతలోనే అతను రౌద్రంగా "లం...." అని తిట్టుకుంటూ రావడం, వాడ్ని గూబ అదిరేటట్లు కొట్టడం జరిగిపోయాయి.

ఆ దెబ్బకి ఆ పసివాడు నేలకి అంటుకునిపోయి, హృదయవిదారకంగా ఏడ్చాడు. అయినా ఆగకుండా అతను కొడుతూనే వున్నాడు.

ప్రొప్రయిటర్ మళ్ళీ ఒంగి వాడ్ని లేవదీసి కొట్టబోతుండగా, అతన్ని బలంగా లాగి చెంప అదిరేటట్లు కొట్టాడు ప్రభు.

అందరూ తెల్లబోయి చూస్తున్నారు.

"నన్ను....నన్ను కొడ్తావా...." అంటూ ప్రొప్రయిటర్ అరుస్తున్నాడు.

"నువ్వొక చిన్నపిల్లవాడి పొరపాటు సహించలేకపోయావు....చైల్డ్ లేబర్ చేయిస్తూ వాళ్ళని ఇలా అర్థరాత్రి నిద్రలేకుండా హింసిస్తున్న నీ పెద్ద నేరాన్ని నేనెలా సహించగలను? దెబ్బ ఎంత నెప్పిగా వుంటుందో అర్థమైందా?" అడిగాడు ప్రభు.

"అ....అయినా నువ్వెవరు....నన్ను కొట్టడానికి" అని అతను అరవబోతుంటే, నలుగురూ లేచి ప్రభు వెనగ్గా నిలబడి– "అవునయ్యా.... బుద్ధిలేదు, ఇంత చిన్నపిల్లవాడ్ని కొట్టడానికి" అని తలోరకంగా మాట్లాడబోయారు.

"షటప్!" ప్రభు గట్టిగా అనేసరికి అందరూ నోళ్ళు మూసేశారు.

"ఈ పని నాకన్నా ముందు మీలో ఏ ఒక్కడు చేసినా సంతోషించేవాడిని....ఇలా గుంపులో గోవిందగా గొంతులు కలిపే బతుకులు మానండి. కళ్ళముందు అన్యాయం జరుగుతుంటే ఆపడానికి ప్రయత్నించండి.... నాకెందుకు అనుకోకండి...." అనేసి ప్రభు అందర్నీ ఛీత్కారంగా చూసి వెళ్ళిపోయాడు.

హంస ఆ షాక్‌లోంచి తేరుకున్నదానిలా అతన్ని ఫాలో అయింది.

అతను బస్సెక్కి వాక్‌మెన్ చెవుల్లో పెట్టుకుని వింటూ కనిపించాడు.

ఆ కళ్ళల్లో ఇందాక జరిగినదాని తాలూకు ప్రభావం కొంచెం కూడా లేదు. అంతులేని నిశ్చలత్వం కనిపించింది. ఋషులకి యోగసాధనలో కనిపించే నిశ్చలత్వం అది.

ఆమె అతని పక్కగా కూర్చుని హేండ్‌బ్యాగ్‌లోంచి చిన్న పుస్తకం తీసి అతని కళ్ళముందర పెట్టింది.

అతను కళ్ళు వాల్చి "ఏమిటి?" అన్నాడు.



"మీ ఆటోగ్రాఫ్ పెట్టండి" అంది.

అతను విస్మయంగా చూసాడు.

"ఎందుకు?" అడిగాడు.

"మంచిపనులు చేసేవాళ్ళ ఆటోగ్రాఫ్‌లు దాచుకుంటాను" చెప్పింది.

"సరే పెడ్తాను కానీ....మీరు దాన్ని లామినేట్ చేయించి మీ ఎదురుగుండా పెట్టుకుని పొద్దుట లేవగానే చూసుకోవాలి మరి" అన్నాడు.

ఆమెకి కోపం వచ్చింది "ఎందుకు చూస్తాను? మీరేమైనా దేవుడా?" అంది.

"మరి నేను ఎందుకు ఇవ్వాలి? ఏ పాత పెట్టెల్లోనో, గూళ్ళల్లోనో బూజులు పట్టడానికా? మనం వుండే ఇల్లు ఎప్పుడు కట్టుకున్నామో....ఇంట్లో కుటుంబసభ్యుల పుట్టినరోజులెప్పుడో కూడా మనకి గుర్తు వుండవు.... అంతెందుకు....మన ప్రాణమిత్రుల ఫోన్‌నెంబర్లు కూడా ఒక వారం రోజులపాటో, నెల రోజులపాటో చెయ్యకపోతే మరిచిపోతాం....అలాంటిది ఈ ఆటోగ్రాఫ్‌లెందుకు? వాటి పర్పస్ ఏమిటి? ఇలాంటి ఫూలిష్ థ్రిల్స్ ఇచ్చే ఆనందాలనుండి ఎంత త్వరగా బయటపడితే అంత బాగుపడతారు" అన్నాడు.

ఆమె ముఖంలో కత్తివేటుకి నెత్తురుచుక్క లేదు. అలాగే స్థాణువులా చూస్తుండిపోయింది.

అతను మాత్రం మిగిలిన జర్నీలో హాయిగా నిద్రపోయాడు.

ఆమె అతని మనస్తత్వం ఏమై వుంటుందా అని ఆలోచిస్తూ వుండిపోయింది. 'అట్లాస్ ష్రగ్గ్‌డ్' ఐయన్‌రాండ్ నవల అతని చేతిలోంచి జారి క్రిందపడితే తీసి పేరు చదివి అతని ఒళ్ళో పెట్టేసింది. ఆమె ఒళ్ళో రుక్మిణీ కళ్యాణం అలాగే వుంది.

* * * *

ప్రభు ఆఫీస్‌లోకి అడుగుపెట్టేసరికి స్టాఫ్ అంతా ఏదో తీవ్రమైన చర్చలో వున్నారు.

అతను తన సీటు దగ్గరకెళ్ళి సిస్టం ముందు కూర్చుని ఫైల్సు చూసుకుంటున్నాడు.

"ఆ మాయ మరీ బరితెగించిపోతోంది సార్....నిన్న రాత్రి ఎవరితోనో కారులో కనిపించింది. అసలు స్పృహలో వుంటేకదా....మనిషి తూలిపోతోంది" అన్నాడు దామోదర్.

"ఛీ....ఛీ....మాయలాంటివాళ్ళు పనిచేసే ఆఫీసులో పనిమానెయ్యమని మా ఆయన తిడుతున్నాడు" అంది సుగుణ.

"అసలు ఆడపిల్లకి కేరెక్టరే గోల్డ్" అన్నాడు చారి.

"ఏం మగాళ్ళకి కాదా?" మేనేజర్ అడిగాడు. "నేనూ ముగ్గురు ఆడపిల్లల తండ్రిని....ఎలా పెంచాను....నిప్పుల్లా పెంచాను....అందరూ తలలూపారు.

"ప్రభూ....నువ్వేం మాట్లాడవేం? మాయ తిరుగుళ్ళ గురించి మాకన్నా నీకే బాగా తెలుసుగా!" అన్నాడు చారి.

"ఆఫీస్ అవర్స్ అయిపోయాక తన పర్సనల్ విషయాల గురించి మాట్లాడే హక్కు మనకులేదు" అన్నాడు ప్రభు.

"ఎంతైనా క్లోజ్‌ఫ్రెండ్ కదా...." అని సుగుణ దీర్ఘం తీసింది.

"ఎంత క్లోజేవిటో యే?" దామోదర్ అడిగాడు.

ప్రభు మాట్లాడలేదు, పనిచేస్తూ వుండిపోయాడు.

"ఈరోజు రాగానే మాయకి మీరు క్లాస్ తీసుకోవాలి."

"అసలు పర్మిషన్స్ గ్రాంట్ చెయ్యకూడదు...."

"అది చీటికీ మాటికీ సిగ్గులేకుండా అబార్షనంటుంది....అదే మనం నిజంగా ఒంట్లో బాగులేకపోయినా అడగడానికి సిగ్గుపడతాం!" ఇలా అంతా తలో మాటా మాట్లాడారు.

"హలో....గుడ్‌మార్నింగ్ ఎవ్రీబడీ?" మాయ తన బాబ్డ్ హెయిర్‌ని ఎగరేసుకుంటూ లోపలికి వచ్చింది. ఆమె టైట్ జీన్స్‌వంకా, స్లీవ్‌లెస్ టాప్స్‌వంకా చూసి కళ్ళు తిప్పుకోలేకపోయారు మగాళ్ళు.

ఆడాళ్ళు మూతులు తిప్పి వెళ్ళి సీట్లలో కూర్చున్నారు.

మాయ మేనేజర్ దగ్గరకి వెళ్ళింది.

"సార్....ఈరోజు మధ్యాహ్నం....నేను కాస్త బయటికెళ్ళాలి....లంచ్‌లో వెళ్ళిపోతాను" అంది.



మేనేజర్ గాభరాగా అందరివంకా చూశాడు.

అందరూ ఆయన ఆమెని తిట్టడంకోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

"ఉహూ! కుదరదు...." ఆయన బింకంగా అన్నాడు.

"సా....ర్!" ఆమె ఆయన చేతిమీద చెయ్యేసి "ప్లీజ్ సార్!" అంది.

మేనేజర్ మొహం అంతా చెమట్లు పోసాయి.

ఆమెనుండి ఇంటిమేట్ స్ప్రే పరిమళం గుప్పున కొట్టింది.

"సర్లే....పో...." అన్నాడు. అందరూ ఆయన్ని తినేసేట్లు చూస్తున్నారు. ఆయన ఎవరివంకా చూడకుండా తన సీట్లో కూలబడ్డాడు.

మాయ ప్రభు టేబుల్ దగ్గరికి వచ్చింది. "ఏమిటి విశేషాలు?" అంది.

"ఇందాకా! నువ్వు లేనప్పుడు ఇక్కడ కేరెక్టర్ గురించి చర్చ జరిగింది" అన్నాడు నవ్వుతూ.

మాయ పెద్దగా నవ్వింది. "కేరెక్టర్....అంటే?" అంది.

"ఎప్పుడు ఎవరు ప్రశ్నించినా జవాబు చెప్పగలిగే స్థితిలో నిర్భయంగా బతకడం....నా దృష్టిలో" అన్నాడు.

ఆమె సీరియస్‌గా చూసి "పెళ్ళి బాగా జరిగిందా?" అంది.

"బాగా అంటే....పోట్లాటలూ, అలకలూ, గొడవలూనా?" అడిగాడు.

"నీకు ఈ చాదస్తాలంటే చిరాకుకదా-మరి రేపు నీ పెళ్ళిలో ఎలా భరిస్తావు?" అంది.

"పెళ్ళా! ఆ విషయం గురించి మాట్లాడకు. నాకు చిరాకు...." అన్నాడు.

"కేంటీన్‌కెళ్ళి టీ తాగుదామా?" అడిగింది.

"ఆఫీస్ టైంలో పని చెయ్యడం అలవాటు చేసుకో.... ఎవరో మనలో తప్పులు పడతారని కాదు. జీతం తీసుకుంటున్నప్పుడు సిన్సియర్‌గా వుండాలి" అన్నాడు.

మాయ బుద్ధిగా తన సీట్లో కూర్చుంది.

•  •  •  •

"రెండు గోల్డ్‌ఫ్లాక్ ఇవ్వు."

జనం అందరూ నోళ్ళు తెరిచి ఆశ్చర్యంగా చూసారు ఆ మాట అన్న మాయని.

కొట్టువాడిచ్చిన సిగరెట్లూ, చిల్లరా తీసుకుని ప్రభు దగ్గరకొచ్చింది. ఇద్దరూ కేంటీన్‌కొచ్చి కూర్చున్నారు.

"పెళ్ళి తంతుమీద అక్కడెవరికీ గౌరవంలేదు. అమ్మాయి, అబ్బాయి ఒకరిని ఒకరు అర్థంచేసుకుని కలిసి బ్రతుకుతారని గ్యారంటీ లేదు. ఎందుకింత శ్రమా? ఖర్చూ?" అన్నాడు.

"మరి ఎలా చేసుకుంటే గ్యారంటీ వుంటుందంటావ్....?" అడిగింది.

"బాగా తెలిసిన వాళ్ళయితే కాస్త రిస్క్ తక్కువ. అయినా రూమ్‌మేట్‌తోనే ఎక్కువరోజులు వుంటే అభిప్రాయభేదాలొస్తాయి. అలాంటిది అపోజిట్ జెండర్‌తో రావా?" అన్నాడు.

"పోనీ కొన్నాళ్ళు ఎవరినయినా స్టడీచేసి అప్పుడు చేసుకో" సలహా ఇచ్చింది.

"కొన్నేళ్ళపాటు రోజుకి ఓ గంటపాటు కలుసుకున్నా- ఎవరూ ఎవరికీ పరిపూర్ణంగా అర్థంగారు. ఆ గంటసేపూ తమ పాజిటివ్ సైడేకానీ నెగెటివ్‌సైడ్ చూపించుకోరు" అన్నాడు.

"అయితే ఒకే ఇంట్లో కలిసి వుండడం ఒకటే మార్గం!" అంది.

"అందుకు కూడా అవతల వాళ్ళమీద ఇంట్రెస్ట్ వుండాలి. అయినా ఇండియాలో ఏ అమ్మాయి మాత్రం ఒప్పుకుంటుంది? వాళ్ళకి ముక్కు మొహం తెలీనివాళ్ళతో తాళి కట్టించుకునే రిస్కే ఇష్టం. పదక సంవత్సరం తిరక్కుండా విడాకులు తీసుకునేవాళ్ళు కోకొల్లలు!" అన్నాడు.

మాయ సిగరెట్ పొగ వదిలి- "నాకు నీతో కలిసివుండడం ఇంట్రెస్టే" అంది.



ప్రభు ఆమె నోట్లోంచి సిగరెట్ తీసి తన నోట్లో పెట్టుకుని పీల్చి, "నాకు నీతో సిగరెట్ తాగటం మాత్రమే ఇంట్రెస్ట్!" అన్నాడు.

అతను లేస్తుంటే "ఐ లవ్ యూ!" అంది.

"ఆ మాట అనకు. నాకు నవ్వొస్తుంది. లవ్‌ట....లవ్! ప్రతి వాళ్ళకీ ఆ పదం వాడడం పెద్ద ఫ్యాషన్ అయిపోయింది. కొన్నాళ్ళు బ్యాన్‌చేస్తే దేశం బాగుపడుతుంది" విసుగ్గా అంటూ లేచివెళ్ళాడు.

మాయ నవ్వుకుంది "స్టుపిడ్ మెన్" అంటూ.

•  •  •  •

"ప్రేమ అనేది రెండక్షరాల కలయిక మాత్రమే కాదు.... రెండు మనసుల సంగమం....రెండు జీవితాల సంయోగం!" హంసవాహిని తాదాత్మ్యతగా చెపుతోంది.

"ప్రేమ అనే అద్భుత ప్రక్రియే ఈ సృష్టికి మూలం. అదే ఈ సమస్త జగత్తునీ నడిపిస్తోంది"

ఎదురుగా కూర్చున్న స్క్రిప్ట్ తెచ్చిన నిర్మాత ఇబ్బందిగా చూసాడు.

"నిజమేనమ్మా! ఈ కథలో అమ్మాయీ, అబ్బాయీ ప్రేమించుకోవడం కూడా వుందిగా" అన్నాడు.

"ఉంది. కానీ ఆ తర్వాత ఏం వుంది? అమ్మాయి పెళ్ళయిన మరుక్షణం నుండీ అత్తగారిని ఎలా అణచాలో, దెబ్బతియ్యాలో ప్లాన్‌లు వెయ్యడంలోపడి, తన ప్రేమనీ, భర్తనీ, సంసారాన్నే సర్వస్వం మరిచిపోయింది. అలాగే అత్తగారూ పసుపు బట్టలతో కోడలు గడపలోకొచ్చింది మొదలు పాడెక్కించి ఎలా పడుకోబెట్టాలా అనే ఆలోచనలతోనే సతమతమౌతోంది."

ఆమె చెపుతుంటే ఆయన నవ్వి "నువ్వు పెద్దగా టీవీ చూడవని పిస్తోందమ్మా అసలు ఇద్దరు ఆడవాళ్ళు బిజినెస్సయినా, ఇల్లయినా ఎంత నరకప్రాయం చేస్తారో, వాళ్ళవల్ల చుట్టూ వున్నవాళ్ళకి ఎంతెంత నష్టాలు కలిగించవచ్చో పట్టుగా చూపిస్తేనే అది మెగా హిట్ సీరియల్ అవుతుంది.

అత్తా కోడలూ ఇలా పోటీలు పడుతుంటే, కొడుకు మనశ్శాంతిలేక ఇంకో సెటప్ పెట్టుకుంటాడన్నమాట! ఇది కోడలమీద దెబ్బతియ్యడానికి మంచి అదునని అత్త ఆ సెటప్‌ని ఇంటికి తీసుకొస్తుంది."

"అయ్యయ్యో! ఏ ఆడదయినా అలా ఆలోచించవచ్చా?"

"ఆ! ఆడదే ఆడదానికి శత్రువు అనడానికీ, అని ప్రూవ్ చెయ్యడానికి మన కథ పనికివస్తుంది. అత్తని ఎదురుదెబ్బ తియ్యడానికి కోడలు ఎప్పుడో ఆల్‌రెడీ ఇరవై సంవత్సరాలక్రితమే మామగారు రహస్యంగా తాళికట్టిన చిన్న భార్యనీ, పిల్లల్నీ రంగంలోకి దింపుతుంది."

"అప్పుడైనా.... ఈ ఇద్దరూ కలిసి శత్రువుల్ని ఎదిరిస్తారా?"

"లేదు! అత్తగారి మొదటి మొగుడూ, కోడలి రెండో ప్రియుడూ రంగంలోకొస్తారు."

"ఛీ....ఛీ....వీళ్ళకి కూడానా?"

"అవును! ఫ్యామిలీ స్టోరీ అయినాసరే నాలుగు కిడ్నాపులూ, ఆరు మర్డర్లూ, అధమం రెండురేపులూ వుండాలి. లాస్ట్‌కి అత్తగారి ముసలితండ్రే ఈ రేపులన్నీ చేస్తున్న విలన్ అన్నది ట్విస్ట్....! ఇలా ధారావాహికంగా ప్రమ్ముగు కన్నీళ్ళు, బస్తాడు భారమైన డైలాగ్సుతో ఓ పదేళ్ళయినా, అంటే సీరియల్ మొదలైనప్పుడు పుట్టిన పాప- పుష్పవతి అయ్యేంత కాలమో, పుష్పవతి అయిన పిల్ల పిల్లల తల్లి అయ్యేంత కాలమో సాగిపోవాలి. ఒక డికేడ్...."

"అవండి....లవ్, ప్రేమ....ఆప్యాయత, అన్యోన్యత....ఇవే ఈ కాలం ప్రతి ఇంట్లో కొరవడుతున్నాయి. ఒక కుటుంబం మధ్య వుండాల్సిన అనురాగం చూపించండి. ఓ అమ్మాయి, అబ్బాయి ప్రేమించుకోడం, పెళ్ళి చేసుకోడం, కలిసి కష్టాలొస్తే తట్టుకుని పోరాడటం, సమాజంలోని అన్యాయాల్ని ఎదిరించడం చూపించండి. అంతేగానీ తల్లి కొడుకుని చంపబోవడం, మావ కోడల్ని రేప్ చెయ్యబోడం, కొడుకు తండ్రిని కిడ్నాప్ చేయించడం....ఇవా మన మధ్యతరగతి డ్రాయింగ్ రూమ్స్‌లోకి తీసుకెళ్ళి నేర్పిస్తున్న విద్యలూ? మధ్యాహ్నాలు పనీపాటలు మానిపించి ఇల్లాళ్ళకి ప్రబోధిస్తున్న పాఠాలూ! ఇప్పటికే ప్రపంచంలో వున్న పనికిరాని చెత్త,



సైకోమేనియాక్ కథలూ, దుర్భరమైన వ్యసనాలూ....అన్ని ఛానెళ్ళలో శక్తివంచన లేకుండా అహోరాత్రులూ ప్రజలమీద రుద్దుతూనే వున్నాం....పిల్లలు బడి మానేసి ఒంటరిగా ఇంట్లో వుంటే, ఈ ఛానెళ్ళలో వచ్చే చెత్తంతా ఎక్కడ చూస్తారోనని హడిలి చస్తున్నాం! ఇంకా....కొత్త సంప్రదాయం....చట్టుబండలూ ఏడిసిన మనదేశపు ఛానెళ్ళలో కూడా ఇవన్నీ చూపించాలా? అక్కర్లేదు....ఇలాంటి కథలు నేను రికమండ్ చెయ్యను. ఐ రిజెక్ట్ దిస్ స్క్రిప్ట్. వెళ్ళిరండి."

ఆమె ఆవేశంగా పెన్ తీసుకుని వ్రాయబోయింది.

"మీరు ఎం.డీ.గారు రికమెండ్ చేసినా వినరా?" అతను మెత్తగా అడిగాడు.

"వినను! ఉద్యోగం మానేస్తాను" అంది.

"మీకీ ఉద్యోగం అంటే లెక్కలేదా మేడం?" రిమ్‌లెస్ కళ్ళద్దాలు పైకి తోసుకుంటూ అడిగాడు.

హంసకి వెచ్చాలకొట్లో పెరిగిన బాకీ, అద్దె పెంచనున్న ఇంటి ఓనరూ, తండ్రి విరిగిన కళ్ళజోడూ, డబ్బుకోసం వేధించే బావ...కళ్ళల్లో మెదిలాడు.

"లెక్కే....కానీ నా ఉద్యోగంకన్నా సమాజం ముఖ్యం."

ఆయనేం మాట్లాడలేకపోయాడు. ముఖంలో గిల్టీఫీలింగ్‌ని దాచుకోడానికి మొహం తుడుచుకున్నాడు.

"మీరే ఆలోచించండి....పెద్దవారు! మానవత్వాన్ని అంగళ్ళలో పెట్టి కన్‌స్యూమరిజమ్ ద్వారా ప్రజల్ని ఎక్స్‌ప్లాయిట్ చేసి డబ్బు సంపాదించడం అవసరమా? మీ అమ్మాయికి పెళ్ళిచేసి, నిశ్చింతగా అత్తవారింటికి పంపగలుగుతున్నారా? కొత్త కోడలు వస్తుంటే మీ ఆవిడ ఆనందంగా ఆహ్వానించగలుగుతోందా?"

ఆయన లేచి నిలబడ్డాడు.

"నాకు తెలుసు నా మాట చెల్లదని! పైనుండి ఇది అప్రూవ్ చేయమనే ఆదేశాలు వస్తాయనీ...కానీ మీలాంటి ఏ ఒక్కరినైనా ఆలోచించేట్లుగా చెయ్యాలనేదే నా సంకల్పం" హంస బాధగా అంది.

"నీ వయసెంతమ్మా?" అడిగాడాయన.

"ఇరవై ఒకటి"

"ఇంకో ఇరవై ఏళ్ళ తర్వాత కూడా సమాజం గురించి నువ్వింతే నిజాయితీగా వుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానమ్మా....వస్తా" ఆయన స్క్రిప్టు తీసుకుని లేచి వెళ్ళిపోయాడు.

'ఇటువంటి కథలు వ్రాయడానికి కష్టపడక్కర్లేదు. నిజంగా కష్టపడి వ్రాసే కథలు జనానికి అక్కర్లేదు' అనుకుంది హంస.

• • • •

బస్‌స్టాప్‌లో అప్పటిదాకా ఆగివున్న బస్ కదిలింది.

బస్ కదలగానే "రుకో....రుకో...." అంటూ పరిగెత్తుకొచ్చిన ఒకడు, అది ఆగకుండా వెళ్ళిపోవడంతో కోపంగా కిందనున్న రాయి తీసి బస్‌మీదికి గురిచూసి విసిరాడు.

అద్దం ఫెళ్ళున బద్దలైంది.

విసిరిన వాడి కళ్ళల్లో పైశాచికత్వం మెరుస్తుండగా, ఆనందంగా నోరు తెరిచి నవ్వాడు.

నవ్వుతున్న అతని మూతి పగిలేటట్లుగా ఎక్కడినుండో ఓ రాయి వచ్చి తగిలింది.

సన్నగా కారుతున్న రక్తాన్ని తుడుచుకుంటూ "ఎవ్రడా అది....?" అంటూ అరిచాడు.

"నేనే!" ప్రభు ఎదురుగా వచ్చాడు.

"ఎందుకు కొట్టావురా?" అంటూ వచ్చి ప్రభు మీద పడబోయాడు.

ప్రభు అతన్ని ఆపి "నువ్వు బస్‌నెందుకు కొట్టావో అందుకే...." అన్నాడు.

అతను కోపంగా "నేను ఆపుతున్నా ఆపకుండా పోతోంది బస్. అందుకే కొట్టాను" అన్నాడు.

"నేనూ నిన్ను పిలిచినా వినకుండా వచ్చావు. అందుకే కొట్టాను" చిన్నగా నవ్వి అన్నాడు ప్రభు.

"ఏం....తమాషా అవుతోందా?" ప్రభుతో కుస్తీ పట్టడానికి రెడీ



అవుతూ అన్నాడు.

ప్రభు అతన్ని బలంగా పట్టుకుని కళ్ళల్లోకి చూస్తూ చెప్పాడు— "నేను నిన్ను కొట్టడం తప్పయితే.... నువ్వూ బస్సుని కొట్టడం తప్పే— అది నీ సొత్తుకాదు, మా అందరిదీ, ప్రజలది. ఒక బస్సు గమ్యంలేకుండా చేరితే ఒకడి ఇంటర్వ్యూ టైం దాటిపోయి ఉద్యోగం పోవచ్చు. ఇంకొక అతను ఆస్పత్రికి లేటయి ప్రాణగండం రావచ్చు. ఇంకా ఏదైనా కావచ్చు. కాబట్టి చేతిలో రాయి వుందిగా అని విసిరేముందు....ఆ రాయి నీకూ తగల చ్చని ఆలోచించు. కావాలంటే ఇప్పుడు కొట్లాడుకుందాం" అని వదిలి పెట్టాడు.

ప్రభుని కోపంగా చూస్తూ "ఇవన్నీ చెప్పడానికి నువ్వేమైనా గాంధీ మహాత్ముడివా?" అంటూ మీదికొస్తున్న అతని చెయ్యి మెలితిప్పి "భగత్ సింగ్‌ని...." అన్నాడు ప్రభు.

గట్టిగా క్లాప్స్ వినిపించాయి.

తలతిప్పి చూస్తే భుజానికి బ్యాగ్ వేసుకొని చప్పట్లు కొడుతున్న హంస కనిపించింది.

ఆమెని ఫాలో అయి చాలామంది చప్పట్లు కొట్టారు.

అతను చిన్నగా నవ్వుతూ "సారీ! ఇంకెప్పుడూ అలా చెయ్యను" అని చేతిలో వున్న రౌడీని విడిచిపెట్టాడు.

అందరూ వెళ్ళిపోతున్న వాడివి తలోమాటా అన్నారు.

హంస ప్రభు దగ్గరికి వచ్చింది. నవ్వుతూ "ఆటోగ్రాఫ్ పెట్టరు కదూ?" అంది చిలిపిగా.

"పటం కట్టించి ప్రతిరోజూ పూజ చేస్తారా మరి?" సీరియస్‌గా అడిగాడు.

ఆమె నవ్వింది.

"ఆటోగ్రాఫ్ కాదు మీ ఫోటోగ్రాఫే ఫ్రేం కట్టించి పెట్టుకోవాల నుంది" అంది.

అతను మాట్లాడలేదు. ఆగివున్న బైక్ దగ్గరకెళ్ళి స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

"ఛ! ఈసారైనా పేరడగాల్సింది" అనుకుంది.

మోటార్‌సైకిల్ మీదెల్తూ ఆరోజు లొడలొడా బస్సులో బోలెడు కబుర్లు చెప్పినప్పుడు ఆ అమ్మాయి పేరు కూడా చెప్పినట్లే గుర్తు....కానీ శ్రద్ధ పెట్టలేదు. ఏదో విచిత్రమైన పేరు! రెండు పేర్ల కలయిక....ఏదైతే నాకేమిటిలే? అని తల విదిలించేశాడు ప్రభు.

* * * *

ఆ రాత్రి హంస కలలోకి ప్రభు వచ్చాడు.

'ఫోటోలోకి రమ్మన్నాను....కలలోకి కాదు!' ఆమె ఆనందంగా అంది.

'నువ్వు పిలిచావని రాలేదు....అక్కర్లేదంటే పోడానికి. ఇప్పుడు మనిద్దరం వున్నది ఎక్కడో నిద్రలేచి చూడు' అన్నాడు.

ఆమె అదిరిపడి లేచి చూసింది.

ఆమె బెడ్‌లో వుంది. చప్పే పిగ్గేసింది. "నీకు రొమాంటిక్‌గా మాట్లాడటం కూడా వచ్చా?" ముద్దుగా అనుకుంది.

పక్కనే వున్న బ్యాగ్ అందుకుని చీకట్లో తడిమి ఆటోగ్రాఫ్ బుక్ బయటకి తీసింది. స్విచ్‌ని వేళ్ళతో తడిమి నొక్కి, ఓ పేజీ తీసి చూసింది. అది మడిచిపెట్టబడి వుంది.

"ఎలాగయినా నీ సంతకం ఇక్కడ చేయిస్తాగా?" పట్టుదలగా అనుకుని దాన్ని సున్నితంగా పెదవులకి అన్చుకుని మళ్ళీ బోలెడంత సిగ్గుపడి పోయింది.

"మనసులోని సున్నితమైన మధుర భావనలు ఇలా 'ప్చ్!' అనే అక్షరంగా బయటపడవచ్చని" మొదటిగా కనిపెట్టిన వాళ్ళెవరో అతనికి, లేదా ఆమెకీ 'హేట్సాఫ్' అనుకుంది.

ప్రతి రాత్రి మర్నాడు తెల్లవారుతుందని తెలిసినా, తెల్లవారగానే ఆడవాళ్ళు ఎందుకంత హడావిడి పడ్తారో ప్రభుకి అర్థంకాదు.

వంటింట్లో పెద్ద సంగ్రామమే జరుగుతున్నట్లుగా శబ్దాలు వినిపిస్తున్నాయి.

"వింటున్నారా....ఇందాకటి నుండీ మీకే చెపుతున్నాను" అంటూ



తల్లి మధ్య మధ్యలో తండ్రిని కేకలేస్తుంటుంది.

ఆయన రేడియోలో సంస్కృత వార్తలు వింటూ మహదానందం అనుభవిస్తుంటాడు.

"సంతతి వార్తాహాం....ఇతి శ్రూయంతాం...." లాంటి మాటలూ, నాయకుల పేర్లూ ఆయనకి అర్థం అవుతాయి. కానీ నాలాంటి వాళ్ళు కూడా వినడం మానేస్తే సంస్కృత వార్తలు ఆపేస్తారేమోనని నా భయం! అంటూంటాడు.

"నేను ఇందాకటినుండీ ఏం చెప్పానో ఒకసారి చెప్పండి చూద్దాం...." రేడియో టక్కున ఆఫ్‌చేసి తొమ్మిదో ఎక్కం చెప్పమనే టీచర్లా తల్లి అప్పుడప్పుడూ టెస్ట్ చేస్తుంటుంది.

ఆయన గడగడా తనకి అర్థం అయిన వార్తలు వల్లించడం, ఆవిడ నుదురు కొట్టుకుని "అంతా నా ఖర్మ...." అనడం పరిపాటే.

ప్రభు ఆరోజు అక్కడే కూర్చుని పేపర్ చూస్తున్నాడు.

తల్లి సణుగుతూ వచ్చి కాఫీ కప్పు ప్రభు ముందు పెట్టి "నీకు తెలుసా? పైవాటా అద్దెకిచ్చా....ఈరోజు దిగుతున్నారు" అంది.

అతను అలాగా అన్నట్లు కూడా చూడలేదు. "ఊ" అన్నాడు కాఫీ తాగుతూ.

ఆవిడ ఇంకా ఏదో చెప్పాలన్నట్లుగా అక్కడే నిలబడింది. అప్పుడు చూశాడు తల్లివైపు చెప్పమన్నట్లు.

ఆవిడ వెంటనే "మీ బామ్మ మన దగ్గరికి వస్తానని ఉత్తరం రాయించింది" అంది.

"ఆహా!" అని ప్రభు పేపర్ చదువుకుంటుండగా మళ్ళీ "మనిషి మనిషికీ ఈ నగరవాసంలో బరువే కదా....అందుకే మీ నాన్న పైవాటా అద్దెకిచ్చారు" అంది.

ప్రభు ఏం మాట్లాడలేదు. వార్తలు చదువుతున్నాడు.

తల్లి అతని ఎదురుగా కూర్చుని "మీ బామ్మకి పల్లెటూళ్ళో అచారాలూ, చాదస్తాలూ బాగా అలవాటు. అక్కడ హాయిగా వుంటుంది. ఇక్కడికి ఆవిడొచ్చి నన్నూ ఆ పల్లెటూరి అలవాట్లు పాటించమని నసపెడితే నావల్ల

కాదురా. నేను భరించలేను" అంది.

ప్రభు పేపర్ పడేసి స్నానానికి వెళ్ళడానికి లేచాడు.

ఆవిడ కోపంగా "నీకే చెప్తున్నది....ఏదీ పట్టించుకోవేంరా మీ నాన్నలాగే నువ్వూనూ!" అంది.

ప్రభు ఆగి– "అయితే ఓపని చెయ్యి. బామ్మ రావడం నీకిష్టం లేదని బాబాయ్‌కి ఉత్తరం రాసెయ్యి" అన్నాడు.

ఆవిడ నోరు నొక్కుకుని- "అయ్యయ్యో....మీపిన్ని ఈ విషయం బంధువుల్లో ప్రచారం చేసెయ్యదూ....మీ నాన్న అసలే పెద్దకొడుకు కూడానూ! అలా చేస్తే ఇంకేమైనా వుందా? మేమే ఎన్నాళ్ళు చూడాలని పోట్లాడరూ?" అంది.

ప్రభు ఆలోచించి "అయితే ఇంకో పని చెయ్యండి" అన్నాడు.

"ఏమిట్రా?" ఆవిడ ఆశగా అడిగింది.

"బామ్మని హోమ్‌ఫర్ ది ఏజ్‌డ్‌లో చేర్పించండి" అన్నాడు.

ఆవిడ వెంటనే వత్తి వెలిగించిన తారాజువ్వలా లేస్తూ "అయ్యో అయ్యో....నువ్విచ్చే సలహా ఇదా? మమ్మల్ని నలుగురిలో తలెత్తుకుని బతకనివ్వవు ఏమిట్రా? ఏవండీ....వింటున్నారా?" అంటూ తండ్రి దగ్గరికి వెళ్ళి "మీ సుపుత్రుడు మీ అమ్మని హోమ్ ఫర్ ది ఏజ్‌డ్‌లో చేర్చమంటు న్నాడు. దాన్నిబట్టి మీకేం అర్థమైందీ?" అంది.

ఆయన రేడియోలోంచి బయటకొచ్చి "ఆ! అంత మాటన్నాడా?" అంటూ ప్రభు దగ్గరకు స్పీడుగా వచ్చి "ఏమిట్రానీ ఉద్దేశ్యం?" అన్నాడు.

"ఇంకా అర్థంకాలేదా....? రేపు మన గతీ అంతే. వృద్ధాశ్రమంలో చేర్పిస్తానూ అని ఇన్‌డైరెక్ట్‌గా చెపుతున్నాడండీ" అంది కోపంగా తల్లి.

"అలాగా! అక్కర్లేదు నాయనా....ఆ చేర్పించే బాధ్యత కూడా నీకు అక్కర్లేదు....మేమే వెళ్ళి చేరుతాం. అదే ఆడపిల్లని కనుంటే నువ్వు ఈ మాట అనేది కాదు...." భార్యని తప్పుపడుతూ అరిచాడు.

"ముందు మీ అమ్మ విషయం ఆలోచించండి" అంది ఆవిడ.

"తీసుకొస్తాను....వాడిలా హోమ్‌లోచేర్పిస్తాననుకున్నావా....ఇంకా ఆవిడ పెద్దకొడుకు బతికే వున్నాడు" ఆయన అరిచాడు.



ప్రభు తల్లివైపు చూసి "అందుకే నేను సలహాలివ్వను" అనేసి వెళ్ళిపోయాడు.

• • • •

ఇంకా పూర్తిగా చీకటి విచ్చి వెలుతురు పరుచుకోనేలేదు. "కౌసల్యా సుప్రజా రామా....పూర్వా సంధ్యా....ప్రవర్తతే...." అంటూ సుప్రభాతం తలుపు సందులగుండా దూరొచ్చి మరీ ప్రభు చెవుల్ని ఇబ్బంది పెట్టింది.

కాసేపు దాన్ని తలగడ అడ్డుగా పెట్టి చెవుల్లోకి దూరకుండా కాపాడు కుందామని ప్రయత్నించాడు.

నీ పప్పులేం ఉడకవు అన్నట్లు ఇంకా గట్టిగా వినిపించసాగింది.

ఇంక తప్పదన్నట్లు లేచి బద్ధకంగా ఆవలిస్తూ గది బయట కొచ్చాడు.

వాకిలి తలుపు కూడా తెరిచే వుండడంతో తల్లి కోసం వీధిలో కెళ్ళాడు కాలు పెడుతూనే భయంగా చూసి గబాల్న కాలుని వెనక్కి లాగేసుకున్నాడు.

రాత్రంతా కూర్చుని ఎవరో కలంకారీ పనివాడు నల్లని తివాచీమీద తెల్లని పూలు కుట్టినట్లు వాకిలినిండా కాలుమోపే సందులేనన్ని ముగ్గు లున్నాయి.

తల్లికి రెండు ముగ్గు కర్రలు హడావుడిగా గియ్యటానికి తప్ప ఓపికుండదని అతనికి తెలుసు.

తలతిప్పి చూస్తే మేడమెట్లు మీదుగా పైకి వెళుతున్న ఒక స్త్రీ వెనకభాగం, తలపిడపా మాత్రం కనిపించాయి.

"ఏమిట్రా చూస్తున్నావ్?" అన్న తల్లి గొంతు వినిపించి వెనక్కి తిరిగి "ఏమిటీ ముగ్గులూ? సంక్రాంతి పండగకూడా కాదే?" అన్నాడు.

ఆవిడ మురిపెంగా "న్యూటినెంట్స్" అంది.

"న్యూసెన్స్!" విసుగ్గా అన్నాడు.

ఆవిడ ముగ్గులవంక చూస్తూ "ఆ అమ్మాయి ముగ్గుల నోము పట్టింది. మాట్లాడకుండా నలభై రోజులు ముగ్గులు పెట్టాలి పొద్దుటే!" అంది.

"పెడ్తే?" ఆశ్చర్యంగా అడిగాడు.

"మంచి మొగుడొస్తాడుట!" అంది.

ప్రభుకి పిచ్చి నవ్వొచ్చింది. అయినా అపుకుని "ఆ అమ్మాయి వయసెంత?" అడిగాడు.

"ఇరవై వుంటాయి. ఏం?"

"యాభై ఏళ్ళు ఖచ్చితంగా వుంటాయనుకున్నానే" అన్నాడు.

"పోరా....నీకన్నీ ఎగతాళే" ఆవిడ మందలింపుగా అని లోపలి కెళుతుంటే—

ప్రభు "మంచి గర్ల్‌ఫ్రెండ్ దొరికే నోము ఏదైనా వుంటే చెప్పమవా....ప్లీజ్!" అన్నాడు.

ఆవిడ భయంగా చెంపలు వేసుకుని వెళ్ళిపోయింది.

ప్రభు ముగ్గువంక చూస్తూ— "ఈ మూర్ఖత్వంనుండి వీళ్ళని ఎవరు కాపాడతారూ? ముగ్గులకీ, మొగుడికీ ఏమిటి కనెక్షన్?" అనుకున్నాడు.

• • • •

ఆ రాత్రి లీలగా భజగోవింద శ్లోకాలు మేడమీద నుండి తేలి వస్తుండగా ప్రభుకి తల్లి వంటింటి వసారాలో భోజనం పెడుతోంది.

"ప్రొద్దుటే సుప్రభాతం....రాత్రుళ్ళు భజగోవింద నామాలూ మనకి తప్పవా?" చిరాగ్గా అడిగాడు.



"ఆ అమ్మాయికి భక్తి ఎక్కువ!" ఆవిడ ముచ్చటపడుతూ అంది.

"ఉండనీ....ఇంకోళ్ళమీద బలవంతంగా రుద్దడం ఎందుకుటా?"

"అబ్బా!....మైసూర్‌పాక్ వేసుకో....నీకిష్టం కదా!" ఆవిడ బాక్స్‌లోంచి తీసి వేసింది.

"ఎవరిచ్చారు?" కొరికి అడిగాడు.

తండ్రి అటుగా వచ్చినవాడల్లా పెద్దగా నవ్వాడు.

"ఎందుకా నవ్వు?" ఆవిడ అలకగా అడిగింది.

"కొరకగానే కొరకబడితే వాడా ప్రశ్న వెయ్యడంతో అర్థం తెలిసి నవ్వొచ్చింది" అన్నాడాయన.

ఆవిడ మూతితిప్పి "ఔను—నేను మైసూర్‌పాక్ చేస్తే మీ దంతాలన్నీ కదిలిపోయాయి పాపం...." అంది.

ఆయన వచ్చి బాక్స్‌లోంచి ఇంకో ముక్క తీసుకుని తిని "పైవాటాలోకి వచ్చిన అమ్మాయి పనిమంతురాలిలా వుంది...." అని మెచ్చుకున్నాడు.

"ఉట్టి పనేనా? ఆ వినయం, అందం, ఏ ఇంటికి కోడలిగా వెళుతుందో కానీ వాళ్ళు గొప్ప అదృష్టవంతులు" అంది.

ఇంతలో కాలింగ్‌బెల్ మ్రోగింది.

"నే చూసొస్తాను...." తల్లి లేచి వెళ్ళింది.

"మీ అమ్మకి ఆ అమ్మాయి తెగ నచ్చేసిందిరా" తండ్రి నవ్వుతూ అన్నాడు.

"ఆడపిల్లల్లో మూర్ఖత్వాన్ని ఆవిడ సంప్రదాయ సిద్ధంగా వుండడం అనుకుంటుంది" అన్నాడు ప్రభు చెయ్యి కడుక్కోడానికి లేస్తూ.

• • • •

"ఎవరు కావాలి?" అడిగింది ఆదిలక్ష్మి.

లూజ్ కాటన్‌షర్టూ, ప్యాంటులో వున్న మాయ "ప్రభు కావాలి—వున్నాడా?" అంది.

ఆవిడకి ఆ అమ్మాయి వేషం, ఆ అడగడం రెండూ నచ్చలేదు.

"ఇక్కడే వుండు....పిలుచుకొస్తాను!" అని లోపలికి వెళ్ళింది

మాయ అక్కడే నిలబడి టెన్షన్‌గా చూస్తుండగా ప్రభు వచ్చాడు.

మాయని చూడగానే "హాయ్....రా!" అన్నాడు.

ఆమె అతని దగ్గరగా వచ్చి "నీతో అర్జెంట్‌గా ఓ విషయం మాట్లాడాలి" అంది.

"మాట్లాడు...." అన్నాడు

మాయ చూపులు తన తలమీదగా వెళ్ళడం చూసి వెనక్కి తిరిగాడు.

తల్లి ఆసక్తిగా చూస్తూ కనిపించింది. ఆమె మొహంలో చిరాకు, నిలబడటంలో కుతూహలం కనిపించాయి.

"పద....నా రూంలోకెళ్ళి మాట్లాడుకుందాం" అని మాయని తన రూమ్‌లోకి తీసుకెళ్ళాడు.

ఆదిలక్ష్మి నోరు తెరిచి చూస్తుండగానే మాయ అతని వెనకాలే గదిలోకి వెళ్ళడం, తలుపు మూసుకోవడం జరిగిపోయాయి.

ఆవిడ వెంటనే బుగ్గలు నొక్కుకుంటూ "ఏవండీ.... చూశారా.... రాత్రిపూట ఆ అమ్మాయిని గదిలోకి తీసుకెళ్ళి తలుపేసుకున్నాడు...." అంది కోపంగా.

"పగటిపూట అయితే ఓ.కే.నా?" ఆయన ఉయ్యాల వూగుతూ అడిగాడు.

ఆదిలక్ష్మి భర్తవంక మిర్రిమిర్రి చూస్తూ "ఏం చేస్తున్నారో ఏమో వెళ్ళి చూసిరానా?" అంది.

"మనం చూడకూడదనే గదిలోకి తీసుకెళ్ళి తలుపేసుకున్నాడు" అన్నాడు.



ఆవిడ విసుగ్గా "నాకు తెలుసు! అందుకే వెళ్ళి చూస్తానన్నది— ఉండండి.... కాఫీలిచ్చే వంకతో వెళ్ళి సంగతేమిటో తేల్చేస్తాను...." అంది.

"వెళ్ళకు! వాడు మర్యాద ఇచ్చినప్పుడు తీసుకో- ఆ తర్వాత ఏమయినా అంతే బాధపడాల్సొస్తుంది" అన్నాడాయన.

"ఇది నా ఇల్లండీ! వాడిల్లనేది ఏర్పడ్డాక, వాడిష్టం వచ్చినట్లు తందనాలు ఆడమనండి" ఆవిడ ఆవేశంగా అంది.

ఆయన శాంతంగా చెప్పాడు— "చూడు ఆదీ! నువ్వనుకున్నదేదీ అక్కడ జరగదు. వాడి మనస్తత్వం నాకు తెలుసు. మన బిడ్డలమీద మనకు నమ్మకం వుండాలి."

ఆవిడ వినలేదు. వినవిపా వంటింట్లోకి వెళ్ళి సణుగుతూ కాఫీలు కలిపింది.

ఆవిడ ట్రేలో కాఫీలు తీసుకుని వెళుతుంటే ఆయన నవ్వుకున్నాడు.

గది తలుపు దగ్గరకి వేసుంది కానీ బోల్ట్ పెట్టిలేదు. తోసిన ఆవిడ అక్కడి దృశ్యం చూసి నోరు తెరిచి వుండిపోయింది.

మాయ రింగులు రింగులుగా పొగ వదులుతూ "అర్జెంట్‌గా ఇల్లు కావాలి. మీ ప్రైవాటా ఒక నెలకోసం ఇప్పించగలవని" అంటోంది.

తన సిగరెట్ ఏష్‌ట్రేలో పడేస్తున్నవాడల్లా ప్రభు తల్లిని చూసి ఆగిపోయాడు.

ఆవిడ అపరిమితమైన కోపంతో ముందుకు వచ్చి "మేము నీలాంటి బరితెగించి, గాలికి తిరిగే వాళ్ళకి ఇవ్వాలనుకోలేదు. మాకు మర్యాదస్తులే దొరికారు అదృష్టంకొద్దీ" అని ఇంకా ఏదో అనబోతుండగా-

"అమ్మా....!" అన్నాడు తీవ్రంగా ప్రభు.

ఆవిడ మాటలు ఆపేసి ప్రభుని చురచురా చూసి, ట్రే అక్కడ పెట్టి విసురుగా వెళ్ళిపోయింది.

మాయ గిల్టీగా "సారీ! మనం సిగరెట్లు కాల్చడం చూసి ఆవిడకి కోపం వచ్చినట్లుంది" అంది.

"ఆవిడ ఏమనుకుంటోందా అని ఆలోచించడం మానెయ్యి. ఇతరుల సైడ్‌నుండి ఆలోచించే డ్యూటీ వాళ్ళది-మనది కాదు. మనం ఏం చేస్తున్నామో మనకి తెలిస్తే చాలు! ఇదే ఒక మగస్నేహితుడితో నేనిలా సిగరెట్ తాగుతుంటే ఆవిడ ఇలా ప్రవర్తించేది కాదుకదా...." అన్నాడు.

మాయ నవ్వి "అదా మగా మనకు బేధాలు తొలిగే రోజులు ఇండియాలో రావడం కష్టంలే. నావల్ల నీకు అన్నీ ఇబ్బందులే....వస్తా" అని వెళ్ళిపోయింది.

* * * *

ప్రభు మాయని పంపించి వచ్చేసరికి తల్లీ, తండ్రీ సిద్ధంగా నిలబడి కనిపించారు.

ఆ అమ్మాయితో నీకెన్నాళ్ళనుండిరా స్నేహం?" అంది తల్లి.

ప్రభు తన గదిలోకి వెళ్ళబోయాడు.

"నిన్నే అడుగుతుంట" అన్నాడు తండ్రి.

"ఐదేళ్ళనుండీ....మాయ నా కొలీగ్...."

"అంతేనా?" తల్లి కోపంగా అడిగింది.

"ఇంకా....ఫ్రెండ్ కూడా."

"ఇంకా...."

"అబ్బా! ఆదిలక్ష్మి....నువ్వుండు నే మాట్లాడతాగా" అని తండ్రి ముందుకొచ్చి "మీ అమ్మకి ఆ అమ్మాయి తీరూ, పద్ధతి నచ్చలేదురా" అన్నాడు.

"అయితే?" అడిగాడు ప్రభు.

"ఆ అమ్మాయి ఇంకోసారి ఈ ఇంటికివస్తే నేను ఒప్పుకోను. ఆ పద్ధతులు మనకి సరిపడవు" అంది తల్లి.



"నాకూ ప్రొద్దుటే సుప్రభాతం పెట్టి, ముగ్గులేసే అమ్మాయిలంటే ఇష్టం వుండదు అంటే పై అమ్మాయిని ఇల్లు ఖాళీ చేయిస్తారా?" సీరియస్‌గా అడిగాడు ప్రభు.

"నీకు నచ్చకపోతే ఆ పద్ధతులు నీ కర్మ....వాటిల్లో తప్పులేదు" అంది తల్లి.

"ఇదీ అంతే...." అతను తన గదిలోకి వెళ్ళిపోయాడు.

"చూసారా వాడి పొగరు....నాకేదో అనుమానంగానే వుందండీ వీడి విషయం."

"అబ్బా! నువ్వు కంగారుపడకే! వాడు కాస్త మెత్తబడ్డాక ప్రొద్దుటనే మాట్లాడుతాగా" అన్నాడు సీతారామయ్య,

ఆదిలక్ష్మి మాయ సిగరెట్ తాగడం గురించీ, ఆమె వేషభాషల గురించీ పొద్దుపోయేదాకా గునుస్తూనే వుంది.

* * * *

రామనాథం బాల్కనీలో నిలబడి గెడ్డం చేసుకుంటున్నారు.

"నాన్నా! కాఫీ ఫ్లాస్కులో పోసి వెళుతున్నాను. మధ్యాహ్నం తాగండి" జడ అల్లుకుంటూ లోపలినుండి హంసవాహిని చెప్పింది.

"ఇంటి ఆయన కూరగాయలు తరుగుతున్నాడు చూడు. ఆవిడ ఈయనచేత వంట చేయిస్తుందనుకుంటా" బాల్కనీలోంచి క్రిందికి చూస్తూ అన్నాడు రామనాథం.

నరే! మనకెందుకవన్నీ....లోపలికి రండి" అంది హంస.

వాళ్ళ అబ్బాయి అనుకుంట బయటకొచ్చాడు....తండ్రీ కొడుకులిద్దరూ ఏదో గొడవపడుతున్నట్లున్నారు" అన్నాడు తొంగిచూస్తూ రామనాథం.

"మీరు త్వరగా మీ పని ముగించుకుని లోపలికి రండి" జడేసుకోవడం పూర్తికాగానే బెంపలు దువ్వుకుంటూ అంది హంస.

చెంపలు దువ్వుకోకపోతే ముసలి మొగుడొస్తాడని ఆమెకి భయం.

"ఆగు....ఆ అబ్బాయి వాటం అదీ కొత్త పెడసరంగానే కనిపిస్తోంది....ఆ! క్రింద కనిపించిన దృశ్యానికి రామనాథం నోరు వెళ్ళబెట్టాడు.

క్రింద వరండాలో నిలబడిన ప్రభు తండ్రి చెబుతున్నది వింటూనే సిగరెట్ తీసి నోట్లో పెట్టుకున్నాడు.

"ఆ!" అన్న కేక వినిపించి తలపైకెత్తి చూసాడు.

రామనాథం సరిగ్గా అప్పుడే ఆసక్తిగా చూస్తున్నవాడల్లా తల వెనక్కి తీసుకుని లోపల నక్కడం అతని దృష్టిలో పడింది.

"ఎవరాయన?" ప్రభు పైకి చూపిస్తూ తండ్రిని అడిగాడు.

"అద్దెకొచ్చినాయన....ఆయనా, కూతురూ ఇద్దరే వుంటారు. అది సరేగానీ....నీకూ, ఆ మాయకూ మధ్యన ఏం లేదుగా...." ఇంకోసారి అడిగాడు తండ్రి.

"ఏదైనా వుంటే చెప్పేవాడ్నిగా...." అన్నాడు సిగరెట్ కింద పారేస్తూ ప్రభు.

"మీ అమ్మ అనవసరండా గాభరాపడుతోంది. అందుకే అడిగాను. ఏమీ అనుకోకు!" ఆయన అపాలజిటిక్‌గా అన్నాడు.

"అనుకోను...." చెప్పి బైక్ కిక్ కొట్టాడు ప్రభు. అది స్టార్ట్ అవకపోవడంతో "నేను బస్‌మీద వెళతాను. మెకానిక్‌కి ఫోన్ చేస్తాను. వస్తే చూడమనండి!" అని తలెత్తి చూసాడు.

తొంగితొంగి చూస్తున్న రామనాథం మళ్ళీ దాక్కున్నాడు.

'స్టైపిమెన్స్....' అనుకుంటూ వెళ్ళాడు ప్రభు.

రామనాథం ఆత్రంగా గెడ్డంకున్న సబ్బు నురుగు భుజంమీదున్న టవల్‌తో తుడిచేసుకుంటూ లోపలికి వెళ్ళాడు.

లంచ్ బాక్స్ సర్దుకుంటున్న హంస "ఏమిటా కంగారూ?" అంది

ఆయన దగ్గరగా వచ్చి గొంతు బాగా తగ్గించి "ఇంటి వాళ్ళబ్బాయి ఉట్టి రౌడీ వెధవలా వున్నాడు...." అన్నాడు.



"ఏం చేసాడూ?" భయంగా అడిగింది.

"వాళ్ళ నాన్న ముందే సిగరెట్ కాలుస్తున్నాడు" చెప్పాడు కోపంగా రామనాథం.

హంస చెయ్యి అప్రయత్నంగా గుండెలమీద వేసుకుని "అమ్మో! ఎందుకయినా మంచిది, మీరు అతనితో మాటలేవీ పెట్టుకోకండి నాన్నా!" అంది.

"నువ్వూ జాగ్రత్త...." చెప్పాడు తండ్రి.

హంస చెంపలేసుకుంటూ నిట్టూర్చి, "ఏమిటో....అంత మంచి తల్లి తండ్రులకి ఇలాంటి కొడుకునిచ్చాడు భగవంతుడు" అంది.

"చూడ్డానికి కూడా అచ్చం రౌడీలా వున్నాడు!" అన్నాడు మొహం చిట్లించి రామనాథం.

ప్రొద్దుటే అలాంటి మొహాలు చూడకపోవడమే మంచిది....వెళ్ళొస్తా నాన్నా! మీరు జాగ్రత్త!" చెప్పి బయలుదేరింది హంస.

* * * *

బస్‌స్టాప్ చాలా రష్‌గా వుంది.

హంస స్పీడ్‌గా నడుస్తున్నదల్లా అక్కడ నిలబడ్డ ప్రభుని చూసి అడుగుల వేగం తగ్గించేసింది.

అతను ఆమెని చూసాడు. కానీ పలకరించలేదు.

ఆమె నవ్వుతూ దగ్గరకెళ్ళి "బావున్నారా?" అంది.

అతను తల వూపాడు.

బస్ వచ్చింది. అతను వెనుకనుండి ఎక్కేసాడు.

హంస అతి కష్టంమీద ఆ జనంలోంచి తోసుకుంటూ ముందునుండి ఎక్కింది. ఆమె కళ్ళు అతనికోసం వెదుకుతూనే వున్నాయి.

ప్రభు రాడ్ పట్టుకుని వెనగ్గా నిలబడి కనిపించాడు.

ఆమె ముఖం అతను కనిపించగానే విప్పారింది.

గబగబా దగ్గరకి అందరినీ తోసుకుంటూ నడిచి "మీరు....ఇక్కడే వున్నారా! మీ ఇల్లెక్కడా?" అనరిచింది.

ప్రభు తల తిప్పుకున్నాడు. జవాబు చెప్పలేదు.

"మిమ్మల్నేనండీ....మీ ఇల్లెక్కడా?" అంది.

ప్రభు చుట్టుపక్కలవాళ్ళు అతనికేసి విచిత్రంగా చూసారు.

"ఆవిడ మిమ్మల్నే అడుగుతోంది. మీ ఇల్లెక్కడా అని—?" అన్నాడో పెద్దాయన.

"నాకు చెప్పడం ఇష్టంలేదు. మీకు ఇష్టమైతే మీరు చెప్పండి!" విసుగ్గా అన్నాడు ప్రభు.

హంస పక్కనున్న కాలేజీ అమ్మాయిమీద ఒక రౌడీలా వున్నవాడు కావాలనే పడ్తున్నాడు.

అ అమ్మాయి చిరాకుపడితే పళ్ళికిలించి వెకిలిగా నవ్వి కన్ను గీటాడు.

ఆ అమ్మాయి గొప్ప అవమానం జరిగినట్టు 'ఛీ....ఛీ' అని తల తిప్పుకుంది.

ఈసారి ఇంకా అడ్వాన్స్ అయి గట్టిగా ఆమెని హత్తుకున్నాడు.

హంస వూరుకోలేకపోయింది.

"ఏయ్....ఎందుకలా పాపం అ అమ్మాయిమీద పడ్తున్నావ్—?" అంది.

"ఏం....నీ మీద పడమంటావా?" వాడు అనగానే అతని గ్యాంగ్ ఇంకొందరు పగలబడి నవ్వారు.

"ఒళ్ళు బొగరుగా వుందా?" ఆమె కోపంగా అంది.

"ఏం....నీకుకూడా అలాగే వుందా?" అంటూ రౌడీ ఆమె భుజం మీద చెయ్యివేసి నొక్కాడు.

అనుకోని ఈ సంఘటనకి హంస నిరుత్తరురాలయింది. ప్రభువేపు చూసింది.



అతను అందరితోబాటూ వినోదంగా ఇటే చూస్తున్నాడు.

"ఒక అమ్మాయిమీద ఇలాంటి అత్యాచారం జరుగుతుంటే చూస్తూ నిలబడతారేమిటీ? నాలుగు తన్నకా....."

"ఏం....మీకు చేతులు లేవా?" అడిగాడు ప్రభు.

ఆమెకి రోషం ముంచుకువచ్చి వాడ్ని ఈడ్చి ఆ చెంపా, ఈ చెంపా వాయించింది.

మొదట తెల్లబోయినా వాడు వెంటనే తేరుకుని "ఈ అంబర్‌పేట అశోక్‌నే కొడ్తావే.... ఒరేయ్.... బస్సు ఆపండిరా.... పోరిని కిందకి దించుతా...." అంటూ హంస చెయ్యిని పట్టుకుని బరబరా లాగి కిందకి దింపేసాడు.

ఆమె గింజుకుంటూ "హెల్ప్.... హెల్ప్...." అని అరుస్తూనే వుంది. బస్సు కదిలిపోయింది. ఆమెకి మెదడంతా దిమ్మెక్కిపోయింది.

"ఇప్పుడు కొట్టవే...." అంటూ ఆమె జడ పట్టుకుని దగ్గరగా లాక్కుంటుండగా పడింది మూతిమీద మొదటి దెబ్బ.

హంసకి ఏం జరుగుతుందో అర్థమయ్యేలోగా ప్రభు వాడికీ, వాడి మనుషులకీ దేహశుద్ధి చెయ్యడం, పోలీసులు వచ్చి వాళ్ళని లాఠీలతో తంతూ తీసుకెళ్ళడం జరిగాయి.

కన్నీళ్ళతో అతనివేపు చూసింది.

అతను దగ్గరగా రాగానే కృతజ్ఞతగా "మీ మేలు....మరువలేను" అంది.

ప్రభు సీరియస్‌గా ఆమెవంక చూసి—

"కరాటే అయినా.... నోరు మూసుకుని వుండటం అయినా.... ఈ రెండింటిలో ఏదో ఒకటి నేర్చుకోండి. లేకపోతే కష్టం...." అనేసి వెళ్ళిపోయాడు.

హంస అతను వెళుతుంటే అలాగే రెప్పలార్పకుండా చూసి ఆ తర్వాత కళ్ళు తుడుచుకుంది.

• • • •

హంస ఆ సాయంత్రం ఆఫీసునుండి ఇంట్లోకి అడుగుపెడుతుం డేనే లోపలనుండి పెద్దగా గలాటా వినిపించింది.

ఆ గొంతు ఎవరిదో గుర్తుపట్టి ఆమె భయంగా లోపలకి అడుగు పెట్టింది.

"ఏం మావా....? నీ కూతురి సంపాదనతో పుష్టిగా తిని నిగని లాడుతున్నావే....మరి నా బాకీ సంగతేం చేసావ్? యాక్షన్‌లోకి దిగమం టావా?"

చలపతి తండ్రిమీదకి వెళుతూ అంటున్నాడు.

"ఇదిగో....దూరం.... దూరంగా వుండు.... నిన్నే" తండ్రి భయ పడుతూ గోడకి కరుచుకున్నాడు.

"పెళ్ళికి యిస్తానన్న బాకీ యివ్వకుండానే కూతుర్ని కాపురాని పంపావు. పూర్తిగా వసూలు అవకుండానే అదికాస్తా అర్ధాయుష్షుతో గుటుక్కుమంది. ఆర్నెల్లనుండీ పెళ్ళాంచచ్చి బ్రహ్మచర్యం! అప్పులవా గొడవా....ఛీ....ఛీ....నీ కూతురి మెడలో తాళి కట్టినప్పటినుండీ దరి ద్రమే! ముందు బాకీ ఇయ్యి నే పోతా!"

"ఏమిటి బాకీ? నా పిల్లే పోయాక....ఇంకా దాని తాలూకు కట్న బాకీ ఏమిటీ? అడగటానికైనా బుద్ధుండాలి."

"అట్లా వచ్చావా....నువ్వు మాటలతో ఎందుకు వింటావూ!"

'కెవ్వు'మని రామనాథం కేకేసాడు.

హంస హడిలిపోయి గదిలోకి వెళ్ళింది.

రామనాధాన్ని పీక పట్టుకుని చలపతి "ఇప్పుడు చెప్పు....బాకీ తీ స్తావో లేదో" అంటున్నాడు.

"ఏమిటీ దౌర్జన్యం....మా నాన్నని విడిచిపెట్టు" హంస కంగారుగా అంది.

రామనాధాన్ని విడిచిపెట్టకుండానే చలపతి కళ్ళు తిప్పి హంసకే చూసాడు.



కొద్దిగా నలిగిన వాయిల్ చీరలో, వడలిన మొహంతో మంచులో తడిసిన మల్లెపువ్వులా సుకుమారంగా కనిపిస్తున్న హంస అతడి మనసులో ఏ దురాలోచనలు రేపిందో కానీ!

"పోనీ.... బాకీ బదులు నీ చిన్నకూతుర్నిచ్చి పెళ్ళి చేయరాదా మావా! సంపాదిస్తోందిగా....నెలకి ఐదువేల చొప్పున జమకట్టుకుంటా" అన్నాడు ఆశగా.

"ఒకదాన్ని చంపావు చాలదా?" అని చలపతి పీకచుట్టూ చెయ్యి బిగించడంతో మళ్ళా 'కెవ్వ్'న కేక పెట్టాడు రామనాధం.

"అయ్యో....నాన్నని చంపెయ్యకు...." హంస కన్నీళ్ళతో అడ్డం పడింది.

"మరి నా డబ్బో?" అడిగాడు.

"ఆ పి.ఎఫ్. లోన్ తీసి యిస్తానని చెప్పవే....లేకపోతే చంపేస్తాడూ" అన్నాడు.

"నాన్నా....ఆ లోన్ కూడా తీస్తే.... నా జీతం...." అని బాధగా అనబోయి, మళ్ళీ తండ్రి "అయ్యో....చంపేస్తాడేమో బాబూ....త్వరగా చెప్పు యిస్తానని" అనగానే, ఆమె "మా నాన్నని వదిలిపెట్టు....అలాగే లోన్‌కి అప్లయ్ చేస్తాను" అంది.

చలపతి మామగార్ని వదిలి, మరదలికేసి తిరిగి "ఎన్ని రోజుల్లో యిస్తావ్?" అనడిగాడు.

"పదిరోజులు పడుతుంది" అంది.

"అదేం కుదరదు....వారంలో కావాలి...." తల అడ్డంగా తిప్పుతూ అన్నాడు.

"అలాగే! ప్రస్తుతానికి వెళ్ళిరా" అన్నాడు రామనాధం.

"అటోకి నీ కూతుర్ని డబ్బులియ్యమను. ఇలా తాగి రోడ్డుమీద తూలుతూ వెళితే తనకే పరువునష్టం" అన్నాడు.

ఆమె పురుగుని చూసినట్లు చూసి అతనికి బ్యాగ్‌లోంచి డబ్బులుతీసి యిచ్చేసింది.

"త్వరలో వస్తా.... ఈసారి ఒట్టి చేతుల్తో వెళ్ళను....భరణమో, బాలామణో....తీసుకునే వెళతాను...." హంస వైపు ఆశగా చూస్తూ అ వెళ్ళాడు.

అతను వెళ్ళగానే తండ్రి "ఆ కూతురు చూస్తే పీడి బాధలు పడలే కాల్చుకు చచ్చిపోయింది. నువ్వేమో ఇలా కుటుంబం కోసం కొవ్వొత్తిల కరిగిపోతున్నావు. నిన్ను చూస్తే నా గుండెలు మండిపోతున్నాయమ్మ" అంటూ బాధపడసాగాడు.

హంస వెళ్ళి మంచంమీద పడుకుని ఆలోచించడం మొదలుపెట్టింది

'తండ్రి తనచేత అలా లోన్‌తీసి వాడి బాకీ తీరుస్తానని ఒప్పిం కుండా వుండాల్సింది. ఇప్పుడు తనిక ఒప్పుకున్నాకా వాడు వదిలిపెట్టడు ఇచ్చేదాకా పీడిస్తాడు. డబ్బు పోతేపోనీ....వాడు టైంలో ఇవ్వకపోతే చే రభస తలుచుకుంటే భయంగా వుంది! ఒకవేళ నిజంగా తనని ఇచ్చి పె చేయమని కంఠంమీద కత్తిపెడితే? ఈ తండ్రి 'ఒప్పేసుకోవే....లేకపో నా పీక కోస్తాడూ!' అని తనని ఒప్పించెయ్యడు కదా!

"అనసూయా! నావల్ల నీ కూతురు ఎంత కష్టపడుతోందో చూ పాపం....అది నా కూతురు కాదు....కొడుకు! మనింటి దీపం" అని భ ఫోటో దగ్గర ఏడుస్తున్నాడు తండ్రి.

తండ్రి అలా బాధపడుతుంటే హంసకి కళ్ళల్లో నీళ్ళు వచ్చాయి అయ్యో....నాన్న తనకోసం ఇంతగా బాధపడుతుంటే, తనిలా ఆలోచిం డం ఏమిటి? అని గిల్టీగా ఫీలయి, లేచివచ్చి "రా నాన్నా....భోంచేద్దా గానీ" అని పిలిచింది.

రామనాథం కళ్ళు తుడుచుకుని కూతురి వెనకే వెళ్ళాడు.

ఆ రాత్రి హంసకో మంచి ఆలోచన తట్టింది. అప్పుడు నిర్భ పడుకుంది.

*     *     *     *



హంసవాహిని బస్‌స్టాప్‌లో నిలబడి ఎదురుచూస్తోంది.

బస్ కోసం కాదు....ప్రభుకోసం.

బస్ వచ్చి ఆగింది. అందరూ ఎక్కారు. కానీ ఆమె ఎక్కలేదు. బస్ కదిలిపోయింది.

ప్రభు కోసం ఆమె కళ్ళు ఆశగా వెతుకుతూనే వున్నాయి. ఇంతలో కనిపించాడు. కానీ బైక్‌మీద వెళుతూ కనిపించాడు.

ఆమె "ఏవండీ!" అంటూ ఎదురుగా పరిగెత్తింది.

ప్రభు బైక్ ఆపి "ఏమిటి మళ్ళా?" అన్నాడు.

ఆమె ఆలస్యం చేయకుండా "మీతో కొంచెం మాట్లాడాలి" అంది.

"మాట్లాడండి" బైక్ ఆపకుండానే అసహనంగా అన్నాడు.

"ఇలా కాదు....ఎక్కడైనా కాసేపు కూర్చుని మాట్లాడాలి. విషయం అలాంటిది" అంది. ఆ మాట అనేటప్పుడు ఆమె కళ్ళల్లోకి చటుక్కున నీటితెర వచ్చి పరుచుకుంది.

ప్రభు "రండి...." అని ఎదురుగా వున్న రెస్టారెంట్‌లోకి దారి తీసాడు.

*     *     *     *

"ఏమిటి మీ ప్రాబ్లెం?"

హంస బాధగా మొహంపెట్టి "మా అక్క కిరోసిన్ పోసుకుని కాల్చుకుని చచ్చిపోయింది" అంది.

ప్రభు మొహంలో ఆమె ఆశించిన సానుభూతి కానీ, పరామర్శ కానీ కనపడలేదు.

"మా బావపెట్టే కష్టాలు భరించలేక చచ్చిపోయింది. వాడొట్టి రౌడీ వెధవ" అంది. ఆమెకి వెంటనే తండ్రి చెప్పిన సంగతి గుర్తొచ్చి.... "మా ఇంటి వాళ్ళబ్బాయి లాగా....లేని అలవాటులేదు. రౌడీ వెధవ....మా అక్కపోయినా తనకి కట్నంలో యివ్వాల్సిన సొమ్ము మొత్తం రాలేదని

మా ఇంటిమీదకొచ్చి దౌర్జన్యం చేస్తున్నాడు. అతన్ని ఎదిరించి బుద్ధిచెప్ప దానికి మా ఇంట్లో ఎవరికీ అంత శక్తిలేదు."

ప్రభు వాచ్ చూసుకున్నాడు.

ఇంతలో "హాయ్ ప్రభూ....! ఇక్కడేం చేస్తున్నావ్?" అంటూ ఓ కుర్రవాడొచ్చాడు.

హంస అతనొచ్చి పలకరించినా ముభావంగా విష్ చేసిన ప్రభుని ఆశ్చర్యంగా చూసింది.

"ఈవిడెవరూ?" ఆ అబ్బాయి హంసని చూస్తూ అడిగాడు.

ప్రభు ఆమెవైపు చూస్తూ "ఈవిడ ఒక టి.వి. ఛానెల్‌లో పని చేస్తుంది.... పేరు" అని ఆగాడు.

"హంస....హంసవాహిని....సరస్వతీదేవి పేరు" హంస అందుకుని చెప్పింది.

"బ్యూటిఫుల్ నేమ్! నా పేరు వేణు! వీడూ నేనూ చిన్నప్పుడు స్కూల్‌మేట్స్‌మి" చెప్పాడు వేణు.

"నేను వెళతాను" ప్రభు లేవబోయాడు.

"నేనింకా పూర్తిగా చెప్పనేలేదు. మా బావ, అక్కతాలూకు కట్న బాకీ కోసం వచ్చినప్పుడు....నన్ను...." అని ఆగి కాస్త అభిమానపడి గొంతు గాద్గదికం కాగా, కళ్ళు తుడుచుకుని "మా అక్క పోయిం కాబట్టి నన్నిచ్చి మళ్ళీ పెళ్ళి చేయమంటున్నాడు....నా జీతం బాకీకిం జమకట్టుకుంటాడుట. ఈ పరిస్థితుల్లో నేనేం చెయ్యాలి? అదే మీరయితే ఏం చేస్తారు?" బాధగా ప్రభుని అడిగింది.

ప్రభు సీరియస్‌గా "కాళ్ళూ, చేతులూ విరగగొడతాను....లేద విమెన్ ప్రొటెక్షన్ సెల్‌కెళ్ళి కంప్లయింట్ ఇచ్చి బొక్కలో తోయిస్తాను అంతేకానీ...." అని ఆగి హేళనగా నవ్వి-

"ఇలా ఒక స్ట్రేంజర్ని రోడ్డుమీద ఆపి నా కష్టాలు చెప్పుకుని ఏ వమ్మ....వస్తా!" అని వెళ్ళిపోయాడు.



ఆమె ఈడ్చి చెంపమీద కొట్టినట్లుగా ఫీలయి అలా చూస్తుండి పోయింది.

ప్రభు దూరంగా వెళ్ళిపోతూ కనిపించాడు.

"హలో!" మొహం ముందు చిటికెలేస్తూ పిలిచాడు వేణు.

హంస తెప్పరిల్లి కళ్ళు తుడుచుకుంది. "వాడో స్టైసిమెన్....మనసు లేని మనిషి....నాకు మీ కష్టాలు వినగానే ఈ ఏంజిల్‌కి ఇన్ని కష్టాలా అని గుండె తరుక్కుపోయింది. ఇప్పుడిక వాటిని తీర్చేదాకా నిద్రపోను.... నన్ను నమ్మండి" అని ఆమె చేతిమీద చెయ్యివేసాడు.

హంస గభాల్న చెయ్యి వెనక్కి తీసుకుంటూ "మీరూ....ఆయసలా రౌడీలను చితుగా కొట్టగలరా?" అనడిగింది.

హంసకి ప్రభు చలపతిని పట్టుకుని చితుగా కొడుతుంటే చూడాలన్న ఆలోచన వచ్చినప్పటినుండీ ఈ ఘడియ కోసం తహతహలాడిపోయింది. తీరా అతనికి చెప్పాక ఇలా తిట్టిపోయాడు.

వేణు నవ్వి "అది తెలివైన ఆలోచన కాదు. ఇవాళ కొడితే రేపు మళ్ళీ వస్తాడు. అది శాశ్వత పరిష్కారం కాదు. మనం నాకు తెలిసిన లాయర్ ఒకాయన వున్నాడు. ఆయన్ని కలిసి మాట్లాడి కనీసం ఆరు నెలలు జైల్లో తోయిద్దాం. మీరేం వర్రీ అవకండి. అవకండి అన్నానా....నా మీద వదిలిపెట్టి కిలకిలా నవ్వండి....అబ్బా....హంసవాహిని అన్న పేరు పెట్టుకుని అలా శాడ్‌గా వుండకూడదు. నవ్వండి....నవ్వమంటుంటే...." అన్నాడు.

హంస చిన్నగా నవ్వింది.

"సరి మీ ఫోన్‌నెంబర్ చెప్పండి" జేబులోంచి పెన్ తీస్తూ అడిగాడు

"మాకు ఫోన్ లేదు. ఇంటి వాళ్ళకి వుంది....చెప్తాను, రాసుకోండి" అంది.

హంస ఆ నెంబర్ ప్రభు వుండగానే చెప్తే అతనికి హంస ఎవరో, ఎక్కడుంటుందో తెలిసి వుండేది.

• • • •

తెల్లవారగానే వినిపించే సుప్రభాతం కూడా ప్రభుకి ఈమధ్య అల వాటయిపోయింది. ఇంకా వినిపించడంలేదే? అనుకుంటూ లేచి బయట కొచ్చాడు.

వాకిలి తలుపు తీసుంది.

బ్రహ్మ ముహూర్తంలో దేవతలు భూమికి దిగివస్తారనీ, వాళ్ళని చూడాలంటే ప్రొద్దుటే నిద్రలేవాలనీ బామ్మ చిన్నప్పుడు చెప్పిన అబద్ధాలు నిజమయ్యాయా అని ఒక్క నిమిషం ఆశ్చర్యం కలిగింది ప్రభుకి.

పొగమంచు పల్లకిలో సురగంగ దిగివచ్చినట్లు రంగురంగుల రంగ వల్లుల మధ్య భూమిని ముద్దాడటానికి అన్నట్లు కురులని వదిలేసి ఒక మ్మాయి వాకిట్లో కూర్చుని ముగ్గులు పెడుతూ కలిపించింది.

ప్రభు వాకిట్లో అడుగుపెట్టగానే ఆమె తలెత్తి చూసింది.

అతను కూడా ఆమెని తన ఇంటి ముంగిట్లో చూసి ఆశ్చర్య పోయాడు.

"మీరు....మీరు ఇక్కడున్నారేమిటీ?" అంది గభాల్న లేచి అతని కన్నా పదిరెట్లు ఆశ్చర్యపోయేలా హంస.

"మా ఇంట్లో నేను వుండటం ఆశ్చర్యంకాదు....మీరుండటమే ఆశ్చ ర్యం" అన్నాడు ప్రభు.

ఆమె నోరు తెరిచి "ఇది మీ ఇల్లా! అయితే ఇంటివాళ్ళ అబ్బాయి మీరేనా?" అంది.

"ఆ....ఆ రౌడీ వెధవని....నేనే!" అన్నాడు ప్రభు వెంటనే.



హంస భయంగా చూస్తూ "సారీ అండీ....మీరనుకోలేదు....మా నాన్న చెప్తేనూ...." అంటూ వుండగా, ప్రభు తల్లి వచ్చి "అయ్యయ్యో మండలంపాటు అంటే నలభై రోజులు మౌనవ్రతం పాటించి ముగ్గులు పెట్టి నలభయ్యో రోజు ఆఖరిలో....మాట్లాడి వ్రతభంగం చేసుకున్నావు కదమ్మా...." అంది.

అప్పుడే ఆ విషయం స్ఫురణకొచ్చినట్లు హంస నాలుక కరుచుకుని నెత్తిమీన మొట్టికాయ వేసుకుంది. అంతలోనే బాధగా ప్రభువైపు తిరిగి-

"నా అదృష్టంలో మంచి మొగుడు రాసిపెట్టి లేడనుకుంటా....పోనీండి....ఏం చేస్తాం?" అని మేడమీదకి వెళ్ళిపోయింది.

"ఈ పిల్ల అసలు నోరు కట్టుకోదు. కాసేపు నోరుమూసుకుంటే నేం? పాపం....వ్రతం అంతా నేలపాలయింది. అయినా నువ్వెందుకు మాట్లా డావురా!" అంది బాధగా.

"ఇలా ముగ్గులుపెట్టే అమ్మాయితో మాట్లాడితే మంచి పెళ్ళాం వస్తుందని ఎవరో చెప్తేనూ...." అంటూ ప్రభు వస్తున్న నవ్వుని అపుకుని లోపలికి వెళ్ళిపోయాడు.

"ఆ....వస్తుంది....వస్తుంది....నీ పొగరు అణచడానికి కత్తిలాంటి పెళ్ళాం ఎక్కడో పుట్టే వుందిగా!" అని గొణుక్కుంది ఆదిలక్ష్మి.

• • • •

ఆ రాత్రి ప్రభు హాల్లో కూర్చుని ఏదో పుస్తకం చదువుకుంటుండగా ఫోన్ మ్రోగింది.

ప్రభు తీస్తాడేమోనని టీవీలో అత్తాకోడళ్ళ సీరియల్ చూస్తున్న ఆదిలక్ష్మి లేవలేదు.

ప్రభు ఎంతకీ ఫోన్ తియ్యకపోవడంతో విసుగ్గా లేచొచ్చి "ఏదీ పట్టించుకోడు" అని గొణుక్కుంటూ ఫోన్ తీసింది.

"హలో....ఎవరు కావాలి? హంసా? అవును. మా ఇంట్లోనే పైన అద్దెకుంటుంది. పిలుస్తానుండండి....మీరెవరు?" అడిగింది.

ఆ చివరి ప్రశ్న తప్పకుండా వేస్తుంది తల్లి అని తెలిసిన ప్రభు చిన్నగా నవ్వుకున్నాడు.

"వేణూనా? అలా అని చెప్తే చాలా? లైన్లో వుండండి....పిలుస్తాను" అని రిసీవర్ పక్కగా పెట్టి హంసను పిలవడానికి వెళ్ళింది.

వేణు అన్న పేరు విని ఓసారి తలెత్తి చూశాడు ప్రభు. నిన్న ప్రొద్దుట వాళ్ళిద్దరికీ పరిచయం అయిందని గుర్తొచ్చి నవ్వుకున్నాడు.

హంస హడావిడిగా వచ్చి ఫోన్ తీసింది.

"హలో....వేణుగారూ....చెప్పండి....ఆ! నిజంగానా!"

ఆ అమ్మాయి మొహంలో లాటరీ వచ్చినంత సంతోషం కలగడం ఆదిలక్ష్మి గమనించింది. ఏం మాట్లాడుతుందో వినడానికన్నట్లు అక్కడున్న వాజ్‌లో పూలను దులుపుతూ అక్కడే నిలబడింది.

ప్రభు తల్లిని గమనించి విసుగ్గా చూసాడు.

"ద్వారకా హోటల్‌లో రూం నెంబర్ రెండు వందల మూడా? లాయర్‌గారి పేరేమిటన్నారు? రాం జెఠల్మానీ....ఆయన ఎం. పీ. అయిపోయాడుగా! శ్యాంజెఠల్మానీ....ఆయనకి దూరపు చుట్టమా? సరే....సరే....మీరు నా కోసం ఎంతగా శ్రమ తీసుకున్నారండీ....చాలా థాంక్స్ అండీ! అవునండీ....పక్కవాళ్ళ కష్టం గురించి ఆలోచించేదెవరండి ఈ లోకంలో...."

ప్రభు పుస్తకంలోంచి తలెత్తి చిరాగ్గా చూసాడు.

"లోకంలో అందరూ మీ అంత మంచివాళ్ళుంటే ఎంత బావుంటుందండీ! ప్రతి వాళ్ళకీ తమ స్వార్థం తమదే....పక్కవాళ్ళ గురించి పట్టించుకోరు."

ప్రభు లేచి చిరాగ్గా టీవీ వాల్యూం మేగ్జిమమ్ పెంచాడు.

"హలో....హలో....ఏవీ వినబడడంలేదండీ! రేపు సాయంత్రం ఆఫీసుకి రండి....అక్కడ్నించి వెళదాం.... వుంటానండీ" అని ఫోన్ పెట్టేసి వెళ్ళబోయి ప్రభు వైపు చురుగ్గా చూసింది.



ప్రభు కూడా సూటిగా చూసాడు.

"థాంక్స్!" అంది. అనడంలో వ్యంగ్యం గమనించి- "ఎందుకూ?" తల తిప్పుకుంటూ అడిగాడు.

"మీరు సాయం చెయ్యకపోయినా సాయం చేసే వేణులాంటి ఓ మంచి స్నేహితుడ్ని చూపించినందుకు....పాపం....నా గురించే నిన్నటి నుండీ ఆలోచించాడుట. లాయర్‌ని కూడా మాట్లాడాడు. పదహారేళ్ళకి తక్కువ కాకుండా జైల్లోకి తోయిస్తాను మీ బావని. రేపే ద్వారకా హోటల్‌కి వెళ్ళి లాయర్‌గార్ని కలుద్దాం అన్నాడు" అని హంస ఆనందంగా పైకి వెళ్ళిపోయింది.

ప్రభు పక్కకొచ్చి ఆదిలక్ష్మి—

"వేణూ ఎవర్రా....? హోటల్ రూం అంటోంది! మంచివాడేనా?" అని అడిగింది.

ప్రభు జవాబివ్వలేదు. లేచి వెళ్ళిపోయాడు.

వేణూ ఉద్దేశం ఏమిటో అమ్మలాంటి చదువుకోని ఆవిడకి కూడా అర్థమవుతుంది.

ఈ గ్రాడ్యుయేషన్ చేసిన మొద్దుబుర్రకి అర్థంకాలేదా? లేక....వేణూలాగే ఈ అమ్మాయి ఫ్లర్టేనా? అని ఆలోచిస్తూ వెళ్ళిపోయాడు.

* * * *

"అయితే మీ బావమీద కేసు పెట్టడానికే నిర్ణయించుకున్నావన్న మాట! వెరీగుడ్....కోర్టు ఫీజులవీ బాగానే అవుతాయేమో కదూ!" అంది ఆఫీసులో పక్కసీటు అమ్మాయి తార.

హంస తన మనసులో మాట తార ఒక్కదానితోనే చెప్తుంటుంది.

ఇద్దరూ సమవయస్కులు అవటం ఒక కారణం అయితే....తారకి అడగ్గానే హంసకి చేబదులిచ్చే స్తోమత వుండడం మరో కారణం!

ఇవి కాకుండా, హంసవాహిని అమాయకత్వం మీద తారకి జాలి కూడా వుంది.

"నా పెళ్ళికని పోస్టాఫీసులో ఓ పదివేలు వేసాలే....అవి తీస్తాను. వాడికి కట్నంబాకీ పాతికవేలు ఇవ్వడంకన్నా నయమేగా!" అంది కోపంగా హంస.

"అసలు మీ అక్క పోయినప్పుడే కేసు పెడితే బలంగా వుండేది" అంది తార.

"అప్పుడు నాన్న మనలాంటి మర్యాదస్తులు కోర్టు ఎక్కకూడదని అడ్డం పడ్డారు" అంది.

"ఇప్పుడు మీకు కొత్తగా మర్యాద పోయిందా? లేక అందరూ కోర్టు ఎక్కచ్చని తెలిసిందా?" అడిగింది.

"రెండూనూ!" నవ్వి చెప్పింది హంస.

"మీ అక్కకి పెళ్ళిలో పెట్టిన నగలవీ మీ బావే వుంచుకున్నాడా... మీరు తెచ్చుకున్నారా?" ఆలోచనగా అడిగింది తార.

"అన్నీ అమ్ముకుని దాన్ని చంపాడు—తాళిబొట్టు మాత్రం మిగిలితే నేనే మార్చురీ రూమ్ ముందు బోయ్ చెయ్యి చాపితే ఇచ్చేశాను" అంది హంస.

"బోయ్‌కా! ఎందుకూ?" విచిత్రంగా చూసింది తార.

"ఆ మొగుడు తాళి కట్టాడేకానీ దాని మనసుకీ, శరీరానికి ఒక్కరోజూ రక్షణనివ్వలేదు—వాడయినా ఒకరోజు రాత్రంతా దాని శరీరానికి రక్షణనిచ్చాడు బొద్దింకలూ, ఎలకలనుండి....అందుకు కృతజ్ఞతగా ఇచ్చేసాను" అంది.

తారకి కళ్ళల్లో తడి చేరింది. హంస భుజంమీద చెయ్యి వేస్తూ—"రాక్షసుడు" అంది.

"మీకోసం ఒకాయన వచ్చాడు మేడం!" హంసతో చెప్పాడు ప్యూన్ వచ్చి.

"మీ వేణూ అనుకుంట" అంది తార.

"చూసొస్తాను" లేచి వెళుతూ అంది హంస.



విజిటర్స్ ఛైర్స్‌లో కూర్చుని వున్న వ్యక్తిని చూసి ఆమె షాక్ అయింది.

"ఒక మాట చెప్పిపోదామనిపించి వచ్చాను" అన్నాడు ప్రభు లేచి నిలబడుతూ.

"కూ....ర్చో౦....డి!" అంది కూడబల్క్కుని.

"అక్కర్లేదు....వినండి! వేణుకి అమ్మాయిలతో ఫ్రెండ్‌షిప్ పేరిట లైన్‌వేసి ఎంజాయ్ చేయడం హాబీ! మీకూ అలాంటి సరదా వుంటే కేరీఆన్! అంతేకానీ లాయర్లు హోటల్ రూమ్స్‌లో వుంటారు అనే అమాయకత్వం ముసుగులో మోసపోకండి....వస్తాను!"

హంసకి అతను చెప్పిన విషయం అర్థమై వివరణ కోసం పిలుద్దాం అనుకునే లోపుగానే అతను గేట్‌దాటి వెళ్ళిపోతూ కనిపించాడు.

'మీకూ అలాంటి సరదా వుంటే కేరీఆన్!" అతని మాటలు ఆమెకి ఈటెల్లా గుచ్చుకున్నాయి.

'ఛ! అంత నీచంగా కన్పిస్తున్నానా? అసలిలా ఇంత పరుషంగా ఎలా మాట్లాడగలడు!' ఆమె అవమాన భారంతో రగిలిపోతూ తన కేబిన్‌కి వచ్చింది.

తార నవ్వుతూ "చాలా హేండ్సమ్‌గా వున్నాడు. ఇతనేనా వేణు?" అంది.

"కాదు....ప్రభు!" అని నీరసంగా కూర్చుంది.

"ఏవన్నాడూ అలా నీరసంగా వచ్చావు?" తార అడుగుతూ దగ్గరకి వచ్చింది.

• • • •

"వేణూ మంచివాడు కాదు, ఫ్లర్ట్ అని ఆమె ఆఫీసుకెళ్ళి చెప్పొచ్చావా? ఎందుకూ?" బోలెడు ఆశ్చర్యపోతూ అడిగింది మాయ.

"తెలిసి ఏం చేసినా పరవాలేదు. తెలియకుండా మోసపోకూడదు!" అన్నాడు ప్రభు.

ఆఫీసు టైంలో మాట్లాడటం అతనికి ఇబ్బందిగానే వుంది.

మాయ నవ్వి– "ఆ వేణూ వందమంది అమ్మాయిలకి లైన్ వేసి మోసం చేస్తాడు. అందరికీ ఇలాగే చెబ్ప్విస్తావా?" అంది.

ప్రభుకి ఒళ్ళు మండింది.

"చెప్పను" అన్నాడు.

మాయ అతని దగ్గరకొచ్చి గొంతు తగ్గించి- "కొంపదీసి ఆ హంసవాహినితో ప్రేమలో పడ్డావా?" అంది.

"షటప్! ప్రేమా- దోమాలాంటి వేస్ట్ మాటలు మాట్లాడకు. ఈ అమ్మాయికే పనిగట్టుకు వెళ్ళి చెప్పడానికి కారణం వుంది" అన్నాడు.

"ఏమిటో?" వ్యంగ్యంగా అడిగింది.

"వేణూ హంసకి నా ద్వారా పరిచయం అయ్యాడు. ఇంకెక్కడైనా అయితే, వాళ్ళిద్దరూ ఏమైనా నేను పట్టించుకునేవాడ్ని కాదు....ఇప్పుడు క్లియర్ అయిందా? నువ్వనుకుంటున్నట్లు ప్రేమా....గీమా....ఏంలేదు....పనిచూసుకో" విసుగ్గా అన్నాడు.

"ఇదివరకుకన్నా చిరాకూ-పరాకూ కూడా పెరిగితే....అదే అయ్యుంటుంది అనుకున్నాలే....కానీ...." ఆమె లేచి వెళ్ళిపోతూ అంది.

ప్రభుకి ఎందుకో కోపం వచ్చింది.

* * * *

హంసవాహిని ఆఫీసు బయటకి రాగానే వేణూ స్కూటర్‌తో సిద్ధంగా కనిపించాడు.

"రండి....రండి...." వెళదాం" అన్నాడు.

హంస అతనితో "మీకెందుకీ శ్రమా? నేను మా నాన్నగారిని తీసుకుని వెళతాను" అంది.

వేణు వెంటనే "ఆయనెందుకూ మధ్యలో" అనేసి, తెలివిగా సరిదిద్ది "ఆయనకెందుకూ శ్రమా? పదండి....పద హంసా!" అంటూ భుజం మీద చెయ్యి వేశాడు.



"చెయ్యి తియ్యి" అంది హంస.

అతను తెల్లబోతూ చెయ్యి తీసాడు.

"ఏరా....కష్టాల్లో వున్నానని తెలియగానే ఎడ్వాంటేజ్ తీసుకుందాం అనుకున్నావా? అమాయకులు కనిపిస్తే మోసం చెయ్యడానికి తెల్లకాలర్లు పెట్టుకుని మరీ రెడీ అయిపోయార్రా మీరూ....శ్యాంజెత్మలానీ అనే లాయరే లేడనీ, శ్రీద్వారకా హోటల్లో రూమ్ నీ పేరుమీదే తీసుకున్నావనీ ఫోన్ చేసి తెలుసుకున్నాను. ఏం? దొంగతనం బయటపడిందని బాధగా వుందా?" ఆవేశంగా అడిగింది.

వేణు ఒక్కక్షణం దెబ్బతిన్నా మళ్ళీ వెంటనే సర్దుకుని—

"శ్రీద్వారకా హోటల్లో రూమ్ అనగానే ఎగిరిపడుతూ ఒప్పుకున్నప్పుడే నువ్వు తక్కువదానివి కాదని తెలిసింది....ఇప్పుడెందుకిలా ప్లేటు మారుస్తున్నావ్? రా....ఏం ఫరవాలేదు" అని చెయ్యి పట్టుకోబోయాడు.

వెంటనే అతని చెంప అదిరేటట్లు కొట్టింది ఎడమచేత్తో హంస.

"ఏయ్....నన్ను కొట్టావుకదూ....నిన్నూ...." అని ఆమె మీదికి రాబోతుండగా వాచ్‌మెన్ వచ్చి అతన్ని తోస్తూ "చల్....చల్‌రే...." అని బయటదాకా ఈడ్చుకెళ్ళాడు.

హంసకి ఏడుపు ఎగదన్నుకు వచ్చింది.

"ఇంద" దగ్గరకొచ్చి కర్చీఫ్ అందించింది తార.

"ఆ ప్రభు నిజంగా నీ పాలిట ప్రభువేనే! లేకపోతే ఈ వెధవవల్ల నీ జీవితం ఈరోజు నాశనం అయిపోయి వుండేది!"

కళ్ళు తుడుచుకుంటున్న హంసవాహిని ఆలోచించింది. "నిజమే....కానీ ఏపీ పట్టించుకోని ఆ వ్యక్తి ఈ విషయం మాత్రం ఎందుకొచ్చి మరీ చెప్పాడబ్బా?" అంది.

"జెలసీ అయుంటుంది" తార చెప్పింది.

"జెలసీనా....ఎందుకూ?"

"పిచ్చిదానా! ప్రేమ వున్నచోటే జెలసీ వుంటుంది. అతను నిన్ను ప్రేమిస్తున్నాడనుకుంట."

హంసవాహినికి ఆ మాట చాలా తియ్యగా అనిపించింది.

"ఏదీ మళ్ళీ చెప్పు" అంది.

"అర్థమవుతుంది మరి...." సీరియస్‌గా అని ఫక్కున నవ్వింది తార.

హంసకి ఆ మాట మననం చేసుకున్నకొద్దీ ఎంతో హాయిగా అనిపించింది.

* * * *

ప్రభు, అతని తండ్రి ఎయిర్ కూలర్స్ షాపుకి వెళ్ళారు.

"ఏ.సీ. చేయిద్దాం అంటే మీ అమ్మ కరెంట్‌బిల్లు దెబ్బ పడదెబ్బకన్నా ప్రమాదంగా తగులుతుందని భయపడుతోంది...." అన్నాడు సీతారామయ్య.

ప్రభు చిన్నగా నవ్వుతున్నవాడల్లా అద్దాల తలుపు అవతల నిలబడి మాట్లాడుతున్న హంసవాహినిని చూసి ఆగిపోయాడు.

సీతారామయ్య లోపలికి అడుగుపెట్టగానే "మీరూ ఎయిర్ కూలర్ కొనడానికొచ్చారా?" అని అడుగుతూ దగ్గరకొచ్చాడు రామనాథం.

"అవును....మీరూ ఇవాళే కొనడానికి రావడం విచిత్రం" అన్నాడు సీతారామయ్య.

వాళ్ళిద్దరూ మాట్లాడుకుంటుండగా ప్రభు హంసవైపు నడిచాడు.

షాపు ఓనర్‌తో సీరియస్‌గా ఇన్‌స్టాల్‌మెంట్స్ ఎప్పుడెప్పుడు కట్టాలో చర్చిస్తున్న హంస అతన్ని చూసి ఆనందంగా "అమ్మయ్య... తెలిసిన వాళ్ళెవరైనా వస్తే బావుండు అనుకుంటుంటే దేవుడు పంపినట్లు వచ్చారు. కాస్త ష్యూరిటీ కోసం సంతకం పెడ్తారా?" అడిగింది.



"ఇన్‌స్టాల్‌మెంట్స్ మీద కొంటున్నారా?" అడిగాడు.

"అవును.... కొనాల్సిన పరిస్థితులు వచ్చాయి" తలొంచుకుని అంది.

ప్రభు పేపర్స్ తీసుకుని మౌనంగా సంతకాలు చేశాడు.

"థ్యాంక్స్" అంది హంస.

అమెరికానుండి మా అబ్బాయీ, కోడలూ వస్తున్నారు. వాళ్ళక్కడ వేడి తట్టుకోలేరనీ, మా హంస ఇన్‌స్టాల్‌మెంట్స్ మీద కూలర్ కొంటోంది" అని పెద్ద గొంతుతో రామనాథం చెప్పడం వినిపిస్తోంది.

సీతారామయ్య ఆశ్చర్యంగా— "పోయినసారి వచ్చినప్పుడు మీ అబ్బాయి వాళ్ళ అత్తగారి ఇంట్లోనే వుండిపోయి, మీ మొహమే చూడలేదనీ, పెద్దకూతురి పెళ్ళికి రూపాయి కూడా సాయం చెయ్యకపోగా, పోయినప్పుడూ రాలేదనీ, అతని మొహం ఇక జన్మలో చూడననీ మొన్నెప్పుడో నాతో అన్నారుగా!" అన్నాడు.

"అన్నాననుకోండి! ఎంతయినా....పుత్రుడు పున్నామ నరకం దాటిస్తాడని పెద్దలంటారు కదండీ....ఆడపిల్ల ఆడపిల్లే....కొడుకు కొడుకే.... చస్తే తలకొరివి పెట్టేవాడూ, ఇంటి పేరు నిలబెట్టేవాడూనూ!" అన్నాడు రామనాథం.

ఆ మాటలంటున్న రామనాథంకేసి ఓసారి ఛీత్కారంగా చూసి, హంసవాహినివంక తిరిగాడు ప్రభు.

అమాయకంగా మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ లెక్కకట్టి డబ్బు చెల్లిస్తోంది.

అమెరికా నుండొచ్చి ఒక చీరో, సెంట్‌బాటిలో ఇచ్చి వున్నన్నాళ్ళూ రాజభోగాలందుకొని వెళ్ళే ఆ అన్నయ్యా, వదినా తనని ఎక్స్‌ప్లాయింట్ చేస్తున్నారని చెపితే ఆ చిన్నబుర్రకి అర్థంకాదు అనుకున్నాడు.

హంస తలెత్తి తనవంకే రెప్ప ఆర్పకుండా చూస్తున్న ప్రభుని చూసి "ఏమిటి చూస్తున్నారూ?" అంది.

"బ్రా స్ట్రాప్ బయటకొచ్చింది....సరిచేసుకో" అన్నారు.

ఆమె అదిరిపడి సరిచేసుకుంది.

ఆమె ఉలికిపాటు చూసి ప్రభు నవ్వాడు.

మాయలాంటి అమ్మాయితో తనీమాట అంటే "అయితే చెయ్యరా" అనేస్తుంది. ఇలా మొహం కుంకుమ అద్దినట్లు ఎర్రబడదు. బావుంది! అనుకున్నాడు ఆమె మొహాన్ని పరీక్షగా చూసి.

"ఒరేయ్! ఇది తీసుకుందాం...." తండ్రి పిలిచాడు.

"వస్తానూ!" చిన్నగా నవ్వి ప్రభు అటు వెళుతుంటే—

హంస అంది. "నవ్వితే మీరూ బాగానే వుంటారు"అని.

• • • •

ఆ రాత్రి హంస చాలా రోజుల తర్వాత బ్యాగ్‌లోంచి ఆటోగ్ర బుక్ తీసి చూసింది. అందులో మడిచిపెట్టిన పేజీ తీసి — పెదవులకి గ హత్తుకుంది.

అక్కడ ప్రభు గుబురుమీసం తగిలినట్లుగా తోచి చటుక్కున పులు వెనక్కి తీసేసుకుంది.

ఒక నిమిషం తర్వాత మళ్ళీ నెమ్మదిగా పెదవులు....ముం తీసుకెళ్ళింది. ఈసారి అతని మీసం గిలిగింతలు పెడుతున్నట్లు అనిపిం పెదవులు వెనక్కి తీసుకోలేదు. అలాగే ఆన్చి వుంచింది.

'నీ బ్రా స్ట్రాప్ బయటకొచ్చింది....సరిచేసుకో.'

ఆమె ఉలిక్కిపడి కళ్ళు తెరిచింది.

'ఛ! అలాంటి మాటలు పెళ్ళయ్యాక భర్త నలుగురిలో అ భార్య సిగ్గుపడుతుంది. ఇతనికేం చనువుందని షాప్‌లో అనేసాడు ఎవరూ వినలేదు కాబట్టి సరిపోయింది. వింటే సిగ్గుతో ప్రా పోయేవి.'

ఆమె గట్టిగా కళ్ళు మూసుకుంది.

మళ్ళీ ప్రభు తలపులు చుట్టుముట్టాయి.

"ఆటోగ్రాఫ్ ఇవ్వరూ?"



"పటం కట్టించుకుని పూజ చేస్తావా?"

ఆమెకి నవ్వొచ్చింది. హృదయంలో నీకు ఎప్పుడో పటం కట్టాను. నువ్వు నీకు తెలీకుండానే ఈ మనసుమీద ఎప్పుడో సంతకం చేసేసావు."

"తారలెల్ల పగలు పరదాల దాగే
రాత్రివేళ నవి దిగంబరములయ్యె."

అన్నాడు గాలిబ్. అలాగే ఆమెకి అతనితో పరిచయం అయిన క్షణం నుండీ జరిగిన సంఘటనలూ, వాటి తాలూకు స్పందనలూ ఆ రాత్రి ఆమెకు నిదురని దూరం చేసాయి.

"నా హృదయమేదటో యెవో నన్నడుగకు
నేను వెదుకాడుచుండగా నీకు దొరికె...."

ఎక్కడో తియ్యగా మూల్గుతున్న పారిజాతాలు పరిమళాలు వరిచాయి. హృదయం సెగలు పొగలయ్యే. చల్లనివేళ నాలోని మచ్చలన్నీ విరహిణుల చూపులు కాల్చినవేళే అన్నట్లు నవ్వుతున్నాడు చందమామ.

"ఏయ్....నీ కూతురూ, నువ్వూ ఏం చేస్తున్నారో....డబ్బులు ఎలా తగలపెడుతున్నారో నాకు తెలుసు! పిలు....దాన్ని బయటకి పిలెహే...." కర్కశంగా బావ గొంతు వినిపించింది.

"ఇంత రాత్రివేళా?" తండ్రి అంటున్నాడు.

"కాబోయే పెళ్ళాంతో సరసాలాడ్డానికి రాత్రికాక పగలొస్తానా? పిలెహే!"

అయ్యో....గొడవ చెయ్యకు! అందరూ నిద్రలేస్తారు. న్యూసెన్స్ కేసు పెడ్తారు."

"ఏరా....ముసలినక్కా....పిలుస్తావా లేదా....అసలు నిన్నూ...."

ఆ తర్వాతొచ్చే బూతులు వినలేనట్లు హంస గబుక్కున లేచి బైట కొచ్చింది.

చలపతి తాగి తూలుతూ రామనాధం వారిస్తున్నా వినకుండా సామాన్లన్నీ తీసి విసిరేసి చిందర వందర చేస్తున్నాడు.

ఎయిర్ కూలర్ షాప్‌లో మిమ్మల్ని చూసాను....నాకిప్పుడని డబ్బులులేవు. కానీ....అన్నీ కొనుక్కోడానికి వస్తాయా? చెప్పరా చెప్పు నీ కూతురు ఏంచేసి తీసుకొచ్చింది కూలర్ కొనడానికి డబ్బు?"

"వదులు....కాలర్ వదులు" రామనాథం కీచుగా అరిచాడు.

"హంస ఇంక ఊరుకోలేక "ఏయ్!ఏమిటీ అర్ధరాత్రి న్యూసెన్స్!" అంది.

చలపతి రామనాథాన్ని విడిచిపెట్టి హంస దగ్గరకి వచ్చాడు.

"పగలొచ్చి అరిస్తే....నువ్వు కేర్ చేస్తావా? తాగకుండా బుద్ధిగ వచ్చి నా డబ్బులు నా మొహాన కొట్టు తల్లీ అంటే నువ్వు యిస్తావా....! అందుకే నీలాంటివాళ్ళు పరువు....పరువు....అని ప్రాణం దీసుకుంటారని తాగేసి....ఇలా అర్ధరాత్రిళ్ళొస్తాను....రా! డబ్బు ఇయ్యకపోతేపోనీ మని టికి పోదాం పద....పెళ్ళాం లేక రాత్రిళ్ళు ఇంటికి పోవాలనిపించడ లేదు...."

చలపతి ఆమె మెడకింద చెయ్యివేసి పైట పట్టుకుని గట్టిగ గుంజాడు.

"అమ్మో....అయ్యో....పిల్లని లాక్కుపోతున్నాడు.... ఎవరైన వచ్చి కాపాడండి" అంటూ రామనాథం గగ్గోలు పెట్టాడు.

"వదులు....వదులు...." హంస గింజుకుంటున్నకొద్దీ వినోదంగ చలపతి ఆమె పైటకొంగుని పట్టి మెట్లమీదుగా లాక్కుపోతున్నాడు.

ఇంతలో అనుకోకుండా చలపతి కళ్ళు బైర్లుకమ్మే విధంగా మూ మీద ఒక పిడికిలి బిగించిన ముష్టిఘాతుకం తగిలింది.

అతను కిందపడి, బలవంతంగా కళ్ళువిప్పి చూస్తే ప్రభు కని చాడు.

"ఎవర్రా నువ్వు?" అని ఏదో అనబోతుండగా ఇంకో గుద్దు పె మీదపడి సైకిల్‌కింద పడిన కుక్కపిల్లలా అరిచాడు చలపతి.

ప్రభు ఆపకుండా అతన్ని ఇంకో గుద్దుతో మెట్లకిందకెళ్ళి పడే చేసాడు.



చలపతి వెళ్ళి క్రోటన్స్ మొక్కలు పెట్టిన కుండీలమీద పడ్డాడు.

ప్రభు మళ్ళీ లేపి "ఇది నా నిద్ర చెడగొట్టినందుకు...." అని కొట్టాడు.

ఈసారి కిందపడ్డ చలపతి లేవలేకపోయాడు.

ప్రభు బలవంతంగా లేపి "ఇది మా పూలకుండీలు పగలకొట్టి నందుకు...." అని గుప్పెట బిగించి మొహంమీద కొట్టేసరికి వికృతంగా రక్తం కారుతున్న మూతితో బొంగురుగా కేకలు పెట్టాడు చలపతి.

హంసకి ఇదంతా పైనుండి చూస్తుంటే గుండెల్లో మండుతున్న అగ్నిని ఎవరో చల్లార్చినట్లు చెవ్వసగా అనిపించింది. ఇంకా....ఇంకా కొట్టనీ, అక్క మంటల్లో కాలిపోతూ అరిచినట్లు అరవాలి. వీడి మాటలకది అవమానంతో ఏడ్చినట్లు వీడు ఏడవాలి! నిలువునా వీడూ మాడిపోవాలి. మసైపోవాలి అనిపిస్తోంది.

"వదులు....కాళ్ళు పట్టుకుంటా....వదులు...." నేలమీద పాకుతూ అన్నాడు చలపతి.

"ఒద్దు. ఇంకా కొట్టండి. చావనీయండి" మేడపైనుండి అరిచింది కసిగా హంస.

ప్రభు తలెత్తి చూసాడు.

ఆమె కళ్ళల్లో అగ్నికీలలు కనిపించాయి.

ఇంకొక్కసారి పిడికిలి బిగించి చలపతిని లేపి నిలబెట్టి కొట్టాడు.

ధబ్‌మన్న చప్పుడుతో చలపతి కిందపడ్డాడు. మరి ఇక లేవలేదు.

హంస ఆపుకోలేని సంతోషంతో చప్పట్లు కొట్టింది.

స్వర్గం నుండి అక్క ఆత్మ సంతోషంగా పూలవానలు కురిపించి నట్లు అనిపిస్తోంది.

వెళుతున్న ఆటోని పిలిచి చలపతిని అందులో కుదేసి డబ్బులియ్య బోయాడు ప్రభు.

చలపతి మైకంలోనే "ఒద్దు....ఒద్దు" అన్నాడు.

ప్రభుకి నవ్వొచ్చింది. "చచ్చిపోయిన పెళ్ళాం మీదే ఇంకా డబ్బు సంపాదిస్తూ బతికేస్తున్నావ్. నీకు నేనిస్తే అభిమానమా? సిగ్గూ, శరం

లేనివాడివని నాకు తెలుసులేగానీ పో! ఇంకెప్పుడూ ఈ ఇంటి ఛాయ
రాకు" అని ఆటో అతన్ని "తీసుకు పో!" అన్నాడు.

లోపలికొస్తూ "ఇంక హాయిగా నిద్రపోవచ్చు" అన్నాడు.

"రౌడీ వెధవ అనుకున్నాను....ఇంటి వాళ్ళబ్బాయి మంచివాడే!" అన్నాడు తండ్రి.

"ధైర్యంలేని మంచితనం అంగవైకల్యంతో సమానం నాన్నా!" అని లోపలికెళ్ళింది హంస.

ఆమెకి ఆ రాత్రి వెన్నెల్లో మెహదీహసన్ గజల్ వింటున్న
ఆనందం కలిగింది ప్రభు రూపాన్ని గుర్తుచేసుకుంటుంటే.

'ఆజ్ హమారా ప్యార్ కీ... జాదూగరీ క్యా చీజ్ హై....' అన్న
గజీత్ సింగ్ గుర్తుకొస్తున్నాడు.

తన పైపమీద చెయ్యేసిన చలపతిని కొడుతున్న ప్రభు పదే ప
కళ్ళల్లో మెదులుతున్నాడు.

'అన్ని వేదనలకు నౌషధంబుండగా
ప్రేమ బాధకే లభింపదేల?'

* * * *

"మొత్తానికి సూపర్‌మేన్‌లా వెళ్ళి ఆ అమ్మాయిని రక్షించావ
మాట! అంతా ఫార్ములా ప్రకారమే అవుతోంది. వెంటనే మేడమీద న
చూసిన ఆ అమ్మాయి మనసు పారేసుకునే వుంటుంది...." అంది ప్ర
నోట్లోంచి సిగరెట్ తీసుకుని పీలుస్తూ మాయ.

"నేనేం హీరోయిజమ్ చూపించడానికి వెళ్ళలేదు. అర్ధరాత్రి ని
భంగం అయి సివిక్ రూల్స్ గుర్తుచేద్దామని వెళ్ళాను" చిరాగ్గా చెప్పా
ప్రభు.

వాళ్ళిద్దరూ లంచ్ టైంలో ఆఫీసు కేంటీన్‌లో కూర్చుని వున్నా

"నిజం చెప్పు. ఆ అమ్మాయి మీద అంతకుమించి స్పెష
ఇంట్రెస్టు ఏమీలేదా?" కవ్వించినట్లు అడిగింది.



"స్పెషల్ ఇంట్రెస్టంటే...." మాయ నోట్లోంచి సిగరెట్ లాక్కుంటూ ఆలోచించాడు. ఒకసారి పొగపీల్చి వదిలి అన్నాడు "ఆ అమ్మాయిని పాపం అందరూ ఎక్స్‌ప్లాయింట్ చేస్తున్నారు."

"వాళ్ళ తాగుబోతు బావ ఒక్కడేగా!" అంది.

"కాదు! మా హంస మా అందరికోసం కొవ్వొత్తిలా కరిగిపోతూ మాకు వెలుగునిస్తోంది. అది నాకు కూతురుకాదు. అమ్మ...అర్ధాన్నం.... అంటూ ఆమె జీతం, జీవితం రెండూ కర్పూరంలా కరిగించేస్తున్న ఆ తండ్రీ, అమెరికా నుండి ఫుల్ ఫ్యామిలీతో అప్పుడప్పుడూ వచ్చి హంస ఇంట్లో హాయిగా ఫ్రీ బోర్డింగ్, ఫ్రీ లాడ్జింగ్ పొంది ఓ చీరో, చిన్న సెంటు బాటిలో యిచ్చి ఆమెని సెంటిమెంటుతో పడగొట్టే అన్నా....అమాయకురాలని తెలియగానే వల వెయ్యడానికి సిద్ధమయిపోయే వేణులాంటివాళ్ళూ- అందరూ ఎక్స్‌ప్లాయింట్ చేస్తున్నారు. ఓ రకంగా తాగుబోతు బావే నయం నేను వెధవని! అని ఏమాత్రం సంకోచంలేకుండా, డబుల్ స్టాండర్డ్స్ లేకుండా ప్రకటిస్తున్నాడు" అన్నాడు. అంతలోనే ఆశ్చర్యంగా "అదేమిటీ హంస ఇటొస్తోందీ?" అన్నాడు.

అతను చెప్పిన తీరుకి మాయ పెద్దగా నవ్వుతూనే తల తిప్పి దూరంగా చూసి వెంటనే ఆపేసింది. ఆమె కళ్ళు ఆశ్చర్యంతో పెద్దవి అయ్యాయి. ఆ తరువాత చిరునవ్వుతో ప్రభువైపు తిరిగి "ఈ అమ్మాయేనా హంస? అయితే పారేసుకున్నమాట నిజమే!" అంది.

"ఏమిటి పారేసుకోవడం?" అడిగాడు.

"ఆ అమ్మాయి మనసు పారేసుకోవడం.... చూడు దాన్ని వెతుక్కుంటూ వస్తున్నట్లుంది పాపం" అంది.

హంస భుజానికి బ్యాగ్ వేసుకుని తిరునాళ్ళలో తప్పిపోయిన చిన్న పిల్లలా భయంగా అటూ ఇటూ చూస్తూ వస్తోంది.

"హంసా....ఇక్కడ.... ఇక్కడున్నాడు ప్రభు!" విజిల్ వేసి ఆ అమ్మాయిని చూడగానే చెప్పింది మాయ.

హంస మొదట మాయవైపూ, ఆ తర్వాత ప్రభువైపూ చూసి అటు నడిచింది.

"మాయ మోచేత్తో ప్రభుని పొడిచి "సూపర్‌గా వుంది గురూ.... క్యారీ ఆన్!" అంది.

హంస వాళ్ళ దగ్గరకి వచ్చి మొదటగా చూసింది మాయ చేతిలోని సిగరెట్‌ని.

"రా....కూర్చో.... ఈ అమ్మాయి మాయ.... నా ఫ్రెండ్" పరిచయం చేసాడు.

ఆమె అయిష్టంగానే చేతులు జోడించింది.

"మీ గురించి మా ప్రభు చెప్పాడు...." మాయ నవ్వుతూ అంది.

ఆమె ఎదురుగా కూర్చున్న హంస ఇబ్బందిగా కదిలింది. ఏమని చెప్పుంటాడు? మన టైప్ కాదు. శుద్ధ దద్దోజనం అనా? ఈ అమ్మాయి స్లీవ్‌లెస్ షర్టూ, జీన్స్‌పాంటూ, బాబ్డ్ హెయిరూ అంటే కొంపదీసి ప్రభుకి ఇష్టం కాదుకదా! అందుకే నావైపు అస్సలు ఇంట్రెస్టుగా చూడడనుకుంటా. ఈ చీరా, జాకెట్టూ, జడా, పువ్వులూ, కుంకుమబొట్టూ చూస్తే పగటివేషం చూసినట్లుంటుందేమో!

"ఏమిటిలా వచ్చావూ?" మాయ చేతిలోంచి సిగరెట్ తీసుకుంటూ అడిగాడు.

ఆ మార్పిడి హంస కళ్ళింతింత చేసుకుని చూసింది.

అతను అడిగిన ప్రశ్న గుర్తుకొచ్చి "నిన్న మీరు చేసిన సహాయానికి థాంక్స్‌చెప్పి పోదామని వచ్చాను" అంది.



"అనుకున్నాను" నవ్వుతూ అని లేచింది మాయ. "నేను హాస్పిటల్‌కి వెళ్ళాలి. ఎక్స్‌క్యూజ్‌మీ!" అంది హంసతో.

"హాస్పిటల్‌కా! ఎందుకూ?" అడిగాడు ప్రభు.

మాయ జుట్టు సవరించుకుంటూ "చిన్న పనిపడింది....అబార్షన్!" అంది.

హంస ఉలిక్కిపడింది.

"మళ్ళీనా?" చిరాగ్గా అడిగాడు ప్రభు.

ఈ ప్రశ్నకి హంస షాక్ తిన్నట్లు చూసింది.

"ఇదే ఆఖరిసారి అనుకుంటున్నాను. నా కోసం కాదు-డాక్టర్ తిడుతోంది చెయ్యలేక...." అని నవ్వింది.

ప్రభు కూడా నవ్వి "టేక్ కేర్ ....బై" అన్నాడు.

"బై హంసా....బై....బై!" అని మాయ వెళ్ళిపోయింది.

వెళుతున్న ఆమెని ఎనిమిదో వింతలా చూసి, ప్రభువైపు తిరిగి అంది హంస "ఆ అమ్మాయికి పెళ్ళయిందా?"

"లేదు" ముక్తసరిగా అన్నాడు.

"మరి....అబార్షన్ అంటుందేమిటి?" ఆశ్చర్యంగా అడిగింది.

"పెళ్ళికీ....దానికీ సంబంధం లేదని నీకు తెలీదా?" నవ్వుతూ అన్నాడు.

"అయ్యో...." అని హంస నోరు మూసుకుంది. ఆ తర్వాత "ఛీ. ఆడపిల్లేనా?" అంది ఛీత్కారంగా చూస్తూ.

"కాబట్టే అబార్షన్‌దాకా వచ్చింది" చాలా తేలిగ్గా అన్నాడు.

ఆమె ఇంకా అలాగే మొహంపెట్టి చూస్తుండడంతో ముందుకి వంగి అన్నాడు. "సాధారణంగా మగవాళ్ళు ఇలాగే బతుకుతుంటారు కానీ అబ్జర్వేషన్లవీ వాళ్ళకి వుండవు.

అలా అంత మామూలుగా చెపుతున్న అతన్ని రోషంగా చూసింది. ఆ తర్వాత ఏం మాట్లాడకుండా చీరకొంగు ముడులేస్తూ కూర్చుంది.

"టీ తెప్పించనా?" అడిగాడు.

"ఒద్దు!"

"ఏం కావాలి?"

"ఆ అమ్మాయిలాంటి వాళ్ళతో మీరు ఫ్రెండ్‌షిప్ చెయ్యడం మానెయ్యాలి" అంది.

ఊహించని ఆ మాటకి పరమ ఆశ్చర్యంగా చూసాడు.

"నాకు....నాకు మీరు ఆ మాయతో అంత క్లోజ్‌గా వుండడంఇష్టం లేదు" ఎర్రనైన మొహంతో అంది.

ప్రభు సీరియస్‌గా అడిగాడు. "హంసా! నువ్వు నాకెంత కాలంగా పరిచయం?"

"నలభై ఆరు రోజులుగా...." అంది.

"రోజులేగా! మరి ఐదేళ్ళుగా పరిచయం వున్న మాయ నీ గురించి నాతో అలా అనలేదే?"

ఆమె జవాబు చెప్పలేనట్లు చూసింది.

"అందుకే నాకు మాయలాంటి అమ్మాయిలంటేనే ఇష్టం."

అతను చెపుతున్నాడు. ఆమె ముఖంలో ఆశాభంగం, అవమానం పోటీపడ్డాయి.



అసలు ఆడపిల్లలు ఇలా పరిచయం అవగానే అలా ఎదుటివాళ్ళని హోల్డ్ చెయ్యడానికి ఎందుకు తాపత్రయపడతారో నాకు అర్థంకాదు" చిరాగ్గా అన్నాడు.

"బికాజ్ ఐ లవ్ యూ!" అంది.

తప్పుగా విన్నానేమో అనుకుని ఆమెవైపు సూటిగా చూశాడు.

హంస తల వంచుకునే వుంది. కళ్ళు మాత్రం పైకెత్తి "నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను నిజం!" అంది.

"ప్రేమ....లవ్....? మైగాడ్....అసలు నా గురించి నీకేం తెలుసని?" తీవ్రంగా అడిగాడు.

"మీ మంచితనం—ధైర్యం—సూటిగా అనుకున్నది అనుకున్నట్లుగా మాట్లాడే స్వభావం—అన్నీ నచ్చాయి. నాకు మీలాంటి వాళ్ళు జీవితంలో ఇంతకుముందెన్నడూ కనిపించలేదు. కనిపించివుంటే నేనూ కాస్త ధైర్యంగా వుండేదాన్ని" అంది.

ప్రభు నవ్వాడు. "నా గురించి నీకు తెలుసని చెప్పావు. కానీ నీ గురించి నాకు ఏమీ పెద్దగా తెలీదు. తెలిసినదల్లా నవ్వుకోడానికి పనికివచ్చే మేటర్ మాత్రమే...."

ఆమె చిన్నబోయినట్లు చూసింది.

"నీకు నామీద కలిగింది ప్రేమ కాదు! ఎట్రాక్షన్ మాత్రమే. నువ్వు చూసిన అందరిలోకి నేను డిఫరెంట్‌గా కనిపించడమే అందుకు కారణం. లవ్....అనే పదం అంత త్వరగా....అంత తేలిగ్గా ఎందుకు వాడతారో మీరు నాకు అర్థం కాదు" అతని స్వరంలో చిరాకు తొంగిచూసింది.

"మానవ సంబంధాలన్నీ కేవలం కన్వీనియెన్స్ కోసం ఆపర్ట్యూనిటీవల్ల ఏర్పడేవే. వాటికి ప్రేమనే పెద్ద పేరెందుకు?"

హంస బాధగా దుఃఖాన్ని దిగమింగుకుంటూ "నేను మిమ్మల్ని ప్రేమించాను. పెళ్ళి చేసుకుంటే మిమ్మల్నే చేసుకుంటాను" అంది.

"ఇదంతా పెళ్ళి గురించా....ఆ విషయమే ముందు మాట్లాడవచ్చుగా. ఈ ప్రేమ అనే వేస్ట్ టాపిక్ ఎందుకూ?" అన్నాడు.

హంస కళ్ళు తుడుచుకుని "మీరు నాగురించి తేలిగ్గా అనుకున్నా సరే. అని చెప్పేస్తున్నాను. నేను జీవితంలో మొదటిసారిగా మీ గురించే ఇలా ఆలోచించాను. పెళ్ళంటూ చేసుకుంటే మిమ్మల్నే చేసుకోవాలనుకుంటున్నాను" అంది.

"మొదటిసారిగా నీమీదున్న తేలికభావం పోయింది. ఇంతధైర్యంగా నీకు కావల్సింది చెప్పడం నాకు నచ్చింది. ఇంక పెళ్ళి విషయమంటావా? ఆలోచించుకోవడానికి నాకు టైం కావాలి" అన్నాడు.

"ఎంత టైం కావాలి?" అడిగింది.

"నాలుగైదు రోజులు" అన్నాడు.

"సరే!" ఆమె లేచి "వెళ్ళొస్తానూ!" అని బయలుదేరింది.

ప్రభు ఇంకో సిగరెట్ జేబులోంచి తీసి వెలిగించాడు. అతనికి ఇంకా హంస చెప్పిన విషయం ఆశ్చర్యంగానే వుంది.

* * * *

ఆ వేళ్టికి నాలుగు రోజులయింది అనసూయా, భర్త, మంగతాయారుని తీసుకుని కాకినాడ నుండి దిగి.

ఏ రోజుకారోజు ఆదిలక్ష్మి పెళ్ళి విషయం వాళ్ళు కదపబోతే, ఈ రోజు మంచిరోజు కాదని, వర్జ్యం వుందని తప్పించేస్తోంది. వాళ్ళ సంబంధం కాదంటే, అనసూయ ముక్కు చీది ఏడుస్తూ చేసే గలాటా ఆమె వూహించగలదు.

ఆ రోజు రాత్రి మాత్రం అనసూయ భర్త పార్థసారధి భోజనంచేసి తీరిగ్గా ఆకులు నములుతూ సీతారామయ్యతో విషయం కదిపాడు.



"నాకున్నది ఒక్కగానొక్క పిల్ల. రొంగాకు వ్యాపారంచేసి నేను బాగానే గడించాను. ఇరవై లక్షల క్యాష్....పల్లెటూర్లోని ముప్పై ఎకరాల మాగాణి. తదనంతరం కాకుండా కావాలంటే ఇప్పుడే రాసిచ్చేస్తాను. ముహూర్తాలు ఎప్పుడు పెట్టుకోవాలో చెప్పండి బావగారూ!" అన్నాడు.

అనసూయ అందుకుని "మా మంగకి బావంటే ప్రాణం....సినిమా హీరోలా వుంటాడు. హైదరాబాద్ బావనే చేసుకుంటానని పట్టుపట్టి శేషమ్మ కొడుకుని కాదంది" అంది.

సీతారామయ్య చిద్విలాసంగా వక్కలు నములుతూ వింటున్నాడు.

ఆదిలక్ష్మికి నిమిషానికోసారి పౌడర్ రాసుకుంటూ, కళ్ళచివర్ల చీపురుపుల్లతో కొమ్ముల్లా కాటుక గీతలు దిద్దుకునే మంగతాయారు గుర్తు వస్తేనే ఒళ్ళు మండిపోతోంది.

ఇక లాభంలేదని తెగించి "మా ప్రభుకి ఇష్టంలేదని వెంకటేశం పెళ్ళిలోనే చెప్పాడుగా" అంది.

"వాడి మొహం. చిన్నకుంక....ఇంత ఆస్థి పరాయిగా పోతుంటే పెద్దలు నచ్చచెప్పి మెడలు వంచి వాడికి పెళ్ళిచేయాల్సిందిపోయి, ఇలా మాట్లాడతారేమిటమ్మా? ఏం బావా! నీ ఇన్నేళ్ళ ఉద్యోగంలో గాడిదచాకిరీ చేసి సంపాదించింది ఈ డాబా ఇల్లు ఒక్కటేగా?" అడిగాడు హేళనగా పార్థసారధి.

ఆదిలక్ష్మికి ఒళ్ళు మండిపోయింది. అయినా ఆడబిడ్డ భర్తని ఏమీ అనలేక సహనం భరించి ఊరుకుంది.

సీతారామయ్య కోపం తెచ్చుకోలేదు. నవ్వుతూ- "బావా! ఈ ఇల్లే కాదు, అంతో ఇంతో పరువూ, మంచి పేరు కూడా సంపాదించుకున్నాను. అవిచాలు ఈ జీవితం వెళ్ళిపోవడానికి" అన్నాడు.

అనసూయ దీర్ఘంతీస్తూ "కౌన్‌బనేగా కరోడ్‌పతీలోలాగా అలస
లేకుండా కూర్చునితింటే తరగనంత ఆస్థితో పిల్లొస్తుంటే ఏమిటింత ఆలో
చన అన్నయ్యా? సామెత వూరికే పుట్టలేదు. పిలిచి పిల్లనిస్తామంటే నిక్కి
నీల్గారనీ" అంది.

ఆదిలక్ష్మి ఇంక వూర్కోలేక—"మా ప్రభకి నచ్చడం ముఖ్య
మూడు కాదు" అంది.

"ఏం....నా పిల్లకేం తక్కువా? వాళ్ళ స్కూల్లో దీన్ని జయప్ర
అనేవారు తెలుసా? దానికి తెలిసినన్ని స్టయిల్స్ ఈ పట్నంలో అ
పిల్లలకి తెలుసేమో చూద్దాం రమ్మను" అంది కోపంగా.

"అంటీ!" అన్న పిలుపుతోపాటు బ్యాగ్ భుజాన వేసుకుని హం
వచ్చింది.

అందరూ మాటలాపి ఆ అమ్మాయివంక చూశారు.

హంస చేతిలోని చేమంతి పూలదండని ఆదిలక్ష్మికి ఇస్తూ "గు
కెళ్ళి అర్చన చేయించి వస్తున్నాను. బాబా మెడలో వేసిన మాల మీకివ్వా
లనిపించింది" అంది.

ఆదిలక్ష్మి ప్రేమగా హంస తల నిమురుతూ "గురువారం కూ
కాదు. ఈవేళప్పుడు గుడికెందుకెళ్ళావ్?" అంది.

"ఒక కోరిక కోరడానికి. అవుతుందో లేదో రిజల్ట్స్ నాలుగైదు
రోజుల్లో తెలుస్తాయి" అని నవ్వి, "వస్తానాంటీ!" అని మేడమీదకి వె
పోయింది.

"ఎవరా అమ్మాయి?" కుతూహలంగా అడిగింది అనసూయ.

"మా మేడమీద తండ్రితో అద్దెకుంటుంది. చాలా మంచి అమ్మాయి
ఉద్యోగం కూడా చేస్తుంది" అన్నాడు సీతారామయ్య.



అనసూయ ముఖం అంతా చిట్లించి, "ఆ వాయిల్ చీరా, ముఖాన కుంకుమబొట్టూ చూసి మీ ఇంట్లో వంట చెయ్యడానికి వచ్చింది అను కున్నాను. మా మంగని చూసావా? కట్టిన చీర ముడత పడనీయదు. అది హైహీల్స్ వేసుకుని టకటక నడుస్తుంటే 'ఎఫ్.టి.వి.'లో చూపించినట్లుం టుంది" అంది."

"అయినా ఇంట్లో వయసులో వున్న అబ్బాయిని పెట్టుకుని ఎవ రైనా పెళ్ళికాని అమ్మాయికి అద్దెకిస్తారా....అసలే ఈ ఉద్యోగాలు చేసే అమ్మాయిలు చాలా ఫాస్ట్‌గా వుంటారు" అన్నాడు పార్థసారథి.

"ఈ అమ్మాయిని చూసారుగా! పద్ధతిగా వుంటుంది. బంగారుతల్లి" అంది ఆదిలక్ష్మి.

అనసూయ ముఖం అంతా ముడుచుకుని "ఇంతకీ మేము హైదరా బాదు ఇంత ఖర్చు చేసుకుని సెకండ్ ఏ.సి.లో రిజర్వేషన్ చేయించుకుని వచ్చింది బిర్లామందిర్, కుతుబ్‌మినార్ చూడటానికి కాదు, బుద్ధ విగ్ర హంలా నీళ్ళల్లో నిలబడ్డ విన్ను చూడటానికి కాదురా అన్నయ్యా....మా మంగకీ, మీ ప్రభాకరానికీ పెళ్ళిసంబంధం కుదుర్చుకుని సాధ్యమైనంత తొందరలో ఇద్దరికీ ముడెట్టెయ్యడానికి. ఏమంటావ్— ఒక్క మాటలో చెప్పు" అంది.

సీతారామయ్య గొంతు సవరించుకుని అన్నాడు- "వాడికి పదేళ్ళు దాటాక, వాడేసుకునే షర్టు విషయంలో కూడా నా ఇష్టం సాగనివ్వలేదు వాడు. ఇక జీవితాంతం భరించే భార్య విషయంలో నా మాట వింటా డంటావా.... అనసూయా! మన రోజులు పోయాయి. పెద్దాళ్ళు నిశ్చ యించడానికి పిల్లలు తలలూపి చేసుకోడానికి. అలాగని మీ అమ్మాయికి ఏదో తక్కువని కాదు. వాడికి కొన్ని అభిప్రాయాలున్నాయి. కొన్ని ఆలో చనలున్నాయి. అందుకే వద్దన్నాడు."

"ఏమిటో మీ అభిప్రాయాలు?" వ్యంగ్యంగా అడిగాడు పార్థ సారధి.

"అవి నాకు అర్థమయితే కదా....మీకు చెప్పడానికి" అని నవ్వాడు సీతారామయ్య.

"పోనీ మా మంగని వదిలి వెళ్ళమంటావా? కొన్నాళ్ళు కలిసి తిరిగితే మనసు మారిపోతుంది" అంది అనసూయ.

"వద్దు.... మీ అమ్మాయి వయసులో వుంది. ఇక్కడ వదిలివెళ్ళద్దు" భయంగా అంది ఆదిలక్ష్మి.

"ఏం– అంత నమ్మకం లేదా మీ అబ్బాయిమీద?" అడిగింది అనసూయ.

ఆదిలక్ష్మి పైకి అనలేదు. "రాత్రి సెకండ్ షోకి వెళదామని ఓ ఉత్రాద్ని ఒంటరిగా కలిసి అడిగిన నీ కూతురిమీదే లేదని' మౌనంగా వుంది.

"అసలు వాడు మా మంగని నిదానంగా చూశాడో, లేదో? చూస్తే అదిరిపోతాడు....మంగా....మంగా...." అని పిలిచింది అనసూయ.

మంగ పరిగెత్తుకుంటూ, ఎత్తు గుండెలతో దుపట్టా లేని పంజాబీ డ్రెస్‌లో "ఏమిటమ్మా?" అంటూ పరిగెత్తుకొచ్చేసింది.

"నువ్వు ఆ మధ్య కుట్టించుకున్న 'హమ్ ఆప్‌కే హై కౌన్' డ్రెస్ వేసుకుని బావకి చూపించావా?" అడిగింది అనసూయ.

"వద్దు.... 'అమ్మా అబ్బాహై కౌన్' అని తిట్టినా తిడతాడు మా వాడు. వాడి టేస్ట్ చాలా డిఫరెంట్" అన్నాడు సీతారామయ్య.

"ఇంకా మోడన్‌గా వుండాలా?" అడిగింది మంగ వయ్యారంగా నిలబడి.

"అడిగో....ప్రభు వచ్చాడు. వాడినే అడగండి" అన్నాడు ఇంట్లోకి వస్తున్న ప్రభుని చూసి సీతారామయ్య.



ప్రభు లోపలికొస్తున్నవాడల్లా ఆగి, "కమ్ మాయా!" అన్నాడు.

ఆ వెనకాలే వస్తున్న మాయను చూసి నోళ్ళు తెరిచేశారంతా.

నిర్లక్ష్యంగా వదిలేసిన జుట్టూ, చేతిలో సిగరెట్టూ, జీన్స్‌ప్యాంటూ, పొట్టమీదనుండి ముడేసుకున్న షర్టూ.

"జస్ట్ ఏ మినిట్....నువ్వు అడిగిన పుస్తం తెచ్చిస్తాను" అని గదిలోకి వెళ్ళాడు.

మాయ సిగరెట్ అక్కడున్న యాష్‌ట్రేలో పారేసి, "హలో ఎవ్రీబడీ!" అని విష్ చేసింది.

"హలో....హలో...." సీతారామయ్య ఒక్కడే ప్రతిగా విష్ చేశాడు.

ఆదిలక్ష్మికి ఆ సమయంలో ప్రభు మాయని వెంటేసుకురావడం చాలా ఆనందాన్ని కలిగించింది. వస్తున్న నవ్వుని ఆపుకుంటూ మంగ తాయారు వైపు చూసింది.

ఆ పిల్ల మొహంలో టార్చ్‌లైటు వేసినా వెలుతురు కనపడనంత చీకటి. చెమటలుపట్టి పౌడర్ చెంపల పక్కలనుండి కారిపోతోంది. మే నెల ఎండల్లో రాజమండ్రిలా వుంది వాళ్ళ పరిస్థితి.

పార్థసారథి తెరిచిన నోరు తెరిచినట్టే వుండిపోయింది.

అనసూయకి పక్కపలుకు గొంతులో పడి పొలమారినంత పనయింది.

ప్రభు గదిలోంచి వచ్చి, "ఇదిగో బుక్. ఈ సీడీ కూడా చూడు....స్టీవ్ మార్టిన్ లేటెస్ట్ మూవీ!" అన్నాడు.

"థాంక్స్....వస్తానూ!" అంది మాయ.

"నా బైక్ తీసుకెళతావా? ఇదిగో కీస్" జేబులోంచి తీసి అందించాడు.

"ఓ.కె....మార్నింగ్ వచ్చి పికప్‌చేసుకుంటాను....బై....బై ఎ
బడీ!" అని మాయ వెళ్ళిపోయింది.

ప్రభు హాల్లోకి రాగానే తండ్రి అన్నాడు- "ఉండరా....నీ
మాట్లాడాలనే పాపం కాకినాడ నుండి వచ్చారు మీ అత్తయ్య, మావయ్య

"ఏం-ఎస్.టి.డి. చేసి మాట్లాడవచ్చుగా?" అక్కడున్న ఉయ్య
బల్లమీద కూర్చుంటూ మంగకేసి చూసి అన్నాడు.

మంగ వెంటనే ఏయ్యారంగా చూసి, వాళ్ళమ్మ వెనకాలకెళ్ళి
బడింది.

అతనికి మాట్లాడబోయే టాపిక్ అర్థమైంది.

"మీ అత్తయ్య వాళ్ళ మంగని చేసుకోమని విన్న అడగ
కొచ్చింది. వాళ్ళ నాన్న ఇరవై లక్షల క్యాష్, ముప్పై ఎకరాల మాగా
తదనంతరం కాకుండా ఇప్పుడే రాసి ఇచ్చేస్తాసంటున్నాడు. మంగ నీ
చేసుకోవాలని ఆశపడుతోందిట.... ఇదీ విషయం....నీ అభిప్రాయ
చెప్పు....పాపం వాళ్ళకి ఇప్పటికే చాలా కాలయాపన జరిగింది" అన్నా
సీతారామయ్య.

ప్రభు ఆశ్చర్యంగా "ఇంత ఇచ్చి పిల్లని పంపే వాళ్ళకి కాకినా
నుండి హైదరాబాద్ లోపల పెళ్ళి కొడుకే దొరకలేదా?" అన్నాడు.

"దొరకక కాదు నాయనా! అయినవాళ్ళం! ఆస్తి పరాయిగాపోకుం
నా పుట్టింటికే చెందాలని నా ఆశ!" అంది అనసూయ.

"బేరం బాగానే వుంది!" గెడ్డం నిమురుకుంటూ ఆలోచించా
ప్రభు.

కొంపదీసి 'ఊ' అనెయ్యడు కదా అని ఆదిలక్ష్మి కంగా
చూస్తోంది. ఆమెకి ఆ నిమిషంలో మంగకన్నా మాయ కూడా బెటర్ అ
పిస్తోంది.

"కానీ....నేను మంగని చేసుకోలేను!" అన్నాడు.



ఆదిలక్ష్మి తేలిగ్గా నిట్టూర్చింది.

సీతారామయ్య కాళ్ళూపుతూ ఎప్పటిలాగే రిలాక్స్‌డ్‌గా కూర్చున్నాడు.

"ఏం....ఎందుకు చేసుకోవు?" కోపంగా అడిగాడు పార్థసారధి.

"నేను ఈ మధ్యాహ్నమే ఒక అమ్మాయిని పెళ్ళి చేసుకోవాలని నిర్ణయించుకున్నాను కాబట్టి!" చెప్పాడు ప్రభు.

"ఎవరూ? ఇందాకొచ్చిందే....మగరాయుడిలా లాగూ, చొక్కా వేసుకుని, సిగరెట్టుతో....ఆ పిల్లనా?" హేళనగా అడిగింది అనసూయ.

ఆదిలక్ష్మి ఊపిరి బిగబట్టి ఎదురుచూస్తోంది. కొడుకు చెప్పే సమాధానం కోసం.

సీతారామయ్య కాలు ఊపడం మానలేదు.

మంగ పరమ ఉక్రోషంగా కౌశికుడు కొంగకేసి చూసినట్లు చూస్తోంది ప్రభు వైపు.

ప్రభు సిగరెట్ జేబులోంచి తీసి నోట్లో పెట్టుకున్నాడు. లైటర్ వెలిగించబోయి ఆగి....సిగరెట్ తీసి చెప్పాడు.

"మా ఇంట్లో ప్రైవేటాలో అద్దెకుంటున్న హంసవాహినిని చేసుకుందామనుకుంటున్నాను."

"ప్రభూ! నిజమా...." ఆదిలక్ష్మి ఆనందంగా అరిచేసింది.

"ఏరా....ఈ విషయం నాతో ఎప్పుడూ చెప్పావు కాదేం?" సీతారామయ్య ఉత్సాహంగా వచ్చి కొడుకుని పట్టుకుని అడిగాడు.

పార్థసారధి కొరకొరా చూస్తూ—

"ఇంత ముష్టి సంబంధం తప్ప వేరేది దొరకలేదా? స్వంత కొంపన్నా లేకుండా అద్దెకుంటుందిట—అదీ మెడలో ఓ పూసో....రాయో కూడా లేకుండా ఉద్యోగంచేసి పొట్ట పోషించుకుంటోందిట....పైగా మువలి

తండ్రౌకడూ....విన్నావా? పో....పోయి పెట్టెసర్దు....మా అన్నయ్య కొడుకు....మా అన్నయ్య కొడుకు....అంటూ ఎగిరిపడి వచ్చావుగ ఇంకా చూస్తావేం....పోండి....పోయి ప్రయాణానికి సిద్ధంకండి" అరిచా కోపంగా పార్థసారధి.

"అ....అ....ఇంతోటి సంబంధం....అంతోటి అప్సరసా దొ దనేనా వాళ్ళు? నా పిల్లని కాదన్నదీ....చూస్తాను....చూస్తాను! రా దేభ్యం మొహమూ....హమ్ అప్‌కే హై కౌన్! డ్రెస్ సంచిలో కుక్కు అంటూ మూతి తిప్పి కూతుర్ని లోపలికి లాక్కుపోయింది అనసూ

ఆదిలక్ష్మి కూడా కొడుకు దగ్గరకి వచ్చింది.

"నాకు చాలా ఆనందంగా వుందిరా!" అంది.

ప్రభు సిగరెట్ వోట్లో పెట్టుకుని గదిలోకి వెళ్ళిపోయాడు.

"రామనాధంతో ఈ విషయం మాట్లాడాలి. ఓసారి రమ్మంటావా అన్నారు సీతారామయ్య.

"అలాగే! ఆలస్యం అమృతం విషం. ఇప్పుడే చెప్పొస్తాను రమ్మ అంటూ ఆదిలక్ష్మి ఆనందంగా పైకి వెళ్ళింది."

• • • •

"వెరీగుడ్....కట్నంకూడా లేదంటున్నారు....ఐయామ్ వెరీ హే సమయానికి మేం కూడా వచ్చాం! ఏం సుధా?" అన్నాడు ఆనంద హంస అన్న సురేష్.

"అవునవును....అబీ....ప్లీజ్ హేవ్ సమ్ బ్రేక్ ఫాస్ట్!" ఏ కొడుకుని ఇడ్లీ తినమని బతిమాలుతూ అంది సుధ.

హంస పెద్ద మినరల్ వాటర్ టిన్ కొనుక్కుని ఇంట్లోకి వచ్చిం వాళ్ళు వచ్చినప్పటి నుండీ ఆమెకి ఖర్చే.

"హంసా....యూ ఆర్ లక్కీయార్!" నవ్వుతూ అంది సుధ.

"ఒక్కడే కొడుకూ....ఆడబిడ్డలపోరు లేదూ!" అన్నాడు సు

హంస వదిన చేతిలోంచి బాబుని ఎత్తుకుని లోపలికి వెళ్ళింది.



"ఓ....మైగాడ్....లైఫ్ సక్స్ ఇన్ దిస్ కంట్రీ" పైటతో విసురుకుంటూ విసుక్కుంది సుధ. సురేష్ వెళ్ళి కూలర్ భార్యవేపు తిప్పాడు.

బాబుని నిద్రపుచ్చుతూ ఆలోచిస్తోంది హంస.

ప్రభు ఇంత త్వరగా తన నిర్ణయం ఎలా చెప్పాడూ....అతనికీ తనంటే చాలా రోజులుగా ప్రేమేనా?

ఆమె బుగ్గల్లో గులాబీలు పూచాయి...ఆ పరిమళం గుండె లోయల్లో గుభాళించింది. అతని నిర్లక్ష్యం, పొగరూ....ఎదుటివాడు కష్టంలో వుంటే చూడలేని ఆవేశం....మంచితనం....అన్నీ తనకి నచ్చాయి. మరి తనలో అతనికేం నచ్చాయో?

ఆలోచన....దానికి ఒళ్ళంతా కాళ్ళు—

ఆలోచన....కోర్కెల పరవళ్ళు—

ఆలోచన....వయసొచ్చాక ఎదలో సెగళ్ళు!

'నీ పేరు తలచినా చాలూ....ఎదలో కోటి శతకోటి యమునా తరంగాలు' ఎంత అద్భుతంగా వ్రాసాడా కవీ!

ఆమె మనసంతా ప్రభు పేరు తలుచుకున్నా, అతని రూపం గుర్తుకు తెచ్చుకున్నా మధురంగా మారింది.

'ఐలవ్‌యూ....ఐలవ్‌యూ....ఐలవ్‌యూ ప్రభూ!' అనుకుంటుంటే గుండె గొంతుకలో కొచ్చినట్లుంది.

• • • •

ప్రభు ఇంట్లోనే తాంబూలాల ఘట్టం ఏర్పాటుచేసారు.

ఆదిలక్ష్మి వంట చేస్తోంది.

"ఎందుకే నీకీ అలసట? వంటమనిషిని పెట్టుకోవచ్చుగా!" పూర్ణం బూరె తీసి చిదిమి నోట్లో వేసుకుంటూ అడిగాడు సీతారామయ్య.

ఆమె ఆనందంగా అంది– "ఈరోజు ఇంత తేలిగ్గా వస్తుందనుకో లేదండీ నేనూ....హంసని చూడగానే ఇలాంటి అమ్మాయి కోడలిగా వస్తే

బావుంటుందనిపించింది. కానీ మనవాడు కాస్త తేడా కదా....అందుకే ఆ కోర్కెని మనసులోనే తొక్కి పెట్టేసాను....నేను నిత్యం పూజించే ఆ దేవుడు గట్టివాడేనండోయ్.... ఆ మొండివాడ్ని మన దారికి తీసుకొచ్చాడు!"

"నాకూ చాలా సంతోషంగా వుందే....నువ్వు ఇరవై లక్షల క్యాష్ముప్పై ఎకరాల మాగాణికి లోభపడనందుకూ!" ఆయన భార్యని పేకోళం చేసాడు.

"ఆ మంగ మనిద్దర్నీ ఇంట్లో నౌకర్లుగా మార్చేది! అప్పుడు గాని మీ తిక్క కుదిరేది కాదు!" ఆవిడ అలకగా అంది.

"సరే... సరే....పురోహితుడొచ్చి అరగంటయింది....నువ్వూ—నీ కొడుకూ ఇంకా తెమలలేదు."

"వాడ్ని తొందర పెట్టకండి. అసలే అనవసరపు ఆర్భాటం ఎందుకని కేన్సిల్ చేసినా చేస్తాడు!" ఆవిడ భయంగా అంది.

"అదీ నిజమే!" అని బయటకెళ్ళాడు సీతారామయ్య.

హాల్లో హంస అన్న, వదినా, రామనాథం కూర్చుని వున్నారు.

పురోహితుడు సీతారామయ్యని చూడగానే "పెళ్ళికుమారుడూ—పెళ్ళికూతురూ ఎక్కడ?" అని అడిగాడు.

"హంస చీర మార్చుకుంటోంది. మీ అబ్బాయి కూడా మేడమీదికి వెళ్ళాడు" అంది సుధ.

"ఏదైనా మాట్లాడుకుంటారేమో.... మాట్లాడుకోనీండి!" అన్నాడు నవ్వుతూ సీతారామయ్య.

"మీ ఇరువురు పెద్దలూ ఇలా వచ్చి కూర్చోండి—" పళ్ళెంలో పూలూ, పండ్లూ, తాంబూలాలూ అమరుస్తూ అన్నాడు పురోహితుడు.

రామనాథం, సీతారామయ్య పెళ్ళి ఎదురెదురుగా కూర్చున్నారు.



ఇద్దరికీ పురోహితుడు నుదుట కుంకుమ పెట్టాడు. "ఇక ప్రారంభిద్దామా?" అడిగాడు.

మేడమీద ఒక్కడే నిలబడి సిగరెట్ పొగ వదులుతున్న ప్రభు వెనకాల అడుగుల శబ్దం వినిపించి తలతిప్పి చూసాడు.

హంస పట్టుచీర కట్టుకుని, జడనిండా పూలతో నవ్వుతూ నిలబడి వుంది.

"హాయ్!" అన్నాడు.

"హాయ్...." ఆమె నిజంగానే హాయిగా విష్ చేసింది. "థాంక్స్... మీరింత త్వరగా మీ నిర్ణయం చెప్తారనుకోలేదు" అంది.

"మాగాణీతో వచ్చే మంగతాయారు గురించి నాకేం తెలీదు—కనీసం నీ గురించి కొంతవరకూ తెలుసుగా, రిస్క్ తక్కువనిపించింది!" పొగ రింగులు రింగులుగా వదులుతూ అన్నాడు.

జడ ముందుకు వేసుకుని సవరించుకుంటున్న హంస తక్కున తలెత్తి చూసింది.

"మంగతాయారుకన్నా నేను బెటర్ అని ఒప్పుకున్నారా?" అడిగింది.

"కాదు....పూలిష్‌నెస్‌లో ఇద్దరూ సమానమే. కానీ—నువ్వు మిగతా విషయాల్లో ఆమెకన్నా నయం!" అన్నాడు.

హంస అదురుతున్న పెదవులతో సమస్త శక్తినీ గొంతులోకి తెచ్చుకుని అడిగింది.

"అయితే—అయితే—మీరు నన్ను ప్రేమించి ఈ పెళ్ళికి ఒప్పుకోలేదా?"

"ప్రేమా?!" అతను చిత్రంగా చూశాడు. "నాకు అదేమిటో తెలియదు" అన్నాడు.

ఆమె గిరుక్కున వెనక్కి తిరిగి కిందకు వెళ్ళిపోయింది.

పెళ్ళి కుమార్తె తండ్రి, అబ్బాయి తండ్రికి గంధం పూసి, ఈ రో
పెట్టి, ఈ పట్టువస్త్రాల్నీ, తాంబూలాన్నీ చేతికివ్వండి!" పురోహి
చెపుతున్నాడు.

రామనాథం అలాగే చేస్తూ తాంబూలం సీతారామయ్య చేతిక్కి
డగా వినిపించింది.

"ఆపండి!"

అందరూ ఆశ్చర్యంగా తలలు తిప్పి చూశారు. హంస తీక్ష
చూస్తూ నిలబడి కనిపించింది.

"ఏమిటమ్మా?" అని ఆదిలక్ష్మి ఏదో అపబోయింది.

"నాకీ పెళ్ళి అక్కర్లేదు."

"ఆ!!!" ఆవిడ తెల్లబోయింది.

సీతారామయ్య అడిగాడు. "ఏమైందమ్మా....ఏమంటున్నావు?"

"మీ అబ్బాయిని చేసుకోనంటున్నాను" గట్టిగా చెప్పింది.

"ఇదెక్కడి విడ్డూరం....?" పురోహితుడు నోరు తెరిచి అన్నా

"వాట్ హేపెండ్? ఆర్ యూ మేడ్...." సురేష్ కోపంగా అ
గాడు.

"నేను ప్రభుని చేసుకోను!" అంది.

ప్రభు ఇదంతా వింటూ ఆశ్చర్యంగా ముందుకొచ్చాడు.

"రీజన్ ఏమిటమ్మా?" సుధ అడిగింది.



"ఇంతకన్నా గొప్పవాడూ, అందగాడూ, తెలివయినవాడూ వచ్చినా మొత్తం ప్రపంచంలో మగాళ్ళందరిలో ఇతనే నాకు నచ్చాడు అనీ, ప్రేమిస్తున్నాననీ గట్టిగా చెప్పగలను. అతనంటే నాకు అంత ప్రేమ! కానీ— అతనో....మంగతాయారు అనే తన మరదలికన్నా బెటర్ అన్న ఒకే ఆలోచనతో....వంట చేయడానికి కాపురం చెయ్యడానికి ఏ ఆడదైతేనేం అనీ....నన్ను పెళ్ళి చేసుకోవటానికి సిద్ధం అయ్యాడుట! చెప్పండి అంకుల్....ఇతన్ని పెళ్ళి చేసుకుని నేను సుఖపడతానా?"

"ఆంటీ.... నన్ను ప్రేమించలేని భర్తతో నేనెలా కాపురం చెయ్యాలి?"

ఆదిలక్ష్మి, సీతారామయ్య బాధగా తలలు వంచుకున్నారు.

"ప్రేమంటే తెలీనివాడు నాకొద్దు! నాన్నా....అన్నయ్యా, వదినా, నాకీ పెళ్ళి వద్దు! అందరూ నన్ను క్షమించండి!" ఆమె ఏడుపు ఆపుకుంటూ మేడమీదికి పరిగెత్తింది.

ఆదిలక్ష్మి కొంగు నోటికి అడ్డుగా పెట్టుకుని బెడ్‌రూంలోకి పరిగెత్తింది.

పురోహితుడు తన వస్తువులన్నీ గొణుక్కుంటూ సర్దుకున్నాడు.

"ప్రేమించానని ఒక్కమాట చెప్పొచ్చుకదా!" కొడుకుని అర్థింపుగా చూస్తూ అన్నాడు సీతారామయ్య.

"ప్రేమా! అంటే?" ఆశ్చర్యంగా అడిగాడు.

ఆయన తల పట్టుకున్నాడు.

• • • •

హంసవాహిని జడలోంచి మల్లెపూల దండ తీసి టేబుల్ మీద పెట్టింది. పట్టుచీర మార్చుకుని మామూలు చీర కట్టుకుంది.

ఇంట్లో తండ్రీ, అన్నా, వదినా జరిగిన విషయం గురించీ, ఆగిపోయిన నిశ్చితార్థం గురించీ తర్జన భర్జనలు పడుతున్నారు.

ఇంపోర్టెడ్ హాగ్గీపేడ్స్‌లో పాస్ పోసేసుకుని అన్నయ్య ఎనిమిది నెలల కొడుకు గుక్కపట్టి ఏడుస్తున్నాడు.

వదిన భర్తతో ఏదో ఇంగ్లీష్‌లో వాదిస్తూ వుండటం వినిపిస్తోంది.

హంస బాబుకి బట్టలు మార్చి చంకన వేసుకొని జోకొడుతూ పచార్లు చేస్తోంది.

"అమ్మా....తండ్రి గొంతు వినిపించింది. "పెళ్ళయ్యాక ఉద్యోగము చెయ్యనన్నావు....మరి రిజిగ్నేషన్ ఇచ్చేశావా?" అడిగాడు

"లేదు నాన్నా....రేపటినుండీ మామూలుగా ఆఫీసు కెళతాను" అంది హంస.

• • • •

"Better do without fool than without love."

"నిన్ను ప్రేమించి పెళ్ళాడటానికి గుర్రంమీద పృథ్వీరాజ్ లాంటి వాడొస్తాడని కలలు కంటున్నావా? కట్నం లేకుండా మంచి ఇంజనీర్ సంబంధం వచ్చిందని సంబరపడ్డంత సేపు పట్టలేదు, అంతా పాడుచేసింది" అన్న కోపంగా అన్నాడు.

"ఊర్కోండి....మన అందరికన్నా పెళ్ళి ఆగిపోయినందుకు ఎక్కువ బాధపడేది హంసే" వదిన హంస దగ్గరకొచ్చి అంది.

హంసకి ఒకళ్ళయినా తనని అర్థం చేసుకున్నందుకు ఆనందం కలిగింది.

"నేనూ దానిమీద ప్రేమతోనేగా బాధ పడుతున్నదీ!" అన్నాడు అన్న.

అన్నయ్య ఎంతయినా తోడబుట్టినవాడు పాపం—నాకోసం బాధ పడుతున్నాడు. అనుకుంది హంస.



వదిన లాలనగా అంది. "నాకు తెలుసు....ప్రేమించిన వ్యక్తికి దూరమై, అతన్ని రోజూ చూస్తూ ఇక్కడే వుండటం నరకం....పోనీ మాతో అమెరికా వచ్చెయ్యకూడదూ....కంప్యూటర్ కోర్స్ చేశావుగా?"

"అవును....నేనూ వచ్చేస్తాను. ఇండియాలో డెబ్భైఏళ్ళుగా వుండీ విసుగొస్తోంది" అన్నాడు రామనాథం.

హంస మాట్లాడలేదు.

"అదెందుకొస్తుంది నీ పిచ్చిగానీ—" అన్నాడు అన్న.

"రా హంసా! అక్కడయితే నీకు మంచి ప్రోస్పెక్ట్స్ వుంటాయి. ఇక్కడ నీకు ఎవరున్నారనీ?" అంది మళ్ళీ సుధ.

ఆ ఆప్యాయతకి హంస కళ్ళనిండా నీళ్ళొచ్చాయి.

"వదినా—థాంక్స్!" అంది.

"ముందు వీసాకి అప్లయ్ చెయ్యి" అంది సుధ.

"అమెరికా రమ్మన్నందుకు కాదు. ఈ పరిస్థితిలో అందించిన ఆప్యాయతకు. అమ్మ వున్నా—నిక్షేపంలాంటి సంబంధం చెడగొట్టుకున్నానని తిట్టి వుండేది." అంది కన్నీళ్ళతో.

"అదే మన తరానికీ వాళ్ళ తరానికీ తేడా—జనరేషన్ గ్యాప్!" అంది సుధ.

• • • •

"బుద్ధిలేకపోతేసరి....ప్రేమించానని అతను అబద్ధంచెప్తే చేసేసుకునేదానివా? అసలు ఇండియాలో ఇలా అనుకుంటే తొంభైశాతం జంటలు కాపురాలు చెయ్యలేరు. ప్రేమ అనేది పెళ్ళయ్యాక పరస్పరం ఏర్పడే బంధమే పిచ్చిదానా!" అంది తార.

హంస తార ఇంట్లో కూర్చుని వుంది. తార ఆపకుండా పెళ్ళీ, పిల్లలూ, కాపురం అనే విషయాలు స్త్రీకి ఎంత అవసరమో లెక్చరిచ్చాక అంది హంస.

"మనిషికి తిండీ, నీరూ, గాలిలాగే ప్రేమా అవసరం. పె య్యాక ఒకే ఇంట్లో ఇద్దరు అపోజిట్ జెండర్ మనుషులున్నప్పుడు ఏర్ప డేది అవసరార్థం కలిగే సెక్సువల్ కాంటాక్ట్—ఆ ఎటాచ్‌మెంట్ పే డిపెండెన్సీ....ప్రేమ కాదు. లవ్ అంటే....నాకు ప్రభు మీదున్నది ఆక ర్షణా, వ్యామోహం కానేకాదు. అతను ఆనందంగా సుఖంగా వుండటాని ఏమైనా చేద్దామా....అతని సమక్షంలో వీలైనంతసేపు గడుపుదామా అని పించడం ప్రేమ."

"మరి త్యాగంచేసి పెళ్ళి చేసుకుంటే హాయిగా వుండేవాడేమోగా" అంది తార.

"త్యాగం చెయ్యడానికి అతను నన్ను ఆశిస్తేకదా....అతను నేప లేకపోయినా బ్రతకగలడు....ఎందుకుగా వుండి అతనినుండి నేను ప్రేమ ఆశిస్తేనే నరకం పడతాడు. మనల్ని కన్నతల్లిదండ్రులకి బిడ్డలు ఎంతచెడ్డ ప్రేమగానే వుంటుంది. అలాగే తోడబుట్టిన వాళ్ళకి ఓ బంధం వుంటుంది. పెళ్ళి చేసుకుని, ముందర గడిపిన పాతికేళ్ళు వదిలేసి....మిగతా నలభై ఏళ్ళో, యాభైఏళ్ళో కలిసి గడపాల్సిన సహచరుడు ప్రేమించకపోతే ఎలా! నా మనసు చెప్పినట్లు ప్రవర్తించాను. ఎగైనిస్ట్ విల్ ప్రవర్తించాల్సి అవసరం ఏమిటి? ఇలాంటి పిచ్చి పిచ్చి ఆశలు లేకుండా అతనికి కంచంలో అన్నంపెట్టి, సరదాలు తీర్చే అమ్మాయిలకి కొదవలేదుగా?" అంది.

తారకి జాలేసింది....కోపం వచ్చింది....బాధేసింది.... కొట్టాల పించింది....చివరకు దగ్గరకు తీసుకుని హృదయానికి హత్తుకుంది. 'పిచ్చి పిల్లా' అనుకుంటూ.

లవ్ క్యూర్స్ బోట్....హరా గివ్స్ ఇట్ ఎండ్ టేక్స్ ఇట్.



"అయితే మీ వదిన చెప్పినట్లు అమెరికా వెళ్ళిపోతావా?" అడిగింది తార.

"ఆలోచిస్తున్నాను" అంది హంస.

• • • •

"కంగ్రాట్స్....నీ పెళ్ళి కాన్సిల్ అయినందుకు" టీ కప్పుతో చీర్స్ చెపుతూ అంది మాయ.

"నా జీవితంలో రసవత్తరమైన ఘట్టాలన్నీ ఈ కేంటీన్ పాలయి పోతున్నాయి" నవ్వాడు ప్రభు.

మాయ నిట్టూర్చింది, "ప్రేమకోసమై వలలో పడెనె....పాపం పసి కూనా...." అని హమ్ చేసింది.

"ఈ ప్రేమేమిటో" స్వగతంగా అనుకున్నాడు ప్రభు సిగరెట్ నోట్లో పెట్టుకుని.

మాయ లైటర్ తీసి వెలిగిస్తూ అంది. "పిచ్చిది....ప్రేమిస్తున్నాను అని ఒకమాట చెప్పివుంటే సంతృప్తి పడిపోయేది కదా!"

"అబద్ధాలతో మొదలవ్వాలా మా కాపురం...." అడిగాడు.

మాయ కుర్చీలో వెనక్కి జారగిలబడుతూ అంది. "మొన్న పిల్లదాన్ని ఓ మిలట్రీ ఆఫీసర్ ప్రేమిస్తున్నాననీ....పెళ్ళి చేసుకుంటాననీ నా వెంట పడ్డాడు."

"చేసుకోకపోయావా.... ప్రేమిస్తున్నానంటే చాలుగా మీకు?" అన్నాడు.

"నాకూ ఆ పెళ్ళేదో చేసేసుకుని అర్జంటుగా ఒక బిడ్డని కనేసి సెటిల్ అయిపోతేనేం అనిపించింది. నిజం ప్రభూ! ప్రతిసారీ కడుపులో చంపుతున్నాను. ఒక్కడినన్నా బయటికి రానివ్వాలని కోరికగా అని పించింది."

"వెరీగుడ్....మరి ఏమన్నావ్?"

"అతనితో సిన్సియర్‌గా అంతకుముందు నేను చేయించుకున్న
ర్షన్ల సంగతి చెప్పి ఇకనుండీ సిన్సియర్‌గా అతనితో వుంటానన్నా

"గురుడు పత్తాలేకుండా పారిపోయాడా?"

"యా! అదే నేను ఏమీ చెప్పకుండా చేసేసుకుని వుంటే ఆ రె
పెళ్ళి మిలట్రీవాడు తర్వాత నా గురించి తెలిసినా, అప్పటికే పిల్ల
పుట్టివుంటారు కాబట్టి నోరు ఎత్తేవాడు కాదు....ఏమంటావ్?"

"కానీ....నువ్వూ నేనూ అలా చెయ్యలేం. మిగతా వాళ్ళకీ,
అదే తేడా!" అన్నాడు.

ఆమె నవ్వి "ఇప్పుడు నీకు ఎలా అనిపిస్తోంది? హంసని మిస్
తున్నానన్న ఫీలింగ్ ఏమైనా కలుగుతోందా?" అడిగింది.

"పాతికేళ్ళ ఇంత ఇండివిడ్యువాలిటీతో బతికి....ఎవరిమీదా
డిపెండ్ అవని నాలాంటి మెచ్యూర్డ్ ఫెలో....ఒక అమ్మాయి ఒడిలో
పెట్టుకుని పడుకుని....నువ్వు లేకపోతే నేను బతకలేను....ఐ మిస్ యు
అనడం వూహించుకోడానికే ఫూలిష్‌గా లేదూ? అసలలా ఎలా
గలరు?" విస్మయంగా అడిగాడు.

"అలా నువ్వూ నేనూ చెప్పలేం....అందుకే హాయిగా బతకలే
చెప్పగలిగినవాడు లక్కీ ఫెలో!" అంది మాయ సిగరెట్ పొగ
పెడుతూ.

'జ్ఞానం చాలా బాధాకరం.... అజ్ఞానం ఆనందదాయకం'
తున్నాడు ప్రభు.

• • • •



మామూలుగా రేడియో పెట్టుకుని వార్తలు వింటున్నాడు సీతా రామయ్య.

ఆదిలక్ష్మి స్నానంచేసి తలపిడపతో వంట చేస్తోంది.

ఆ ఇంట్లో ప్రశాంతంగా వార్తలు వినేరోజు రావడం ఆయనకి బాధ కలిగించింది.

"పేపర్ చదువుతున్నా.... వార్తలు వింటున్నా.... ఇది విన్నారా అంటూనో....ఏపీ పట్టించుకోరు మీరు అంటూనో.... నన్ను తెగ విసిగించే నువ్వు ఇలా మౌనంగా వుండడం బాధగా వుందే అదీ!" అన్నాడాయన.

"అత్తయ్యగారిని తీసుకొచ్చి దిగబెట్టమని మీ తమ్ముడికి ఉత్తరం రాయండి" అంది వెంటనే.

"అదేమిటి....నేను అడిగిందేమిటి.... నువ్వు అంటున్నదేమిటి? అయినా పగలే చుక్కలు పొడిచినట్లు అత్తగార్ని తీసుకురమ్మంటున్నావేంటి?"

"మనసు బాగా లేదండీ! ఎవరితోనైనా కాస్త పోట్లాటుంటే మనసు మరల్చుకోవచ్చనీ...."

"బావుంది! ఇంకా మా అమ్మమీద హఠాత్తుగా ప్రేమ పుట్టుకొచ్చిందనుకున్నాను."

"అది కూడా వుంది. పెద్దవయసులో పిల్లలు నిర్లక్ష్యం చేస్తే ఎంత బాధగా వుంటుందో తెలిసింది. అందుకే అత్తయ్యగార్ని తీసుకురమ్మన్నాను."

"ఆంటీ! ఈరోజు శుక్రవారం పులిహోర చేసేవుంటారు. అయినా నాకు పంపలేదు. ఎందుకూ?" అంటూ హంస చిన్నగిన్నెతో వచ్చి అడిగింది.

దంపతులిద్దరూ తెల్లబోయి చూశారు.

"మీరు నన్ను మరిచిపోయినా నేను మిమ్మల్ని మరిచిపోలేను— మైసూర్ పాక్ చేసాను.... ఆయనకిష్టమని తీసుకొచ్చాను" అని ఆదిలక్ష్మికి ఇచ్చింది.

సీతారామయ్య కళ్ళద్దాలు సవరించుకుంటూ ఎటో చూశాడు.

ఆదిలక్ష్మి మౌనంగా గిన్నె తీసుకుని లోపలికి వెళుతుంటే అంది హంస.

"ఆంటీ....నాతో ఇంత మాట్లాడకూడదనుకున్నారా?"

ఆదిలక్ష్మి కళ్ళనిండా నీళ్ళొచ్చాయి. "అదేం లేదమ్మా.... ముఖం చెల్లక మాట్లాడలేకపోతున్నాం" అంది.

"నన్ను ఇదివరకటిలాగే ప్రేమగా చూడండి ఆంటీ! నాకింకేం వద్దు....ఆ అభిమానం నాకు దూరం చెయ్యకండి. మీరందరూ అంటే నాకు ప్రేమ. ప్లీజ్! జరిగిన విషయం మర్చిపోండి" హంస చేతులు జోడించి అంది.

"అయ్యో....నువ్వంటే నాకు అప్పటిలాగే అభిమానమే తల్లీ.... ఆదీ....అమ్మాయికి పులిహోర తీసుకురా!" అన్నాడు సీతారామయ్య.

ఆదిలక్ష్మి హంసని దగ్గరకు తీసుకుని అంది- "నీకు ప్రేమించడం తప్ప ఏంరాదు....వాడికి ప్రేమించడం తప్ప అన్నీ వచ్చు. మీరిద్దరూ పెళ్ళిచేసుకుని వుంటే మేం అదృష్టవంతులయి వుండేవాళ్ళం."

హంస నవ్వి "పెళ్ళయితే కింద వాటాలో వుండేదాన్ని.... ఇప్పుడు పై వాటాలో వుంటున్నాను. అంతేగా తేడా! వస్తా.... ఆఫీసుకి టైం అవుతోంది. బై అంకుల్" అని వెళ్ళిపోయింది.

ఆదిలక్ష్మి కొంగుతో కళ్ళు ఒత్తుకుంది.

* * * *



ఆ సాయంత్రం ప్రభు ఆఫీస్‌నుండి త్వరగా వచ్చి పడుకున్నాడు.

ఆదిలక్ష్మి తెగ కంగారుపడుతూ "ఈ వేళప్పుడు పడుకున్నావేంట్రా?" అని నుదురు తాకి చూసింది. ఒళ్ళు పేలిపోతోంది.

"అయ్యో....అయ్యో....ఎంత జ్వరమో" అని బయటకెళ్ళి భర్తని కేకేసింది.

"వాడికి ఒంటిమీద జొన్నలేస్తే పేలాలయ్యేటంత జ్వరంగా వుందండీ! బిడ్డకింత జ్వరం రావడం ఎన్నడూ చూడలేదు" అని కంగారు పడింది.

సీతారామయ్య వెళ్ళి కొడుకుని తాకి చూసొచ్చాడు.

భార్యతో "నేవెళ్ళి డాక్టర్ని తీసుకొస్తాను. నువ్వు కంగారు పడినంత మాత్రాన జ్వరం తగ్గదు. ప్రశాంతంగా వుండు" అని వెళ్ళాడు.

హంస ఆఫీస్ నుండొచ్చి పైకి వెళుతూ ఆదిలక్ష్మిని "అప్పుడే మీ అబ్బాయి వచ్చేసినట్లున్నాడే!" అని పలకరించింది.

ఆవిడ హంస దగ్గరకెళ్ళి ప్రభుకి ఎంత జ్వరమో, హైరానాపడుతూ చెప్పేసింది.

హంసకి లోపలికెళ్ళి చూడాలని మనసు కొట్టుకులాడిపోయింది. కానీ ఆరోజు తర్వాత అతన్ని ముఖాముఖీ ఎదురుపడలేదు. అందుకే బెరుకుగా అనిపించింది.

పైకి వెళ్ళిపోయింది.

వదిన హంస లేట్‌గా వచ్చిందని అప్పటికే హోటల్‌నుండి కేరియర్ తెచ్చుకుంది.

"మేము మెడ్రాస్ వెళుతున్నాం మా పుట్టింటికి.... నువ్వు వీసాకి అప్లయ్ చేసావుగా....కబురు రాగానే మీ నాన్నగార్ని తీసుకుని వచ్చెయ్యి" అంది.

"నాకూ వీసా?" అడిగాడు రామనాథం.

"ముందు హంసని వచ్చి సెటిల్ అవనీయండి. అప్పుడు పద్దు గాని" అన్నాడు సురేష్.

"భోజనానికి రా" వదిన హంసని పిలిచింది.

"ఆకలిలేదు" చెప్పి పడుకుంది హంస. ఆమె మనసంతా వె ప్రభుని చూడాలని వ్యాకులపడుతోంది.

అన్నా వదిన బాబుని తీసుకుని హంసకి చెప్పి ఊరెళ్ళిపోయా

హంస లేచి స్నానంచేసి గుడికి వెళ్ళింది. ఆమె ఓ గంట తర్వా వచ్చి ఆదిలక్ష్మి దగ్గరకెళ్ళి- "ఇదిగోండి ఆంటీ! నూటఎనిమిది ప్రదక్షిణా చేసి ఆంజనేయస్వామి బొట్టు తెచ్చాను....ఇది ఆయన నుదుటన పెట్టం" అని ఇచ్చింది.

ఆదిలక్ష్మి తీసుకెళ్ళి ప్రభుకి బొట్టుపెట్టింది.

"ఏమిటీ?" అడిగాడు.

"హంస ఆఫీసునుండి రాగానే నీకు జ్వరమని తెలిసి గుడికె నూటఎనిమిది ప్రదక్షిణాలు చేసొచ్చింది.... చూడు నువ్వంటే ఎం ప్రేమో!" అందావిడ.

సీతారామయ్య థర్మామీటర్ అతని నోట్లోపెట్టి తీసి "నూటమూ నుండి నూట ఒకటికి వచ్చింది" అన్నాడు.

"అమ్మా....హంసని రాత్రంతా గుడిలో గుండ్రంగా తిరగొద్దు చెప్పు....టెంపరేచర్ పూర్తిగా తగ్గిపోయి కట్టెలా బిగుసుకుపోతానేమో!" అని నవ్వాడు ప్రభు.

"వీడు మారడు" ఆవిడ విసుక్కుంది.

హంస మర్నాడు ఆఫీసుకి వెళ్ళలేదు.

"మీరు ఆయన దగ్గరే వుండండి ఆంటీ....నేను వంట చేస్తా అని అన్ని పనులూ తనే చేసింది.



ప్రభు కళ్ళు మూసుకుని పడుకుని వుంటే ఆమెకి ఏమీ తోచలేదు. భోజనం కూడా చెయ్యాలనిపించలేదు.

"నువ్వు నాలుగు మెతుకులు కొరుకమ్మా....వాడికి నీమీద లేని అపేక్ష నీకు మాత్రం ఎందుకూ?" ఆదిలక్ష్మి నిష్ఠూరంగా కొడుకు వినేటట్లు అంది.

సాయంత్రానికి ప్రభుకి జ్వరం జారింది.

సీతారామయ్య మళ్ళీ డాక్టర్ని ఇంటికి తీసుకొచ్చాడు.

"హలో....ప్రభూ! హౌ ఆర్ యూ?" అని పలకరించాడాయన.

"నాకు జ్వరం తగ్గింది మీ మందులవల్లా....ఆ దేవుడి మహిమవల్లా అని తెలీడంలేదు డాక్టర్! వీళ్ళు అన్ని పూజలు చేసారు" అన్నాడు వ్యంగ్యంగా ప్రభు.

"తప్పకుండా పూజలవల్లే" అని డాక్టర్ కూడా నవ్వాడు.

ప్రభు కాస్త చారు అన్నం తిన్నాక స్థిమితపడింది హంస. ఇంటికి వెళ్ళిపోయింది.

"ఈ పిల్ల నిన్నటినుండీ అన్నం నోటపెట్టలేదు....చూస్తుంటే నా గుండె కోసినట్లవుతోంది" అంది సీతారామయ్యతో ఆదిలక్ష్మి.

"ఆ పిల్లకి కాస్త పిచ్చి....డాక్టర్ కి చూపించండి" అరిచి చెప్పాడు వాళ్ళకి వినబడాలని ప్రభు.

* * * *

ప్రభు మరునాడే లీవ్ లేదంటూ ఆఫీసుకి బయలుదేరాడు.

అతను షూస్ వేసుకుంటుంటే ఆదిలక్ష్మి చెప్పింది- "హంసవాళ్ళ అన్నయ్య దగ్గరకి అమెరికా వెళ్ళిపోవాలని నిశ్చయించుకుందట."

ప్రభు ఏమీ మాట్లాడలేదు.

"నీకేమీ అనిపించడంలేదా?" ఆవిడ రెట్టించింది.

"మంచిదేగా....ఏదైనా డిసైడ్ చేసుకునే శక్తి రావడం గొప్ప వి యమే" అన్నాడు.

"ఆ అమ్మాయి వెళ్ళిపోతే బహుశ యింక తిరిగిరాదు....నీకు అ లేమీ అనిపించడంలేదా?" మళ్ళీ అడిగింది తల్లి.

"లేదు" అని లేచి ముందు గదిలోకి వెళ్ళాడు.

ఆమె దీర్ఘంగా నిట్టూర్చింది.

వెనక గదిలోనుండి సీతారామయ్య అనడం వినిపిస్తోంది. "వా హంసని ప్రేమించమని బలవంతం చేయకు....అది ఒకళ్ళ బలవంతం జరిగేపని కాదు! నువ్వు వారం రోజులు పుట్టింటికెళితే నేను వుండలేను... అంతెందుకు పేరంటానికెళితే పదిసార్లు ఇంకా రాలేదేమిటి అని ఎదు చూస్తాను....అలాంటిది ఆ అమ్మాయి శాశ్వతంగా దేశం విడిచిపెట్టి వె పోతోందని తెలిసినా వాడికేమీ అనిపించడంలేదంటే....ఇంక మనం ఆ పెట్టుకోవడం అనవసరం....ఆ సంగతి నెమ్మదిగా ఆ పిచ్చిదానికి కూ అర్థమయ్యేటట్లు చెప్పు."

తండ్రి మాటలు విని ప్రభు ఆఫీసుకి వెళ్ళిపోయాడు.

* * * *

"హాయ్ ప్రభూ!" మాయ విష్ చేసింది.

అతను తలెత్తకుండానే "హాయ్ మాయా!" అన్నాడు.

మాయ వచ్చి అతని ముందు ఒంగి నిలబడి— "నీకేం ఫీలింగ్ లేవా? లేకపోతే దాచేస్తావా?" అనడిగింది.

"ఏం?" అన్నాడు పని ఆపకుండానే.

"నేను నాలుగురోజుల తర్వాత ఆఫీస్‌కి వచ్చాను. ఎందు రాలేదూ?" అనడుగుతావనుకున్నాను" అంది.



"మళ్ళీ అబార్షనా?" నవ్వి అడిగాడు.

"ఒకవేళ చచ్చిపోయి వుంటే కూడా నీకు తెలీదుగా....పేపర్లో వేసే టంత గొప్పదాన్ని కూడా కానుగా!" అంది.

"పోనీ ఓ పని చెయ్యి మాయా! పేపర్లో వేసేటంత గొప్పదాని వయ్యాక చచ్చిపో" అన్నాడు.

"నీకు నన్ను మిస్ అయిన ఫీలింగే లేదన్నమాట....నేను నిన్ను చాలాసార్లు తలుచుకున్నాను" అంది అలకగా.

"ఐ మిస్ యూ....యూ....అనే ఫీలింగ్ ఎవరిమీదా నాకు రావడం లేదు మాయా....ఇంట్లో కూడా ఇదే గొడవ! బహుశా నాలో ఏదో లోపం వుండివుంటుంది" ఆలోచనగా అన్నాడు.

సాయంత్రం ఆఫీస్ వదిలిపెట్టే టైంకి మాయ చేతిలో ఫైలు పట్టు కుని వచ్చి "నన్ను రాయల్ హోటల్ దగ్గరికి తీసుకెళతావా? ఇవాళ నా బండి తేలేదు" అంది.

"రాయల్ హోటల్‌కి అంత మంచి పేరులేదు. ఇప్పుడెందుకూ?" విసుగ్గా గడియారం చూస్తూ అన్నాడు.

"ఎవడితోటో జాలీగా స్పెండ్ చేయడానికి కాదులే....ఆఫీస్ పనే" అంది.

"ఆఫీస్ పనా?" ఆశ్చర్యంగా అడిగాడు.

"మన బాస్ అక్కడున్నాడుట....నన్ను అర్జంటుగా ఈ ఫైలు తీసుకురమ్మన్నాడు" అంది.

"ఈ టైంలోనా? నాకేమిటో తేడాగా వుంది" అన్నాడు.

"నాకూ అలాగే అనిపించింది....అమాయకంగా వెళ్ళటానికి చిన్న పిల్లని కాదు....అందుకే నిన్ను తోడు రమ్మంటున్నాను" అంది.

"ఏమిటీ....పత్తు ఆడపిల్లిలా మాట్లాడుతున్నావు?" నవ్వాడు ప్రభు.

"ఆ ఎలుగుబంటి వెధవ అంటే నాకు అసహ్యం....ఏదో నన్ను చేయగలడని కాదు....గొడవయితే మర్నాడు మొహం చూడలేం. అందుకే" అంది.

"పద" అన్నాడు ప్రభు.

* * * *

హంసకి చెన్నై నుండి ఆ రాత్రి ఫోన్ వచ్చింది.

ఆదిలక్ష్మి పైకెళ్ళి పిలుచుకుని వచ్చింది.

చెన్నైనుండి వదిన వీసాకోసం ఎప్పుడొస్తున్నారూ, వచ్చేటప్పుడు ఏమేం తేవాలీ లాంటి విషయాలు మాట్లాడింది. ఫోన్ పెట్టేటప్పుడు "పెళ్ళి విషయం మళ్ళీ ఏమైనా ఆలోచించావా?" అడిగింది.

"నాకు మీ అందరి ప్రేమా మించినది ఈ లోకంలో ఏదీలేదు... ఎవడికో నన్ను బలవంతంగా కట్టబెట్టాలని చూడకండి" అంది హంస.

"నువ్వే కావాలంటూ నిన్ను ప్రేమించేవాడు ఎక్కడో వుండే వుంటాడు. తప్పక వెతుక్కుంటూ వస్తాడు నీ కోసం" అంది.

"అన్నయ్యా....బాబుని అడిగానని చెప్పు" అని హంస ఫోన్ పెట్టేస్తూ— నన్ను ప్రేమించేవాడ్ని నేను ప్రభుని ప్రేమించినంతగా ఎలా ప్రేమించగలను? ఈ జీవితానికి యిలా వుండిపోవటమే ఉత్తమం అనుకుంది.

"వాడికోసం కనిపెట్టుకుని కూర్చోకు....నువ్వు భోజనం చేసెయ్యి" అని సీతారామయ్య ఆదిలక్ష్మితో అనడం వినిపించింది.

హంస వాళ్ళ దగ్గరకి వెళ్ళి "ఆయన ఇంకా రాలేదా ఆంటీ?" అని అడిగింది.

"లేదమ్మా! కూర్చో. మీ వదిన అమెరికా రమ్మని ఫోన్ చేసిందా" అడిగింది ఆదిలక్ష్మి.

హంస సుధ చెప్పిన విషయాలన్నీ అవిడతో చెపుతూ కూర్చుంది.

* * * *



మాయ ఫైలు తీసుకుని వెళ్ళి హోటల్ రూం ముందు బజర్ ప్రెస్ చేసింది.

తలుపు తీసి బాస్- "కమాన్ మాయా! నీ కోసమే వెయిట్ చేస్తున్నాను. కమిన్!" అన్నాడు.

మాయ లోపలికి అడుగుపెట్టగానే అక్కడ వాతావరణం ఆమెకి అర్థమైంది. సీసా, గ్లాసులూ, ప్లేట్లో జీడిపప్పు కనిపించాయి.

"ఇదుగోండి ఫైలు....నేను వెళ్ళాలి!" అంది.

"తొందరేం....ఆగు!" బాస్ ఆమె భుజంమీద చెయ్యి వేసాడు.

"చెయ్యి తియ్యండి" అంది.

"నేనెందుకు పిలిచానో నీకు అర్థం అయ్యే వుంటుంది. బెట్టు చెయ్యకు" అని ఆమెని తనమీదికి లాక్కోబోయాడు.

"వదలండి! నాకు ఇష్టంలేదు" ఆమె అతన్ని విసురుగా వెనక్కి తోస్తూ అంది.

అతను హర్ట్ అయినట్లు చూసాడు.

"ఏయ్....పెద్ద పతివ్రతలా మాట్లాడుతున్నావా? నీకు ఇంతకు ముందు రెండు అబార్షన్లకి పర్మిషన్లిచ్చి పంపింది నేనే...." అన్నాడు కసిగా.

మాయ వెళ్ళబోతున్నదల్లా వెనక్కొచ్చి చెప్పింది. "పతివ్రతను కాను. కాబట్టే నాకిష్టం లేకుండా చెయ్యేస్తే విరక్కొడతాను. అదే.... నువ్వు అనుకున్న మోస్తరు ఆడపిల్లలయితే అనవసరంగా గొడవౌతుందని భయపడతారు" అంది.

"ఎందుకిష్టంలేదు? నువ్వు అడిగినంత డబ్బిస్తాను రా...." ఆమె చెయ్యి పట్టుకున్నాడు మళ్ళీ.

"విడవరా?" అంది.

"ఆఁ!" అన్నాడు కోపంగా. "నేను నీ బాస్‌ని....నేను క
కుంటే...."

"విడవరా...." అంటూ కాలి చెప్పుతీసి ఎడాపెడా కొట్టింది.

"నా ఇష్టం వచ్చినట్లు బతుకుతాను. నా బతుక్కి ధర కట్ట
మీరెవర్రా బద్మాష్. నాతో పెట్టుకుంటే నీ బతుకు బజారుకీడుస్తా.
ఎటూ అలాంటి భయాలులేవు. జాగ్రత్త...." అని అతన్ని వదిలిపెట్ట
బజర్ గట్టిగా మోగింది.

బాస్ లేచి ఆమెను తోసుకుంటూ తలుపువైపు పరిగెత్తి త
తీసాడు. జేబులోంచి సెల్‌ఫోన్ తీస్తూ ఎదురుగా వచ్చిన వ్యక్తికి
ఇచ్చి బయటికి పరిగెత్తాడు.

"మాయ ఏదీ?" అని అడగబోతున్న ప్రభు తెల్లబోయి లో
కొచ్చాడు.

మాయ శాండిల్స్ వేసుకుంటూ ప్రభుని చూసి నవ్వి అంది. "న
డిసప్పాయింట్ చెయ్యలేదు. సేమ్ విషయం.... అందరూ అడిగేదే
గాదు. నేను మామూలు ఇచ్చేసాను" అంది.

ప్రభు ఆమెకి చెయ్యి అందించి "రా....పోదాం. నువ్వెంతకీ
పోతే డౌట్‌వచ్చి లోపలికొచ్చాను" అన్నాడు.

తలుపు తోసుకుని ఎవరో వచ్చిన అలికిడికి ఇద్దరూ గుమ్మం వై
చూసారు.

ఖాకీ బట్టల్లో ఇన్స్‌పెక్టర్, కానిస్టేబిల్స్ కనిపించారు.

* * * *

"నువ్వు అమెరికా వెళ్ళిపోతావన్న వూహ కూడా నాకు వస్త
లేదు. చాలా అలవాటైపోయావు" అంది ఆదిలక్ష్మి.



"సరే! హంస వెళ్ళాక నువ్వూవెళ్ళి చూపిరా. ఇక్కడ వుండి చేసే పనేముంది కనక" అన్నాడు సీతారామయ్య.

"అవును! ఇక్కడ ఏం వుందీ? కొడుక్కి పెళ్ళిచేస్తే కోడలొస్తుంది, మనవలతో ఇల్లంతా సందడిగా మారుతుంది అన్న నా ఆశ గగన కుసుమమే అయింది" బాధగా అంది.

సీతారామయ్య, హంసా మాటలు లేనట్లు నిశ్శబ్దంగా మారారు.

ఆ నిశ్శబ్దంలో తీతువు అరిచినట్లు ఫోన్ మోగింది.

అందరూ ఉలిక్కిపడి అటు చూసారు.

ఆదిలక్ష్మి కళ్ళు తుడుచుకుంటూ లేచివెళ్ళి ఫోన్ తీసింది.

"హలో...." అని అవతలివాళ్ళు చెప్పేది విని కంగారుపడింది. "ఏమండీ! వాడు....వాడు....పోలీస్‌స్టేషన్‌లో వున్నాడుట...." అంటూ భర్తని పిలిచి ఫోన్ ఇచ్చేసింది.

సీతారామయ్య గాభరాగా ఫోన్ అందుకున్నాడు.

హంస కూడా ఆత్రంగా దగ్గరకి పరిగెత్తుకొచ్చింది.

"ఒరేయ్....అరెస్ట్ అవడం ఏమిట్రా? మైగాడ్! ఇప్పుడెలా? నా పరువు....తీసావు కదరా!"

అని ఆయన అనడం వినిపించింది. ఆ తర్వాత నెమ్మదిగా ఫోన్ పెట్టేసి శక్తిలేనట్లు అక్కడే కూలబడిపోయాడు. మొహం అంతా చెమట్లు పట్టాయి.

"అసలెందుకు అరెస్టయ్యాడుటండీ?" ఆదిలక్ష్మి ఏడుస్తూ భర్తని పట్టుకుని అడిగింది.

హంస వైపు చూసి ఆగిపోయాడు ఆయన.

హంస ఆత్రంగా "చెప్పండి అంకుల్! అసలేం జరిగిందీ?" అంది.

"చెప్పండీ!" ఆదిలక్ష్మి గొంతు పెంచింది.

"వారు హోటల్లో మాయతో రెయిడింగ్‌లో అరెస్ట్ అయ్యాడు" అనిచెప్పి చేతులమధ్య తల పట్టుకున్నాడు.

ఆదిలక్ష్మి "ఆఁ!" అని నోరుతెరిచి వుండిపోయింది.

వాళ్ళిద్దర్నీ ఆ స్థితిలో చూస్తుంటే హంసకి ఏం చెయ్యాలో తో లేదు.

"ఆంటీ....అంకుల్....అలా జరిగుండదు. ఏదో....ఎక్కడో పొ పాటు జరిగింది" అంది.

ఆదిలక్ష్మి ఏడుస్తూ "ఆ మాయ సంగతి నీకు తెలీదమ్మా! బరితెగి చిన రకం. వీడూ దానివెనకే తిరుగుతుంటాడు. అయ్యో....ఈ సంగ నలుగురికీ తెలిస్తే మా ముఖాలు ఎలా ఎత్తుకు తిరగగలం?" అని త బాదుకుని శోకాలు పెట్టింది.

సీతారామయ్య కూడా "ఛ! బుద్ధిలేని వెధవ!" అన్నాడు.

హంస నొసలు చిట్లించి "మీరు ఆయన్ని సరిగ్గా అర్థం చేసు లేదు. అలాంటి పనులు ఆయన చెయ్యరు" అంది బాధగా.

"వాడ్ని కన్నతల్లి అది....పెంచిన తండ్రిని నేను....చెయ్యదల కున్నది ఎవర్నీ లెక్క చెయ్యకుండా చెయ్యగలడు వాడు...." అన్నా ఆయన.

"దొంగచాటుగా మాత్రంకాదు. అంత అవసరం అనిపిస్తే మాయ ఇంటికే తెచ్చేవాడు. ముందు ఆయన్ని ఎలా విడిపించాలా ఆలోచించం పదండి అంకుల్....పోలీస్‌స్టేషన్‌కి" అంది తొందరపెడుతూ హంస.

"ఇంత రాత్రా?" సంశయంగా అన్నాడు సీతారామయ్య.



"అర్ధరాత్రిపూట ఎందుకులే! ఆయన కూడా బీపీ మనిషి. ప్రొద్దుట లాయర్ అవసరం అయితే మాట్లాడి వెళ్ళొస్తారు" అంది ఆదిలక్ష్మి.

హంస ఆ ఇద్దర్నీ విచిత్రంగా చూసింది.

"మీకు....మీకు ఆయనింత కష్టంలో వుంటే, చూడాలని లేదా?" అంది.

"ఎందుకులేదూ? ఎంతయినా కన్న కడుపుగా...." భోరున ఏడ్చింది ఆదిలక్ష్మి.

"అయితే రండి, ఇద్దరం వెళ్ళొద్దాం!" అంది హంస.

"మతి పోయిందా నీకు? ఇంతరాత్రి పరువుగలవాళ్ళు అందులోనూ ఆడవాళ్ళు పోలీస్‌స్టేషన్ గడపెక్కుతారా?" అంది భయంగా ఆదిలక్ష్మి.

హంస ఓసారి చూసి వెనక్కి తిరిగింది.

•   •   •   •

లాఠీతో కటకటాల మీద శబ్దం చేసాడు కానిస్టేబుల్. ప్రభు ఏమి టన్నట్లు చూసాడు.

"నీ కోసం ఓ అమ్మాయి భోజనం తీసుకొచ్చింది" అన్నాడు కానిస్టేబుల్.

ప్రభు ఆశ్చర్యంగా చూసాడు.

హంస క్యారేజ్ తీసుకుని వచ్చి అందించింది.

"నువ్వా?" అన్నాడు పరమ ఆశ్చర్యంగా.

ఆమె నవ్వి "ఎందుకొచ్చావ్? అంటారనుకున్నాను" అంది.

ప్రభు ఆమె వెనకాలే తండ్రి వస్తున్నాడనుకుని చూశాడు. రాలేదని తెలిసాక "మా నాన్న రాలేదా?"

"ఇంత అర్ధరాత్రి రావడానికి సందేహించి వూరుకున్నారు. ఫోను చెయ్యండి" అంది.

ప్రభు హంసని వింతగా చూస్తూ—

"ఇంత అర్ధరాత్రి నువ్వు ఒక్కత్తివీ వచ్చావా? ఇప్పుడెలా తిరి వెళతావ్?" అని అడిగాడు.

"ఎలా వచ్చానో అలాగే- ముందు ఫోం చెయ్యండి. మాయ ఏదీ?" అడిగింది.

"ఆడవాళ్ళని ఇక్కడ వుంచరు. నువ్వు వెనక్కి వెళ్ళేటప్పుడు... ఇంత రాత్రి వేళ....జరగకూడనిది ఏదైనా జరిగితే...." అని పూర్తిచెయ్య కుండా ఆగిపోయాడు.

"గ్యాంగ్ రేప్ లాంటిదా?"

అతను ఆ వూహకే వులిక్కిపడ్డట్టు చూసాడు. ఇంత షాక్ అవడం జీవితంలో మొదటిసారి!

హంస చిరునవ్వుతో అంది "ఫరవాలేదు! మీకోసం....ఎంత కష్ట మయినా చిరునవ్వుతో సహిస్తాను. వచ్చేటప్పుడు అలా జరగనందుకు థాంక్స్ చెప్తాను. ఎందుకంటే.... అంతగా తపించిపోయాను మిమ్మల్ని చూడాలని. ఇప్పుడింక ఫరవాలేదు. వస్తాను.... ఐ లవ్ యూ—!" కళ్ళ నిండా ప్రేమ నింపుకుని అంది.

ఆమె వెళ్ళిపోతుంటే ప్రభుకి మెదడంతా మొద్దుబారినట్లూ, లోకం అంతా శూన్యమైపోతున్నట్లూ- వున్న ఒక్క కాంతిపుంజం దూరం అవు పోతున్నట్లూ వింతగా, కొత్తగా అనిపించింది.

"హంసా—హంసా" అని పిలిచాడు.

"ఆమె వెళ్ళిపోయి చాలా సేపయింది" అన్నాడు చెవిలో అగ్గిపు దూర్చుతుంటూ కానిస్టేబుల్.



"నన్ను ఒకసారి విడిచిపెట్టు....ఆ అమ్మాయిని ఇంటి దగ్గర దిగబెట్టి వస్తాను....ప్లీజ్!" అన్నాడు.

"ఏం నాయనా....పులీ ఆవూ కథ చిన్నప్పుడు చదివింది గుర్తొచ్చిందా? మా ఉద్యోగాలు వుండాలా.... వూడిపోవాలా.... అదేం కుదరదు కానీ....తొంగేసి పడుకో....!" అని ఆవలిస్తూ కళ్ళు మూసుకున్నాడు.

ప్రభు అటూ ఇటూ బోన్‌లోపులిలా పచార్లుచేస్తూ వుండిపోయాడు. బస్ దొరకదు. అర్ధరాత్రి కాబట్టి ఆటోని ఎక్కాలి. వాడు మంచివాడైతే ఫరవాలేదు. లేకపోతే ఎక్కడైనా నిర్జీవమైన ప్రదేశానికి తీసుకెళ్ళి—లోకం అంతా మంచిదని అమాయకంగా నమ్మే హంసని—ఛీ....ఛీ! ఆ పైన ఆలోచించలేక వూరుకున్నాడు. మంచి ఆటోడ్రైవరే దొరకచ్చుగా....ఒక వేళ అలా అయినా ఒంటరిగా ఒక వయసులో వున్న అమ్మాయి ఆటోలో వెళుతోందని తెలిసి రౌడీవెధవ లెవరైనా దారికాచి....ఆమెని బలవంతంగా కిందకి ఈడ్చి నడిరోడ్డుమీదే....నో!!

ఆ అరుపుకి కానిస్టేబుల్ అదిరిపడి చూశాడు.

ప్రభు ఆలస్యం చెయ్యకుండా అన్నాడు— "నేనోసారి ఇంటికి ఫోన్ చెయ్యాలి!"

"ఇది పీ.బీ.ఓ. కాదు. అరిచి డిస్టర్బ్ చెయ్యకు....పడుకో!" కానిస్టేబుల్ కోపంగా అన్నాడు.

ప్రభుకి చాలా కోపంగా వుంది అసహనంగా వుంది. ఆందోళనగా ఇదేమిటీ....ఇలాంటి భయం నాకెన్నడూ కలగలేదే.... అనుకున్నాడు. చాలా రెస్ట్‌లెస్‌గా ఫీల్ అయ్యాడు. ఆ కటకటాలని బద్దలుకొట్టాలన్నంత ఉద్రేకంగా అనిపించింది.

స్వేచ్ఛ విలువ పంజరం తలుపులు మూస్తేనేకానీ అర్థం కా
దూరంగా వెళ్ళిన కొద్దీ తలపుల్లో దగ్గిరయ్యేవారే ఆప్తులు.

* * * *

ప్రభు తండ్రి వెనకాల ఇంట్లోకి వస్తుంటే ఆదిలక్ష్మి ఏడుస్తూ
గెత్తుకొచ్చి "రాత్రంతా కంటిమీద కునుకు లేదురా మా ఇద్దరికీ...."
ఏడ్చింది.

ప్రభు చిన్నగా నవ్వి, "మాట్లాడితే తొమ్మిది నెలలు
కన్నాను అంటూ సెంటిమెంటల్‌గా మాట్లాడతావు. నీ కొడుకు
అయ్యాడు అన్న నిందని ఒక్కరోజు మొయ్యలేకపోయావా....అమ్మ
అన్నాడు.

ఆమె ఏడుపు ఆపి తెల్లబోయి చూసింది.

ప్రభు తండ్రివేపు చూసాడు. "అమ్మ నా మెంటాలిటీని
చేసుకోలేకపోయింది గానీ, నువ్వు నన్ను అర్థం చేసుకోగలవు
న్నాను. కానీ ఓ పరాయి అమ్మాయికి నీ కొడుకు కేరక్టర్‌మీదున్న
కము మీకు లేదని తెలిసింది. ఒకే ఇంట్లో పాతికేళ్ళున్నా....నేను
కాలేదంటే ఆశ్చర్యంగా వుంది నాన్నా...." అన్నాడు.

"అది కాదురా....ఆ మాయా" అని తల్లి ఏదో చెప్పబోయిం

"వద్దమ్మా....ఆ అమ్మాయి మంచిది కాదు కాబట్టి నేను చెడిపో
ననే నింద ఆమెమీద వెయ్యొద్దు. మాయని మీరు అర్థంచేసుకో
అంటూనే పైకి మెట్లెక్కి వెళ్ళబోయాడు.

"ఎక్కడికిరా?" తండ్రి అడిగాడు.

"వెంటనే హంసని చూడాలి!" అన్నాడు ప్రభు.

ఆదిలక్ష్మి ఆశ్చర్యంగా చూసింది.

ప్రభు మెట్లు వేగంగా ఎక్కుతుంటే స్పృహలో కొచ్చినట్లు
చింది. "హంస లేదు—మద్రాస్ వెళ్ళింది, వీసా కోసం."



వరిగెత్తే కాళ్ళకి పగ్గాలు వేసి లాగినట్లు ఆగిపోయాడు ప్రభు. అవ
హనంగా గుప్పిట బిగించి రెయిలింగ్‌పి కొట్టాడు.

* * * *

రైల్వేస్టేషన్‌లో తండ్రికోసం కూల్‌డ్రింక్ కొని తెస్తున్న హంస
ఆయన ఎవరితోనో మాట్లాడుతూ వుండడం చూసింది. దగ్గరయ్యేకొద్దీ ఆ
వ్యక్తి ఎవరో తెలిసి భయపడింది.

అతను చలపతి. రామనాథం చలపతితో చేతులూపుతూ ఏదో చెప్తు
న్నాడు.

ఆమె స్తంభం చాటుగా నిలబడి అతను వెళ్ళిపోయాకా వెళ్దామను
కుంది. ఆ సమయంలో బావ కనిపించడం ఆమెకి ఏదో అశుభంగా అన్పిం
చింది.

ఇంతలో బావ గొంతు తన పేరు పలకడం వినిపించింది.

"హంసకి పెళ్ళని విని చాలా భయపడ్డాను. కానీ ఆపడానికి నువ్వు
న్నావుగా అని నిశ్చింతగా వున్నాను."

"ష్....హంస వస్తుంది. ఏమిటా మాటలు?" అన్నాడు రామ
నాథం.

చలపతి నవ్వి— "ఎవరికి తెలియని సంగతి మావా....ఆ పిచ్చిది
తెలుసుకోలేదుగానీ....పిల్ల అందంగా వుండి, ఉద్యోగం చేస్తోంది అని
వచ్చిన సంబంధాలన్నీ—ఆకాశరామన్న ఉత్తరాలు వ్రాసి, నువ్వు చెడ
గొట్టడం నాకు తెలియదనుకున్నావా? చివరికి ఈ ప్రభుగాడు మొండోడు.
ఏపీ లెక్కచేయకుండా చేసేసుకుంటాడేమో అని తెగ భయపడ్డాను.
ఇంతలో ఈ సంబంధం కూడా చెడిపోయిందని తెల్సిసింది, శభాష్! ఎలా
చెడగొట్టగలిగావు....వాడు సామాన్యుడు కాడే?" అన్నాడు.

హంసకి అప్పటికే తల తిరుగుతున్నట్లు అనిపిస్తోంది. తండ్రి ఏం
చెప్తాడా అని వూపిరి బిగబట్టి వింటోంది.

"నెమ్మదిగా....నెమ్మదిగా మాట్లాడు. ఈసారి నేనేం చేయలేదు. అదే తప్పిపోయింది. వాడ్ని అది చేసుకుంటే వాడు దానికే కాదు, మన అందరికీ మొగుడయ్యేవాడు. మంచిదయింది. ఈ మూర్ఖురాలు పంతంకొద్దీ వద్దంది" నవ్వుతూ అన్నాడు రామనాథం.

చలపతి రామనాథం భుజం అదిరేలా ఒక్క చరుపు చరిచి- "మ ఈ అమెరికా నాటకం ఏమిటి...అది వెళ్ళిపోతే నా బాకీ ఎవరు తీరుస్తార మావా?" అన్నాడు.

"అబ్బా!" అని రామనాథం భుజం మీదనుండి చలపతి చెయ్యి తీస్తూ– "నాకు మాత్రం ఇష్టమా....అది అమెరికా వెళ్ళిపోతే నా బత కెట్లా గడుస్తుంది? నా కొడుకు నన్ను అమెరికా తీసుకెళతాడన్నమాట.... ఒట్టిమాట! అందుకే వీసా రాకుండా ఏం చెప్పాలో దానికి నేర్పిస్తా. పిచ్చి మొద్దు నేనెలా చెపితే అలా చేస్తుందిగా!" అన్నాడు.

"నా బాకీ తీర్చకుండా కాటికి కూడా పోలేవు మావా! గుర్తుంచుకో. అయినా అది అమెరికా వెళ్ళకుండా చూడడం నాకన్నా నీకే ఎక్కువ అవ నరం అనుకో! మెడ్రాస్ నుండి రాగానే ఫోన్ చెయ్యి. వీసా సంగతి జాగ్రత్త!" అని ఇంకోసారి ఆయన భుజం చరిచి వెళ్ళిపోయాడు.

"చంపావు కదరా....వెధవా!" అనుకుని రామనాథం బబ్బ రాసు కుంటూ పక్కకి తిరిగి హంసని చూసాడు. భయంగా తడబడుతూ "ఎంత సేపైందమ్మా....నువ్వొచ్చి?" అన్నాడు.

"ఇప్పుడే" ఆమె కూల్‌డ్రింక్ అందిస్తూ పక్కన కూర్చుంది.

రామనాథం రెండు గుటకలేసి, మొహాన పట్టిన చెమట తుడుచు కుంటుంటే, యధాలాపంగా అడిగినట్లు అడిగింది–

"ఎవరితోనో మాట్లాడుతూ కనిపించావు. ఎవరు నాన్నా?"

రామనాథానికి పొలమారింది.



హంస వెంటనే ఆయన తలమీద చిన్నగా తట్టి "నెమ్మది నాన్నా!" అంది.

"నువ్వు చూసావా?" ఆయన మొహంలో భయం కనిపించింది.

"లేదు నాన్నా....కనిపించలేదు సరిగ్గా" అంది.

"ఎవరో...పాతమిత్రుడు ఎక్కడికెళుతున్నావ్ అంటే, నా కూతురు అమెరికా వెళ్ళడం కోసం వీసాకెళుతోంది అని చెప్పాను. నీలాంటి కూతు రిని కన్నందుకు నన్ను అభినందించాడు. నువ్వు కొడుకులా ఆదుకుని నా కోసం నీ జీవితాన్ని...."

"కొవ్వొత్తిలా కరిగిస్తూ వుండడం నీకు బాధగా వుంటుందని నాకు తెలుసు నాన్నా! నువ్వు ముందు కూల్‌డ్రింక్ తాగు" అంది.

ఆయన కూల్‌డ్రింక్ తాగుతుంటే, హంస నిస్త్రాణగా బెంచీమీద వెనక్కి ఆనుకుని కూర్చుంది. జరిగినదంతా కలయితే....తను విన్నదంతా అబద్ధమైతే బావుండ్ను అన్న పేరాశ ఆమెకి కలిగింది.

"అమ్మా! వీసా కోసం వాళ్ళు రకరకాల ప్రశ్నలు వేస్తారు. నువ్వు తయనరి తడబడతావేమోనని....అన్నీ తెలుసుకొచ్చాను. నువ్వేం చెప్తా వంటే...."

హంస గుండె కొట్టుకునే వేగం పెరుగుతోంది. జరిగినదంతా కలనీ, తండ్రి సిన్సియర్‌గా తన మంచే కోరేవాడనీ తెలియాలని ఆమె భగవంతు డిని ప్రార్థించింది.

"ఏం చెప్తే తక్కున వీసా ఇస్తారో తెలుసుకున్నాను. ఇక్కడ నీకు ఎవరూ లేరనీ....నీ అన్న ఒక్కడే నీకు దిక్కనీ, వీసా వచ్చి ఒకసారి అమెరికా వెళితే అక్కడ పౌరసత్వం తీసుకుని ఇంక చచ్చినా ఇండియా తిరిగి రావనీ చెప్పు, తక్షణమని ఇచ్చిపారేస్తారు వీసా" అన్నాడు.

"అలాగే నాన్నా!" అంది హంస.

ఏ మాటలు చెబితే పీసా రాదో కరెక్ట్‌గా తెలుసుకొచ్చిన తం తెలివితేటల్ని అభినందించాలో....తన దురదృష్టానికి కుమిలిపోవా ఆమెకి అర్థంకాలేదు.

కన్నతండ్రి కూడా మోసంచేస్తే ఎవరికి చెప్పుకోవాలి? తన గు తనే మింగుతున్న పాములా రామనాథం నాలిక తాటిస్తూ చిప్స్ తిం న్నాడు.

లైఫ్ జర్నీలో తన నెక్స్ట్ మజిలీ ఏమిటో తనకే తెలీడంలేదు. గమ్యం చేర్చడానికి కాలుడి బంటులా వేగంగా వచ్చేస్తూ కనిపిం రైలు.

"పదమ్మా....పద....పద...." తొందర పెడుతున్నాడు తండ్రి.

రామనాథం మొహం వూడిపడిపోయినట్లూ....అది నిజం మొహ కాదనీ, మాస్క్ అనీ అనిపించింది హంసకి.

• • • •

స్టేషన్‌కి అన్నా, వదినా వచ్చారు.

అన్న ఎప్పుడూ ఆప్యాయంగా మాట్లాడి ఎరగడు. కానీ ఇంత ప్రేమగా వుండటం, తనంటే కన్‌సర్న్ చూపించటం ఈ సమయ హంసకి చాలా వూరట కలిగించింది.

సురేష్ హంసని తీసుకుని పీసా కోసం వెళుతుంటే రామ ఎదురొచ్చి "నా శకునం మంచిది....వెళ్ళిరామ్మా....నేను చెప్పిన గుర్తున్నాయిగా?" అన్నాడు.

హంసకి కళ్ళనిండా నీళ్ళొచ్చాయి. అమ్మకీ, అక్కకీ కూడా శకునం వచ్చి వాళ్ళ గమ్యం చేర్చావు....నన్నూ చేర్చు నాన్నా! అను మనసులో.



దారంతా తండ్రి తాలూకు ఆలోచనలే ఆమెని చుట్టుముట్టాయి. ఆయనని ఓ పసిపిల్లాడిలా చూసుకుంది. తనంటే ఎంత ప్రేమ....జాలీ చూపించేవాడు. అదంతా బూటకం అని నాకు ఎందుకు తెలియజేశావు భగవాన్! అనుకుంది.

ఒకటి రెండు సంబంధాల వాళ్ళు వాళ్ళంతట వాళ్ళు రావటం, పిల్ల నచ్చిందని మధ్యవర్తి ద్వారా కబురుచెయ్యడం మళ్ళీ ఒక వారంలోగా అబ్బాయి వేరే సంబంధం ఇష్టపడుతున్నాడని కబురుచెయ్యడం గుర్తొస్తున్నాయి.

అప్పుడు తనకన్నా తండ్రే ఎక్కువ బాధపడ్డాడు. కాదు బాధ నటించాడు.

"నా బంగారుతల్లికి ఏం తక్కువైందని ఆ వెధవకి నచ్చలేదు.... అడిగేసొస్తా" అంటూ రంకెలేసాడు.

తనే తండ్రిని ఆపింది.

"ఆంజనేయస్వామికి ప్రదక్షిణాలు చేస్తున్నానమ్మా నీ పెళ్ళికోసం. ఆకుపూజకి నెలకి రెండొందలు కట్టాలి" అన్నాడు.

తండ్రికి తనంటే వున్న ప్రేమకి ఎంతగానో మురిసిపోయిందితను. అంతేగానీ ఆ బ్రహ్మచారి దేవుడికి ఈయన ఏమని మొక్కి ప్రదక్షిణాలు చేస్తున్నాడో పట్టించుకోలేదు.

ప్రేమ....ప్రేమని దుర్వినియోగం చేసాడు. తనింక ఇక్కడ వుండి ఈయన మొహం చూస్తూ నటించలేదు.

పీసా వచ్చేస్తే బావుండు. అమెరికా వెళ్ళిపోయి ఏదో ఒక ఉద్యోగం....పనిమనిషిగానయినా పరాయివాళ్ళ దగ్గర వూడిగం చేస్తూ వెటిలయిపోవచ్చు....వదిన ప్రేమగా పిలుస్తోంది.

కళ్ళు మూసుకుని "కనీసం ఈ కోరికతీర్చు భగవాన్....నాకు పీసా శాంక్షన్ చేయించు" అని వేడుకుంది.

• • • •

ఒక్కోసారి దేవుడి చెవులు బాగా వినిపిస్తాయి....హంస మొర
కించాడు.

ఆ రోజు సుధ చాలా హడావిడి చేసింది. సంతోషంగా హ
పట్టుకుని గిరగిరా తిప్పింది. బాబుని ఎత్తుకుని "చిన్నా....అత్త
మనతో వచ్చేస్తోందిరా....ఇంక నీకు హాయి" అంది.

హంసకి ఆ పసివాడ్ని ఎత్తుకుని గుండెకి హత్తుకుంటే ఎంతో
శమనంగా అనిపించింది.

తండ్రి మొహం కత్తివాటుకి నెత్తురుచుక్క లేనట్లు పాలిపో
గమనించింది.

'నిద్రలో మాత్రమే మనుషుల మొహాలు నిజాయితీగా
యట.'

బయట డిన్నర్‌కి వెళ్ళారు, ఏమేం కొనుక్కోవాలో....అక్క
ఏం తెచ్చుకోవాలో....అక్కడ ఎలా వుంటుందో అన్నీ సుధ
వివరంగా చెప్పింది.

హంస ఇంటికొచ్చాక సుధ చెయ్యి పట్టుకుని "వదినా....
అంది.

"ఏమిటమ్మా?" అంది సుధ.

హంస వంగి కాళ్ళకి నమస్కారం చేసింది. "నాకు నువ్వు వ
కాదు, అమ్మలా కన్పిస్తున్నావు" అంది కళ్ళనిండా నీళ్ళతో.

"ఛ! ఊరుకో....ఏమైనా పరాయివాళ్ళకి చేస్తున్నామా?"
కళ్ళు తుడుస్తూ సుధ.

కనీసం పరాయి ఇంటినుండి వచ్చిన ఆ అమ్మాయికి త
ప్రేమ వున్నందుకు సంతోషంగా అనిపించింది.

• • • •



ఆ రాత్రి ఆమెకి నిద్రపట్టలేదు.

స్త్రీ ఆలోచనలు వేరుగా పరిగెడతాయి. ఆరాధన నుండి ప్రేమ లోకి, ప్రేమ నుండి పెళ్ళికి....అలా కాకుండా మొదటే పెళ్ళిచేసుకోవడం బాల్యం నుండి ప్రౌఢత్వానికి, యవ్వనం లేకుండా వచ్చేయడమే!

హంసకి ఆరుబయట కాసేపు తిరగాలన్పించింది. లేచి వస్తుంటే అన్నయ్య, వదినల గొంతులు విన్పించాయి. చటుక్కున వచ్చేస్తుంటే అన్నయ్య తనపేరు పలకడం వినిపించి ఆగిపోయింది.

"హంసని అమెరికా తీసుకురావడం వెనకనున్న నీ ప్రజ్ఞ అమోఘం సుధా! నీ తెలివే తెలివి! అది నీకు తనమీదున్న ప్రేమకి కృతజ్ఞతతో కరిగిపోతోంది" అన్నాడు.

సుధ నవ్వుతూ "అమెరికాలో పనిమనిషిని పెట్టుకునే స్తోమత మనకిలేదు. తనైతే కృతజ్ఞతగా, ప్రేమగా బాబుని చూసుకుంటుంది. ఉద్యోగం సద్యోగం ఎలాగూ చేయనివ్వను....మీ నాన్నకి నైస్‌గా తరువాత తీసుకెళతామని చెప్పి ఒప్పించండి! హాయిగా జీతం భత్యం లేకుండా జీవితకాలం పనిచేసే పనిమనిషి దొరికింది నాకు....ఎలాగూ పెళ్ళి పెటాకులు ఇక చేసుకోదు" అంది.

"ష్....ఈ విషయం అది వచ్చేవరకూ ఎవరికీ తెలియనివ్వకు. మొదట నువ్వు హంసని అమెరికా రమ్మన్నప్పుడు సుధ ఇంత తెలివి తక్కువ స్టెప్ ఎందుకు వేస్తోందానిపించింది....నువ్వు చెప్పాకా నాకూ నిజమేననిపించింది. అన్నం పడేస్తే చాలు....వంట కూడా చేస్తుంది. నమ్మకంగా పడి వుంటుంది" అన్నాడు సురేష్.

హంసకి రెక్కలువిరిచి ఎగురుతుంటే వుండేలుదెబ్బ తగిలినట్లనిపించింది....అక్కడనుండి గదివరకూ రావడానికి సర్వశక్తులూ కూడదీసుకోవాల్సి వచ్చింది.

వదిన చూపిస్తున్నది ప్రేమకాదా? తనని జీవితకాలం పనిమనిషిగా మారుస్తోందా?

అన్న....రక్తం పంచుకుపుట్టినవాడు తోడబుట్టినదాన్ని ఇంత దారుణంగా మోసం చేయాలనుకున్నాడా?

తండ్రి చూస్తే అలా....తన సంపాదనమీద బతికెయ్యాలనుకుంటున్నాడు. అన్న చూస్తే ఇలా తన శ్రమ దోపిడీ చేయాలనుకుంటున్నారు! మరి....బావ....వేణూలాంటివాళ్ళు మోసం చేయడంలో తప్పేం వుంది! వాళ్ళకి తనేం కాదుగా....

హంసా....నువ్వు దోపిడీ చేయబడడం కోసమే పుట్టావు....ప్రేమ పేరుతో నమ్మిన ప్రతివాళ్ళూ దెబ్బకొట్టారు.

అసలు ఏది ఆ ప్రేమ? ఎక్కడుంది?

పండు పక్వానికొచ్చిందనెలా తెలుస్తుంది....రాలిపడ్డప్పుడు!

హంస మంచంమీద కూలబడింది....అమ్మ గుర్తొచ్చింది! లోకంలో ప్రేమనే పదార్థమంతా నీతోనే మూటగట్టుకు వెళ్ళిపోయావా అమ్మా? బిగ్గరగా ఏడవాలనిపించింది.

చిన్నప్పుడు అమ్మ బొమ్మలషాపులో బొమ్మలు అమ్మకానికి కాదు ప్రదర్శనకి అని నమ్మించేది.

ఇప్పుడు వీళ్ళ ప్రేమలు నిజంగా కాదు నాటకానికని చెప్పడానికి అమ్మలేదు.

అమ్మ చెప్పిన అబద్ధాలలో తియ్యనైనది...."అన్నయ్య నీకు ఏ లోటూ రానియ్యడు....నాన్నకి అందరికన్నా నువ్వంటేనే ఎక్కువ ఇష్టం" ఆ అబద్ధాలు తను ఇప్పటిదాకా నమ్ముతూ....ఎంతో ఆనందం అనుభవిస్తూ వచ్చింది....ఇప్పుడు తెలుసుకున్న ఈ చేదు నిజాలు ఈ రాత్రేకాదు— బహుశా ఏ రాత్రీ నిద్రపట్టనీయవు.



"ఈ లోకంలో ప్రేమనేదేలేదా?" ఆలోచన వృత్తంలా మొదలూ తుదీ లేకుండా పరుగుతీసింది....తన ప్రశ్నకి బదులుగా— "లేదు" అనుకుంది చివరిగా హంస.

• • • •

తార వెక్కి వెక్కి ఏడుస్తున్న హంసని దగ్గరకు తీసుకుని ఓదారుస్తూ వుండిపోయింది.

కరువుదీరా ఏడ్చాకా కళ్ళు తుడుచుకుని అంది హంస- "తారా! ఇన్నాళ్ళూ కంటికిరెప్పలా చూసుకుంటూ వచ్చిన కూతురిమీద కన్నతండ్రికేలేని ప్రేమ....రక్తం పంచుకుపుట్టినవాడికేలేని ప్రేమ....ఎక్కడో ఎవరింట్లోనో పుట్టి పెరిగిన పరాయి వ్యక్తికి ఎందుకుంటుంది? నాది అవివేకం....అజ్ఞానం....ఈ ప్రేమలన్నీ బూటకాలు....ఆ పదమే పెద్దట్రాష్! అవసరం...,అవకాశం ఈ రెండే ప్రపంచాన్ని నడిపిస్తున్నాయి....ఇద్దరి మనుషులమధ్య తన కన్వీనియెన్స్, కంఫోర్ట్ కోసం చేసుకునే కాంట్రాక్ట్‌ని నేను ప్రేమనుకున్నాను.... పొరబడ్డాను....కాదు.... మోసగింపబడ్డాను."

తార సానుభూతిగా "మరి ఇప్పుడేం చేస్తావు?" అంది.

హంస బ్యాగ్‌లోంచి వీసా పేపర్లు తీసి నిలువుగా చింపి పారేసింది

• • • •

"మాయా! బయటకిరా....నీతో అర్జెంటుగా ఓ విషయం మాట్లాడాలి" అన్నాడు ఆఫీసులో ప్రభు.

అరెస్ట్ గొడవ జరిగిన తర్వాత ఆఫీసులో వాళ్ళ కళ్ళన్నీ వీళ్ళమీదనే వుంటున్నాయి. బాస్ మాత్రం వంకరగా నవ్వుతున్నాడు....తేలుకుట్టిన దొంగలా ఆ టాపిక్ ఎత్తడంలేదు. చెప్తే పోయేది ఆయన పరువేనని తెలుసు మరి!

చాలా రోజులకి ప్రభు ఇంత సీరియస్‌గా తనని పిలిచేసరికి
ర్యంగా లేచి వచ్చింది.

అందరూ తమ వెనకాల సైగలు చేసుకుని నవ్వుతుంటారని వా
తెల్సు!

మనిషికి దేవుడు వెనకాల కళ్ళు పెట్టకపోవడం ఎంత మం
చేశాడూ....అనుకుంది మాయ.

ప్రభు మాత్రం ఇవన్నీ ఆలోచించడంలేదని అతని మొహమే
తోంది. సిగరెట్ నోట్లో పెట్టుకునే "మాయా....నువ్వు చెప్పావే...
అయిన ఫీలింగ్....అది హంసమీద నాకిప్పుడు కలుగుతోంది. ప
ఆమే గుర్తొస్తోంది. వెంటనే చూడాలనిపిస్తోంది....నన్ను ఇంతగా
పడ్డావా పిచ్చిపిల్లా అంటూ దగ్గరకు తీసుకుని....ఉహూ! అపురూ
ఆమె కళ్ళల్లోకి చూస్తూ వుండిపోవాలనిపిస్తోంది. ఈ ఫీలింగ్‌ని ఏమంట
మరి!" అన్నాడు.

"ప్రేమ!" మాయ నవ్వుతూ చెప్పింది.

"ఇదేనా....ఒళ్ళంతా దూదిపింజెలా తేలిపోతోంది. ఒంట
కూర్చుంటే ఆమె పక్కనే వున్నట్లనిపిస్తోంది. లోకంలో ఎంతమంది
నేను ఒక్కడ్నే వున్న ఫీలింగ్ కలుగుతోంది.... వాకిట్లో ముగ్గులు.
చూడగానే ఆ బుగ్గల్లో పూసే సిగ్గులూ లేక ప్రపంచం చిన్నబోయినట్ల

I cant say now how I miss her ....ఆ రాత్రి నీ
ఏమి జరిగినా భరించగలను....అని చెప్పి తను వెళ్ళాక ఇంతదాకా
చూడలేదు. పిచ్చిగా వుంది మాయా! ఆకలెయ్యడంలేదు....సిగరెట్
ఇవ్వడంలేదు. సినిమాకెళితే అర్థం కావడంలేదు. పుస్తకం మన
దూరడంలేదు....నా వయసువాడు చేయవలసిన పనులేం చెయ్య
లేదు....డాబా ఎక్కి 'హంసా....హంసా' అని ఆ పేరు అరవాల
సగం రాత్రి మెలుకువొస్తే మిగతా రాత్రంతా ఆమె దగ్గరికి ఎలా వె



అన్న ఆలోచనతో గడిచిపోతోంది....What is this....ఆమె నాకు అందరికన్నా దగ్గరన్న భావన....కాదు....కాదు....నాలో ఒక భాగం అన్న భావన. How strange?"

అతను మాయ చేతిని పట్టుకుని గట్టిగా నొక్కుతూ అడిగాడు.

మాయ జవాబు చెప్పకుండా ఎర్రగా కందిన తన మణికట్టుని చూసుకుంది.

మైగాడ్! ఈ మొండివాడు ప్రేమలో పడ్డాడు. ఏది చేసినా ఇంతే సిన్సియర్‌గా, ఇంత ఎక్స్‌ట్రీమ్‌గా చేసే ఇతను....హంసని ఎలా ప్రేమిస్తాడూ? ఆ ప్రేమని తట్టుకోవడం ఆమె వల్ల వుతుందా అనుకుంది. తర్వాత 'షీ ఈజ్ వెరీ లక్కీ' అనుకుంది.

* * * *

"నీ పేరేమిటని అడిగినప్పుడు సిగ్గుతో మాటలురాక నిలబడ్డాను. నన్ను నీ జ్ఞాపకంలో వుంచుకోడానికి నేను చేసినదేముందీ?"

గీతాంజలిలో రవీంద్రుని వాక్యాలు నెమరువేసుకుంటూ కూర్చునుంది హంస.

ఎక్కడో అలిసిపోయిన కంఠంతో పాడుతూనే వుంది పిట్ట! ఎవర్ని రంజింపచేయడం కోసం? ఏ రసికుడు మెచ్చి దుశ్శాలువలు కప్పుతాడని? ఎవరు సన్మానించి కితాబులిస్తారనీ?

వేపాకులు నెత్తిమీద గలగలమంటున్నాయి. నిలబడీ నిలబడీ విసుగెత్తిన చెట్టు ఆశ్రయం పొందుతున్న అతిథికి గొడుగు పట్టడమేకాక వింజామర వీస్తోంది.

ఎక్కడనుండో కిలకిలా రవాలు....దూరంగా చూస్తే పిల్లలు ఆడుకుంటున్నారు. గాలి రివ్వున పరుగులు తీస్తుంటే....భూమిపైన నవ్వు గెంతులేస్తోంది. అందం నృత్యం చేస్తుంది.

హంసకి ఆ దృశ్యం మనోహరంగా అనిపించి అలా చూస్తూ కూర్చుంది. ఇంకా కుత్సితం, స్వార్థం, ధనవ్యామోహం అంటని లేలేత పల్లవాల్లాంటి చిన్నపిల్లలు....

నోరంతా తెరిచి నవ్వుతున్నా....ఏదో అపశృతి కనిపించింది. ఏమిటా అనిచూస్తే....చంకలకింద కర్రలతో జీవితాన్ని ఈదవడానికి చెక్క కాళ్ళ ఆలంబనలతో అడుగులేస్తున్న చిన్నారులు....మనసంతా మొద్దుబారినట్లయింది.

రన్నింగ్ రేస్ ఆడుకుంటున్నారు.

ఒక పెద్దాయన విజిల్ నోట్లో పెట్టుకుని వూదగానే వాళ్ళంతా ఉత్సాహంగా పరుగు మొదలుపెట్టారు.

రెండు కాళ్ళున్న వాళ్ళే పరుగు పెట్టలేని జీవితపథంలో ఆ చిన్నారులు....టకటక చప్పట్లతో విజయం అనే గీతని గమ్యందాకా వ గత్తి చేరగలరా?

"ఆ...." మనసు ద్రవించే విధంగా ఒక ఆర్తనాదం వినిపించింది.

అందరితోబాటు హంస కూడా ఉలిక్కిపడి చూసింది.

కర్ర కాలుతో పరిగెడుతున్న ఒక పసిపాప క్రిందపడిపోయింది. తిరిగి వెంటనే లేవలేని నిస్సహాయతతో.... సాటివాళ్ళంతా తనని వదిలేసి ముందుకు పోతున్నారనే భయంతో....చెయ్యి అందించే దిక్కులేదనే బాధతో అసహాయంగా రోదిస్తోంది.

హంస చేతులు సాచి పరిగెత్తబోయింది.

కానీ అక్కడ కనిపించిన దృశ్యం చూసి బంధాలేసినట్లు ఆగిపోయింది.



వడి ఏడుస్తున్న పాప దగ్గరకి చెక్క కాలు కుర్రాడొకడు వెనక్కొచ్చి చెయ్యి అందించాడు.

పాప మెరిసే కళ్ళతో చూస్తూ ఆ చేతిని అందుకుంది. అతని చేతిని ఇంకొకడు....ఆ చేతిని ఇంకొక పాప....ఆ చేతిని మరొక బాబు-అందరూ గొలుసులా అందుకున్నారు.

ఒక మమతల హారంలా స్వచ్ఛంగా ప్రకాశించే యే క్తికాల్లా విజయం అనే గీతవేపు కదిలారు.

పరుగు పందెంలో ఫస్ట్‌వచ్చారు....అందరూ ఒకేసారి! ....ఆ గీతని దాటి ఉత్సాహంగా జీవితాన్ని శాసించిన భావనతో చేతులు పైకెత్తి అరిచారు.

ఆ ఆనందాల వెల్లువలో ఒకరిని ఒకరు కౌగలించుకుని పులకితులయ్యారు.

స్వార్థం అంటని చోటొకటి ప్రపంచంలో ఇంకా వుందా? అన్నట్లు చూస్తూ హంస ఆనందంగా గట్టిగా చప్పట్లు కొట్టింది.

పిల్లలంతా అప్పుడే పూచిన పువ్వుల్లా నవ్వుతూ ఆమె దగ్గరగా వచ్చారు.

తన తెల్లని కొంగు పరిచి, పెన్ చేతికిస్తూ "ఆటోగ్రాఫ్ పెడ్తావా తల్లీ?" అంది.

ఆనందంగా ఒకరిని మించి ఒకరు రెట్టించిన ఉత్సాహంతో తెల్లని పయ్యెదమీద సంతకాలు చేస్తున్నారు. అవన్నీ ప్రపంచంలో మిగిలివున్న మానవత్వపు మరకల్లా ఎప్పటికీ దాచుకోవలసిన మాన్యుమెంట్స్‌లా ఆమెకి కనిపించాయి. నిజమైన ఆటోగ్రాఫ్‌లు! బ్రతుకుని గెలిపించిన సంతకాలు!
"ఎవరమ్మా నువ్వు?"

హంస ఆ ఆనందంలోంచి తల పైకెత్తి చూసింది.

తెల్లని గెడ్డంలో ఒకాయన నిలబడి వున్నారు.

"ఎంతోకాలంగా వెతుకుతున్నాను. ఇప్పుడే ఈ చిన్నారుల కళ్లల్లో దాన్ని పట్టుకున్నాను స్వామీ-" అంది నీళ్ళు నిండిన కళ్ళతో హంస.... ప్రేమ!!"

"ఎక్కడ మనసు నిర్భయంగా వుంటుందో....

ఎక్కడ మనుషులు తలెత్తి తిరగగలుగుతారో....

సంసారపు గోడలమధ్య ఎక్కడ భాగాలక్రింద ప్రపంచం విడిపోలేదో....

ఎక్కడ సుఖ దుఃఖాల్ని తేలిగ్గా తీసుకునే బలం వుందో....

ఎక్కడ విప్లవం 'నువ్వే కావాలి.... నాకు కావలసినదల్లా నువ్వే'నని ఎలుగెత్తి చాటుతుందో—

దేవుడి పేరుతో ఎవడి రూపాన్ని ఈ కళ్ళల్లో చూడగలుగుతామో. ఆ శక్తి పేరు 'ప్రేమ'....

అది ఎక్కడోలేదు.... చూసే నీ కళ్ళల్లోనే వుంది!"

* * * *

రేడియోలో సంస్కృత వార్తలు వింటున్న సీతారామయ్య దగ్గిరకొచ్చి కాఫీ అందిస్తూ అంది ఆదిలక్ష్మి.

"అలా బేవార్సుగా కూర్చునేబదులు ఆ అరటిపువ్వు వొలిచి పెట్టొచ్చుగా?"

ప్రభు షేవింగ్ చేసుకుంటూ పక్కనే వుండడంతో చెప్పాడు సీతారామయ్య- "సర్వీసులో వుండగా నన్నందరూ చాలా గౌరవంగా చూసేవార్రా!"



"ఇంట్లో పనీపాటలు చేసుకోవడం గౌరవానికి భంగమా....? ఎంతకాలం అన్ని పనులూ నేనే చేస్తానూ? నాకూ వయసైపోయింది" ఆమె మోకాళ్ళు పట్టుకుని కూలబడింది.

"ఈ వయసుకి కోడలు రావలసిన మాటకదూ....?" అంది ప్రభుని క్రీగంట చూస్తూ.

"పాపం.... మా అమ్మకీ నీ వయసుకల్లా అప్పట్లో కోడళ్ళు వచ్చారు. ఏం లాభం?" అరటిపువ్వు ఒలుస్తూ స్వగతంగా అన్నాడు సీతారామయ్య.

"ఏమంటున్నారో కాస్త గట్టిగా అనండి" అంది ఆదిలక్ష్మి.

"మా అమ్మని అందుకే తీసుకురానిది.... నీకూ వయసైపోయిందని" మాట మార్చాడు సీతారామయ్య.

ప్రభు షేవింగ్ పూర్తయి గెడ్డం తుడుచుకుంటుండగా-

"నా కొంప నిలువునా ముంచింది కదండీ. చూడండి ఏం చేసిందో?" అంటూ రామనాథం గగ్గోలుగా పరిగెడుతూ వచ్చాడు.

ఆయన చేతిలో ఒక చీటీ వుంది.

ప్రభుకి వెంటనే అనుమానం వచ్చి "హంస ఏమైనా చేసుకుంటానని రాసిపెట్టి వెళ్ళిపోయిందా?" అనడిగాడు.

"ఆహా!" ఆయన ఆయాసపడుతూనే తల అడ్డంగా వూపాడు.

"ఏం చేసిందో త్వరగా చెప్పండి" అన్నాడు సీతారామయ్య.

"నా కొంప ముంచే నిర్ణయం తీసుకుంది...." అన్నాడు సోఫాలో కూర్చుంటూ రామనాథం.

"వీసా పేపర్లు చించిపారేసింది, అదేనా?" అడిగింది తేలిగ్గా ఆదిలక్ష్మి.

ప్రభు ఆశ్చర్యంగా చూస్తూ "వీసా పేపర్లు చింపేసిందా? అంటే అమెరికా వెళ్ళదా?" అడిగాడు.

"అమెరికా కాదు....అదేదో ఆశ్రమానికి వెళుతుందిట- అక్క అంగవికలురకి సేవచేస్తూ మిగిలిన జీవితం గడిపేస్తుందట. నాకు నె రూపాయలు ప్రతినెలా పంపిస్తానని....తనని కలుసుకోవద్దనీ ఉత్తరం పెట్టి పోయింది. ఇవేం బుద్ధులండీ...." అన్నాడు కోపంగా రామనాథం.

"మంచి బుద్ధులు....అదే....మి మ్మల్ని మించిపోయే బుద్ధు అన్నాడు సీతారామయ్య.

"అయ్యో....దాన్ని చూడకపోతే నాకు అన్నం సయిస్తుందా! నాకు కూతురు కాదండీ....తల్లి."

ఆయన కన్నీళ్ళు పెట్టుకుని యింకా ఏదో చెప్పబోతుండగా ప్ర చిరాగ్గా అన్నాడు.

"అదేమరి! నీకు తల్లనుకుని ఆ అమ్మాయిని ముసలిదానిలా మూల కూర్చోపెట్టి నీ సరదాలు తీర్చుకోవాలనుకున్నావు....కాస్త వచ్చినట్టుండి వదిలేసి చక్కాపోయింది."

రామనాథం కోపంగా "ఇదంతా నీవల్లే....ఆరోజు నువ్వు అడి నట్లు చెప్పి పెళ్ళి చేసుకుని వుంటే బావుండేది. అమాయకపు పి ప్రేమా గీమా అనే బుద్ధులు పుట్టించి ఆ తర్వాత తిక్కపెట్టేసావు. ఇపుడు చూడు....ఎవరికీ కాకుండా పోయింది" అన్నాడు.

"మీరు ప్రేమ పేరుతో చేస్తున్న మోసం అర్థం అయిపోతు టుంది" కోపంగా అన్నాడు ప్రభు.

"ఛీ....ఛీ....అసలు నువ్వు దానికి కనిపించకుండా వున్నా బా దేది. నీ ఇంట్లోకి వస్తుంటేనే నాకు ఎడంకన్ను అదిరి అపశకునమ చింది" రామనాథం కోపంగా అన్నాడు.



ప్రభు పక్కనే వున్న కుర్చీ ఎత్తి, "ఓ పక్కంతా ధనుర్వాతం వచ్చినట్లు అదురుతుంది. ఇంకా కాసేపు ఇక్కడే వుండి ఇలాగే వాగితే—" అన్నాడు.

"అమ్మో....చూసారా....మీ ముందే మీ అబ్బాయికి రౌడీవేషాలూ, వీడు అల్లుడవకుండా తప్పిపోవడమే మంచిదయింది. అసలు నా మొహాన ఇలాంటి అల్లుళ్ళతప్ప రాసిపెట్టి లేరేమో ఖర్మ!" అనుకుంటూ మేడమీదికి పరిగెత్తారు.

"ప్రభూ....ఏమిట్రా ఇది?" అడిగాడు బాధగా సీతారామయ్య.

కుర్చీ దించి సరిగ్గా వేస్తూ-"అసలు ఈ ముసలాడ్ని ఎప్పుడో సరి చెయ్యాల్సింది నాన్నా!" ఆవేశంగా అన్నాడు ప్రభు.

"నేను మాట్లాడేది హంస సంగతి. ఈ ఆశ్రమం అదీ ఏమిటి?" అన్నారాయన.

ప్రభు హడావిడిగా వెళ్ళి చెప్పులు వేసుకున్నాడు.

"ఎక్కడికిరా?" ఆదిలక్ష్మి అడిగింది.

"హంస దగ్గరకి" అంటూ వేగంగా వెళ్ళిపోయాడు.

సీతారామయ్య ఆదిలక్ష్మివైపు చూసి- "అదీ....గిల్లు..." అన్నాడు.

ఆవిడ ఆనందంగా గిల్లి - "నిజమే!" అంది.

"వీడంతట వీడు వెళుతున్నాడంటే | చాలా వింతగా వుంది. ఎలా సాధ్యం అయిందంటావ్?" భార్యని ఆసక్తిగా అడిగాడు.

"హంస పూజల మహాత్యమండీ!" వెలుగుతున్న మొహంతో చెప్పింది ఆదిలక్ష్మి.

"ఇదంతా ప్రేమకున్న పవరే పిచ్చిదానా.... అయస్కాంతంలా లాగుతుంది" అన్నాడు తృప్తిగా నవ్వుతూ సీతారామయ్య.

• • • •

హంస ఆఫీసులోంచి బయటకొస్తూ అక్కడ తనకోసం వెయిట్ చేస్తున్న ప్రభుని చూసి ఆశ్చర్యపోయింది. వెంటనే తక్కున తల తిప్పుకుని వెళ్ళిపోబోయింది. సాయంత్రం మూలాన చాలా రష్‌గా వుంది ఆ వీధి.

"హంసా....ఆగు....నీతో కొంచెం మాట్లాడాలి" అన్నాడు వెనకాలేవస్తూ ప్రభు.

"ఇంకా ఏం మిగిలిందనీ? చెప్పండి" సీరియస్‌గా అంది.

అతను చుట్టూ వున్న జనాన్ని ఇబ్బందిగా చూస్తూ అన్నాడు.

"ఇలా నడిరోడ్డుమీద బావుండదేమో!"

అప్పటికే స్కూటరుమీద వెళ్ళే కొందరు విసుగ్గా చూస్తూ వీళ్ళ దారి బ్లాక్ చెయ్యడంతో ఆగిపోయారు.

ఒక ముష్టివాడు ఒంటిచేత్తో సలాం చేస్తూ అడుక్కోడానికి ఆగిపోయాడు. "అయ్యా! ధర్మం!"

"అమ్మా....మల్లెపూలు...." ఒక అమ్మాయి గంపతో హంసదగ్గర ఆగి అడుగుతోంది.

"హంసా....అలా రెస్టారెంట్‌లోకి వస్తావా మాట్లాడుకుందాం" గొంతు తగ్గించి అడిగాడు ప్రభు.

"నేను రాను. ఇక్కడే చెప్పండి...." వాచీ చూసుకుంటూ అసహనంగా అంది.

ప్రభుకి చిరాకేసింది. "అయితే విను...నేను నిన్ను ప్రేమిస్తున్నాను....ఐలవ్ యూ!" అన్నాడు గట్టిగా.

పక్కనే నడిచి వెళుతున్న కాలేజీ అబ్బాయిలూ, అమ్మాయిలు అదిరిపడి చూసారు.



ముష్టివాడు హుషారుగా విజిల్ వేశాడు.

పూలపిల్ల గలగలా నవ్వింది.

ఒక నడివయసాంటీ బుగ్గలు నొక్కుకుని భర్తని మోచేత్తో పొడిచింది.

ఇంతమందిలో ఇంత స్పందన కలిగించిన ఆ మాట హంసలో ఏ మాత్రం స్పందనా కలిగించలేదు.

చుట్టూ వున్న జనాన్నీ, ప్రభునీ ఓసారి చూసి "సారీ!" అనేసి వెళ్ళిపోయింది.

ప్రభు చేష్టలుడిగినట్టు వెళ్ళి బస్సెక్కుతున్న ఆమెనే చూస్తూ నిలబడిపోయాడు.

హంస కాలి చెప్పుకింద నలిగిన చిత్తు కాయితం ఒకటి గాలికి లేచి అతని మొహాన ఎగుర్తోంది.

అందరూ తమ తమ పనులమీద కదిలారు. ముష్టివాడూ, పూలపిల్లా ఆశాభంగంగా చూస్తూ వెళ్ళిపోయారు.

కంట్లోపడిన దుమ్ముని చేతితో నలుపుకుంటూ "మరీ....నా ప్రేమని ఇలా కాలితో తొక్కిపారేసి పోయిందేమిటీ? ఎక్కడ తప్పింది? తను కోరినదేగా!" అనుకున్నాడు.

* * * *

"అలా మొహం అంతా చిరాగ్గా పెట్టుకుని ధుమధుమలాడుతూ 'ఐ లవ్ యూ' అంటే పళ్ళు రాలగొడ్తా" అన్నట్లుగా అనిపించి వుంటుంది. అసలు...ప్రేమని చెప్పే పద్ధతా అది? ఐ లవ్ యూ అని ప్రేమికులు ఎలా చెప్పుకుంటారో ఇన్ని పుస్తకాల్లో చదివీ, సినిమాల్లో చూసి కూడా సరిగ్గా నేర్చుకోలేదా?" మందలించింది మాయ. ఇద్దరూ ఒక రెస్టారెంట్‌లో లాన్లో కూర్చుని వున్నారు.

"మంచి బిజీ సెంటర్ లో—సాయంత్రం ట్రాఫిక్ లో కళ్ళల్లో దుమ్ము పడుతూ.... వెహికల్స్ హారన్లు చెవుల్ని బద్దలకొడుతుంటే.... అటూ ఇటూ బస్సులూ, కార్లు వస్తుంటే మధ్యలో నిలబడి మొహం అంతా నవ్వు పులుముకుని ఆనందంగా 'ఐ లవ్ యూ' అని చెప్పాలా విసుగ్గా అ గాడు ప్రభు.

"ఎవరు చెప్పమన్నారు?" వాయిదా వెయ్యాల్సింది."

"ఇప్పటికే ఆలస్యం జరిగింది అని నా ఫీలింగ్."

"నీ ఫీలింగ్ ఏడ్చినట్లుంది కానీ....ప్రేమికులు ఎలా మాట్లాడుకుం టారో ...నువ్వు కొంతకాలం గమనించడం....నేర్చుకోవడం మంచిదని అభిప్రాయం!" అంది కాఫీ తాగుతూ మాయ.

"నాటకాలాడమంటావా?" ప్రభుకి మళ్ళీ చిరాకొచ్చేసింది.

"ఇందులో నాటకం ఏవుందీ? నువ్వు ఇప్పుడు నిజంగానే ప్రేమిస్తు న్నావుగా. ఎటొచ్చీ ప్రోగ్రామింగ్ సరిగా కుదరలేదు. ఇప్పుడు నేర్చు కుంటావన్నమాట!" అంది.

"ఎలా" కాఫీ సిప్ చేసి అడిగాడు.

మాయ పెద్దగా నవ్వింది.

"ఎందుకా నవ్వు?" అడిగాడు.

"జోగీ జోగీ రాసుకుంటే బూడిదరాలిందట....అలాంటి విషయా నీకెంత తెలుసో....నాకూ అంతే తెలుసు. అసలు తప్పంతా ఇక్కడే జ గింది."

"ఎక్కడా?" అడిగాడు.

"నాలాంటి దానితో స్నేహం చెయ్యడం వల్లే....మామూలు అ పిల్లలు ఎలా ఆలోచిస్తారో....వాళ్ళతో సున్నితంగా ఎలా ప్రవర్తించా నాకు తెలియకుండా పోయింది. అవును ప్రభూ....చిన్నప్పటి నుండీ నే పెరిగిన వాతావరణంవల్ల నాకు సిగ్గూ, భయం అనేవి లేకుండా పోయా



మా నాన్నగారు పోయాక మా అమ్మ నన్ను పెద్దమ్మ ఇంట్లో వదిలిపెట్టి ఎవరితోనో వెళ్ళిపోయిందట. అప్పటినుండీ మాఅక్కలు నన్ను సర్వెంట్ మెయిడ్ స్థాయినుండి చెల్లెలి హోదాకి ఎదగకుండా చూశారు. నేను చదువులో వున్న నా తెలివితేటలవల్ల స్కాలర్ షిప్ తో నెట్టుకొచ్చాను. ఒంటికి సరి పడా బట్ట....రుచిగా వుండే తిండీ....కాలికి చెప్పులూ....ఇవే నా జీవిత ధ్యేయాలు అనుకునేదాన్ని.

చుట్టం....పక్కం....స్నేహితుడూ ఏ పేరుతో పిలిచినా మగాడు వయసొచ్చిన నా శరీరాన్ని ఒకే తృష్ణతో చూసాడు! పదోఏట ఒకడు సిగరెట్ తాగించాడు....పదహారోఏట మందు....మగాడి వీక్ నెస్ తెలిసింది. ఆడది సిగ్గుపడితే వాడు విజృంభిస్తాడు! ఆడది సిగ్గువిడిస్తే వాడు కుంచం చుకుపోతాడు. ఇది తెలుసుకున్నాకా ఎన్నడూ జీవితానికి భయపడలేదు. విశృంఖలంగా బ్రతికాను....ఎవరిమీదా ఎటాచ్ మెంట్ పెంచుకోకోలేదు. మొన్నెప్పుడో ఒకసారి మా అమ్మ నా ఎడ్రెస్ తెలుసుకుని ఉత్తరం రాసింది. వెంటనే ఎడ్రస్ మార్చేశాను. ఈ లైఫ్ స్టైల్ లో ఎంతోమందితో కలిసి ఆర్జీ చేసాను. కలిసారు....విడిపోయారు....కలిసారు.... విడి పోయారు....కానీ మొదటిసారి నిన్ను కలిసినప్పుడే ఆశ్చర్యపోయాను. నన్ను అందరిలా విచిత్రంగా చూడలేదు....సిగరెట్ ఆఫర్ చేస్తే ఆశ్చర్య పోలేదు....సాయంత్రం లిఫ్ట్ అడిగితే అతిచనువు తీసుకోలేదు. మందుకొట్టి ఈక్వెరెంట్ తో మాట్లాడినట్లు మాట్లాడావు నాలో వున్న నాకు నిన్ను చూస్తే బోలెడు ఆశ్చర్యం వేసింది. ఇలాంటి పురుషులు కూడా వున్నారా భారతదేశంలో అని గిచ్చి చూసుకున్నాను. ఏ ఆడపిల్లని చూసినా స్పందిం చని నీమీద డౌట్ కూడా వచ్చింది....కానీ హంస గురించి నువ్వు చెప్ప డము మొదలుపెట్టాక నువ్వూ మామూలు మగాడిలా ప్రేమించగలవని అర్థమైంది....నీకు అర్థమయ్యేసరికి కాస్త ఆలస్యం అయింది. చుట్టూ వున్న కలుషితమైన పరిసరాల్ని చూసి నేను కసి పెంచుకున్నాను....నువ్వు పవి త్రం చెయ్యాలని నడుం కట్టేవాడివి! నేను హ్యూమన్ వీక్ నెస్ లని నా స్ట్రాంగ్ పాయింట్లుగా మార్చుకునేదాన్ని....నువ్వు మాత్రం వాటిని అస హ్యించుకుని బుద్ధి చెప్పాలనుకునేవాడివి....ఒక పసివాడి కన్నీటిచారని అరి

కట్టటానికో....ఒక పరిశుభ్రమైన గచ్చుమీద నెత్తురు చారలాంటి మరక పడకుండా వుండడానికో నువ్వు బలప్రయోగం చేసేవాడివి. ఎవ పట్టించుకోకుండా నీ దారిన నువ్వు పోయేవాడివి....ఎవడైనా అన్యా చేస్తుంటే అవుట్ ఆఫ్ ద వే వెళ్ళి సరిచెయ్యాలనుకునేవాడివి....నువ్వు నివురుగప్పిన నిప్పువని నిన్ను చూస్తే నాకు భయం....ఈ ప్రపంచ స్వచ్ఛమైన స్నేహం చెయ్యగలవాడివని గౌరవం! ఒకోసారి ఎదుటివా మొరటు ప్రవర్తనతో బాధపెడ్తావని కోపం! ఏజ్ ఏ హ్యూమన్ బీయింగ్ వర్‌షిప్...." అతని చేతమీద తన చేతిని వేసింది.

మాయ కళ్ళల్లో నిండిన నీటిని కొత్తగా చూసాడు ప్రభు.

"నీకూ కన్నీళ్ళొస్తాయా అని అడగకు.... అవి నీ దగ్గరమాత్ర బయటకొచ్చినందుకు నాకు ఆనందంగా వుంది....అద్దం ముందు ఫ ల్లుగా నీ ముందు నేను వుండగలను! ప్రభూ....నావల్ల నీ జీవితం పా కూడదు....నావల్ల అరెస్ట్ అవడం.... మీ పేరెంట్స్ కూడా అపార్థం కోడం—హంసకు నీ మీదున్న ప్రేమని తగ్గిపోయేటట్లు చేస్తే నన్ను క్షమించుకోలేను. అందుకని....నీకు హంస దొరికేట్లు చేస్తాను. ఎంత మైనా సరే...." అంది.

"ప్రాక్!" ఆమె తలమీద చిన్నగా కొట్టాడు ప్రభు.

"కళ్ళు తుడుచుకో....నాకు అవంటే అసహ్యం!" టిష్యూ పే ఇచ్చాడు.

అతని మొహంలో చిరాకుని ఆమె ముచ్చటగా చూసింది.

ఇంకో మగాడైతే తన బేలత్వాన్ని వెంటనే ఎండ్వాంటేజ్ తీసు 'నీకు నేనున్నాను' అనే ధీరత్వాన్ని ఆకాశమంత ఛాతీగా చేసుకుని వాడు!

ప్రభు ఎవరైనా మెంటల్‌గా వీక్ అయితే తిడ్తాడు. పిరికితనాన్ని చిరాగ్గా ముడేసే ఆ నొసటి వెనకాల ఎంత సున్నితమైన ఆలోచనలు న్నాయో ఎంతమంది అర్థం చేసుకోగలరు అనుకుంది మాయ.



"ఓ.కె.... మనిద్దరికి అమ్మాయిల స్వభావం గురించి తెలీదు. అందుకే నేను తొందరపడి అంతా పాడుచేసాను. ఇప్పుడేం చెయ్యాలో ఆలోచించు" అన్నాడు.

మాయ సిగరెట్ బయటకి తీస్తూ ఆగి "ఏయ్....అటు చూడు...." అని సైగ చేసింది.

ప్రభు అటు చూసాడు.

దూరంగా ఒక అమ్మాయీ, అబ్బాయీ ఎదురెదురుగా కూర్చుని ఒకరి కళ్ళల్లోకి ఒకరు చూసుకుంటున్నారు. వాళ్ళ ముందు పెట్టిన కాఫీలు చల్లారి పోతున్నాయి.

"అయితే...." చిరాగ్గా మాయని అడిగాడు.

"టేబుల్ కింద చూడు" అంది మాయ.

అటు చూసాడు ప్రభు.

ఆ జంటలో అతను షూ తీసేసి...,పాదంతో ఆమె పాదాన్ని నొక్కుతూ అలా....పైకి తీసుకెళుతున్నాడు.

ఆమె బుగ్గలు గులాబీలే అవుతున్నాయి సిగ్గుతో.

"హంసకి అలా చేస్తే నచ్చుతుందంటావా?" చిరాగ్గా అడిగాడు.

"నువ్వే ఇంత చిరాకుపడుతూ చేస్తే ఎలా? పోనీ....లవర్స్ ఏం మాట్లాడుకుంటారో విని అదైనా ప్రాక్టీసు చెయ్యి" చెప్పింది మాయ.

"వెళ్ళి....వాళ్ళ టేబుల్ కింద దూరి కూర్చోమంటావా?" హేళనగా అడిగాడు.

"అక్కర్లేదు....నాతో రా చెప్తాను" మాయ లేస్తూ అంది.

ఆమె ముఖం కొత్తగా వచ్చిన ఆలోచనతో వెలిగిపోతోంది.

ప్రభు ఆమెని ఫాలో అయ్యాడు.

• • • •

మాయ రూంలో మంచంమీద దుప్పటి సీట్‌గా వేసింది. గలీబు
మార్చింది.

"నువ్వు వార్డ్ రోబ్‌లో స్ప్రే వుంది. తీసుకొచ్చి స్ప్రే చెయ్యి"

"ఎందుకూ?" కంగారుగా అన్నాడు.

మాయ చేస్తున్న పనాపి ఫక్కున నవ్వి "భయపడకు....ఆ సుధీ
గాడు వారంరోజుల నుంచి తన గర్ల్‌ఫ్రెండ్‌తో మాట్లాడుకోడానికి ప్రైవ
కోసం నా గది ఒక్కసారి ఇవ్వమని అడుగుతున్నాడు. ఇందాక నే
ఫోన్ చేసి ఈవెనింగ్ ఓ మూడు గంటలపాటు తీసుకోమన్నాను. ఇప్పు
తెలిసిపోతుంది లవర్స్ ఏం మాట్లాడుకుంటారో?" ఉత్సాహంగా అం

"మనం ఈ మంచం కింద దూరి విందామా.... పరమనేర్డీ ఆ
చన!" అన్నాడు చిరాగ్గా.

"కంప్యూటర్‌ని వాడి వాడి బ్రైన్ని ఎలా వాడాలో మర్చిపోయు
న్నావే...." నడుంమీద చేతులు పెట్టుకుని నిలబడి అంది.

ప్రభు అర్థం కానట్లు చూసాడు.

"చూస్తూ వుండు!" టేప్‌రికార్డర్‌లో కేసెట్ పెట్టి దాన్ని మం
పక్కనున్న పాత పేపర్ల డబ్బాలో ఎరేంజ్ చేసింది.

"ఈ వైర్‌ని ఇలా కిటికీలోంచి....పరదా వెనగ్గా బాల్కనీ
తీసుకెళ్ళి ప్లగ్‌లో పెడ్తాను. వాడికి కీస్ ఇచ్చి వెళ్ళేటప్పుడు బయటను
మనం ఆన్ చెయచ్చు...." అంది వైర్ తీసుకెళుతూ.

"నీ బుర్రలో ఇన్ని తెలివితేటలెక్కడివి?" ఆశ్చర్యంగా అడిగా

"నా స్వంతం కావు—నా అభిమాన రచయిత ఓ కథలో రాసారు
అందులో పాపం వర్క్ అవుట్ అవలేదు. కానీ....ఇక్కడ డెఫినె
అవుతుంది....ఇది కథ కాదుకదా!" అంది.



ఎందుకైనా మంచిదని ఒకసారి టెస్ట్‌చేసి చూసింది కూడా. ఆ తరువాత సెల్‌లో సుధీర్‌కి ఫోన్ చేసింది.

మాయా, ప్రభూ టీ తాగి బయటకొచ్చేసరికి సుధీర్ బైక్‌మీద అమ్మాయితో వచ్చాడు.

అమ్మాయిని అక్కడే గేట్ దగ్గర వుంచి మాయ దగ్గరకొచ్చాడు.

మాయ కీస్ ఇస్తూ చెప్పింది. "బెస్ట్ ఆఫ్ లక్!"

సరిగ్గా పదినిమిషాల తరువాత మాయ తలుపు బయట నుండి స్విచ్ ఆన్ చేసింది.

కిందకొస్తూ టెన్షన్‌గా నిలబడి వెయిట్ చేస్తున్న ప్రభుకి బొటన వేలెత్తి చూపించింది.

బైక్ స్టార్ట్‌చేసి ఆమె ఎక్కాక అడిగాడు "కొంపదీసి పవర్ కట్ వుండదుకదా?"

మాయ తల కొట్టుకుంది. "అపశకునాలు మాట్లాడకు" అని.

"ఆ నమ్మకాలు కూడానా నీకు?" నవ్వుతూ అన్నాడు. ఇద్దరూ సినిమాహాలుకి వెళ్ళారు.

* * * *

"అంతమందిలో నిన్ను లవ్ చేస్తున్నానని చెప్పేసాడా? వావ్.... హి ఈజ్ మెరాక్యులస్!" అంది తార.

"అతను ఏం చేసినా అంతే! విపరీతంగా చేస్తాడు" చిరాగ్గా అంది హంస.

తార పెనంమీద దోశలు వేస్తోంది. బాగా ఎర్రగా కాలిన దోశని అట్లకాడతో తెచ్చి ప్లేట్‌లో వేసి హంసకిస్తూ అంది.

"నువ్వు అతన్నే మనస్ఫూర్తిగా ప్రేమించావు...ఇప్పుడు అతనూ ప్రేమిస్తున్నానన్నాడు....ఇంకేమిటి అభ్యంతరం? ఓ.కె. చెప్పెయ్యి."

"నో! ఈ జన్మకి ప్రేమా....పెళ్ళి అనే చాప్టర్లులేవు. క్లోజ్ చేసాను...." హంస దోశలో కారంపొడి వేసుకుంటూ అంది.

"ఛ! జన్మంతా ఒంటరిగా వుంటావా? పిచ్చి ఆలోచనలు చెయ్యకు" అంది తార.

"తారా....ప్రభుకి నామీద ప్రేమ కాదు....కృతజ్ఞత! ఆ రోజు రాత్రి పోలీస్‌స్టేషన్‌కి వెళ్ళినందుకు కృతజ్ఞత! అంతే...." అంది.

తార తల అడ్డంగా ఆడించి– "అతను అబద్ధం చెప్పడని నువ్వే అన్నావు" అంది.

"నిజమే! అతను ఈ భావాల్ని ప్రేమనే పొరపడుతున్నాడు. ప్రేమ ఇలా వుండదు. అది అతనికి తెలియదు. ప్రేమంటే....ఎందరు మనతో వున్నా మనం కోరుకునేవారి తలంపులతో మనం ఏకాంతంగా వుండడం. ఆనందంలో వున్నప్పుడు గుర్తొస్తే దిగులెయ్యడం.... బాధల్లో జ్ఞాపకం వస్తే చిరునవ్వు రావడం....దుఃఖమంతా మేసి మనసు నెమరేసుకోడం" అంటూ దుఃఖంతో కంఠం పూడుకుపోయింది.

దోశ ప్లేట్ పక్కన పడేసి లేస్తూ అంది–

"ఆ మాయలోనుండి నేను బయటపడాలని ప్రయత్నిస్తున్నాను. కన్నతండ్రీ....తోడబుట్టిన అన్నా....అందరూ నా ప్రేమ అనే బలహీనతని ఆధారంగా తీసుకుని నన్ను మోసం చెయ్యాలని చూసారు. ఇక నేను మన ఆనందాలకోసం అన్వేషణ మానేసి ఇతరులకి ఏం ఇవ్వగలం అని ఆలోచిస్తున్నాను! ఈ మోహాలనుండి నిష్కృతి లభిస్తోంది. మళ్ళీ ఆ ఉచ్చులోకి లాగకండి. నేను హాయిగా వున్నాను. ప్లీజ్!" అభ్యర్థిస్తూ అంది.

తార జాలిగా చూసింది.

ఎక్కడో ఈ చిన్న హృదయానికి గాయం అయింది. అది మానడానికి ఎంతకాలం పడుతుందో ఎవరు చెప్పగలరు?



'గాలుల తేలెను....గాఢపు మమతలు....

నీలపు మబ్బుల నీడలు కదలెను....'

అవన్నీ మూలికలయ్యేనా? వారి మనసులు కలిపేనా?

• • • •

మాయకి చాలా ఉద్విగ్నంగా వుంది.

మాయ వచ్చి కిటికీలో చెయ్యిపెట్టి తడిమి 'కీ' తీసుకుంది.

"టేప్ అయివుంటాయంటావా?" అంది కుతూహలంగా.

"పద....చూద్దాం...." అన్నాడు ప్రభు.

ఇద్దరూ లోపలికెళ్ళి చీకట్లో తడిమి స్విచ్ వేసారు.

"ఫర్వాలేదే!" అంది బట్టల డబ్బావైపు వెళుతూ.

ప్రభు కుర్చీమీద కూర్చుని చూస్తున్నాడు.

మాయ ఏదో హిందీ ట్యూన్ హమ్‌చేస్తూ టేప్‌రికార్డర్ రివైండ్ చేసింది.

ప్రభు ముందుకు వంగి కూర్చున్నాడు.

టేప్ రివైండ్ అయి ఆటోమేటిక్ స్టాప్ అయింది.

"రెడీ....వన్....టూ....త్రీ...."

మాయ బటన్ ప్రెస్ చేస్తుంటే ప్రభు ఆమె చేతిని పట్టుకున్నాడు.

"ఏమిటీ?" విసుగ్గా అడిగింది.

"నో....మనం చేస్తున్నది తప్పు" అన్నాడు.

"ఏమిటి తప్పు?" ఆశ్చర్యంగా చూసింది.

"ఇక్కడ ప్రైవసీ వుంటుందని నమ్మించి రూం ఇచ్చి ఇవ్వలే దొంగచాటుగా వాళ్ళ సంభాషణ వినడం....సభ్యత కాదు."

"ఏయ్....మన ప్రయత్నమంతా వాళ్ళు ఏం మాట్లాడుకుంటున్నా తెలుసుకోవాలనే కదా?" మాయ చిరుకోపంగా అంది.

"ఇందాకా....హంసని ఎలాగయినా ఇంప్రెస్ చెయ్యాలనే తొంద ఆలోచించలేకపోయాను. నువ్వు మూడు గంటలపాటు సినిమా చూడకుం ఇక్కడ ఏమేం జరుగుతూ వుంది వుంటుందాని ఆలోచించావు.... నేనే మొదటి ఐదు నిమిషాల్లోనే ఈ కేసెట్....ఇలా తీసేసి.... టేప్ డెస్ట్రా చేద్దామని నిర్ణయించేసుకుని హాయిగా సినిమా చూసాను. అదీ.... మరిద్ది తేదా!" అంటూ కేసెట్‌లోంచి టేప్ అంతా బయటకి లాగేసాడు.

అతను దాన్ని ఉండకింద చుట్టి డస్ట్‌బిన్‌లో పారేసాశా. అంది—

"అయిపోయిందిగా....ఇంక నీ ప్రయత్నాలు నువ్వు చేసుకో వెళ్ళు....గుడ్‌నైట్" అలకగా చూసింది.

అతను చిన్నగా నవ్వాడు,

"మనం ఇంత డిటెక్టివ్ ప్లాన్స్ వెయ్యక్కరలేదు ఇది తెలు కోవడం కోసం!"

"డైరెక్ట్‌గా వెళ్ళి అడిగితే చెప్పేస్తారా?" అంది కోపంగా.

"ఏం అడిగినా ఫీల్ అవకుండా జవాబిచ్చే నా ఫ్రెండ్ చెపుతుం అన్నాడు ప్రభు.

"నేనా—నాకేం తెలుసూ? ఒకసారి ఒకడు గోల్కొండకి వెళ అన్నాడు. వెళ్ళిన కాసేపటికే ప్రేమ అంటూ మొదలుపెట్టి మీద చేతు వేసాడు. దానికి ఇక్కడదాకా ఎందుకురా.... ఊరు చూడ్డానికి కంపెనీ గా లనే అబద్ధం ఎందుకురా? రూంలోనే చెప్పి ఏడవచ్చుకదా....అని తిట్టేస సాను. అసలు....వాడు నీ జుట్టు ఇష్టం....ముక్కు ఇష్టం....అంటూ చె



రెట్టగానే నాకు కడుపు చెక్కలయ్యేంత నవ్వొచ్చింది. ఇంక నాకేం తెలుస్తుంది.... కొత్తగా ప్రేమించుకునేవాళ్ళు ఏం మాట్లాడుకుంటారో?" అంది.

"ఫీల్ అవకుండా ఏం అడిగినా చెప్పే ఫ్రెండ్ నువ్వు కాదు...."

"మరి...."

"కంప్యూటర్!"

* * * *

"లవ్....ఎక్స్‌పెక్ట్స్ టూ మచ్! అంటే...." మాయవైపు చూసాడు ప్రభు.

"ఒంటరిగా వెళుతుంటే అమ్మాయి, సడెన్‌గా వాన పడిందనుకో.... పక్కన ప్రియుడు వుండాలని ఎక్స్‌పెక్ట్ చేస్తుంది" అంది మాయ.

"వాడికి వాన పడుతుందని ఎలా తెలుస్తుంది పాపం?"

"మరదే....టూమచ్‌గా ఎక్స్‌పెక్ట్ చెయ్యటం అంటే! ఇంకోటి చూపుదాం...."

కంప్యూటర్ మీద అక్షరాలు అందంగా కదులుతున్నాయి.

"లవ్ ఎక్స్‌పెక్ట్స్ యూ టూ బీ ఏ మైండ్ రీడర్" మళ్ళీ మాయ వేపు చూసాడు.

మాయ చెప్పింది— "నువ్వు పార్టీకెళతావు. అక్కడ అల్‌రెడీ ఆ అమ్మాయి ఫ్రెండ్స్ మధ్యలో కూర్చుని వుంటుంది. కొంచెం జరిగి తన పక్కన కుర్చీ ఖాళీపెడుతుంది. నువ్వు చూస్తావు.... అంతమంది ఆడాళ్ళ మధ్యలోకి వెళ్ళే ధైర్యం లేక దూరంగా కూర్చుంటావు.... ఆమె నీవైపు కూడా చూడనట్లు నటిస్తుంది. కానీ మనసులో రారా.... వచ్చి పక్కన కూర్చో! నా ఫ్రెండ్స్ నన్ను చూసి ఈర్ష్యపడేట్లు కూల్‌డ్రింక్ పట్టుకొచ్చి

అందివ్వు' అనుకుంటూ వుంటుంది. నీకు తెలీదు.... హాయిగా తీరిగ్గా తింటుంటావు.... సడెన్‌గా అలిగి.... కంట తడి కూడా పెట్టుకుని వె వెళ్ళిపోతుంది."

"అదేం...."

"తన పక్కన కూర్చోలేదు....కూల్‌డ్రింక్ తెచ్చి అందించి ఆమె మెచ్చుకోలేదు."

"అలా చెయ్యాలని నాకెలా తెలుస్తుంది?"

"ఆమె మనసులో అనుకుందిగా.... అది నిజమైన ప్రేమికుడు అర్థంచేసుకుంటాడని ఆమె భావం!"

"మై గుడ్‌నెస్.... ఇట్స్ ఇంపాజిబుల్.... తర్వాతది చూడు..." అన్నాడు భయంగా.

"లవ్ రిఫ్యూజెస్ టూ ఛేంజ్.... అంతే నీకోసం ఆమె మారదు."

"నేను అడగలేదే?"

"కానీ ఆమెకోసం నువ్వు శనివారం, గురువారం గుడికెళ్ళాలి."

"ఇది అన్యాయం...."

"పిలయితే సిగరెట్లు, డ్రింక్స్, వేరే అమ్మాయిల్ని చూడడం, అల వాటుండే పేకాట అన్నీ మానెయ్యాలి. ఫ్రెండ్స్‌నే టోటల్‌గా ఎవాయిడ్ చేస్తే చాలా బెటర్!"

"నేనే ఎందుకు మారాలి?"

"నీకు ఆమె ప్రేమ కావాలి కనుక. షీ థింక్స్ యూ ఆర్ బెగ్గింగ్ హర్....బెగ్గర్స్ ఆర్ నాట్ చూజర్స్."



"ఇంకా...." నీరసంగా అడిగాడు.

"విను....లవ్ మీన్స్ వన్‌సైడ్ థింకింగ్!"

"అంటే ఆమె వైపునుండి నేను ఆలోచించక్కర్లేదన్నమాట."

"కాదు....ఆమె నీ గురించి ఆలోచించదు. ఫర్ ఎగ్జాంపుల్ నువ్వు బైక్‌మీదెళుతున్నావు, వాన పడుతోంది. నీ వెనకాల నీకు శలవులివ్వ గలిగిన చెయ్యాల్సిన బాస్ కూర్చుని వున్నాడు. ఆమె చెయ్యి వూపింది. నువ్వు ఆపాలి. నీ బాస్‌ని దిగిపొమ్మని నిర్దాక్షిణ్యంగా చెప్పేసి ఆమెని ఎక్కించుకోవాలి."

"అలా చెయ్యకపోతే...."

నీది కఠినహృదయం అనీ, తనంటే నీకు అసలు ప్రేమ లేదనీ ఆమె అర్థం చేసుకుని అపార్థం చేసుకుంటుంది. ఆమె అపార్థం చేసుకున్నా నువ్వు ఆమెని అర్థం చేసుకుని అపార్థం తొలగించేటట్లు విడమర్చి అర్థం అయ్యేలా చెప్పాలి. ఆమె ఆ అపార్థంనుండి విన్నా అర్థం చేసుకునే లోగా...."

"షటప్! చాలా కన్‌ఫ్యూజింగ్‌గా వుంది. నా ప్రాబ్లెం అర్థంచేసు కోకుండా ఇంకా అపార్థం కూడానా? ఇంకోటి చూద్దాం" చిరాగ్గా అన్నాడు.

"లవ్ మీన్స్ అయామ్ ఆల్‌వేస్ రైట్."

"అంటే....ఆవిడ 'కా' అంటే కా' 'కి అంటే కి' అంతేనా?" అడిగాడు.

"నువ్వు నిద్రపోతుంటే ఫోన్ చేస్తుంది."

"నిద్రపోతున్నాను....ఏమిటో చెప్పు" అనగానే ఆమెకి కోపం వస్తుంది. "నాకన్నా నీకు నిద్రే ఎక్కువా?" అంటుంది. "నువ్వు ఓపిగ్గా ప్రధానమంత్రొచ్చినా నిద్రలేచేవరకూ ఆగాల్సిందే అంటావు." ప్రధాన మంత్రి నాకన్నా నీకు ఎక్కువా?" అని మళ్ళీ అలుగుతుంది. సరే....కాదు.

ఏమిటో చెప్పు అంటావు. ఆమె ఏడుస్తుంది. నా మీద నీకు ప్రేమ పోయింది. అందుకే నా గురించి ఆలోచించకుండా నిద్రపోతున్నా అంటుంది."

"కాదు....నువ్వు కలలోకి వస్తావనే నేను తెచ్చుకుని మరీ ని పోతున్నానంటావు. ఒకవేళ ఎప్పుడైనా నాకు పనిబడి నీ కలలోకి పోతేనో అంటుంది. "ఏముంది....రానంటే?" అంటావు. అప్పుడు నే అమ్మాయిలొస్తారని అలా? అంటుంది. "అయ్యో! ఇప్పుడేం చెయ్యమంటావు? అంటావు. నువ్వు నిద్రపోవద్దు" అంటుంది.

"ఈడియాటిక్....ఇంకోటి చెప్పు" భయంగా అన్నాడు.

"వెన్ బాడీ కెమిస్ట్రీ మేచెస్....అంటే నువ్వు హంసకి దూరం నిలబడి వెయ్యి మాటలు పొగుడు....కోటి ఆశలు పెట్టు—ఉహూ! ఒక్కసారి గట్టిగా మొహాన్ని నీ చేతుల్లోకి తీసుకుని ఆమె పెదవుల గట్టిగా ముద్దు పెట్టేసావనుకో....వ్చ్ అనీ."

"చెప్పు తెగుతుందా?"

"కాదు. నీ బాడీ కెమిస్ట్రీ తన బాడీ కెమిస్ట్రీకి మేచ్ అయితే ఇంకోటి అన్నట్లు దగ్గరగా జరుగుతుంది. ఇంకోటిచ్చాక తన పెద ముందుకి జాపుతుంది. ఇంకోటి కూడా అయ్యాకా తన చేతుల్తో నీ క గట్టిగా బంధించి మరీ ఇస్తుంది. అదీ అయ్యాకా నువ్వెళతానంటే. 'అ దేనా....ఇంకోటి' అని డిమాండ్ చేస్తుంది. ఇదంతా స్పర్శవల్లే సా వెయ్యి మాటలు ఒక్క స్పర్శకి సమానం కాదు అని అర్థం" అంది.

"నిజంగానా?" ఆశ్చర్యంగా అడిగాడు.

మాయ నవ్వి అంది— "Stealing a kiss sometim leads to marriage....a perfect example of crim and punishment.



ప్రభు కూడా నవ్వి అన్నాడు-నేనూ ఓ జోక్ చెప్తాను. పార్టీలో ఒక అమ్మాయిని 'ఓ ముద్దియ్యి' అంటూ వెంటబడ్డాడుట ఓ అబ్బాయి. ఆమె కోపంగా చూసి దూరంగా వెళ్ళిందట. మళ్ళీ అడిగి....మళ్ళీమళ్ళీ అడిగి విసుగొచ్చి 'నీకు చెవుడా....వినబడదా?' అన్నాడుట. దానికి అమ్మాయి 'నీకు పక్షవాతమా? చేతులు లేవా?' అందట.

ఇద్దరూ నవ్వుకున్నారు.

"ముద్దు గురించి ఇంగ్లీషులో ఒక డెఫినెషన్ వుంది. ఒకరికి లాభం లేదు.ఇద్దరికీ అది వరం. చిన్నపిల్లలకి ఫ్రీగా దొరికేది....వయసొచ్చిన కుర్రాడు దొంగతనం చెయ్యాల్సింది. ముసలివాళ్ళు డబ్బిచ్చి కొనుక్కోవాల్సింది....పసిపాపల హక్కు, ప్రేమికులకి సౌలభ్యం, పరువంలో వున్న అమ్మాయికి నమ్మకం, పెళ్ళయిన ఇల్లాలికి ఆశ, మధ్యవయసు మహిళకి దయాధర్మం....ఒక తలకన్నా రెండు తలలు మిన్న అన్నదానికి సరయిన ఉదాహరణ."

ప్రభు కూడా ఆమె నవ్వుతో జత కలిపాడు.

"మన ఫ్రెండ్ కిస్ అంటే ఏం చెపుతుందో చూద్దాం?" అని డిఫైన్ కిస్ అనడిగాడు.

వెంటనే జవాబిచ్చింది.

"It is a contraction of the mouth due to an enlargement the heart. It is a course of procedure cunningly devised for the mutual stoppage of speech at a movement when wards are super-fluous."

"హో గాడ్! ఎంత కరెక్ట్‌గా చెప్పింది" నవ్వుతూనే అన్నాడు.
అతను లేస్తుంటే మాయ అతని చెయ్యి పట్టుకుని చూపించింది.
"చివరిగా లవ్ అంటే ఏం చెప్పిందో చూడు."
"ఏం చెప్పింది?"

"లవ్ మీన్స్ ట్రస్ట్! ప్రేమంటే నమ్మకం! నీమీద నీకు నమ్మకం వుంటే ఎంత దూరంగా వున్నా నీ ఆలోచనలు ఆమెని నీ దగ్గరకి లాగేస్తుంటాయి....అది ఏ సైన్స్‌కీ అందని అద్భుతం" అంది.

"ఈజిట్!" సీరియస్‌గా అడిగాడు ప్రభు.

• • • •

పండుగ రోజులు కావడంవలన బజారంతా రద్దీగా వుంది.

హంస ఎయిర్‌కూలర్స్ షాపులోకి ఎంటరవగానే షాపు ఓనర్ నవ్వుతూ పలకరించాడు.

"బాగున్నారా?"

"ఆ!" ఆమె గిల్టీగా చూస్తూ బ్యాగ్‌లో చెయ్యిపెట్టి డబ్బు తీసింది. "సారీ....ఈ నెల ఆలస్యం అయిపోయింది, ఇన్‌స్టాల్‌మెంట్ కట్టడానికి."

"ఎందుకూ?" అన్నాడతను.

"అనుకోని ఖర్చులొచ్చాయి" సంజాయిషీ చెప్పుకుంటున్నట్లు అంది.

"అదికాదు....ఇన్‌స్టాల్‌మెంట్ ఎందుకూ?" అన్నాడు.

"ఇంకా ఆరునెలలు కట్టాలిగా!" అంది.

"సార్ చెప్పలేదా? మొత్తం కట్టేసి రసీదు తీసుకెళ్ళారే!" అన్నాడు.

"సారా?" ఆశ్చర్యంగా చూసింది.

"ఆ రోజు ష్యూరిటీ సంతకం పెట్టినాయన. ఏమ్మా....పెళ్ళికి పిలవనే లేదే....ఏమైనా నాకు చాలా సంతోషమయింది. మేడ్ ఫర్ ఈచ్ అదర్‌లా వున్నారు" అన్నాడు నవ్వుతూ.



హంసకి అర్థమయ్యీ....అవనట్లుగా వుంది.

"మళ్ళీ మీ ఇంటికి ఏమైనా కావాలంటే మా షాపుకే రావాలి" చెప్పాడతను.

హంస ఏమీ జవాబివ్వకుండా డబ్బు పర్సులో పెట్టుకుని ఇవతలకి వచ్చేసింది.

ఆమెకి చాలా కోపంగా వుంది. తన అంగీకారం లేకుండా డబ్బు కట్టడానికి ఇతనెవరు? అప్పుడు తను ప్రేమిస్తే కాదన్నాడు....ఇప్పుడు ప్రేమ వద్దంటే వెంటపడుతున్నాడు. తన జీవితం మీద తన ఇష్టమేమీ లేదా? అంతా పరాయివాళ్ళ పెత్తనమేనా? నా జీవితం నాది....ప్రేమా....దుఃఖం....బాధ....ఆనందం అన్నీ నా స్వంతం అని ఎలుగెత్తి అరవాలనిపించింది.

• • • •

ఆఫీస్‌లో అందరూ బిజీగా వుండడం మూలాన చాలా కామ్‌గా వుంది. సూది పడితే వినపడేంత నిశ్శబ్దంగా వుంది.

ప్రభు ఏకాగ్రతగా కంప్యూటర్ స్క్రీన్‌వైపే చూస్తున్నవాడల్లా, వురుములాంటి కంఠధ్వనికి అదిరిపడి చూసాడు.

"నా అప్పులు తీర్చడానికి మీరెవరు?"

ఎదురుగా ఎర్రబడ్డ మొహంతో ముక్కులు రోషంగా ఎగబీలుస్తూ నిలబడివుంది హంస.

అందరూ చేస్తున్న పనులు ఆపేసి వీళ్ళవైపే వింతగా చూస్తున్నారు.

"ఇన్ వాట్ వే యూ ఆర్ కన్‌సర్న్‌డ్? మీకేం సంబంధం, మీరెవరు ఇంత స్వతంత్రం తీసుకోవడానికి?" ఆమె కంఠం కంగుమంది.

"హంసా....మనం బయటకెళ్ళి మాట్లాడుకుందాం."

అతని మాట పూర్తవకుండానే అరిచింది.

"అక్కర్లేదు. ఇదుగో మీ డబ్బు తీసుకోండి" నోట్లు అతని మొహంమీద పడేసినట్లు టేబుల్‌మీద విసిరేసింది.

"మిస్టర్ ప్రభూ....మీరంటే నాకు చాలా గౌరవం....ఇలా టిప్ ట్రిక్స్‌తో డబ్బు ఎరగా వేసి ఏదయినా సాధిద్దామని చూసి ఆ గౌరవాన్ని పోగొట్టుకోకండి."

ప్రభు డబ్బుతీసి ఆమెకి ఇస్తూ- "హంసా....ఈ విషయం మనం ఇంత హాట్ మూడ్‌లో కాకుండా నువ్వు కాస్త కూల్ అయ్యాక మాట్లాడుకుందాం. ప్లీజ్!" అన్నాడు.

మాయ దగ్గరకొచ్చింది. ప్రభు ఇంత కూల్‌గా మాట్లాడటం ఆమెకి విచిత్రంగా వుంది.

"ఎయిర్ కూలర్ అప్పు విషయం అయినా హాట్‌గానే మాట్లాడతాను. ఇందులో కూల్‌గా మాట్లాడేదేం లేదు. మీరు ఇంకొకసారి నా విషయాల్లో తల దూరిస్తే వూరుకోను" వార్నింగ్‌లా అంది హంస.

మాయ కలగజేసుకుంది. "హంసా....అతను ఆ రోజు ష్యూరిటీ ఇచ్చాడు. ఈరోజు దాని బ్యాలన్స్ క్లియర్ చేసాడు. ఆ రోజు నువ్వేగా ఫేవర్ అడిగావు. ఈ రోజు అతనంతట అతనికే సహాయం చెయ్యాలనిపించింది. ఇందులో ఇంత గొడవ చెయ్యడానికేం వుంది చెప్పు?"

"అడగకుండా నాకు సహాయం ఎందుకు చెయ్యాలి?" అరిగింది కోపంగా హంస.

"నీమీద అతనికి ప్రేమ" చెప్పింది మాయ.

"నో!....నేను ఏక్సెప్ట్ చెయ్యడంలేదు!" పంతంగా అంది.

ప్రభు కూర్చున్న చోటనుంచి లేచాడు, చుట్టూ ఒకసారి చూశాడు, అందరూ గొప్ప తమాషా చూస్తున్నట్లు చూస్తున్నారు.



ప్రభు చెప్పాడు– "నా ఇష్టం....నేను నీ ప్రతి విషయంలో తల దూరుస్తాను. నీ అప్పులు తీరుస్తాను. నీ జోలికెవడయినా వస్తే కాళ్ళు విరగ్గొడతాను. ఏం చేస్కుంటావో చేస్కో....వెళ్ళు!" డబ్బు తీసి ఆమె బ్యాగ్‌లో కుక్కాడు.

ఆమె దెబ్బతిన్నట్లుగా చూసింది.

"ఏం చేస్తానో చేస్కోనా?" అడిగింది అపనమ్మకంగా.

"యా!" చెప్పి ప్యూన్‌ని పిలిచాడు. "ఏడుకొండలూ, ఈవిడ్ని బయటకి పంపించు. ఆఫీస్ అవర్స్‌లో డిస్టర్బ్ చేస్తోంది.

హంస కోపంతో గుప్పిళ్ళు బిగించింది.

"వెళ్ళండమ్మా...." అన్నాడు మర్యాదగానే ఏడుకొండలు.

హంస కోపాన్ని దిగమింగుకుంటూ బయటకొచ్చేసింది.

మాయ నవ్వుకుంది. 'ఆషామాషీవాడ్ని ప్రేమించావా మరి! అనుభవించు' అనుకుంది.

* * * *

మాసిపోయి మసిబొగ్గులా వున్న ఆ ఇంటి మేడమెట్లు ఎక్కుతుంటే క్రింద నిలబడి నీళ్ళు పట్టుకుంటున్న ఆడవాళ్ళు విచిత్రంగా చూసారు.

"ఎవరే ఆ పిల్లా?"

"ఆ తాగుబోతు గదికెళుతుందేమిటి?"

"చూడ్డానికి బాగానే వుంది. వాడితో ఏం పని?"

ఆ మాటలు ఆమెకు వినపడుతూనే వున్నాయి.

పెయింట్ వూడిపోయి రంగూ, జీవం కోల్పోయిన తలుపుని మునివేళ్ళతో టకటకా కొట్టింది.

"ఎవర్రా అదీ....పడుకోనివ్వకుండా...." అని తిట్టుకుంటూ ప తలుపు తీశాడు చలపతి.

ఎదురుగా నిలబడ్డ హంసని చూసి తెల్లబోయాడు.

మరునిముషంలోనే ఆనందంగా అన్నాడు.

"ఎక్కడా దొరక్కపోతే అక్క మొగుడే దిక్కు అని తెలుసు వచ్చేసావా....వెరీగుడ్! రా....రా....రా...." అన్నాడు వెనక్కి తి గుతూ.

"ఆగు!" అంది గట్టిగా హంస.

చలపతి వెనక్కి తిరిగి వెకిలిగా నవ్వి- "నన్ను పెళ్ళాడి మీఅక్క కట్నం బాకీ తీర్చడానికి రాలేదా....మరి క్యాష్ తెచ్చావా? ఇచ్చెయ్... ఇచ్చెయ్....ఇచ్చెయ్....చాలా అవసరంగా వుంది" అని చెయ్యి జాపా

"ఇద్దామనే వచ్చాను. కానీ తీసుకురాలేదు....ఈ ఎడ్రస్‌కి వె అడుగు" అని ఎడ్రస్ కాగితం చేతిలో పెట్టింది.

చలపతి అయోమయంగా చూశాడు.

"అనుమానమేం అక్కర్లేదు. అతనే నా బాకీలన్నీ తీరుస్తానని హా గురితో మాటిచ్చాడు. వెళ్ళు....తీర్చేస్తాడు" అన్ని వెనక్కి తిరిగి వె పోతుంటే అడిగాడు– "మరి మన పెళ్ళి సంగతేం చేశావ్?"

హంస మెట్లమీద నిలబడి చెప్పింది.

"జీవితంలో నువ్వు పెళ్ళిమాట తలపెట్టావా....మిగలవు.... అక్కని నువ్వు చంపినట్లు నేనే స్వయంగా వచ్చి నీ మీద కిరోసిన్‌పో తగలపెడతాను....జాగ్రత్త!"

క్రింద నిలబడ్డ ఆడవాళ్ళంతా ఈసారి ఆమె వస్తుంటే గౌరవంగా తప్పుకుని దారి వదిలారు.



అవేం పట్టించుకోకుండా చలపతి చేతిలో వున్న ఎడ్రస్‌ని శ్రద్ధగా చదివాడు.

* * * *

మాయ లంచ్ టైంలో ప్రభుని అడిగింది. "హంసని ఫ్యాన్ చేత బయటికి పంపించావు....మళ్ళీ నీతో మాట్లాడుతుందనేనా?"

"ఆ....ఎప్పటికైనా నా దగ్గరకే వస్తుంది."

"అంత ఖచ్చితంగా ఎలా చెపుతున్నావ్?"

"లవ్ మీన్స్ ట్రస్ట్ కాబట్టి. పద....చాలా పనుంది" సిగరెట్ పారేసి లేచాడు.

"ఆగు...." ఎవరో భుజంమీద చెయ్యివేసి ఆపడంతో తలతిప్పి చూశాడు.

చలపతి నవ్వుతూ జేబులోంచి హంస రాసిచ్చిన ఎడ్రస్ కాగితం తీసి చేతిలో పెట్టాడు.

"మా మరదల్ని పెళ్ళి, గిళ్ళి లేకుండానే సెటప్ చేసావంటగా.... చెప్పిందిలే తన బాకీలన్నీ నువ్వే తీరుస్తావని....ఇదుగో....వడ్డీ లేకుండా లెక్కకడితే ఇరవై ఏడు వేలు అయింది. త్వరలో ఇచ్చెయ్....అవతల చాలా పనులున్నాయి" చెయ్యి జాపి అడిగాడు.

మాయా, ప్రభూ మొహాలు చూసుకున్నారు.

"తన బాకీ ఇక్కడ తీసుకోమని హంస చెప్పిందా?" ఆశ్చర్యంగా అడిగింది మాయ.

"లేడీస్‌తో మాట్లాడటం అంటే నాకు సిగ్గు. బ్రదర్! త్వరగా నా డబ్బు ఇప్పించావంటే ఇంక అసలు హంస జోలికే రాను. ఒట్టు!" అన్నాడు చలపతి.

"ఆఫీసు అవనీ మాట్లాడుకుందాం.... పద మాయా!" ప్రభు అ గులు వేసాడు.

చలపతి వెనకనుండి ప్రభు మెడ దగ్గర చెయ్యేసాడు. "నా బాకీ ఇప్ప క దులు. మళ్ళీరావడం ఎందుకూ? ఇదిప్పుడే,ఇక్కడే సెటిలైపోవాలి. ఇవ్వ పోతే" "తిన్నగా హంస ఆఫీసుకెళతాను. నలుగురిలో అరిచి నీ గురించి హంస గురించీ నానా మాటలూ వాగి అల్లరల్లరి చేస్తాను. అసలు రేప నుండి అది ఆఫీసు గుమ్మం ఎక్కడానికి కూడా సిగ్గుపడే మాటల్నీ అంటాను....నా గురించి తక్కువ అంచనా వెయ్యకు" కళ్ళు పెద్దవిచే అరుస్తూ అన్నాడు.

ప్రభు చుట్టూ చూసాడు.

వరండామీద నిలబడి స్టాఫ్ వింతగా చూస్తున్నారు. చలపతి ద రగా వచ్చాడు. అతని మెడచుట్టూ చెయ్యివేసి దగ్గరగా తీసుకు అన్నాడు.

"నువ్వు నాకు నచ్చావు. ఇప్పుడే కాదు.... ఎప్పుడో నచ్చావు. నువ్వెలాంటి వాడివో, నువ్వు ఏమేం చెయ్యగలవో.... చెయ్యాలనుకుం న్నావో అన్నీ చక్కగా దాచుకోకుండా తాగుబోతు వెధవ మత్తిగ క క్కినట్లు కక్కుతావు. సో!....నీ బాకీ తీర్చేస్తా....ఇప్పుడే కావాలా....న ఆఫీస్ ఇంకో నాలుగ్గంటల్లో అయిపోతుంది. వెయిట్ చేస్తావా?" అడిగాడు.

"ఇప్పటికే ఆలస్యం అయింది....నేను వెయిట్ చెయ్యను....చెయ్య నంటే చెయ్యను!" అరిచాడు చలపతి.



"అయితే పద....అలా ఆఫీసు కాంపౌండ్‌దాటి వెళదాం" అతని మెడచుట్టూ చెయ్యివేసి నడిపించి తీసుకెళుతూ అన్నాడు.

"వడ్డీకూడా ఇవ్వాలి....తర్వాత" ఆనందంగా అన్నాడు చలపతి.

"తర్వాతా.... మన దగ్గర అరువుబేరం లేదు.... ఇప్పుడే.... వెంటనే!"

మాయ నుదురు కొట్టుకుని 'అయిపోయావురా!' అని ఆఫీసులోకి నడిచింది.

గేటు దగ్గర చలపతి భయంకరంగా అరవడం విన్పించింది.

•   •   •   •

హంస ప్యూన్ వచ్చి తనకోసం విజిటర్స్ వచ్చారని చెప్పగానే లేచి బయటకొచ్చింది.

అక్కడ దృశ్యం చూసి అవాక్కయిపోయింది.

మొహమంతా వాచిపోయి, గుర్తుపట్టడానికి వీలులేకుండా మారిపోయిన చలపతి దబ్బున వచ్చి ఆమె కాళ్ళముందు పడ్డాడు.

అతణ్ని అంత ఫోర్స్‌గా తోసిన ప్రభు అడిగాడు. "నీ బాకీ తీరి పోయినట్లేనా? ఇంకా మిగిలిందా....హంసతో చెప్పు."

చలపతి మాట్లాడలేక భయంకరంగా మూలిగాడు.

ప్రభు అతణ్ని డొక్కలో బూటుకాలితో తన్ని "తీరలేదా?" అడిగాడు.

"బాకీ తీరిపోయింది! ఇంక కొట్టకు.... సున్నంలో కొనుక్కుని దెబ్బ లకి పెట్టుకోడానికి కూడా డబ్బులు లేవు."

"ఉండవురా...." ప్రభు అతణ్ని జుట్టుపట్టి లేపుతూ అన్నాడు.... "కష్టపడి పనిచేస్తే వస్తాయి డబ్బులు! ఇలా ఆడవాళ్ళ కష్టంమీద ఆధారపడి

జల్సా చేద్దాం అనుకుంటే రావు.... హంస మొహం ఎత్తకోతుంటే నన్నా వుకదూ.... ఎత్తరా.... మొహం ఎత్తు" జుట్టుపట్టి తల పైకెత్తి అన్నాడు.

చలపతి నెప్పికి పెడబొబ్బలు పెట్టాడు. "ఎత్తలేను.... ఒదిలే గురూ!"

హంస అప్రయత్నంగా ముందుకి ఓ అడుగు వేసింది.

ప్రభు చూసి అన్నాడు– "ఈ దేశం ఆడవాళ్ళని గంగతో, గో వరితో పోల్చి వాళ్ళ మనసుల్ని విశాలం చేస్తారా మనవాళ్ళు.... అంది నీలాంటి నీచులు కూడా వాళ్ళ కన్నీళ్ళని అమ్ముకుని బతికేస్తున్నారు. నా చరామి అంటూ మంత్రాలు చెప్పి అగ్నిసాక్షిగా పెళ్ళాడిన పెళ్ళాం... అగ్నికి ఆహుతి అయ్యేట్లు చేసావుటగా.... నీకు ఆ బాధ ఎలా వుంటుం తెలిపేటట్లు చేయనా?"

ప్రభు అగ్గిపుల్ల తీసి తన మోకాలుమడిచి గీసాడు. నిప్పు పుట్టి అది చలపతి ముక్కు దగ్గరగా తీసుకొస్తూ అన్నాడు.

"నిప్పు తగిలితే ఎలా వుంటుందో చూపించనా?" కదలకుండా తల ఒక చేత్తో బంధించి అడిగాడు.

చలపతి కళ్ళల్లో చావు భయం వచ్చింది.

అగ్గిపుల్ల ముక్కుచివర తాకుతూ భగ్గుమంటోంది.

"వద్దు....వద్దు....మండుతోంది....నీకు దండం పెడ్తా! వదిలెయ్ అని కీచుగా అరిచాడు.

"సెగ తగిలితేనే ఇంత బాధగా వుందా? మరి ఒళ్ళంతా కాలి ఇల్లాలు ఎంత నరకం అనుభవించి వుంటుందో ఆలోచించరా? ఆలోచించ ముక్కు చివర కాలుస్తూ అన్నాడు.

హంస కళ్ళల్లో మంటల్లో కాలిపోతున్న అక్క మెదిలింది.



బాకీ....బాకీ.... అంటూ తనని ఏడిపించి నవ్వే బావ.... ఇలా ఏడవడం ఆమెకి పండగలా వుంది.

నలుగురూ కలగచేసుకున్నారు.

"ఒదిలెయ్యండి సార్....ఇంకాస్త వుంటే ఇక్కడే చచ్చేట్లున్నాడు" ఒక పెద్దమనిషి అన్నాడు.

"ఇలాంటి వెధవలకి ఇలాగే బుద్ధి చెప్పాలి" ఒక ఇల్లాలు అక్కసుగా అంది.

"ఈడు మస్తు సతాయించిండు మన హంసమ్మని....! ఈని నోట్లో మన్నుపడ....ఇట్లే కావాలి" ఊడ్చే మనిషి దుమ్మెత్తిపోసింది.

"ఈ పని ఎప్పుడో చెయ్యాల్సింది మీరు.... దాన్ని మెంటల్‌గా టార్చర్ చేసాడు" కసిగా అంది తార.

హంస ప్రభు కళ్ళల్లోకి చూసింది.

అతనూ ఆమె కళ్ళల్లోకి గుచ్చి చూసాడు.

గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది.

ప్రభు చలపతిని వదిలిపెట్టగానే అతను జర్రున జారి నిలబడలేనట్లు కింద పడిపోయాడు.

"పీడ్ని అవతలికి తోసేసి....కాస్త ఫినాయిల్ జల్లి తుడుచుకోండి" పని అమ్మాయికి చెప్పి బట్టలు దులుపుకుని బయటకి వెళ్ళిపోయాడు ప్రభు.

తార గబగబా ఆఫీసులోకి వెళ్ళి.... హంస సీటుదగ్గర నిలబడి.... "నువ్వు కోరుకున్న విధంగా ఈ రోజుతో నీ బావ పీడ విరగడైంది ... కనీసం అతనికి థాంక్స్ అన్నా చెప్పలేదేం?" అడిగింది.

"ఆలస్యం అయితే అమృతం కూడా విషమే.... ఏదైనా ప
కోరుకున్నప్పుడు దక్కాలి.... డేట్ ఎక్స్‌పైర్ అయిపోయాక
ప్రాణాల్ని కాపాడదు.... తీస్తుంది. ఎన్నో మోసాల్నీ.... ఎక్స్‌ప్లాం
షన్స్‌నీ చూసాక మా బావలాంటి వాళ్ళని క్షమించడం పెద్ద పనికాద
అనిపించింది. ఒకడు ఆడదాని ప్రాణం తీస్తాడు.... ఇంకోడు మానం
హరిస్తాడు....మరొకడు మనసు ముక్కలు చేస్తాడు....నా దృష్టిలో మూ
సమానమే!"

తార హంసవైపు అర్థం చేసుకుంటున్నట్లుగా చూసింది.

* * * *

డోర్ బెల్ మోగితే ఆదిలక్ష్మి వెళ్ళి తలుపు తీసింది.

మాయ లోపలికి వచ్చింది. ఆమె చేతిలో శుభలేఖల్ని ఆదిల
ఆశ్చర్యంగా చూసింది.

"అంకుల్.... అంకుల్" అని టీ.వీ. చూస్తున్న సీతారామయ్య
గట్టిగా పిలిచింది మాయ.

ఆయన దగ్గరగా వస్తూ.... హాయ్.... మాయా! రా.... కూర్చో
అన్నాడు.

మాయ నవ్వి "నా పెళ్ళి.... మీరిద్దరూ తప్పక రావాలి" అని ఆ
నకి శుభలేఖ ఇచ్చింది.

ఆదిలక్ష్మి ఇంకా ఆశ్చర్యంగానే చూస్తోంది.

"శుభం....ఆదీ.... అమ్మాయి పెళ్ళట" ఆనందంగా చెప్పాడు సీ
రామయ్య.

"ఆ....ఆ.... విన్నాను. రా.... తల్లీ! కూర్చో" కుర్చీ జరుపు
అంది ఆదిలక్ష్మి.



"నా తరపున మీరే పెద్దవాళ్ళు ఆంటీ!" అంది మాయ.

ఆదిలక్ష్మి నవ్వి "తప్పకుండా వస్తాం.... కానీ ముందు ఓ విషయం చెప్పు. పెళ్ళికైనా శుభ్రంగా చీర కట్టుకుంటావా లేక ఈ లాగూ చొక్కాలోనే పీటలమీద కూర్చుంటావా?"

మాయ కూడా నవ్వి "పాంటూ షర్టుతో చేసుకున్నా నో ప్రాబ్లం అమ్మా....పీటల పెళ్ళి కాదు, రిజిస్టర్ మేరేజ్" అంది.

"అవునులే....నీచేత పైటేయించేవాడు పుట్టలేదుగా!" అంది ఆదిలక్ష్మి.

మాయ పెద్దగా నవ్వింది.

"ప్రభు లేడా?" అడిగింది చుట్టూ చూస్తూ.

ఆదిలక్ష్మి మొహంలో నవ్వు ఇగిరిపోయింది.

సీతారామయ్య అన్నాడు-"గదిలో వున్నాడమ్మా....వెళ్ళు....ఎందుకో రెండు రోజులుగా బయటకే రావడంలేదు."

ఆదిలక్ష్మి కళ్ళు ఒత్తుకుంటూ అంది. "ప్రేమంటే తెలియదు అన్నప్పుడే నయం....హాయిగా వుండేవాడు బిడ్డ....! ఇప్పుడు ప్రేమతోబాటు ప్రపంచంలో వున్న కష్టమంతా వచ్చి మీదపడ్డవాడిలా వున్నాడు."

"విరహము కూడా మధురముకాదా.... అన్న పాట వినలేదా.— ఆడంతే" మాయ లేచి ప్రభు గదివైపు వెళ్ళింది.

మాయ వెళ్ళగానే అంది ఆదిలక్ష్మి— "చివరికి మాయకి కూడా పెళ్ళయిపోతోంది. మనవాడే ఇలా వుండిపోయాడు."

"ష్! ఆ అమ్మాయి వింటే బాగుండదు. ఏమిటా మాటలు?" కోప్పడ్డారు సీతారామయ్య.

* * * *

మాయ గది తలుపు కొద్దిగా తెరుచుకుని లోపలికి వెళ్ళి లైట్ వేసింది.

ఆ వెలుతురుకి "వద్దమ్మా...." అని చెయ్యి అడ్డు పెట్టుకుంటూ లేచాడు ప్రభు.

"నేను....మాయని" ఆమె దగ్గరగా వెళ్ళి అతని మంచం మీద కూర్చుంది.

"హాయ్!" కొద్దిగా లేచి గోడకి జేర్లగిలబడి కూర్చుంటూ సిగరెట్ పెట్టె తీసాడు. ఖాళీపెట్టె కనిపించింది.

మాయ అలుముకున్న పొగని చేతుల్తో పారద్రోలడానికి ప్రయత్నిస్తూ ఏష్ట్రే వైపు చూసింది. ఏష్ట్రే పీకలతో నిండిపోయి వుంది.

మాయ పొగ పోవడానికి కిటికీ తలుపు తెరుస్తూ అంది "ఆ హంస ఒట్టి పిచ్చిది."

అతను తలెత్తి చూసాడు.

"నీకు ఆమెమీద ఎంత ప్రేమో.... ఎంతగా మిస్ అవుతున్నావో ఈ సిగరెట్ పీకలు చూస్తే తెలిసేది. అంతేలే! అందుబాటులో వున్నప్పుడు దేని విలువా తెలియదు...." అంటూ శుభలేఖ మీద అతని పేరు రాసి అందిస్తూ అంది.

"నా పెళ్ళి!"

ప్రభు మౌనంగా అందుకున్నాడు.

నాలుగైదురోజులు గెడ్డం కూడా చేసుకోనట్లు అతని గెడ్డం మాసి వుంది.

"ఆశ్చర్యంగా వుందా?" అడిగింది.

ప్రభు తల అడ్డంగా వూపాడు.



"దేనికీ ఆశ్చర్యంలేదు. ప్రేమ అన్నది ట్రాష్ అన్న నేను.... దాంట్లోనే కూరుకుపోయాను. ప్రేమే జీవితం అనే హంస....ప్రేమిస్తున్నావనే మనుషులంటేనే భయం....అంటూ దూరంగా పారిపోతోంది. పెళ్ళి అంటే గుదిబండా....సంకెలా అనుకునే నువ్వు- పెళ్ళి చేసుకుంటున్నావు. ఓర్పనేదే లేకపోతే....జీవితమే లేదని రుజువైంది....అంతే" అన్నాడు.

"పీటర్‌తో నేను పెళ్ళిదాకా ఎలా వచ్చానో-తెలుసుకోవాలని కూడా లేదా?" అడిగింది.

"పెళ్ళి చేసుకోడానికి కారణాలెందుకూ? ప్రేమించడానికి కావాలి గానీ...అయినా చెప్పు వింటాను."

"మొన్న ఒకరోజు ఏబీ పాజిటివ్ గ్రూప్ బ్లడ్ కావాలి- ఒక చిన్నారి పాప ప్రాణాపాయంలో వుంది అని టీవీలో ప్రకటించారుగా! నేను నా గ్రూప్ అదే కాబట్టి హాస్పిటల్‌కి వెళ్ళాను."

ప్రభు ఆశ్చర్యంగా చూసాడు.

"నేను వెళ్ళిన కొద్దిసేపటికి ఈ పీటర్ వచ్చాడు. తనదీ అదే గ్రూపట. ఇద్దర్నీ టెస్ట్‌చేసి నన్ను లోపలికి పిలిచారు. పీటర్ అడ్డు పడ్డాడు.

తను నిజామాబాద్ దగ్గర పల్లెటూర్లో వుండగా ఈ ప్రకటన చూసి బైక్‌మీద వచ్చాననీ, ఇప్పుడు తన బ్లడ్ తీసుకోకపోతే తన ట్రిప్ వేస్ట్ అయిపోతుందని పట్టుబట్టాడు.

పోనీ బ్లడ్ బ్యాంక్‌కి ఇచ్చేసి వెళ్ళరాదా అంటే....ఆ పనేదో మీరే చెయ్యండి అన్నాడు. అతని మొండితనం నాకు విచిత్రంగా అనిపించింది. అతన్నే బ్లడ్ ఇమ్మని పంపించి, బయట అతనికోసం వెయిట్ చేస్తూ కూర్చున్నాను.

అతను రాగానే నన్ను చూసి నవ్వాడు.

"మీరు నా కెంతో నచ్చారు. ఆడపిల్లలు ప్రకటన చూసి ఇంత వేగంగా రియాక్టు కావడం వింతే!" అన్నాడు.

"మంచి చేయాలన్న తలంపుకి ఆడా మగా తేడాలుండవు..." అన్నాను.

"అర్జెంట్‌గా ఏదైనా తినాలి!" అన్నాడు.

"రండి రెస్టారెంట్‌కి వెళదాం" అన్నాను.

అతని వెహికిల్ దగ్గరకి వెళ్ళాక "కీస్ ఇవ్వండి.... నేను డ్రైవ్ చేస్తాను" అన్నాను.

అతను ఆశ్చర్యంగా చూసి కీస్ యిచ్చాడు.

రెస్టారెంట్‌కి వెళుతుంటే కాస్త తూలాడు. చెయ్యి ఆసరా ఇచ్చి పట్టుకున్నాను.

"రాత్రంతా నైట్‌క్లబ్‌లో వుండడంతో నిద్రలేదు" అన్నాడు.

నేనేం మాట్లాడకుండా లోపలకెళ్ళి కూర్చున్నాను.

కావలసినవి ఆర్డర్ చేసాక "మళ్ళీ రాత్రి క్లబ్‌కెళ్ళాలి" అన్నాడు.

"ఇంత నీరసంగా ఎందుకు వెళ్ళడం?" అన్నాను.

"గిటార్ వాయించడానికి" టిఫిన్ ఆత్రంగా తింటూ చెప్పాడు.

"ఓ....నైట్‌క్లబ్‌లో ఉద్యోగమా?" అన్నాను.

"అవును! నాకు ఎవరూ లేరు, పల్లెటూరులో హెల్త్ సెంటర్‌లో పనిచేసే అక్క తప్ప! పొద్దుట తనకి బాగాలేదంటేనే తెల్లవారు ఝామున బయలుదేరి అక్కడికెళ్ళాను. టీవీలో ఇది చూసి మళ్ళీ ఓ అరగంటలో బయల్దేరి ఇటొచ్చాను. ఇంకో దోశ చెప్పండి" అన్నాడు సాంబారు కూడా ఎత్తి తాగేస్తూ.



దోశతో బాటు పెరుగన్నం కూడా ఆర్డర్ చేసి అన్నాను.

"మీ ప్లేస్‌లో నేనుంటే మాత్రం ఇమ్మీడియెట్‌గా అంత డ్రైవ్ చేసి వచ్చేదాన్ని కాను."

"నేను ఐదు గంటల కష్టం చూసుకుంటే.... పాపం నిండు ప్రాణం పోతేనో...." అన్నాడు.

"మీ అంత సెన్సిటివ్ మేన్‌ని మగాళ్ళలో నేను చూడడం ప్రథమం!" అన్నాను.

"ఆడవాళ్ళలో ఇంత స్వార్థంలేని జాలి చూడడం నాకూ ఇదే ప్రథమం" అన్నాడు.

"నేనేం చేసానని?"

"నా పరిస్థితి అర్థం చేసుకుని మీరే డ్రైవ్ చేస్తానన్నారు. నిజంగా ఆ సమయంలో తల తిరిగిపోతోంది తెలుసా? తూలి మీదపడితే వెధవ్వేషాలు అనుకోకుండా చెయ్యి అందించారు. ఆ ఆసరాకూడా నాకు ప్రథమం! ముఖ్యంగా బ్లడ్ ఇవ్వడానికి నేనెంతగా ఆతృతపడ్డానో.... ఏ బంధుత్వం లేకుండా మీరూ తొందరపడ్డారు. మన ఆలోచనలు మేచ్ అయ్యాయి" అన్నాడు.

"కాఫీ చెప్పనా, పాలు చెప్పనా?" అడిగాను.

"కాస్ట్....కమ్యూనిటీ ఏమీ అడగను. మీరు నన్ను పెళ్ళి చేసుకుంటారా?" అడిగాడు.

నేను ఆశ్చర్యంగా చూసాను.

"నేనెవరో.... నే చెప్పేదంతా నిజమో కాదో తెలుసుకోడానికి ఇక్కడ చర్చిలో ఫాదర్‌గా వున్న మా అంకుల్‌ని పరిచయం చేస్తాను. నా గురించి నమ్మకం కుదిరాకే చేసుకుందురుగాని. ముందు మీకు పెళ్ళి అయిందో లేదో చెప్పండి చాలు" అన్నాడు.

"నాకు పెళ్ళయిందా? కాదా అన్న విషయం తప్ప ఇంకేం ము
కాదా?" ఆశ్చర్యంగా అడిగాను.

"మీకు ఇష్టమైతే కాఫీ చెప్పండి.... లేకపోతే పాలు చెప్పం
ఎందుకు కాఫీ చెప్పలేదూ? అని అడగను కూడా అడగను. పాలు తా
కామ్‌గా వెళ్ళిపోతాను" అన్నాడు.

నాకు చాలా కష్ట పరిస్థితిలా అనిపించింది.

సర్వర్ వచ్చి ఆర్డర్ కోసం నిలబడ్డాడు.

"బిల్ పే చెయ్యండి" అన్నాను.

అతను ఆశ్చర్యంగా చూసాడు.

"నాతో మా ఇంటికి రండి. కాఫీనో....పాలో డిసైడ్ చేస్తా
అన్నాను.

నా అపార్ట్‌మెంట్ కొచ్చాక అతన్ని రిలాక్స్‌డ్‌గా వదుకో
చెప్పి, నా వూహ వచ్చినప్పటినుండి ఎందరితో పరిచయాలున్నాయో, ఎ
సార్లు అబార్షన్లు అయ్యాయో అన్నీ వివరంగా చెప్పాను.

మొత్తం చెప్పాకా అతని మొహంలో నేను ఆశించిన జుగు
భావం కోసం వెతికాను.

"కాఫీయా....పాలా? ప్లీజ్ త్వరగా తేల్చండి" అన్నాడు.

"నేను చెప్పిందంతా విన్నాక కూడా...." అన్నాను.

"నాకు గతం అనవసరం....వర్తమానంలో యూ ఆర్ ఎ వెరీ
హ్యూమన్ బీయింగ్. నాకు మిమ్మల్ని వదులుకుంటే వర్జిన్ బ్రైడ్ దొ
కచ్చు. కానీ నేను కోరుకునే సెన్సిటివిటీ....మానవత్వం వుంటాయనే
గ్యారంటీ! ఒక్కొక్కరికి ఒక్కొక్కటి ప్రయారిటీ....నాకు మానవత్వ
ప్రయారిటీ...." అన్నాడు.



"అమేజింగ్....మగాళ్ళలో ఇలా ఆలోచించేవాళ్ళు అరుదు...."
అన్నాను.

"గతంలో నేమా ఒకటి రెండు ఎఫైర్లూ....రిలేషన్స్ పెట్టుకున్న
వాడ్నే....నేను ప్యూర్ అయితేగా....భార్య ప్యూర్‌గా వుండాలని కోరుకో
దానికి....మానసికంగా మీరు చాలా ప్యూర్....గోల్డ్ కూడా కాదు ప్లాటి
నమ్, మనం పెళ్ళి చేసుకుని ఒకరిపట్ల ఒకరం సిన్సియర్‌గా వుందాం....
ప్లీజ్!" అన్నాడు.

నేను లేచి వెళుతుంటే—

"క్లబ్‌లో గిటార్ వాయించేవాడు సన్నేం పోషిస్తాడని ఆలోచిస్తు
న్నారా?" అడిగాడు.

"కాఫీ తెస్తాను" అన్నాను.

పీటర్ సంతోషంగా చూసాడు.

కాఫీ యిచ్చాక నేను కంప్యూటర్ ఇంజనీర్‌ని అని చెప్పాను.

అతను కాఫీ కప్పు కిందపెట్టేసి లేచి నిలబడ్డాడు.

"సారీ! నేను ఇంటర్ ఫెయిల్డ్....చదువు విషయం అడగకపోవ
డం తప్పే—కాఫీ వద్దు....పాలు బయట ఇరానీ కేఫ్‌లో తాగుతాను. నా
స్టాండర్డ్ అదే...." అన్నాడు.

"నాకు కంప్యూటర్ ఇంజనీర్ దొరుకుతాడేమో కానీ, ఓ ప్రాణాన్ని
రక్షించడానికి గజేంద్రమోక్షంలో విష్ణుమూర్తి హుటాహుటీగా వచ్చినట్లు
బైక్‌మీద పొరుగూరునుండి వచ్చేవాడు దొరుకుతాడా మళ్ళీ? కాఫీ తాగా
ల్సిందే...." అతని చేతికి కప్పు అందించాను.

"థాంక్యూ....మా అంకుల్‌ని పరిచయం చేస్తాను....బయల్దేరండి.
బైదిబై నా పేరు పీటర్....మీ పేరూ?" అడిగాడు.

చెప్పాను.

వాళ్ళ అంకుల్‌ని కలిసాం.

"పీటర్ లాంటి భర్త దొరకటం నీ అదృష్టం....సేవలో దేవు వున్నాడు అని నమ్మే వ్యక్తి" అన్నాడు ఆయన.

చర్చిలోంచి బయటకి రాగానే చెప్పాను— "పిలయినంత త్వరలో పెళ్ళి చేసుకుందాం" అని చెప్పడం ముగించింది మాయ.

"మాయా! ఎన్నోసార్లు ఫ్రాంక్‌గా మాట్లాడుతున్నాను అను ఎదుటివాళ్ళని బాధించానేమో....కానీ నీలా నాలా మనుషుల తెలివిగా ప్రవర్తించడం లేదేం....ఫూలిష్‌నెస్‌లో ఆనందం వుందా అనుకునేవాణ్ని! గా పీటర్ లాంటివాళ్ళు....హార్ష్‌గా వుండకుండానే ఎదుటివాళ్ళకి ఏదయినా సాయపడాలనుకోవడం చూస్తుంటే, అంత పాజిటివ్‌గా వుండడం ఎంత తే అనిపిస్తోంది! రియల్లీ యూ ఆర్ వెరీ లక్కీ....నువ్వు చెప్పినదాన్ని చూస్తే అతనిలాంటి భర్త అక్కర్లేదు....వైబర్ వున్నా లక్కీనే" అన్నాడు.

మాయ ఆనందంగా ప్రభు చెయ్యి పట్టుకుని—"మరి రిసెప్షన్ వస్తావా? అదేమంత పెద్ద విషయం అని రావాలీ అంటావా?" అంది.

"వస్తాను. నాకు ఫ్రెండ్ అని చెప్పుకోడానికి వున్నది నువ్వొక్క దానివేగా?" అన్నాడు.

మాయ నవ్వుతూ—"పీటర్....ఒక గంటలో పందమంది పేర్లు చెప్పి తన క్లోజ్ ఫ్రెండ్స్ అంటాడు. మళ్ళీ వాళ్ళ ఎడ్రస్‌లు కూడా సరిగ్గా తెలీవు" అంది.

"పరస్పర విరుద్ధమున్న భావాలున్నా పరవాలేదు. ఒకేలా స్పందన కలిగితే మంచి స్నేహితులవుతారు. జాతకాలూ....మతాలూ కావు. అభిప్రాయాలు మేచ్ అవ్వాలి! మీ విషయంలో అదే జరిగింది" అన్నాడు.

"ప్రభూ! ఆరోజు హంసతో నీ పెళ్ళి జరిగిపోయి వుంటే ఎంతో బావుండేది" అంది భారంగా.

ప్రభు తల అడ్డంగా వూపి—

"లేదు మాయా! ఈ బాధంతా....చాలా బావుంది. నన్ను ప్రేమించి నప్పుడు నా హంస కూడా ఇంత బాధ అనుభవించిందా అనిపిస్తోంది. ఎంతో



ఆనీటిగా.... నెప్పిగా....మనసంతా చేదుగా....జీవితంలో వెలుతురంతా ఇంకిపోయినట్లుగా.... ఇంకా ఏదోగా వుంది. ఇదేనా ప్రేమంటే....?" అన్నాడు.

"ప్రభూ!" అంది ఆశ్చర్యంగా మాయ.

"తనని అత్యమానం చూడాలనీ, జాగ్రత్తగా చూసుకోవాలనీ అనిపిస్తోంది. రీజనింగ్ లేకుండా మాట్లాడుతున్నాననిపిస్తోందా?" అడిగాడు.

ఆమె కళ్ళల్లో నీళ్ళొచ్చాయి.

"ఎక్కడ ప్రేమ నిండి వుంటుందో అక్కడ రీజనింగ్....లాజిక్ వుండదు. అసలేమీ వుండదు. ప్రేమతప్ప ఇంకేమీ వుండదు" అంది.

"మాయా....ఆమెకి ఎదురుపడినప్పుడు నేను ఎంత ప్రేమిస్తున్నానో....చెప్పలేకపోతున్నాను. నాకు లవ్ లెటర్స్ రాయడం, అందరిలా కబుర్లు చెప్పడం రాదుగా?" అన్నాడు.

"ప్రేమించటానికి తెలివికాదు మనసు ప్రధానం—నువ్వు అవేమీ చెయ్యనప్పుడే నిన్ను గాఢంగా ప్రేమించింది....ఇప్పుడూ ప్రేమిస్తోంది.... ఆ ప్రేమమీద అహం అనే జలతారు ముసుగు కప్పుకుంది. అది ఎప్పుడో తొలగిపోతుంది. అప్పుడు నీ వైపు వస్తుంది....లవ్ మీన్స్ ట్రస్ట్!" ఆమె కళ్ళల్లో సన్నటి నీటి పొరని చూస్తూ అడిగాడు ప్రభు

"సిగరెట్ వుందా?"

• • • •

రంగు-రంగుల గులాబీలు గుచ్ఛాలుగా చూస్తుంటే ప్రభుకి హంస గుర్తొచ్చింది.

ఈ పువ్వంత స్వచ్ఛంగా—అమాయకంగా మొదటిసారి కలిసి నపుడు గుక్క తిప్పుకోకుండా మాట్లాడింది.

తనేం అన్నాడూ....తలుచుకుంటే నవ్వొచ్చింది.

'నువ్వెవరో....ఏమిటో నీకు తెలిస్తే చాలు....ఎదుటివాళ్ళు అర్థం చేసుకోలేకపోతే అది వాళ్ళ ప్రాబ్లెం....' అని ఇన్నాళ్ళూ అనుకుంటూ వచ్చాడు. కానీ....ఇప్పుడు ఒక మనిషి ఆలోచనలమీద ఇంత డిపెండ్‌గా అయిపోయాడేమిటి? హంస తనని ద్వేషించటం ఎందుకూ?

ఆమెని తను అంతగా బాధించాడా?

"సార్! వాట్ డూ యూ వాంట్ సార్? వినయంగా అపి అమ్మే గులాబిలంత మృదువుగా అడిగింది కౌంటర్‌లో అమ్మాయి.

"బొకే విత్ ఆల్ వైట్ రోజెస్" చెప్పాడు.

"ఆ రెడ్ రోజెస్ బొకే ఎంత మేడం....?" ఒక కుర్రాడు హ విడిగా వచ్చి అడిగాడు.

ప్రభు ఆ కుర్రాడ్ని పరీక్షగా చూశాడు.

తెల్లగా వున్నాడు. మూతిమీద అప్పుడే మొలిచిన నన్నని మీసం ఎడాలసెన్స్....అప్పుడే బొకే కొంటున్నాడు....అంటే తనకన్నా ఎని దేళ్ళముందే....

ప్రభుకి నవ్వొచ్చింది.

"త్రీ ఫిఫ్టీ రూపీస్" ఆ అమ్మాయి చెప్పగానే పర్సుతీసి మొత్తం డబ్బు కౌంట్‌చేసి—

"సారీ.... ట్వంటీ రూపీస్ తక్కువున్నాయి....రేపు ఎడ్జెస్ట్ చెయ్య వచ్చా?"

"సారీ! నో క్రెడిట్ ...." ఆ అమ్మాయి పువ్వులతో గుచ్చినం మృదువుగా చెప్పింది.



"ఓ...." ఆ అబ్బాయి బాధగా "ఇట్స్ ఆల్‌రైట్...."అని వెనక్కి తిరుగుతుంటే- "ఎక్స్‌క్యూజ్‌మీ జెంటిల్మన్...." అని భుజంమీద చెయ్యి వేసాడు ప్రభు.

ఆ అబ్బాయి కొత్త చిరాగ్గా ఏమిటన్నట్లు చూసాడు.

"ఆ ట్వంటీరూపీస్ నేనిస్తాను....తర్వాత రిటర్న్ చేద్దువుగాని" నవ్వుతూ డబ్బుతీసి అందించాడు.

ఆ అబ్బాయి మొహమాటంగా చూసాడు.

"గర్ల్ ఫ్రెండ్‌కేనా?" ప్రభు ఆ అబ్బాయితో చనువుగా అడిగాడు. ఆ అబ్బాయి సిగ్గుపడ్డాడు.

"ఔను సార్....అదిగో అక్కడుంది....ఈ బొకే చూసి కావాలంది. మెనీ మెనీ థాంక్స్ సార్....మీ ఎడ్రెస్ ఇస్తే రేపు రిటర్న్ చేసేస్తాను" డబ్బు అందుకుంటూ అన్నాడు.

ప్రభు తన కార్డ్ తీసి ఇచ్చాడు.

"వస్తాను సార్...." ఆ అబ్బాయి బొకేతో గర్వంగా నడిచాడు.

ప్రభు కూడా బొకేతో బయటకివెళ్ళి బైక్ స్టార్ట్ చేస్తుండగా ఆ అబ్బాయి అమ్మాయికి నాటకీయంగా బొకే ఇచ్చి చెయ్యి అందుకుని ముద్దు పెట్టుకోవడం కనిపించింది.

బైక్ స్టార్టు చేయబోతున్నవాడల్లా అలాగే ఆగి చూసాడు.

ఆ అమ్మాయి అందంగానే వుంది. మహా అయితే పదిహేడేళ్ళు వుండచ్చు.

గులాబీలు వాసన చూసి అంది—

"చాట్ తిందామా?"

ఆ అబ్బాయి చెప్పాడు- "నా దగ్గర డబ్బులులేవు....అప్పుచేసి మరీ ఇది కొన్నాను...."

"ఆ విషయం ముందే చెప్పచ్చుగా....ఈ బొకే ఎవరికైనా అమ్మేద్దామా?" అంది.

ఆ అబ్బాయి ఆమె మాట పూర్తిచేయకుండానే ఈడ్చి చెంపమీద కొట్టాడు.

ప్రభు స్టన్ అయిపోయాడు.

"నీకు ఇష్టమని గులాబీలు కొంటే....దాన్ని అమ్మేసి చాట్ తిందాం అంటావా?" కోపంగా అడిగాడు.

"నన్ను రోడ్డుమీద కొడతావా? నీ మొహం చూడను పోరా!" ఆ అమ్మాయి బొకే విసిరేసి ఏడుస్తూ వెళ్ళిపోయింది.

ఆ అబ్బాయి కిందపడ్డ బొకేని చేతుల్లోకి తీసుకుని దాని దుమ్ము వూదాడు.

ఇంకో హృదయం బద్దలయింది.

ఇంత దెబ్బ ఈ చిన్న మనసు ఎలా తట్టుకుంటుందీ....నాకే ఇంత బాధగా వుందే! అనుకున్నాడు.

ఆ అబ్బాయి బొకేతో ఆ అమ్మాయి వెనకాలే వెళ్ళాడు.

ప్రభు కూడా నెమ్మదిగా ఫాలో అయ్యాడు.

"స్వీటీ ఆగు...." ఆ అబ్బాయి పిలిచాడు.

"నేను ఆగను....నన్ను కొట్టావుగా?" కళ్ళు తుడుచుకుంటూ అంది.

"ఆగవే...." దగ్గరకెళ్ళి భుజంపట్టి తనవైపు తిప్పుకున్నాడు.

ఆ అమ్మాయి గట్టిగా అరుస్తోంది. "యూ ఇడియట్....స్టుపిడ్....రాస్కెల్."

ఆ అబ్బాయి ఆమెని చెట్టుచాటుకి లాగి తన పెదవులతో ఆమె పెదవుల్ని గట్టిగా మూసేసాడు.



'ఆమె చెప్పుతీసి కొడుతుందేమో' అనుకున్నాడు ప్రభు.

అతన్ని దూరంగా తోసేసి, "ఛీ....ఎవరైనా చూస్తేనో!" అంది.

అతను మళ్ళీ ముద్దుపెట్టుకున్నాడు.

ప్రభు నవ్వుకున్నాడు.

"It is a contraction of the mouth due to an enlargement of the heart. It is a course of procedure cunningly devised for the mutual stoppage of speech at a movement when words are superfluous."

వాళ్ళవైపు చూసాడు. ఇద్దరూ గువ్వల జంటలా నవ్వుకుంటూ వెళుతున్నారు.

ఎడాలిసెన్స్....తనెప్పుడూ అనుభవించని స్థితి!

అగ్గిపెట్టెలో దాచుకున్న ఆరుద్ర పురుగులో....అన్నం మెతుకులతో అంటించుకున్న కాగితం పతంగులో స్థానే....పెర్ఫ్యూమ్, రొమాంటిక్ నవలా, తనకు తెలియని లోకం.

తను ఇంత సులభంగా హంసతో వచ్చిన ప్రాబ్లెమ్ సాల్వ్ చేసుకోగలడా?

'When body chemistry matches'....అన్న కంప్యూటర్ వాక్యం గుర్తొచ్చింది.

పెళ్ళంటే ఒక మనిషితో మనంతట మనం కొత్తగా ఏర్పరుచుకునే బంధం.

దానికి సన్నని బలహీనమైన తాడుతో మూడు ముళ్ళు అవసరమా. కాదు. కనిపించని ఇనప సంకెలల్లాంటి అనుబంధం అవసరం.

మాయనీ, పీటర్‌నీ చూస్తుంటే వాళ్ళు చాలామంది జంటలలాగా ఆకర్షణ వల్ల కలిసి అవసరంవల్ల కాపురం చేస్తారనిపించలేదు. సిద్ధాంతాలవల్ల కలిసి అభిరుచులవల్ల దగ్గరై అనురాగంవల్ల కాపురం చేస్తారనిపించింది.

తోడు అనే పదానికి నిజంగా అర్థం తెలిసినవాళ్ళు.

ఒంటరితనం అనే స్థితిని పరిపూర్ణంగా అనుభవించిన వాళ్ళు!

"మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే" బొకే చేతిలో పెడుతూ మాయతో అన్నాడు ప్రభు.

"థాంక్యూ! పీటర్....ఇతను ప్రభు."

మాయ పరిచయం చెయ్యగానే పీటర్ ప్రభుని కౌగిలించుకున్నాడు.

"మీ గురించి మాయ చెప్పింది. ఇంతకాలం మాయకు మంచి ఫ్రెండ్‌గా వున్నందుకు థాంక్స్....ఇకముందు నన్ను కూడా మీలో ఒకడిగా చూడండి" అన్నాడు.

ఎక్స్‌ప్రెషన్ ఎంత అవసరమో ప్రభుకి పీటర్‌ని చూస్తే అర్థమైంది.

ఆలస్యంగా ఆఫీసునుండి వచ్చిన భర్తతో "ఏం....ఇప్పటికి ఇల్లు కనిపించిందా?" అనే భార్యకీ "ఐ లవ్‌యూ" అనే భార్యకీ ఎంత తేడా!

మాయకీ, పీటర్‌కీ వ్యతిరేకం.

తనకీ, హంసకీ వున్నంత వ్యత్యాసం!

పాపం....హంస ఏం చేస్తోందో?



తొలి ఉషస్సులలోని కిరణాలని పట్టి వాకిట్లో ముగ్గులుగా బంధించే హంసని....తను పిచ్చిది అనుకున్నాడు. ఆ పిచ్చిదానికోసమే ఇప్పుడు తహతహలాడుతున్నది.

హఠాత్తుగా ఆ సందడిలోనుండి లేచి బయటికెళుతున్న ప్రభుని చూసి వెనకాలే వచ్చింది మాయ.

"ప్రభూ!" అని పిలిచింది.

"నన్ను ఆపకు....అర్జెంటుగా హంసని చూడాలి!" అన్నాడు.

ఆమె నవ్వి- "బెస్టాఫ్ లక్!" అంది.

సూర్యుడు అస్తమిస్తున్నాడు....

పడవలొడ్డు చేర్తున్నాయి....

అలలు నిశ్శబ్దమౌతున్నాయి....

పక్షులు గూళ్ళు చేరుతున్నాయి....

జీవితం మలిపొద్దులో వుంది!

అయినా....నువ్వు రానేలేదు....'

హంస గడ్డిపూలతో ఆడుతూ ఆలోచిస్తోంది.

"అక్కా....అక్కా...." పిల్లలు దూరంనుండి పిలుస్తున్నారు.

ఆమె లేచి వాళ్ళవైపు వెళుతూ అనుకుంది.

అనుబంధాలు బూటకాలని దేవుడ్ని నిందించాను, ఈ బంధాలని ఏంటనను?

ఒక పసిపాప చెక్క కాలు ఈడ్చుకుంటూ వచ్చి గట్టిగా కౌగిలించుకుంది.

తెల్లని మాసుచీరలోంచి వచ్చే అమ్మతనపు సువాసనలని ముక్కునిండా పీల్చుకుంది.

"ఐస్‌క్రీమ్ తింటావా బుజ్జీ!" తల నిమురుతూ హంస అడిగింది.

"ఊహూ.... ఈ రోజులాగే రోజూ నువ్వు ఆఫీసుకెళ్ళకూడదు" అమాయకమైన అకాంక్ష బయటపెట్టింది బుజ్జి.

తనకేం కావాలనిపించినా ఆలోచించకుండా చటుక్కున బయట పెట్టేసే వయసు పసివయసు. తనకు ఏం కావాలనిపిస్తోందో చెప్పకుండా ఎదుటి వాళ్ళు తెలుసుకోవాలనుకునే వయసు.... యవ్వనం.... తనకేం కావాలని ఆశపడిందీ.... దొరికిందా? హంస ఆలోచనలో పడింది.

"హంసా.... తల్లీ...." గురూజీ దగ్గరకొచ్చారు.

"చెప్పండి గురూజీ!" అంది హంస.

"శ్రీశైలం దగ్గర కడుతున్న ఆశ్రమానికి చాలా నిధులొచ్చాయమ్మా! ప్రతి నెలా నేనే వెళ్ళి పర్యవేక్షిస్తున్నాను. ఈసారి ఇక్కడ కొన్ని అనుకోని పనులొచ్చాయి. అందుకని నిన్ను పంపించాలనుకుంటున్నాను. ఏం తల్లీ! వెళ్ళగలవా?"

వాత్సల్యపూరితమైన ఆ కానుకకి హంస ఎదురు చెప్పలేకపోయింది.

"ఎప్పుడు వెళ్ళాలి గురూజీ?"

"ఆదివారం బయలుదేరమ్మా!"

•     •     •     •

హంస హోటల్లో టిఫిన్ చేసింది.

సర్వర్ రాగానే అడిగింది- "ఇంకేం వద్దు, బిల్ తెచ్చెయ్" అతను లోపలికెళ్ళాడు.

హంస చుట్టూ చూస్తున్నదల్లా అలాగే ఆగిపోయింది.



ప్రభు చిన్నగా నవ్వి సర్వర్ తెచ్చిన ట్రేలో డబ్బు వుంచి లేచి వెళ్ళిపోయాడు.

హంస సర్వర్‌ని పిలిచి అడిగింది– "నా బిల్లేదీ?"

"ఇక్కడ కూర్చున్న సార్ కట్టేసారు మేడమ్" అన్నాడు.

"ఎందుకు తీసుకున్నావు.... ఇదిగో నా బిల్లు నేనే కడతాను. లేదా టిప్పుగా వుంచుకో!" ఆమె విసురుగా లేచి వెళ్ళిపోయింది. సర్వర్ డబ్బు చూస్తూ తల గోక్కున్నాడు.

రోడ్డు మీదకొచ్చి ఆటో ఆపి ఎక్కి ఇంటి ఎడ్రస్ చెప్పింది.

ఆటోలో వెళుతుంటే అద్దంలో పక్కన బైక్‌మీదొస్తున్న ప్రభు కనపడ్డాడు.

ఆమె తల తిప్పుకుంది.

ఆటో అతనికి డబ్బులిచ్చేసి లోపలికి వెళ్ళింది.

తార హంసని చూసి ఆనందంగా పలకరించింది. "ఏమిటీ! ఆశ్రమవాసిని ఇలా హఠాత్తుగా దయచేసింది?"

హంస ఆతృతలా కిటికీ దగ్గరకెళ్ళి తెరలు పక్కకి తొలగించి చూసింది. ప్రభు ఇంటి ముందున్న షాప్ దగ్గర సిగరెట్ తాగుతూ నిలబడటం కనిపించింది.

"ఏమిటి చూస్తున్నావ్?" తార దగ్గరకొస్తూ అడిగింది.

"ప్రభుని!" అంది.

"వాట్?!" తార కూడా పరదా తొలగించి చూసింది.

ప్రభు ఇటే చూస్తున్నాడు.

తార నవ్వుతూ పరదా వేసి అంది- "ఇలాంటి స్థితి చూసే గాలిబ్

అన్నాడు కదా. 'నేను వీ వాకిట కట్టినాను గృహము....ఇంకవైన నా ఇల్లెటో ఎరుగలేవె?"

హంస సీరియస్‌గా చూసింది.

"అతను నన్ను వెంబడిస్తున్నాడు, నా స్వేచ్ఛనీ, స్వాతంత్రాన్నీ హరిస్తున్నాడు. అసలు ఏమనుకుంటున్నాడు? ఇలా చేస్తే అతని మాట వింటాననా?" కోపంగా అంది.

"ఏం అనుకుంటున్నాడో పిలిచి అడిగేస్తే పోలా" అంది తార.

"వద్దు....వద్దు....." భయంగా అంది హంస.

"ఏం ఓడిపోతానని భయమా?" కవ్వించింది తార.

"మళ్ళీ ఈ రాగబంధాల్లో పడితే శాశ్వతమైన ఆనందాన్ని పోగొట్టుకున్నదాన్ని అవుతాను" అంది.

"ఏది శాశ్వతమైన ఆనందం?"

"ఆశ్రమంలో నా చిన్నారులు! గురూజీ నా మీద పెట్టిన బాధ్యతలు."

"పిచ్చిదానా! మనసు ఒకచోట పెట్టుకుని, ఇంకోచోట బలవంతంగా కాలం గడపాలనుకుంటున్నావా?" బాధగా అడిగింది.

"మధ్యలో వచ్చినవి మధ్యలోనే పోయి బాధని మిగులుస్తాయి.... అతను సూర్యుడు....దగ్గరకొస్తే దహించుపోవడం తప్ప ఏమీవుండదు" హంస పట్టుదలగా అంది.

"ఒకసారి లోపలికి పిలుస్తాను అతన్ని" పరదా తీసి చూస్తూ అంది తార.



"నేను వెళ్ళాక పిలుచుకో" అంది హంస.

"ఛ! అలా చూసీ పిలవకపోవడం మర్యాద కాదు. అతను మనకి శత్రువేం కాదు" తార బయటకి వెళ్ళింది.

ప్రభు సిగరెట్ క్రింద పారేసి ఇంకోటి వెలిగిస్తుండగా తార పిలిచింది.

"ప్రభుగారూ!"

అతను తలెత్తి చూసాడు.

"లోపలికి రండి" ఆమె పిలిచింది.

అతను దగ్గరగా వచ్చి అన్నాడు– "నో....థాంక్స్!"

"అలా ఎంతసేపు బయటే నిలబడి చూస్తారూ?" తార అడిగింది.

"ఫరవాలేదు....చూడాలనిపించినంతసేపు చూస్తాను."

"చాలా?" విస్మయంగా అడిగింది.

"చాలదు....ఆమెనే చూస్తూ వుండాలనిపిస్తోంది....అసలు వేరే పనేదీ చెయ్యాలనిపించడం లేదు...ప్రపంచం అంతా ఆమే అయిపోయింది. మీ స్నేహితురాలు మొదట నన్ను ప్రేమించానందిగా....ఇలా ఆమెకు అప్పుడు అనిపించలేదా? అలా అనిపించకపోతే దాన్ని ప్రేమని ఎందుకు అందీ? వెళ్ళి నేను అడుగుతున్నానని చెప్పి అడగండి!" అతను వెనక్కి తిరిగి వెళ్ళి బైక్ స్టార్ట్ చేసుకుని వెళ్ళిపోయాడు.

తార అతని బాధని అర్థంచేసుకున్నట్లు నిట్టూర్చి ఇంట్లోకి వచ్చింది.

"ఏం అంటున్నాడూ?" హంస కోపంగా అడిగింది.

తార అతను అన్నది చెప్పింది.

"అప్పుడు తనకి ఇలా నన్ను చూడని క్షణం వ్యర్థం అనిపించ లేదా? మరి అనిపించకపోతే దాన్ని ప్రేమని ఎందుకు అందీ....అని అరి గాడు" అంది.

హంస కళ్ళనిండా నీళ్ళొచ్చాయి.

"ఎంత బాధపడ్తున్నానో....ఈ గుండెని అడిగితే తెలుస్తుంది. అతనిది ప్రేమకాదు అబ్‌సెషన్! ఏది చేసినా ఉన్మత్తతతో చేస్తాడు....ఒక వేళ నేనే ఇలా నిన్ను చూడని క్షణం వుండలేను అంటూ అతని ఆఫీసు ముందు పహారా కాస్తే....నాకు పిచ్చి అని వుండేవాడు....ప్యూన్‌చేత వెళ్ళ గొట్టించేవాడు. లేదా పోలీస్‌రిపోర్టు ఇచ్చుండేవాడు....ఇప్పుడు నేనలా చెయ్యలేననే తన ధైర్యం....మేల్ ఈ గోయిజమ్! తను కావాలనుకున్నది తనకి దక్కాలనే మొండి పట్టుదల....అంతే! ఇది ప్రేమకాదు....ప్రేమ కాసించదు....తనలో తనే దహించుకుపోతుంటుంది! అతన్ని నమ్మకు....ఒక వేళ నేను నమ్మి అతని కోసం పరిగెత్తే....ఇది కూడా అనుభవించేస్తే పోలా అని ప్రేమించాను. సీరియస్‌గా తీసుకున్నావా....తీసుకున్నా అది నీ ప్రాబ్లెం....నాకేం సంబంధం లేదు అనేసేటంత మెటీరియలిస్ట్! పసిపిల్ల వాడి చెంపమీద కన్నీటిచార చూడలేని సున్నిత మనస్కుడనుకున్నాను....కానీ దగ్గరకెళ్ళి చూస్తే పువ్వులాంటి మనసుని ఛిద్రం చేసెయ్యగల వజ్ర కఠినుడని తెలిసింది!"

తార అందుకుని అంది "హంసా....అతనికి నాటకాలు తెలీవు! నిజంగానే నిన్ను ప్రేమిస్తున్నాడుట. ఎంత బాధపడ్తున్నాడో పాపం!"

"పడనీ....నేనెంతగా ఏడ్చానో....ఓదార్చేవాళ్ళు లేక ఈ గుండె ఎంత బండబారిపోయిందో నేను ఎన్నడైనా ఎవరితోనైనా చెప్పుకున్నానా? అన్నీ మనం అనుకున్నప్పుడే దొరకాలి అనే స్వార్థం వదులుకోవాలి....ఇతరులవైపు నుండి ఆలోచించగలిగే హృదయసంస్కారం కావాలి....అతనికి నా వైపునుండి ఆలోచించడం ఇంకా రాలేదు."



హంస కళ్ళు తుడుచుకుని బ్యాగ్ తీసుకుంది.

"ఆగవే....కాసేపుండు" అంది తార.

"ఎక్కడా వుండాలని లేదు....నన్ను వెళ్ళనీ!"

హంస బయలుదేరింది.

• • • •

ప్రభు ఇంట్లోకి రాగానే ఆదిలక్ష్మి ఎదురొస్తూ అంది. "నీకేదో ఉత్తరం వచ్చిందిరా....ఈ దేశంది కూడా కాదు!.... కవర్ చూస్తే తెలిసింది!"

ప్రభు అందుకుని లోపలకి నడిచాడు.

"ఎక్కడికెళ్తున్నాడే వాడూ....ఒక ముద్ద అన్నం తిని వెళ్ళమను" అంది ప్రభు బామ్మ.

ఆవిడని ఈమధ్యే సీతారామయ్య తమ్ముడు వెంటబెట్టుకుని వచ్చాడు, ఆదిలక్ష్మి అత్తగారిని చూడాలనుంది అని ఉత్తరం రాయడంవల్ల.

"వాడలా చెప్పినమాట వినేరకం కాదులెండి!" ఆదిలక్ష్మి నిట్టూరుస్తూ అంది.

"పిల్లల్ని చిన్నప్పటినుండే చెప్పుచేతల్లో పెట్టుకోవాలి! ఇలాగేనా పెంచడం?" అందావిడ.

"అమ్మా....ఊరోక్క" అన్నాడు ప్రభు బాబాయ్ గోపాలం.

ఆదిలక్ష్మి మాత్రం ఆవిడ మాటలకి కోపం తెచ్చుకోకుండా "అవును. ఇలా పెంచాల్సింది కాదు!" అంది.

గోపాలం వదినని ఓదారుస్తూ "మన ప్రభుకేం తక్కువ వదినా! ఈ వయసు మగపిల్లల్లో వుండే ఒక్క దుర్వ్యసనం కూడా లేదు!" అన్నాడు.

"ఈ వయసు పిల్లల్లా పెళ్ళిమాట కూడా తలపెట్టడం లేదుగా! అదే నా బాధ!" అంది బామ్మ.

గోపాలం లేచి ప్రభు గదిలోకి వెళ్ళాడు.

ప్రభు సీరియస్‌గా ఉత్తరం చదువుతున్నవాడల్లా తలెత్తి "రా బాబాయ్!" అన్నాడు.

"సిగరెట్ వుందిట్రా?" గోపాలం అడిగాడు.

ప్రభు తీసి అందించాడు.

"అమ్మా, నాన్నా నీ గురించే బెంగపడుతున్నార్రా!" అన్నాడు గోపాలం.

"ఎదురుగా వుంటే అస్తమానం నా పెళ్ళిధ్యాసే వాళ్ళకి! అందుకే దూరంగా వెళ్ళిపోవాలనుకుంటున్నాను బాబాయ్!" అన్నాడు.

"దూరంగానా?" సిగరెట్ తీసి పట్టుకుని అడిగాడు గోపాలం.

"మంచి ఆఫర్ వచ్చింది. అమెరికా వెళ్ళిపోదామనుకుంటున్నాను. అదే ఈ ఉత్తరం. మా పాత బాస్ అక్కడో కంపెనీ పెట్టాడు. దానికి ఇన్‌ఛార్జ్‌గా రమ్మంటున్నాడు" అన్నాడు.

"పెళ్ళిచేసుకుని వెళ్ళరా!" అన్నాడు గోపాలం.

"ఈ జన్మకి ఆ చాప్టర్ లేదనుకుంట బాబాయ్....ఈ సంగతి ఇంట్లో వాళ్ళకి నువ్వే చెప్పెయ్. వాళ్ళు తర్జనభర్జనలుపడి సర్దుకున్నాకా అప్పుడు పిలు....బయటకొస్తాను" అన్నాడు.

"అయితే వెళ్తున్నావా?" అడిగాడు గోపాలం.

"వుంది ఏం చెయ్యాలి గనక!" అన్నాడు ప్రభు.



ప్రభు ఆ మాట చెప్పగానే అదిలక్ష్మి కంటతడి పెట్టుకుని "నిన్ను చూడకుండా నేను వుండలేనురా నాన్నా!" అంది.

ప్రభు నవ్వుకున్నాడు.

"ఎందుకురా ఆ నవ్వు?" ఉక్రోషంగా అడిగింది.

"నేను హంసని చూడకుండా వుండగలిగినప్పుడు.... ఎవరైనా ఎవరినైనా చూడకుండా వుండగలరు...." అన్నాడు.

"ఇక్కడ ఏం తక్కువైందనిరా?" తండ్రి అడిగాడు.

"హంసని చూడకుండా.... కలుసుకోకుండా....ఆమె నాకేమీ కాదని తెలిసీ....ఇక్కడ వుండడం కన్నా....దూరంగా వుండడమే మేలు నాన్నా!" అన్నాడు.

ఆరోజు అచ్చంగా హంసకూడా ఇలాగే అని అమెరికా ప్రయాణం అయింది. అప్పుడు నీకా బాధ తెలియలేదు" నిష్ఠూరంగా అంది ఆదిలక్ష్మి.

"ఒద్దుఒద్దన్న పిల్ల నీకెందుకురా? మన మంగతాయార్ని చేసుకునుంటే ఈపాటికి ఓ పిల్లాడు కూడా పుట్టుండేవాడు!" అంది దవడలు కొడుతూ బామ్మ.

"ఎదురింటి నాయర్ పెద్ద భార్యని చేసుకునుంటే నలుగురు పుట్టుండేవారు....ఒకేసారి!" కోపంగా అంది ఆదిలక్ష్మి,

"విన్నావుట్రా నీ పెళ్ళాం.... పెద్దంతరం, చిన్నంతరం లేకుండా మాట్లాడేస్తోందీ—నన్ను రమ్మన్నది ఇందుకా?" బామ్మ రుసరుసలాడింది.

"ఇంత తొందరగా నీకు మేటర్ తెలుస్తుందనుకోలేదు....యూ ఆర్ జీనియస్!" గొణిగాడు సీతారామయ్య.

"నా కొడుకు పరాయిదేశం పోతున్నాడని నేను దిగులుపడ్తుంటే మధ్యలో ఆ మంగతాయారు ఊసెందుకుటా?" మూతి తిప్పింది ఆదిలక్ష్మి.

"ఇప్పుడు తెలిసొచ్చిందా.... కొడుకులు దూరమైతే ఎంత బాధగా వుంటుందో?" చెప్పి పొడిచింది బామ్మ.

"విన్నావా గోపాలం.... మీ అమ్మగారి సూటీపోటీ మాటలు!" ఆదిలక్ష్మి మరిదిని అడిగింది.

ప్రభు అక్కడినుంచి తప్పుకుంటుంటే సీతారామయ్య అన్నాడు. త్వరపడి నిర్ణయాలు తీసుకోకురా!"

"తీసుకోను.... హంసని ఒకసారి అడిగాకే నిర్ణయం తీసుకుంటా" అన్నాడు ప్రభు.

* * * *

"ఏమిటి అంత అర్జెంటుగా మాట్లాడాల్సిందీ?" అడిగింది హంస.

"నాకు అమెరికాలో జాబ్ వచ్చింది."

"కంగ్రాట్స్!"

"నేను నిన్ను చివరిసారిగా అడిగి వెళదామని వచ్చాను. నన్ను పెళ్ళి చేసుకుంటావా?"

"ఇప్పుడు కూడా నన్ను ప్రేమిస్తావా అని అడగలేదు మీరు. ప్రేమ మీద నమ్మకం మీకేకాదు.... నాకూ పోయింది. వెళ్ళి.... మీకు తగిన పిల్లని చూసుకుని పెళ్ళిచేసుకోండి."

హంస వెళ్ళిపోయింది.

ప్రభుకి ఒక్క ఉదుటున వెళ్ళి ఆమెని గట్టిగా లాగి రెండు చేతుల్తో ఆమె మొహాన్ని దగ్గరకి తీసుకుని ముద్దుపెట్టుకుని "ఇప్పుడూ అదే మాటంటావా?" అని అరవాలనిపించింది. కానీ అది బాగా రద్దీగా వున్న హోటల్ కావడం మూలాన అలా చెయ్యలేకపోయాడు.



"ఆలోచించుకో!" అన్నాడు.

"నిర్ణయాలు మార్చుకోవడానికి ఒకప్పటి అమాయకపు హంసని కాదు!" ఆమె విసురుగా అనేసి లేచి వెళ్ళిపోయింది.

"హంసా...." గట్టిగా పిలిచాడు ప్రభు.

ఆమె ఆగలేదు.

అతను ఎంతో బాధని నొక్కిపెడ్తున్నవాడిలా గుండె చేత్తో నొక్కిపట్టుకున్నాడు.

"ఆడపిల్లలు ఇంత ఫూలిష్‌గా ఎందుకుంటారో" మరోసారి అనుకున్నాడు చాలా రోజుల తర్వాత.

* * * *

"అయితే అమెరికా వెళ్ళిపోడం నిజమేనన్నమాట!"

ప్రభు సర్దుకుంటున్న సామాన్లు చూస్తూ అంది మాయ.

అతను గంభీరంగా కనిపించాడు.

"ఓడిపోయి వెళుతున్నావా?" అడిగింది.

"గెలిచి వెళుతున్నాను. నెలరోజులుగా హంసని చూడకుండా వుండగలిగాను."

"తలుచుకోకుండా వుండగలవా?"

"ఒక్కసారి చెంప పగలకొట్టి ఎందుకింత మూర్ఖంగా ప్రవర్తిస్తున్నావని అడగాలని ప్రతి నిముషం అనుకున్నాను. అనుకుంటూనే వున్నాను."

"సరే.... వెళితే మళ్ళీ ఇప్పట్లో రావుగా.... ఆ పనేదో చేసే వెళ్ళకూడదూ!" నవ్వుతూ అంది మాయ.

"సిగరెట్ వుందా?" చేస్తున్న పనాపేసి అడిగాడు.

"సారీ బాస్.... పెళ్ళయ్యాక మానేశాను."

"ఏం....ఆడవాళ్ళు సిగరెట్లు తాగకూడదని పీటర్ చెప్పాడా?"

"అవును. పుట్టే పిల్లలకి మంచిది కాదుట."

ప్రభు ఆశ్చర్యంగా చూసాడు ఆమె కడుపువంక.

మాయ నవ్వింది. "ఈ పని మేమే చెయ్యాలిగా మరి!" అంది.

మాయ జీన్స్ కాకుండా చుడీదార్ ఎందుకు వేసుకుందో ప్రభు అర్థమైంది.

"పీటర్ హేపీనా?" అడిగాడు.

"ఎగిరి గంతులేస్తున్నాడు" అంది.

"నాకూ వెయ్యాలనుంది....హంసని ఇలా చూసి....మొండిది.... ఏం చేస్తాం?" చిరాగ్గా అన్నాడు.

"పీటర్ ఎదురుచూస్తుంటాడు. నేను వెళ్ళాలి. ఎయిర్ పోర్ట్‌లో కలుద్దాం....బై" మాయ లేచొచ్చి ప్రభు తల నిమిరింది.

"బ్రతకటానికి కొన్ని ఎక్స్‌ప్రెషన్స్ నేర్చుకోవాలిగా....తప్పదు వెళ్ళు....వెళ్ళి హంసని లాగి చెంపమీద...." అని ఆపేసింది.

ప్రభు సీరియస్‌గా చూశాడు.

"ఒక ముద్దు పెట్టు....తిడితే దాన్ని పెదవులమీదకి ట్రాన్స్‌ఫర్ చెయ్యి....వస్తా!" అని వెళ్ళిపోయింది.

ప్రభు ఆమె వెళ్ళాక సిగరెట్ వెలిగించాడు.

మొదటిసారి హంసని చూసినప్పుడు అమాయకత్వం అనుకున్నాడు.

రెండవసారి....మూర్ఖురాలనుకున్నాడు.

తర్వాత....లోకం తెలియదు అనుకున్నాడు.



చివరికి చాలా మంచిది అనుకున్నాడు.

ఇప్పుడు....ఆమె లేని జీవితం శూన్యం అనుకుంటున్నాడు.

ఇదంతా తనని కాదన్నందుకు కలిగిన ఆకర్షణా? లేక ఆమెలోని అందమా?

కాదు....ఆమెలోని మంచితనం గుబాళిస్తున్న సౌరభం. దాన్ని అనువిత్యం ఆస్వాదించాలనే కోరిక!

మంచికి వున్న శక్తి మరిక దేనికి లేదు!

పిల్లల్నీ, పువ్వుల్నీ ప్రేమించే మనసు దేన్నీ ద్వేషించలేదు.

ఆమె కోపంలో కూడా తనపట్ల కరుణ వుంది. ఆమె విరహంలో కూడా వేడికన్నా ఎక్కువ చల్లదనం వుంది.

హంస బావుంటుంది. తెల్లగా, నాజూగ్గా, అరవిరిసిన గులాబీలా, మంచు తడిసిన మల్లెలా, సుకుమారంగా, వెన్నెల బొమ్మలా అహ్లాదంగా వుంటుంది

అంతకన్నా అందమైన అమ్మాయిల్ని తను వేలసంఖ్యలో చూస్తుంటాడు. కానీ ఏనాడూ ఇంకోసారి వాళ్ళ గురించి ఆలోచించాలనిపించలేదు.

హంస గురించి ఆలోచించాడు.

బహుశా....ఎక్కడో....ఎప్పుడో ఒక మనిషి మనని ఇలా ఆలోచింప చెయ్యటానికి పుడతారు. వాళ్ళ గురించి అదే పనిగా ఆలోచిస్తాం. దాన్నే స్పందన అంటారు.

వెన్నెల, పిల్లగాలి, కొబ్బరాకు గలగలా, కన్నెపిల్ల వాలుచూపు గురించి ఎవరైనా మాట్లాడితే 'పాపం....మానసికంగా వీక్' అని నవ్వుకునే తనని వీటి గురించి ఆలోచించేలా చేసింది.

స్త్రీ తలుచుకుంటే ఏదైనా చేస్తుంది.

తలుచుకోకపోతే ఎవ్వరం ఏమీ చేయించలేము.

ఆ రాత్రంతా హంస వచ్చి మంచం చివర్న కూర్చుని కబుర్లు చెప్తూ మాట్లాడుతున్నట్టే వుంది.

ఎక్కడో దూరం నుండీ సుప్రభాతం వినిపించగానే లేచి కూర్చున్నాడు.

వేకువఝాములో చీపుర్ల శబ్దం కూడా మంచి లయగా వుంటుంది. వాటికి జోడు మేళం సైకిళ్ళమీద పాలడబ్బాల శబ్దం.

"ఇంత ప్రొద్దుటే ఎక్కడికిరా?"

ముగ్గు పెడుతున్న ఆదిలక్ష్మి అడిగింది.

"హంసని ఒకసారి చూసొస్తాను. జీవితంలో ఇంకెప్పుడూ మళ్ళీ చూడను బహుశా!" అని వెళ్ళిపోయాడు.

ఆవిడ ఆ రోజు కళ్ళాపు కన్నీళ్ళు కలిపి జల్లింది.

• • • •

"హంస కోసం వచ్చావా?" గురూజీ ప్రభుని పరీక్షగా చూస్తూ అడిగాడు.

"అవును. రేపు నేను ముంబై వెళుతున్నాను. అక్కడినుండి దేశం విడిచి వెళ్ళిపోతాను. ఇంకెప్పుడూ కలుసుకోనని చెప్పండి. ఒక్కసారి చూసి వెళ్ళిపోతాను....ప్లీజ్!" అన్నాడు.

గురూజీ గడ్డం నిమురుకుని-

"అయ్యో....ఎంతపని జరిగిందీ! నువ్వు తెల్లవారగానే వెలుగుతో వచ్చావు....కానీ చీకటితోనే హంస శ్రీశైలం వెళ్ళిపోయింది" అన్నారు.

"చీకటితోటా....ఎంతసేపయిందీ?" ఆతృతగా అడిగాడు ప్రభు.

"ఓ గంట్రకితం. నాలుగింటికే బయలుదేరింది."

ఆయన ఇంకా మాట పూర్తిచెయ్యకుండానే ప్రభు "థాంక్స్" అని వరుగుతీశాడు.

• • • •



I believe it is the nature of people to be heroes given a chance.

• • • •

ప్రభు మనసులో హంసని కలిసి వీడ్కోలు చెప్పాలనే ఒకే ఒక కోరిక అతని బైక్‌ని వేగంగా పరుగులు తీయిస్తోంది.

ముందుగా వెళుతున్న బస్సులో కిటికీ దగ్గర హంస అరసెకను కనిపించి మాయమయ్యే మంచు ముత్యంలా కనిపించింది.

అతని మనసంతా ఆమే నిండిపోయింది. జ్ఞాపకాలు నిండి....పొంగి పొర్లుతున్నాయి.

బాధలో ఆనందం వుందీ?

తామరాకు మీద కన్నీటి బిందువు కూడా కదలక నవ్వుతూ కూర్చుంటుంది. ఆ శోభకి బాధే చిన్నబోయి కలకలమని నవ్వుతుంది.

బస్సు కంటిచూపుకి అందనంత దూరం వెళ్ళిపోయింది. కాసేపటికి ఒంపు తిరిగి మాయమైంది.

ప్రభు మొహం అంతా స్వేదం నిండుకుంది. అతనికి తెలుసు గమ్యం....హంసని అతను కలుసుకుంటాడు. మార్గమధ్యంలో కాకపోతే మార్గం చివర కలుసుకోవడం మాత్రం తప్పదు.

అతని హృదయంతో బైక్ పోటీపడలేకపోతోంది.

సడెన్‌గా ఆగిపోయింది.

టైరు పంక్చర్....ప్రభు విస్మయంగా దిగి ఈడుస్తూ దూరమై పోతున్న బస్సుని చూశాడు.

చిన్నప్పుడు చదివిన 'ట్రాష్' అని నవ్వుకున్న రాక్షసి పక్షి రాకుమారిని ఎత్తుకుపోవడం గుర్తొచ్చింది.

పట్టుదలని పెదవితో బిగపట్టి ముందుకి కదిలాడు.

దూరంగా కనిపించాడు గాలిగొట్టంతో మెకానిక్....ఆ క్షణంలో మాత్రం అతను మాసిపోయిన అంగీతో వున్న దేవదూతలా కనిపించాడు.

ప్రభు గాలి కొట్టించుకుని ఇచ్చిన వంద కాగితంవైపు విచిత్రంగా చూస్తూ—

"సార్....సార్....చిల్లరలేదా?" అడిగాడు.

"ఉంచు....జేబులో ఇంకా వుంటే ఇచ్చేవాడ్ని. ఎంతున్నా ఇచ్చేసే వాడ్ని....థాంక్స్!" అతని చేతిని ముద్దుపెట్టుకుని ముందుకు కదిలాడు.

ఆ కుర్రాడు ప్రభుని పిచ్చోడు అనైనా అనుకునుండాలి. లేదా ఎవరో ప్రేమికుడు అనయినా అనుకునుండాలి.

కానీ సంతోషంగా చెయ్యి వూపాడు.

• • • •

ప్రభు ఉల్లాసంగా ఈలపాట పాడుతూ స్పీడ్‌గా టర్న్ తిరిగిన వాడల్లా షాక్ తిన్నట్లు ఆగిపోయాడు.

ఆ దృశ్యం భయంకరంగా వుంది.

అప్పటిదాకా పసిపిల్లల నవ్వులతో, పెద్దవాళ్ళ సరదాలతో సాగిపోతూ అందంగా కనిపించిన ఆ బస్సు మంటల్లో కాలిపోతోంది.

"నో....నో...." పెద్దగా అరుస్తూ, బైక్ వదిలేసి పరిగెత్తాడు ప్రభు.



ఆ బస్సులో హంస వుంది. మంటల్లో కాలిపోతోంది. అతని మెదడంతా మొద్దుబారిపోయింది.

బస్సు దగ్గరకి పరిగెత్తాడు.

ప్రయాణీకులు 'హెల్ప్....హెల్ప్' అని పేనిక్‌గా అరుస్తూ ఎమర్జెన్సీ డోర్‌ని తియ్యడానికి ప్రయత్నిస్తున్నారు.

ఆ పని చెయ్యాల్సిన డ్రైవర్ స్టీరింగ్‌మీద తల వాల్చేశాడు. అతని శరీరంలో ప్రాణం అప్పటికే ఎగిరిపోయినట్లుంది.

ప్రభు ఆ స్థితిలో చుట్టూ చూశాడు. ఒక గ్రెనేట్ రాయి కనిపించింది. దానితో ఎమర్జన్సీ డోర్‌ని బలంగా విరక్కొట్టాడు.

బస్సుకి ఒక పక్కంతా దహించుకుపోతోంది.

హంస అటువైపు లేదుకదా! అన్న ఆలోచనకే అతనికి భయం వేసింది.

డోర్ విరిగిపడగానే కట్ట తెంచుకున్న ప్రవాహంలా జనం కిందకి దూకుతున్నారు.

ప్రభు వాళ్ళని తప్పించుకుంటూనే "హంసా....హంసా...." అని అరుస్తూ పైకి బస్సులోకి ఎక్కాడు.

దారుణంగా కాలిపోయినవాళ్ళు పెడబొబ్బలు పెడ్తున్నారు.

"హంసా....హంసా...." అతని మనసులో ఆమెని రక్షించుకోవాలన్న ఒకే ఒక ఆలోచన.

ఒక పసిబాలుడి ఏడుపు వినిపించింది. మంటలమధ్య తల్లి ఒడిలో వున్నాడు. ఆమెకి స్పృహ తప్పుతోంది.

ప్రభు అటు చూడగానే "అన్నా....నా బిడ్డని కాపాడు...." అంది.

ప్రభు బాబుతోపాటు, ఆమెనీ ఎత్తుకున్నాడు. సురక్షితంగా కింద వాళ్ళ సాయంతో దింపాడు.

ఒకతను సెల్‌లో పోలీస్‌లకి అగ్నిప్రమాదం గురించి చెప్తున్నాడు.

ప్రభు ఇంకో కదలలేని వృద్ధుడ్నీ, ఒక గర్భిణీ స్త్రీని కిందకి దింపాడు.

షర్ట్ వెనకాతల వెచ్చగా వుంది. ఆలోచించలేదు. భగభగ మండుతున్నదాన్ని బలంగా చించి గిరాటేసాడు.

"హంసా....హంసా...." వెతుకుతూ ఇంకా లోపలకి వెళ్ళాడు.

"ఇక్కడ....ఇక్కడ...." హంస గొంతు వినిపించింది."

ఆమె రెండు సీట్ల మధ్య పడుకుని వుంది. కాళ్ళమీద మండుతున్న సీటు కనిపించింది,

"లేచిరా...." అరిచాడు.

"ఇక్కడొక బాబున్నాడు. నేను లేవగానే....ఈసీటు వాడిమీదపడిపోతుంది" ఏడుస్తూ అంది.

ఆ బాధని భరిస్తూ, కాలిపోతూ కూడా వెనక్కి జేర్లగిలబడకుండా ఆమె ఆ పసివాడ్ని రక్షించడానికి తాపత్రయపడుతోంది.

"దేవుడా....నువ్వనేవాడివుంటే మానవత్వాన్ని కాలిపోనివ్వక. కాపాడు...." అనుకున్నాడు ప్రభు.

రెండు చేతులవైపూ ఓసారి చూసుకుని నిప్పులకుంపటిలాంటి దాన్ని ఎత్తి పక్కన పడేసాడు.

హంసకి ఒక్కసారిగా లేవడం చాలా కష్టమైంది.



లేచి పెద్దగా మూలిగి పడిపోబోయింది.

ప్రభు భుజం అందించాడు.

"బాబు...." అంది.

"త్వరగా దూకెయ్. క్షణం కూడా ఆలస్యమే" చెపుతూనే బాబుని భుజాన వేసుకున్నాడు.

కింద వాళ్ళమ్మ వాడు కనిపించక గగ్గోలు పెడుతోంది.

మొత్తం నలభై ఆరుమందిలో ఇద్దర్ని మాత్రం కాపాడలేకపోయారు. డ్రైవరు హార్ట్‌ఎటాక్‌తో పోయుంటాడు.

ఇంకో పెద్దావిడ తలకి దెబ్బ తగిలి పోయింది.

* * * *

ఆ ప్రదేశం అంతా అంబులెన్స్‌లతో, ఫైర్‌వర్లతో, పోలీసులతో, ప్రెస్‌రిపోర్టర్లతో చాలా గందరగోళంగా తయారయింది.

"హంసా....హంసా...." ప్రభు హంసని ఒళ్ళోకి తీసుకుని ఆత్రంగా పిలుస్తున్నాడు.

ఆమె కళ్ళు తెరవడానికి ప్రయత్నిస్తూనే స్పృహ తప్పిపోయింది.

"ఇతనే....ఇతనే మమ్మల్నందర్నీ ఆ ఎమర్జెన్సీ డోర్ బద్దలుకొట్టి కాపాడింది" సెల్‌ఫోన్ అతను రిపోర్టర్లకి చూపించాడు.

అందరూ ప్రభు చుట్టూ మూగిపోయారు.

"మీరింత సాహసం ఎలా చెయ్యగలిగారు?"

"మీకు ఆ నిమిషంలో ఏమనిపించింది?"

"మీకు చిన్నప్పటినుండీ సాహసాలు అలవాటా?"

"షటప్....ముందు హంసని హాస్పిటల్‌కి పంపించనీయండి—పక్కకి తప్పుకోండి" ప్రభు అరిచాడు.

"సార్....ఈవిడ....మీకు....?"

ప్రభు అడుగుతున్న అతని కాలర్ పట్టుకుని వేలు చూపిస్తూ అన్నాడు.

"ఇంకొక్క ప్రశ్న వేసినా వూరుకోను....ఆమెని అంబులెన్స్‌లో చేర్చడానికి సహాయపడండి."

అతని కళ్ళల్లో ఎరుపుజీర చూసి అందరూ వెనక్కి తగ్గారు.

* * * *

"ఒసేవ్....అదీ....ఇలారా....తొందరగా...."

టీవీ చూస్తున్న సీతారామయ్య కేకలు పెట్టాడు.

"ఏమిటండీ...." అంటూ ఆదిలక్ష్మి వంటింట్లో నుండి వస్తూ అంది.

"వాడు అచ్చు మనవాడిలా లేడూ?" అడిగాడు తెరవైపు చూపిస్తూ.

ఆదిలక్ష్మి అటు చూసి ఆనందంగా "అవునండీ....మనవాడిలా కాదు- మన ప్రభే" అంది.

న్యూస్‌రీడర్ బస్సుని రక్షించిన సాహస యువకుడు అంటూ ప్రభుని చూపిస్తూ బస్సులో అగ్నిప్రమాదం ఏర్పడడం....డ్రైవర్ మరణించడం....అటుగా వెళుతున్న ఓ యువకుడు సమయస్ఫూర్తితో ఎమర్జెన్సీ డోర్ ఓపెన్‌చేసి నలభై నాలుగు నిండు ప్రాణాల్ని ఎలా రక్షించాడన్నది వివరంగా చెప్పింది.

సీతారామయ్య భార్యతో "హంస కోసం వెళ్ళాడన్నావు కదే....శ్రీశైలం రోడ్డుమీద ఎందుకున్నాడు?" అన్నాడు.



"అదే నాకూ అర్థంకావడంలేదండీ!" అందావిడ.

గోపాలం పెద్దపెద్దగా పిలుస్తూ లోపలకొచ్చాడు. అతని చేతిలో పేపరుంది.

"అన్నయ్యా....ఈవెనింగ్ ఎడిషన్ పేపర్లో మన ప్రభు ఫోటో పడింది....వీడు నిజంగా హీరోనే అన్నయ్యా!" అన్నాడు.

ఆదిలక్ష్మి, సీతారామయ్య గోపాలం చేతిలోంచి పేపర్ లాక్కుని చూసారు.

"ఒక యువకుడి సాహసం....నలభైనాలుగు నిండు ప్రాణాలు రక్షించిన వైనం" అన్న హెడ్డింగ్" వుంది.

"ఇందుకా....వీడు ఇంత ప్రొద్దుటే వెళ్ళాడూ?" అంది అంతా విన్న బామ్మ.

"ఇంకా నయం. వీడే ఆ ప్రమాదం సృష్టించాడన్నారు కాదు" అంది ఆదిలక్ష్మి.

సీతారామయ్య తృప్తిగా "వీడు క్రికెట్ ప్లేయరో, సినిమా యాక్టరో అవలేదన్న కొరత తీరిపోయిందే" అన్నాడు.

"ఇంతకీ మనవాడు ఎక్కడున్నాడండీ?" కంగారుగా అడిగింది ఆదిలక్ష్మి.

"అవును....వీడు ఇంటికి రాలేదేమిటే చెప్మా" అనుకున్నాడు సీతారామయ్య.

* * * *

ఆస్పత్రిలో హంసకి అప్పుడే స్పృహ వచ్చింది.

తార ఆమె తల నిమురుతూ "నీకేం కాలేదే- అంతపెద్ద ప్రమాదం కళ్ళారా చూడడంవల్ల షాకయ్యావు" అంది.

"అందరూ...." అంది భయంగా హంస.

తార నవ్వుతూ "మీ హీరోవల్ల అందరూ రక్షింపబడ్డారు....ప్ర అవకు" అంది.

"తల్లీ....హంసా" అంటూ రామనాథం పరిగెత్తుకొచ్చాడు.

హంస తండ్రిని ఆశ్చర్యంగా చూస్తూ లేచి కూర్చుంది.

రామనాథం చిన్నపిల్లాడిలా హంసని దగ్గరకి తీసుకుని వెక్కివెక్కి ఏడ్చాడు.

"నాకు ఇప్పుడే ఆశ్రమంలో గురూజీ ద్వారా తెలిసిందమ్మా.... ఎంతలో తప్పింది ప్రమాదం? నేను వెంటనే వెళ్ళి తిరుపతిలో గుండు కొట్టించుకుంటానమ్మా....నా హంసని నాకు తిరిగి ఇచ్చినందుకు ఆ స్వామి గుడిమెట్లు జీవితమంతా కడుగుతూ వుండిపోతాను....నాకు ఇంక దేవిమీద ఆశ లేదమ్మా.... నువ్వు సుఖంగా వుండాలి....పిల్లా పాపలతో కళకళలాడాలి."

ఆయన ఏడుస్తుంటే హంస కళ్ళు తుడిచింది. "ఊరుకో నాన్నా!" అంది.

తార పరిగెత్తుకొచ్చి "టీ.వీ.లో ప్రభు ఇంటర్వ్యూ వస్తోంది రండి" అని పిలిచింది.

రామనాథం కూతుర్ని లేవదీసి "రామ్మా!" అని తార సాయంతో నడిపించుకెళ్ళాడు.

ప్రభుని ఇంటర్వ్యూయర్ అడుగుతున్నాడు.

"మీలో ఇంత ధైర్యం, తెగింపూ ఎలా కలిగాయి? ఒక సామాన్యుడికి ఇలాంటి సాహసోపేతమైన ఆలోచన రావడం కష్టమే!"



ప్రభు ప్రక్కనున్న దినపత్రికల్లో హెడ్‌లైన్స్ చూపిస్తూ అన్నాడు.

"నన్ను అనవసరంగా హీరోనిచేసి....నలభై నాలుగు నిండు ప్రాణాలు కాపాడిన ఘనుడు....లాంటి హెడ్డింగ్స్ పెట్టి వున్నవీ లేనివీ రాస్తున్నారు ఈ పేపర్లవాళ్ళు. నేను అంతటి హీరోనికాను....ఒక సామాన్యుడ్ని. ఒకే ఒక్క బలమైన కారణం లేకపోతే నేనూ ఆ బస్సుడు మంది జనం కాలి సజీవదహనం అవుతుంటే ఒక ప్రత్యక్షసాక్షిగా మారి వుండేవాడ్ని."

"ఏమిటండీ అంత బలమైన కారణం?"

"ఆ బస్సులో నా ప్రేయసి వుంది. ఆమెని కాపాడాలి....అంతే! ఆ ఆలోచనే ఈ సాహసం చేయించింది. లేకపోతే చచ్చినా నిప్పుల్లో దూకి ఇంతమందిని కాపాడేవాడ్ని కాదు....నేను స్వార్థంగా చేసిన పని ఒక సోషల్ కాజ్ కోసం అన్నట్లుగా నా ఫోటోలవీ ప్రకటించి నన్ను సిగ్గుపడేట్లు చేయకండి.... ప్లీజ్! ఇది చెప్పడానికే మీ టీ.వీ. స్టేషన్‌కొచ్చాను. వాళ్ళని కాపాడిన గొప్పతనం ఏదైనా వుంటే అది ఆమెదీ....ఆమెమీద నాకున్న ప్రేమదీ....లవ్ ఈజ్ గ్రేట్! నమస్తే!"

ఇంటర్వ్యూ చేసే అతను ఆశ్చర్యంగా చూస్తుండగానే ప్రభు నమస్కారం పెట్టి లేచి వెళ్ళిపోయాడు.

తార హంసని గట్టిగా పట్టుకుని కుదిపి "హీ ఈజ్ గ్రేట్....రియల్లీ గ్రేట్! ఇంత ఫ్రాంక్‌నెస్ ఎక్కడా చూడలేదు. అనవసరమైన గొప్పతనాలు మీద వేసుకునేవాళ్ళేకానీ లోకంలో ఇలా యింత గొప్ప పనిని చేసి ఆ గొప్పతనం తనది కాదనేవాడ్ని చూడడం ఇదే ఫస్ట్‌టైమ్! హంసా.... అంత ప్రేమని పొందిన నువ్వు చాలా అదృష్టవంతురాలివే" అంది.

రామనాథం హంస తలమీద చెయ్యివేసి "నా స్వార్థం కోసం.... మనుగడ కోసం నిన్ను మోసం చేస్తూ వచ్చాను తల్లీ! అది తెలిసి అసహ్యించుకుని దూరంగా వెళ్ళిపోయావు. ఇప్పుడు కన్నతండ్రిగా నా బిడ్డ బాగుకోరి చెపుతున్నాను విను....ప్రభు ప్రేమలో కల్తీలేదు....స్వార్థం లేదు....నీలాగే కల్మషంలేని స్వచ్ఛమైన వ్యక్తి! నువ్వు అతన్ని వదులుకుంటే నష్టపోయినట్టే....వెళ్ళమ్మా! అతన్ని చేసుకుని ఆనందంగా వుండు" అన్నాడు.

"అవును హంసా....ప్రభు దగ్గరకి వెళ్ళు. నిన్ను ప్రేమిస్తున్న ప్రభు దగ్గరకి" అంది తార.

హంస కళ్ళల్లోంచి అప్పుడు రాలిపడ్డాయి కన్నీళ్ళు.

లేచి నడవబోయి కాలికున్న కట్లతో తూలి పడిపోబోయింది.

"కష్టంగా వుందా తల్లీ?" బాధగా అడిగాడు రామనాథం.

"సుఖంగా వుంది నాన్నా....మనసుకి దొరికిన ఆనందం ముందు శరీరానికొచ్చిన కష్టం చాలా చిన్నది....నన్ను పట్టుకోకండి....నా అడుగులు నేనే వేస్తాను. నా ప్రభుని నేనే చేరతాను" ఆనందంతో వచ్చిన కన్నీళ్ళు తుడుచుకుంటూ అడుగులేసింది హంస.

• • • •

ఆగకుండా డోర్ బెల్ మోగుతుంటే–

"అబ్బబ్బా....వస్తున్నాను" అంటూ వచ్చిన ఆదిలక్ష్మి హంసని చూసి సంతోషంగా కేకలు పెట్టింది.

"ఏమండీ....హంస....హంసొచ్చింది."



సీతారామయ్య బయటకొచ్చి "ఏమ్మా! బాగా కాలాయా....ఇప్పుడెలా వుందీ?" అడిగారు కంగారుగా ఆమె కాళ్ళకున్న కట్లని చూస్తూ.

"అవన్నీ తర్వాత....ముందు ఆయన్ని కలవాలి....అర్జెంటుగా పిలవండి" అంది.

వాళ్ళిద్దరూ మొహమొహాలు చూసుకున్నారు.

"ఏం? లేరా?" ఆత్రుతగా అడిగింది హంస.

"ఎయిర్‌పోర్ట్‌కెళ్ళాడు.... అమెరికా వెళ్ళిపోతున్నాడుగా....ఇంక తిరిగి రానన్నాడు" కన్నీళ్ళతో అంది ఆదిలక్ష్మి.

"ఎంతసేపైంది?" టెన్షన్‌గా అడిగింది హంస.

"ఇప్పుడేనమ్మా, కారు నీకు ఎదురుపడలేదా?" అడిగింది ఆదిలక్ష్మి.

హంస గిరుక్కున వెనక్కి తిరిగి పరిగెత్తింది. అడుగులు తూలుతున్నాయి....కాళ్ళు మండుతున్నాయి....అయినా ఆ బాధ ఆమె మనసుని చేరడంలేదు. రెక్కలుంటే బావుండ్ను అనిపిస్తోంది.

"ఎవరే వచ్చిందీ?" అడిగింది లోపల్నుండి వచ్చిన ప్రభు బామ్మ.

"మా కోడలు కావలసినపిల్ల" చెప్పింది ఆదిలక్ష్మి.

"హంస మొహం చూస్తుంటే....మన ప్రభు దగ్గరకి మనసు మార్చుకునే వచ్చినట్లు కనిపిస్తోంది" అన్నాడు సీతారామయ్య.

"దేవుడా....ప్రభుని హంసకి కనిపించేట్లు చెయ్యి స్వామీ" దణ్ణం పెడుతూ ప్రార్థించింది ఆదిలక్ష్మి.

"కోడలా....నాకు చూపించావుకాదేం? ఎంతయినా నీకు అత్తగారంటే లెక్కలేదు" ఆదిలక్ష్మిమీద అత్తగారు రుసరుసలాడింది.

• • • •

"త్వరగా పోసి" ఆటో అబ్బాయిని తొందరపెడుతోంది హంస.

"పెట్రోల్ పోయించాలమ్మా."

"అయ్యో....ముందుగా చూసుకోవద్దా? నేను తొందరగా ఎయిర్‌పోర్ట్‌కెళ్ళాలి" అరిచింది.

"మీరూ ముందే బయలుదేరొచ్చుగా....ఇలా చివరి నిమిషంలో పరిగెత్తకపోతే...." తనూ విసుక్కున్నాడు. ఆటో పెట్రోల్ బంకులో ఆపాడు.

అతన్ని ఏమీ అనలేక ఆమె ఆటోదిగి డబ్బులు అతనిమీదకి విసిరేసి పరుగుతీసింది.

పెట్రోల్‌బంకులో కార్లో వున్న ప్రభు సడెన్‌గా కిటికీలోంచిచూస్తే రోడ్డుమీద కాళ్ళకి కట్లతో పరిగెడుతున్న హంస కనిపించింది

"హంస!....హంసే....బాబోయ్....హంస" అన్నాడు గోపాలంతో.

"హంసేమిటీ నీ మొహం....అమ్మాయి" అన్నాడు అటు చూసి గోపాలం.

"అబ్బా....ఆ అమ్మాయే హంస" అన్నాడు ప్రభు.

"రోడ్డుమీద పరిగెడుతోందేమిటి?" ఆశ్చర్యంగాఅడిగాడు గోపాలం.

"నువ్వు కార్లో వెళ్ళు....నేను హంసని కలుస్తాను" ప్రభు కూడా దిగి పరిగెత్తాడు.

మంచి బిజీ టైం....కార్లూ....స్కూటర్లూ....బస్సులతో రోడ్డు అప్పుడే ఈనినట్లు వుంది. ఎక్కడ చూసినా గుంపులుగుంపులుగా జనం—

హంస ట్రాఫిక్ మధ్యలోకి వెళ్ళి చిక్కుకుపోయింది. అటునుండీ ఇటునుండీ ఒక్క నిమిషం ఆగకుండా, కనీసం స్లో కూడా అవకుండా వాహనాలు స్పీడ్‌గా వెళ్ళిపోతున్నాయి.



ఆమె కాళ్ళు నెప్పివల్ల ఆగిపోతున్నాయి.

అసహాయంగా మధ్యలో నిలబడిపోయింది.

అందరూ విసుగ్గా చూస్తూ డ్రైవ్ చేసుకుపోతున్నారు.

హంస ముందుకి అడుగులేసింది. వేగంగా ఒక కారు అటునుండి వచ్చింది. గబుక్కున వెనక్కి అడుగుతీసింది. వెనకనుండి ఒక స్కూటర్ వచ్చి తాకుతున్నట్లు వెళ్ళింది.

ఆమెకి అప్పుడు వినిపించింది. "హంసా...." అన్న ప్రభు గొంతు.

ఆతృతగా వెనక్కి తిరిగింది.

తనవైపే వస్తున్నాడు ప్రభు.

ఆమెకి కన్నీళ్ళు కారిపోతున్నాయి....అందరాని ఆనందం చేయిదాకా వచ్చినట్లయింది!

అతనివైపు కదిలింది.

అతనూ అంతే ఆత్రంగా ఆమె దగ్గరకి వచ్చాడు.

చుట్టూ ట్రాఫిక్ ఆగిపోయింది.

ట్రాఫిక్ పోలీస్ విజిల్ వూదుతూ రోడ్డు క్లియర్ చెయ్యడానికి ట్రైచేస్తున్నారు. ఒక్క పక్కనుండి శరవేగంతో ఒక లారీ వస్తోంది—

ఇంకో పక్కనుండి—పెద్ద ట్రక్ వస్తోంది—

హంసకి ప్రభు మాత్రమే కనిపిస్తున్నాడు.

ప్రభుకి హంస మాత్రమే కనిపిస్తోంది.

ఇద్దరూ ఎదురెదురుగా వచ్చారు.

సడెన్ బ్రేక్‌తో లారీ ఆగిపోయింది....

ట్రక్ కూడా ఆగిపోయింది.

కార్లూ....స్కూటర్లూ....చుట్టూ వున్న మనుషులూ ఒక్కసారిలా స్టిల్ ఫోటోగ్రాఫ్‌లా మారిపోయారు.

ప్రభు ఆమెని చూస్తూ అన్నాడు కోపంగా "నీకు బుద్ధిలేదు! ఇన్ని గాయాలతో ఈ పరుగేవిటి?"

హంస వెంటనే అంది చెయ్యి చాపుతూ "ఆటోగ్రాఫ్ ఇవ్వరూ....ప్లీజ్!"

అతనికి నవ్వొచ్చింది.

"పటం కట్టి పూజ చేస్తావా?" అడిగాడు.

"ఆ....ఇక్కడ....పటం కట్టాను. పూజిస్తూనే వున్నాను...." తన గుండెవైపు కన్నీళ్ళతో చూపించింది.

"ఇంక ఎక్కడికీ వెళ్ళనివ్వను" ఆమెమీద మొదటిసారి చెయ్యివేసి దగ్గరకు తీసుకున్నాడు.

"పారిపోతాను....కోపం వస్తే....దూరంగా!" అంది.

"అలా మాట్లాడకు...." కోపంగా అన్నాడు.

"మాట్లాడ్తాను....ఏం చేస్తారూ?" అల్లరిగా అంది.

ప్రభు ముందుకి ఒంగి ఆమె పెదవులని తన పెదవులతో మూసేసాడు.

ఎవరో ఈల వేశారు....ఇంకెవరో చప్పట్లు కొట్టారు....పూల జల్లులా పైనుండి వర్షం కురుస్తోంది....గొడుగు మొగ్గలన్నీ విచ్చుకున్నాయి! అందరి కళ్ళూ వాళ్ళకి దిష్టి తీశాయి.



హంస కళ్ళు తెరుచుకునే తన తొలిముద్దుని అందుకుంది....మేలు కున్న ఆమె హృదయానికి మొదట హర్ష ప్రకంపన అతని పెదవి నుండి వచ్చింది. ఈ సంతోష సమయంకోసం ఆమె ఎంతో ఎదురుచూసింది....అందుకే ఆదమరిచి కూడా కనురెప్ప పడనీయలేదు!

ఆమెని మెల్లిగా వదులుతూ అన్నాడు.

"ఇది ఇంత బావుంటుందని తెలిస్తే....ఇంత సమయం వృథాచేసేవాడ్ని కాదు...."

ఆమె సిగ్గుతో తల వాల్చుకుని అంది.

"నాకూ ఇప్పుడే తెలిసింది....త్వరగా ఇంటికి వెళ్దాం పదండి! మన బాడీ కెమిస్ట్రీ మేచ్ అయింది!"

—: శుభం :—